# భూదిగంత

# అద్భుత సాక్షులు - 2

శ్రీమతి గ్రేస్ విజయ





*In Loving Memory of*

**David Ravi Tsappidi**

# భూదిగంత అద్భుత సాక్షులు–2

(అనుభవ సాక్ష్య మాలిక)

సేకరణ

**శ్రీమతి గ్రేస్ విజయ టి.యస్**

ప్రచురణ

**ఫిలిప్ పబ్లికేషన్స్**

**WITNESSESS IN WHOLE WORLD**

***(Bhudiganta Adbhuta 2Sakshuku - Telugu)***

By

**Mrs. Garce Vijaya Ts**

Donation 50/-

For Copies

**PHILIPS PUBLICATIONS**

D.NO. 47-2-7, Lourdu Nagar,

Gunadala, Vijayawada - 520 004

Printed at :

**SPANDANA OFFSET PRINTERS**

Vijayawada 520 002.

Phone : 2430148

# ముందుమాట

## సాక్షుల పరిచయం

ప్రభువు దివ్య చరణాలపై వ్రాలి స్తుతించే ధన్యత నా యీ సాక్షుల సేకరణ నిరాటంకంగా సాగే కృపపొందాను. గొప్ప విశ్వాస వీరులీతరంలో వున్నారని ప్రపంచానికి చాటి చేప్పే బాధ్యత ప్రభువు నాకందించారు. వేలకొలది ప్రసంగాల కన్నా ఒక బలమైన సాక్ష్యము మిన్న. లోకం మనలను చదివే పత్రికలము గనుక విలువైన అనుభవాలందించిన ప్రతి సాక్షికి నా నిండు కృతజ్ఞతలు. నా భర్త సుందరరావు గార్కి తన అమెరికాలో నాతో బిడ్డలతో గడిపిన కాలములో విరామ సమయం పుస్తకా పఠన, రచనలు డాక్టరు డిగ్రీ పొందే ధన్యత లభించగా మద్రాసులో ఆ పదవీ స్వీకరణ సమయంలో మీన (39) అను పంజాబు వనిత అతి గొప్ప సాక్ష్యం సేకరించి ఎందరికో ప్రసంగాలలో వివరించి తరించాను. దీవెనయ్య గారు (1) బుడంపాడులో నుంటూ భూదిగంతాలలో గొప్ప సాక్షిగా జీవిస్తూ అమెరికాలో యు.యి.సిఫ్. వీడియోలో రికార్డు చేసిన సాక్ష్యము. స్వయంగా ఫ్యామిలీ కాన్ఫరెన్సులో తెల్పిన వాక్య బోధనకు ప్రభావితమై వారిని ప్రప్రధమముగా సాక్షపుటల్లో నిలిపాను. ఇంటర్నెట్ ద్వారా చాల సాక్ష్యాలు సేకరించాను. కృష్ణ నాకు అపరిచితుడైనా వీడియో సాక్ష్యము, బోస్‌గారి వీడియో సాక్ష్యాలు (5) పుష్ప విజయకుమారి గారు (8) కోమలి గారి సాక్షాలు (22) అనేకులను ఆత్మీయంగా బలపర్చాయి. కోమలి గారు నా స్నేహితులే, వెబ్‌సైట్‌లో సేకరించిన సాక్ష్యాలు చాలా గొప్ప అనుభవాల సంపదగా మీకందిస్తున్నాను. ప్రేయర్ సెల్‌లో సిస్టర్ సులోచన గారి బంధువైన దయానా ఇంజనీరు గొప్ప ప్రమాదంలో రక్షించిన క్రీస్తు ఆరాదనా పాత్రుడు. గొప్ప స్వస్థత ఆశ్చర్యం కల్గిస్తుంది. అదే సెల్ ద్వారా (31) ప్రభాకర్, (32) రజినీల బాబు ఐజక్ జీవిత సాక్ష్యము చాలా ఆశ్చర్యం కల్గిస్తుంది.

వాడుక భాషలో మూల తెలుగులో బైబిల్ రచన చేసిన జార్జ్ రాబర్ట్ క్రో గారు గొప్ప తలాంతులు గల మహనీయుడు (3)మా సోదరుడు దేవానంద్ బాబు ఆయన వీరాభిమాని. కలిసి శ్రమించిన ప్రేమతో ఆయన మరణానంతరం నివాళులర్పించి ధన్యుడయ్యాడు. మోహన అనే నా పుస్తకాల అభిమాని ద్వారా అమెరికాలో అందుకున్న గొప్ప సాక్ష్యము అనురాధ (4) గారిది చాలా ఆదర్శం కాగలదు. ఇమెయిల్ ద్వారా (6) పీటర్ అక్బర్, నందిని (7) అందిన భాగ్యం లభించగా స్నేహితురాలైన జోయ్ గారు పోస్టు చేసిన పుస్తకము నుండి క్రిస్టీ (9) గారి సాక్ష్యము వ్రాయగల్గాను.

డబ్ల్యూ. డబ్ల్యూ. డబ్ల్యూ. పవర్ టు చేంజ్ ఇండియా.కామ్ నుండి చాలా సాక్ష్యాలు లభించగా 12,14,15,16,21 వ్రాయగల్గాను. ఒకసారి శుభవార్త కాలేబు, జాషువా

గారి ప్రసంగంలో బర్నబా గూర్చి విని ఆకర్షించబడి ఇమెయిల్ ద్వారా న్యూయార్కులో వారి బంధువులు పోస్టు చేసిన పుస్తకం ద్వారా తండ్రి గారైన యేసుపాదం గారి సాక్ష్యం లభించింది. ఇమెయిల్ నుండి (26) కోషి గారు సాక్ష్యము పొందగా ఘంటా శారద కుమారుడు వంశీ (28) సాక్ష్యమందించారు. మేరి గారి సాక్ష్యం ఒక పుస్తకంలో సేకరించాను. మరొక వెబ్‌సైట్‌లో డబ్ల్యూ. డబ్ల్యూ. డబ్ల్యూ. హిస్ ప్రేయర్ హౌస్. ఆర్గ్ ద్వారా (33) భూపేందర్, యోనా గారి ఇమెయిల్ ప్రోత్సాహమిచ్చాయి.

జానీ లీవర్ (50) తెలియని వారు లేరు జనుమాల వారు మా బంధువులే. వీరి విశ్వాసం గొప్పది ప్రత్యేకంగా (37) కాత్యాయినీ దేవి గారి సాక్ష్యము నా సన్నిహితులైన స్వర్ణకుమారి గారు గుడివాడ వాస్తవ్యులు పరిచయము చేసారు. 60సం॥ల క్రితంలో సవాళ్ళు ఎదుర్కొని విశ్వాస జీవితంలో స్థిరపడి అనేకులను స్థిరపరచిన కాత్యాయని 86సం॥ల వృద్ధురాలు. ఆమెతో ఒక సంవత్సరం మాట్లాడాను. కుమార్తె ప్రిస్కిల్లా గారి ద్వారా సాక్ష్యాన్ని పొందాను. ఉన్నత కులాల కతీతంగా సామాన్య క్రైస్తవులను అల్లుడుగా చేసుకొని నేడు సేవ చేయు ధన్యత పొందగా కాత్యాయినీ ధన్యురాలు. వెబ్‌సైట్‌లో పొందిన గొప్ప అనుభవ సాక్ష్యాలు నన్ను విశ్వాస జీవితంలో ఉన్నత శిఖరాల్లో నిలిపాయి. మీరు కూడా యీ సాక్ష్యాన్ని చదివి ధ్యానించి విశ్వాస యాత్రలో విజేతలుగా నిలవాలని నా ప్రగాఢ వాంఛ. ఎంతో శ్రమతో రాత్రి పగలు శ్రమించి 100 పైగా సాక్ష్యాలు డి.టి.పి. చేసిన కుమార సమానుడు వేణుకు నా కృతజ్ఞతలు. తర్వాత రెండవ భాగంగా మిగిలిన సాక్ష్యాలు డబ్ల్యూ. డబ్ల్యూ. డబ్ల్యూ. యుఇసిటి.నెట్ వైబ్‌సైట్‌లో హోంపేజీలో నగ్మా ఫోటో క్రింద గ్రేస్ బుక్స్ పై క్లిక్ చేసి నా రచనలన్నీ చదివి ఆత్మీయ మేలు పొందాలని నా ఆకాంక్ష. మంచి మాట వ్రాసిన డాక్టరు దండల దేవసహాయం గార్కి నా నిండు కృతజ్ఞతలు.

అమెరికాలో నా పుస్తకాలకు ప్రోత్సాహాన్నిచ్చే పిల్లి సోదరులు జాషువా ఫణి, శ్యామ్ కుటుంబాలకు నా నిండు కృతజ్ఞతలు. ఎందరో ఎన్నో రీతులుగా నా రచనలను ప్రోత్సహించుట ప్రార్థించుట నాకెంతో ఆనందాన్నిచ్చుచున్నందున అందరికీ నా వందనాలు. మనమంతా క్రీస్తు అద్భుత సాక్ష్యులమని గ్రహించి నిత్యత్వం కొరకు త్వరపడి సిద్ధపడుదాం. ప్రభువు కృప అందరితో నుండు గాక! ఆమెన్.

సదా మీసేవలో

**సోదరి గ్రేస్ విజయ**

ప్రియ పాఠకులకు,



క్రీస్తు దివ్య నామమున శుభాకాంక్షలు.

శ్రీమతి గ్రేస్ విజయగారి మరో అద్భుత సేకరణ సాక్ష్యాలు సంపుటి మీ చేతుల్లో వుంది.

అపోకార్య. 1. 8 "అయినను పరిశుద్ధాత్మ మీ మీదికి వచ్చినపుడు మీరు .... నాకు సాక్షులైయుంటారు" అని దేవుని వాక్యంలో మనం చదువుతున్నాము. ఈ రోజున ప్రభువుకోసం సాక్ష్యమిచ్చే వారు కావాలి. ప్రకటన గ్రంథం 7. 9లో మనం చూస్తున్నట్లు పరలోకంలో – ప్రతి జనము (దేశము) నుండి, ప్రతి వంశము (తెగలు), అన్ని విధాలయిన ప్రజలు, పలురకాల భాషలు మాట్లాడే ప్రజలు పరలోకంలో ఉన్నారు. అలాగే ఈ సంపుటిలో అన్ని విధాల ప్రజలు ప్రభువు నామ మహిమార్థం తమ రక్షణ సాక్ష్యాలను తెలియజేస్తున్నారు.

ఈ సాక్ష్యాల సంపుటిని ప్రభువు ఆశీర్వదించాలని, ఈ సాక్ష్యాల ద్వారా అనేకులు ప్రభువు మహిమను గుర్తించి ఆయనను స్వకీయరక్షకుని స్వీకరించాలని ప్రభువు కృపాసనం వద్ద నా ప్రార్థన.

ఎంతో శ్రమకోర్చి ఈ సాక్ష్యాలన్నిటిని సేకరించిన సోదరి శ్రీమతి గ్రేస్ విజయ గారు ఎంతేని అభినందనీయులు. ఈ దంపతులిరువురూ పదవీ విరమణ చేశాక విరామం లేకుండా ప్రభువు సేవలో అనేక గ్రంథాలు ప్రచురించటం ఎంతైనా అభినందనీయం.

ఇంకా అనేక గ్రంథాలు వీరిద్వారా వెలుగులోనికి రావాలని, దేవునికి మహిమ కలగాలని ప్రార్థిస్తూ.....

క్రీస్తునందు సేవలో మీ సోదరుడు

**దేవసహాయం దండల**

# భూధిగంత అద్భుత సాక్షుల పరిచయాలు

1. న్యజనాంగాల నుండి క్రీస్తు కొరకు సాక్షిగా నన్ను పిలిచారు
   – సయ్యద్‌బాషా, విజయవాడ.
2. నా బలము, నా గానము నా రక్షణ యేసే, ఆయనను వర్ణించి స్తుతించెదను.
   – మనోజ్‌కుమారి చోప్రా, పంజాబ్.
3. నా గతిని స్థితిని మార్చిన క్రీస్తు నా రక్షకుడు.
   – సంగీతజైన్.
4. పరలోక దర్శనమచ్చి స్వస్థతనిచ్చిన క్రీస్తు స్తుతి పాత్రుడు
   – గేరీవుడ్ / అమెరికా
5. నేను నమ్మిన క్రీస్తు అసాధారణ శస్త్రచికిత్స చేసారు
   – జెనిఫర్ / అమెరికా
6. నా గ్రుడ్డి జీవితానికి వెలుగు చూపించిన నా రక్షకుడు
   – కిమ్/ కొరియా
7. ప్రభుని దర్శనము ద్వారా అద్భుత అనుబంధము కల్గింది
   – టాడ్‌వైట్ / అమెరికా
8. భవిష్యత్తు సంఘటను చూపించి నిరూపించిన క్రీస్తునా ఆరాధన
   – జాన్ సన్ / అమెరికా
9. పరలోకము నరకము దర్శనమిచ్చిన యేసు నా ప్రభువు
   – కెల్లీ, ఆమెరికా.
10. మెదడు పనిచేయని కోమా నుండి క్రీస్తు రక్షించారు.
    – రిచర్డ్ మేడిసన్.
11. చీకటి శక్తుల బలము నుండు క్రీస్తు నామం నన్ను విడిపించింది.
    – భారతి.
12. రుచి చూచి ఎరిగితని. యెహోవా ఉత్తముడైన రక్షకుడు.
    – మమతాసానిరాజు , సామ్యూల్.
13. దురాత్మ శక్తులను దూరపరచేది యేసురక్తమని నమ్మాను.
    – పర్మింధర్, పూరి.
14. ప్రభుని దర్శనము ద్వారా తిరిగి నడిచాను.
    – లెన్ని, లెట్టి.
15. స్వస్థత దేవుని నుండి లభిస్తుంది గాని రోగులను ఆదరించే వ్యక్తిగా నన్ను నిలిపారు.
    – లిల్లీ, మేరిల్యాండు, అమెరికా.
16. అసాధారణ అనుభవాలు క్రీస్తుతోనె సాధ్యము
    – సిథ్‌రాథ్.

17. ఫిల్మ్ ద్వారా నాలో విశ్వాసాన్ని కల్గించిన క్రీస్తు స్తుతిపాత్రుడు.
- డారెన్ విల్సన్, అమెరికా.
18. అదృశ్యమైన దృశ్యాలు చూడగల్గిన ధన్యత నా ప్రభువిచ్చారు.
- జోనాతాన్ వెల్తాన్.
19. దూతల దర్శనాలు రాత్రి వేళలో నన్ను క్రీస్తు ప్రేమలో నిలిపాయి.
- స్టీవెన్, అమెరికా.
20. కీస్తులోనె గొప్ప పెన్నిధి కనుగొన్నాను.
- సునీల్‌రానె, గోవా.
21. క్రైస్తవ్యము మతము కాదు క్రీస్తుతో సస్సంబధమేనని తెలసికున్నాను.
- శారీన్ శారిఫి, అమెరికా.
22. జైలు జీవితం నుండి రక్షించి జయ జీవితమిచ్చి జీవముగల క్రీస్తు నన్ను జీవింపజేస్తున్నారు. - జేమ్స్ జగ్‌జీత్‌సింగ్, సింగపూరు.
23. మతము కన్న క్రీస్తుపై మమతే ముఖ్యమైనదని గ్రహించాను.
- సుఖదేవ్ సింగ్, సింగపూర్.
24. పూజారుల కుటుంబంలో జన్మించి క్రీస్తును ఆరాధించు విశ్వాసిగా మార్చారు.
- డాక్టరు శ్రీనివాసభట్టాచార్య, నేపాల్.
25. చారిత్రాత్మక ముస్లిం జాతి నుండి నిజరక్షకుడు క్రీస్తేనని తెలిసికొని వెంబడించాను.
- ఇమామ్ బక్స్‌చావా, పర్షా
26. చీకటిలో నుండి ఆశ్చర్యకరమైన వెలుగులోనికి మమ్మును నడిపించారు దేవుడు
- జాన్‌రెడ్డి - ఉయ్యూరు
27. నా ప్రభువును ప్రేమించన నా తల్లి థెరిస్సా నాకు బ్రతుకునిచ్చింది.
- సూసన్‌వుకుల్లా, అమెరికా.
28. అన్ని నామముల కన్న పై నామము యేసుని నామమని నమ్మాను.
- వందనాఖన్నా.
29 సజీవ యాగముగా నా జీవితాన్ని క్రీసుతకు సమర్పించి ధన్యుడనయ్యాను.
- వీరాంజనేయులు, గొండిరెడ్డిపల్లి, అనందపురం జిల్లా.
30. క్రీస్తే సర్వాధికారి, మహోపకారి, నిజ దేవుడని నమ్మాను..
- సహోనా
31 యేసు అన్ని జాతుల వారికి అందరికీ ఒకే రక్షకుడు ప్రభువని నమ్మాను.
- సరస్వతి , హైదరాబాద్.
32. క్రీస్తు కొరకు సాక్షమిచ్చు ఘనమైన పాత్రగా నుండాలనే ఆపేక్షతో సాక్షిగా నున్నాను.
- నవజీత్‌కౌర్, పంజాబ్.

# అన్యజనాంగాల నుండి క్రీస్తు కొరకు సాక్షిగా నన్ను పిలిచారు

**సయ్యద్‌బాషా, విజయవాడ.**



భూదిగంతముల వరకు నాకు సాక్షులైయుందురు. అపొ 1:8

దేవునికి మహిమ కలుగునుగాక... నాపేరు సయ్యద్‌బాషా. నేను యేసుప్రభుని సొంతరక్షకునిగా అంగీకరించిన తర్వాత నా పేరు సయ్యద్ ఇస్సాకు నేను ముస్లీం మతానికి చెందినవాడను. నా తల్లిదండ్రులు సయ్యద్ కాలేషాగారు మరియు సయ్యద్ కరిమున్‌గారు నాకు ఒక సహోదరి కలదు ఆమె పేరు సయ్యద్ ఆషా. మేము విజయవాడలోని యనమలకుదురు గ్రామములో నివసించే వాళ్ళం. బాల్యజీవితంలో నేను ఒక రౌడిలాగా ప్రవర్తించేవాడిని యేసుప్రభు అంటే నేను చాలా ద్వేషించేవాడిని. నేను నా చిన్నతనములో దొంగతనాలు చేస్తూ పిల్లలకు నేర్పించేవాడిని, చెడు వ్యసనాలకు బాగా అలవాటు పడేవాడిని. మా ఇంటికి ఎదురుగా ఒక ప్రార్ధనామందిరం ఉండేది. నేను యేసుప్రభువు అంటే తక్కువ కులానికి చెందిన దేవుడు అంటూ అక్కడికి వచ్చే విశ్వాసులను కూడా హేళన చేస్తూ ఉండేవాడిని. అంతమాత్రమే కాకుండా మా ఇంటి ఎదురుగా ప్రార్ధనా మందిరాన్ని తీసివేయాలని పాస్టర్ గారిని కొట్టడానికి కూడా వెళ్ళాను. ఇస్లాం మతం అంటే చాలా గొప్పదని మేమే అగ్రకులమని భావిస్తూ ఉండేవాడిని. అలా నా జీవితాన్ని గడుపుతుండగా మా నాన్నగారు ఆ గ్రామంలో ఎక్కువగా అప్పులు చేయుట వలన మేము తెనాలికి దగ్గరలో ఉన్న మా అమ్మమ్మగారి ఊరైన రేవేంద్రపాడు గ్రామంలో నివసపించడానికి వచ్చాము. రేవేంద్రపాడులో ముస్లింలు అధికంగా ఉండటంతో ఇంకా ఎక్కువగా నేను క్రైస్తవ మత వ్యతిరేక కార్యకలాపాలు చేస్తూ ఉండేవాడిని. ఇలా నా జివితాన్ని గడుపుచుండగా ఒక రోజు రాత్రి నేను నా కుటుంబ సభ్యులతో నిద్రిస్తుండగా ఆరోజు అది అర్ధరాత్రి నా కలలో నేను చనిపోయాను. నా ఆత్మ నా శరీరాన్ని విడిచి వెళుతుండగా నా తల్లిదండ్రులను చూస్తూ “నాన్న, అమ్మ నేను వెళ్ళిపోతున్నాను. నన్ను రక్షించండి,

రక్షించండి” అంటూ గట్టిగా కేకలు వేస్తుండగా, నా ఆత్మఘోష ఎవ్వరికీ వినబడటం లేదు. ఏవో కొన్ని దురాత్మలు నా ఆత్మని లాక్కొని వెళుతున్నాయి.

అప్పుడు నేను నన్ను రక్షించేవారు ఎవరూ లేరా అని నా ఆత్మలో అనుకొనుచుండగా “యేసు రక్తం జయం” “యేసు రక్తం జయం” అని ఎవరో గొప్ప శబ్ధంతో అనడం నేను వింటున్నాను. ఆ శబ్ధం విని నేను కూడా నా ఆత్మలో అనడం ప్రారంభిస్తుండగా ఆ శక్తులు నా ఆత్మను విడిచిపెట్టాయి. ఒక చెయ్యి ఆకాశం నుండి నా ఆత్మను నా శరీరంలోనికి నెట్టగా అప్పుడు నేను భయంతో కళ్ళుతెరిచి మా తల్లిదండ్రులకు ఈ విషయాన్ని చెప్పినప్పుడు వారు నన్ను ఎగతాళి చేసి నువ్వు నిద్రలో కల కని ఉంటావు అనివారు నమ్మలేదు. మరల రెండవ దినమున నేను మా తల్లిదండ్రులతో మాట్లాడుతుండగా సడెన్‌గా పెద్ద, పెద్ద కేకలు వేస్తూ పడిపోయాను. పదినిముషాల తర్వాత లేచి నేను మొదట రోజు చెప్పినదే మరలా చెప్పాను. వారు భయపడి నన్ను ఒక మాంత్రికుని దగ్గరకు తీసుకువెళ్ళారు. అతడు బాబుకు దెయ్యం పట్టిందని ఎదో ఒక తాయిత్తు కట్టాడు ఒక రోజు వరకు బాగానే ఉంది. మరలా రెండవ దినమున ప్రాణభయంతో పెద్ద పెద్దగా కేకలు వేయడం ప్రారంభించాను. ఈ విషయాన్ని గమనించిన మా అమ్మమ్మ మా ఇంటిముందున్న (యనమలకుదురు గ్రామంలో) చర్చికి తీసుకువెళదామన్నారు. మా తల్లిదండ్రులు మా అమ్మమ్మని కోప్పడ్డారు. మా అమ్మమ్మకు అప్పటికే యేసుప్రభు అంటే చాలా విశ్వాసం. మన కులం కాదు ముఖ్యం మన బాబు ప్రాణం అని నన్ను తీసుకొని మా ఇంటి ముందున్న చర్చ్‌కు తీసుకునివెళ్ళారు. నేను ఎవరినైతే కొట్టడానికి వెళ్ళానో వారి దగ్గరికే దేవుడు నన్ను నడిపించాడు. నా పరిస్థితి మొత్తం ఆర్. దెబోరమ్మగారికి మా అమ్మమ్మ వివరించారు. నేను మాత్రం పాస్టరమ్మగారితో మాట్లాడలేదు. అయినా అమ్మగారు ఎంతో ప్రేమతో నన్ను పలకరించి నా పరిస్థితి వివరించమనగా నేను వివరించాను. అమ్మగారు నన్ను ధైర్యపరిచినారు. ఆమెకు 70 యెళ్ళ వయస్సు ఉన్నప్పటికీ నా కొరకు 15 రోజులు దేవుని సన్నిధిలో ఉపవాసముండి ప్రార్ధిస్తూ నాకు కూడా ప్రార్ధనా నేర్పించడం ప్రారంభించారు. నేను ఎప్పుడైతే ప్రార్ధిస్తూ ఉన్నానో నాకు ఈ పరిస్థితి ఎందుకు వచ్చిందో ప్రభువు నాకు చూపిస్తూ నాతో మాట్లాడటం ప్రారంభించారు. నా

సొంతవారే నన్ను చంపాలని ఆలోచనలతో నా మీదికి దుష్టశక్తులను ప్రయోగం చేశారని ప్రభువు నాకు చూపించటం నాతో మాట్లాడటం ప్రారంభించారు.

నేను ఈ విషయాన్ని పాస్టరమ్మగారితో చెప్తూఉండగా అమ్మగారు "బాబూ నీవు చేసిన పాపాలను దేవుని ఎదుట వాటిని ఒప్పుకొని వాటిని ఇంకెప్పుడు చేయకుండా విడిచిపెట్టు" అని చెప్పగా నేను ప్రభువు ఎదుట నా పాపాలను ఒప్పుకుని విడిచిపెట్టాను. వెంటనే ప్రభువు నాతో దర్శనంలో మాట్లాడి "నా కుమారుడా బాషా ఇకనుండి నీ పాపాలు క్షమింపబడినవి కావున నీవు నా మందిరంలో ఉండి నా సేవ చేయమని చెప్పారు" నాకు సేవ చేయటం అంటే ఏంటో నాకు తెలియదు. యేసుప్రభువు నాతో మాటలాడుతున్నా నేను అంతా అబద్ధం అనుకొనేవాడిని అలాంటి సమయంలో ప్రభువు నాతో మరల మాట్లాడి ఇలా అన్నారు. "నా కుమారుడా నువ్వు నా సేవ చేయనిచో నేను నీ ఆత్మని దుష్టుల చేతికి అప్పగించెదను అనగా నేను నీ సేవ చేస్తాను ప్రభువా అని ఒప్పుకున్నాను. ఈ విషయాన్ని నా తల్లిదండ్రులకు చెప్పగా వారు నన్ను విడిచిపెట్టారు. అప్పటినుండి నా బాధ్యతంతా నా ఆత్మీయ తల్లియైన దెబోరమ్మగారు తీసుకోని పరిచర్య ఎలా చెయ్యాలో ఉపవాస ప్రార్థనలు ఎలా చెయ్యాలో నేర్పిస్తూ ఉండేవారు. అలా నేర్చుకుంటూ ప్రభువు సన్నిధిలో ఎదుగుతూఉన్నాను. నేను దేవుని సేవ చేయడానికి నిర్ణయించుకొన్న విషయం తెలిసిన నా బంధువులు నన్ను చంపాలని 7 సార్లు ప్రయత్నించారు. ఈ సంగతులు జరిగిన తదుపరి నా ఆత్మీయ తల్లి నన్ను బైబిల్ కాలేజీకి వెళ్ళివిద్యనభ్యసించమని చెప్పినప్పుడు వెంటనే దానికి నేను అంగీకరించి ప్రభువు  సన్నిధిని ప్రార్థించి బాప్తిస్మము పొంది నా పేరును సయ్యద్ ఇస్సాకుగా మార్చుకొని బైబిల్ కళాశాలకు వెళ్ళి Dipth నుండి Mth వరకు బైబిల్ విద్యనభ్యసించాను. దాని ఖర్చంతా కూడా నా ఆత్మీయ తల్లిగారే భరించారు. నేను కళాశాలలో ఉండి ప్రార్థిస్తుండగానే నా తల్లి రక్షించబడ్డారు. ఇప్పుడు దేవుని కృపను బట్టి నా కుటుంబమంతా కూడా ప్రభువుని నమ్మారు. నేను నా విద్యను పూర్తిచేసిన పిదప అనేక మంది ప్రజలు దేవుని గూర్చి ఆయన జ్ఞానమును గూర్చి తెలియక నశించిపోతున్నారు. వారి కొరకు విజయవాడలో 2010 సంవత్సరములో 77 మంది విద్యార్థులతో మోరియా బైబిల్ కళాశాలను స్థాపించి వారికి సాయంత్రం క్లాసులు

ప్రారంభించాను. క్లాసులు విని చాలామంది స్పందించి మరలా రెండవ బ్యాచ్ 30 మంది విద్యార్థులతో ప్రారంభించాను. అందులో ఒకరు విద్యార్థి రాంబాబుగారి ద్వారా చల్లపల్లిలో కూడా బైబిల్ కళాశాలను ప్రారంభించాను. ఇలా అనేక మంది ప్రజలను ప్రభువు వైపుకు త్రిప్పి వారిచే సంఘాలను కూడా కట్టాలని చాలా భారంతో ప్రార్థిస్తున్నాను. మా కుటుంబం గూర్చి, నేను చేస్తున్న పరిచర్య గురించి ప్రార్థించండి. ఈ సాక్ష్యంను దేవుడు దీవించును గాక.

ఎందుకోనన్నింతగా నీవు ప్రేమించితివో దేవా.... అందుకో నా దీన స్తుతిపాత్ర హల్లెలూయా, యేసయ్యా

ఆమెన్..

# నా బలము, నా గానము నా రక్షణ యేసే, ఆయనను వర్ణించి స్తుతించెదను.

**మనోజ్‌కుమారి చోప్రా, పంజాబ్.**

"అప్పుడు సమ్సోను యెహోవా ప్రభువా, దయచేసి నన్ను జ్ఞాపకుము చేసికొనుము. దేవా దయచేసి నన్ను జ్ఞాపకము చేసికొని నన్ను బలపర్చుము". న్యాయాధిపతయి 16:28

ప్రభువు గొప్ప దేవుడు ఆశ్చర్యకరుడు. ఆలోచనకర్త. బలవంతుడగు దేవుడు. నిత్యడగు తండ్రి సమాధాన కర్త. ఆయన బలవంతుడు నగుక బలమిచ్చే సామర్ధ్యం గలవాడు. సాలోమోను జ్ఞానం అడిగాడు. జ్ఞానం వివేకం రెండూ యిచ్చారు. నేను బలము శక్తి అడిగాను, అదినాకిచ్చి ప్రపంచం గుర్తించే ప్రత్యేక వరం బలమునిచ్చి దేవుడిచ్చే ఆశక్తిని గూర్చ సాక్షం చెప్పు ధన్యతనిచ్చారు. నాపేరు మనోజ్ కుమార్ చోప్రా. ఇండియా అంతటలో బలమైనవాడను. ఆసియాలో బలమైనవాడను ప్రపంచంలో 14వ బలమైనవాడిగా ఆ ప్రభువలే నిలిపి గౌరవాన్ని పొందు ధన్యత నిచ్చారు. నా ఎత్తు 6 అడుగుల 2 అంగుళాలు బరువు 352 పౌనులు. నాకుమారుడు 18 సంవత్సరా వయస్సులో 372 పౌనులు బరువున్నాడు. ఎన్నో కాంపీటీషన్లలో

ప్రపంచమంతా పర్యటిస్తున్నాను. గత 7 సంవత్సరాలుగా నాకు పోటీ ఎవరూలేరు. నేను ఒక పంజాబీ హిందూవుగానే జీవించాను. నాకు ఒక కుమార్తె ఒక కుమారుడు కల్గారు. పెద్ద గౌరముగల కుటుంబములో దర్జాగా జీవించే రోజులో ఒక వ్యక్తిని నా బలమంతటితో కొట్టాను. అతను క్రిందపడి లేవలేదు.

నీరు జల్లాను. ప్రమాద పరిస్థితి ఎదుర్కున్నాడు. పోలీసు కేసులో ఇరుక్కుపోయాను. నా జీవితం తారామారైంది. జైలుపాలయ్యాను. నా పాప నాన్నగారెక్కడున్నారు అని అడిగి ఏడ్చేది. మా తల్లిదండ్రుల పరువుపోయి నా భవిష్యత్తు నాశనమయిందనే బాధలో చాల దుఃఖపడేవారు. మా పరిస్థితి గమనించి నా బాధను తొలగించు ప్రయత్నంలో ఒక పాస్టరుగారు బైబీలు తెచ్చి చదువుకొమని యిచ్చారు. నీనొక హిందూ మతస్తుడను. నీనెందుకు చదవాలి? పాస్టరు నన్ను చేరి మంచి జీవితం నీకు దేవుడిస్తారు. బైబీలు నమ్ముకో అని చెప్పారు. నాకు చిరాకుతో చాల తలనొప్పి కల్గింది. నా మనస్సు బాధతో బరువైంది. నన్ను స్వకీయులు స్నేహితులు అసహ్యంచుకొను ఒంటరి జీవితం జైలులో గడిపాను. నా స్నేహితుని బ్రతిమలాడి అడిగాను. ఒక బాటిల్‌లో నీరు తెచ్చి జైలులో నాకివ్వగలవా. ఆ రోజు తలనొప్పితో నున్న సమయంలో పాస్టరు ఎదురయ్యాడు. ఈ వ్యక్తి యేసు పేరు నా ముందు ఉచ్చరించినట్లయినా నా మనస్సులో నమ్మకం వుంచుకోగలనని తలంచగా సరిగ్గా యేసు సమర్థత వివరించుట నాకాశ్చర్యం కల్గించింది. నాకు ప్రార్థించానలే మనస్సు కల్గింది. ప్రభువా, నీవు నాకు మూడు వరాలనివ్వాలి. మొదటిగా నీవు నన్నుక్షమించాలి. రెండవదిగా నన్నందరూ ద్వేషిస్తున్నారు. నన్ను అందరూ ప్రేమించగల ప్రసన్నత నేను పొందే భాగ్యమివ్వండి. నీనొక అతి బలాద్యుడిగా శక్తి సంపన్నుడిని కావాలి అనుగ్రహించండి. వాక్యము ద్వారా దేవుడు నాతో సూటిగా మాట్లాడారు. నాలో నమ్మకము కల్గించి నా జీవితాన్ని తారుమారుచేసారు.

“నాకు మొఱ్ఱ పెట్టుము. నేను నీకు ఉత్తరమిచ్చెదను. నీవు గ్రహింపలేని గొప్ప సంగతులను గూఢమైన సంగతులను నీకు తెలియజేతును”.

యిర్మియా 33:3

నేను క్రమంగా 6 నెలలు ప్రార్థించాను. దినదినము ప్రభువు నాకు కావలసిన ఆదరణ ధైర్యము నమ్మిక విశ్వాసము కల్గించి బలపర్చారు. నా భార్య బైబీలును నమ్మి

చదువుట కారంభించింది. 15 గంటలు దేవుని ఘనపర్చుట ధ్యానించుట ఒకరోజులో వినియోగించుట ఆసాధ్యమే. నేడు ఆమె ఎంతో గొప్ప దైవ భక్తురాలిగా ప్రజలను ఆశ్చర్యపరుస్తుంది. బైబీలులో ఏ వాక్యం చెప్పినను అది ఏ అధ్యాయమో, ఏ పుస్తకమో ఏ వచనమో చెప్పగల సమర్ధత గలది. వాక్య జ్ఞానంతో నింపబడిన స్థితి అమెరికా నుండి విచ్చేసిన జాయిస్‌మేయర్ ప్రాంక్లిస్ గ్రహెంగారి లక్షల శ్రోతల సమక్షంలో ఆశ్చర్యం కల్గించింది. కొన్ని లక్షల బైబీళ్ళ పంచుటలో మేము సేవచేయు ధన్యత పొందగా దేవుని స్తుతించి ఘనపర్చుచున్నాము. నా పాప అమెరికాలో ఒక్క సంవత్సరం చదివిన విద్య వల్ల అమెరికా జీవనం నచ్చక ఇండియా చేరింది. నాకుమారుడు నేడు అమెరికాలో విద్యనభ్యసిస్తూ ఉపవాసంతో దైవధ్యానంతో వుంటాడు. వాక్యాలు కంఠత నేర్చుకుంటాడు. 91వ దావీదు వల్లించుకుంటాడు. నేను నా కుటుంబము నేడు దేవుని సేవిస్తున్నాము.

నా పాపాలు క్షమించాడన్న నిశ్చయంత ద్వారా నా మొదటి కోరిక నెరవేర్చారు. రెండవదిగా నన్ను ఏకాంతంలో అవమానంను కొట్టివేసి అందరూ ప్రేమించి గౌరవించే తరుణాన్ని యిచ్చారు. నేను జైలు నుండి బెయిలు ద్వారా బయటపడ్డాను. క్రీస్తు నెరిగిన భక్తుడినయ్యాను, నా స్నేహితుడి ఆహ్వానం వల్ల బెంగుళూరులో మొదటిగా స్పోర్ట్స్‌డే రోజు నేను చేయగల్గిన సమర్ధవంతమైన ఫీట్స్ చేయుటకు ఆహ్వానం వచ్చింది. నేను యిచ్చిన ప్రదర్శనను బట్టి 2000 మంది విద్యార్ధులు కేరింతలతో స్వాగతం కల్గారు. ఫోటోలు తీసుకున్నారు. ఆటోగ్రాఫ్ అడిగారు. నాలో ఉండే సమర్ధత దేవుడిచ్చినందో బైబీలులో సరిపోనుకిచ్చిన అసాధారణ శక్తిని నాకిచ్చి అనేకులు ఆశ్చర్యపడే రీతిగా దీవించి కనికరించారు. నేను నును ప్రముఖ ఆటగాడ్ని కాదుగానీ, ప్రముఖునిగా ప్రపంచమంతా ఉత్సాహ భరితంగా అందరిని ఉద్రేకవంతుల్ని చేస్తూ అన్ని సంస్కృతుల వారిని కలిస ముఖ్యంగా యువజనులందరికీ ఆనందం కల్గిస్తున్నాను. యవ్వనస్తులను వారి అందమైన కలలు నెరవేర్చుటకు స్పూర్తినిస్తే ఉత్తమపౌరులు కాగలరని నా ఆకాంక్ష. ప్రతి సమాజములోని వారికి విజయవంతంగా జీవించే కుటుంబ విలువను గౌరవ ప్రధంగా జీవించే స్పూర్తిగల సందేవాలనందిస్తారు అంటూ అందరూ ప్రశంసించేందుకు కారణమేమనగా జీవితానికి ఔనని చెప్పాలి. డ్రగ్స్ వద్దు అని చెప్పాలి. భూమి మీద అనేక మూల గ్రామాలలో కూడా మత్తు ద్రవాలకు బానిసలై జీవితాన్ని వ్యర్ధం చేసికుంటున్నారు. నేటికి నేను 3000 స్కూళ్ళు, కాలేజీలు దర్శించాను.

తరగతులలో బయట కూడా నా సందేవృాలు వారికి సందేశనాత్మకంగా జీవితాన్ని ఆశావాదంతో ఎదుర్కొనే ధన్యత ప్రార్ధనా శక్తితో అందించుట ప్రభుని కృపయే. నా జీవితాను భవసాక్షాన్ని అనేక చోట్ల వివరించుట నాకు ప్రభువిచ్చాన అవకాశమే. ఏ పనినయినీ ఆరంభించుపుడెవరూ ప్రముఖులుగా నుండరుగాని గొప్ప ప్రముఖులుగా రూపొందుటకు మాత్రము మంచి ఆరంభం తప్పకకావాలి.

నేను ఎన్నో విషయాలు నేర్చుకొనుటకు జ్ఞానాన్ని సంపాదించుటకు, పెంపొందించుటకు మంచి భవిష్యత్తు కల్గియుండుటకు సాధ్యమైనంద ఉత్తమ ఆదర్శాలు గల మార్గాలన్నీ ఎన్నుకొని జీవితాన్ని సుఖమయం చేసికోవాలి. యిదే సందేశాన్ని అనుభవాలలో అందించి ఆనందం పంచుట నా ఆశయము. నాకు చ్ని పిల్లలలతో ముచ్చటించుట చాల ఆనందం కల్గిస్తుంది. వారు నాతో మాట్లాడినపుడు గొప్ప హీరోతో కలసినంత ఆహ్లోదాన్ని పొందుతారు. సూపర్‌మేన్‌గా గౌరవిస్తారు. యవ్వనస్తులంతా అవాక్కయి పోయే రీతిగా ఏమి తింటారు? పెద్ద ట్రక్ మోస్తారా? నా తండ్రి స్థానంలో నుంటరా? అని ప్రశ్నించుట నాకు చాల ఆనందం కల్గిస్తుంది. నేడు నేను అంతర్జాతీయంగా వేదికపై ప్రదర్శనలనివ్వగల్గుటకును ఆశావాదంగా ప్రోత్సాహాన్నిందిస్తూ హాస్యములతో అందరిని అలరిస్తున్నాను. నా వ్యక్తి గత అనుబవాలు విజయాలు, అపజయాలన్నీ యితరులకు ఉపయోగిస్తున్నాయి. ఎన్నో సవాళ్ళకు ప్రోత్సహం కల్గించుట ప్రభువు నాకిచ్చిన తలాంతని స్తుతిస్తాను. నేను వేదిక ఎక్కి చేస్తున్న ఫీట్స్ చేస్తూ కేరింతలలలో శ్రోతలు ఆనందించుట చాల సంతోషం కల్గిస్తుంది. ఎన్నో విదేశాలు పర్యటించు ధన్యత పొందాను. అమెరికా, ఆస్ట్రేలియా, దక్షిణ ఆఫ్రికా, కెన్యా, గ్రీస్, డెన్‌వార్క్, వియత్నాం, ఈక్వేడర్ థ్యాయ్‌లాండ్ యింకా ఎన్నో ప్రాంతాలలో ఫీట్స్ చేసి అందరినీ ఆశ్చర్యపర్చాను.

Fun facts abow manoj chopre,

Indian's strongest man,

Asia's strongest man,

World's 4th strongest man, యీ బిరుదులన్నీ దేవుడు నాకందించిన బహుమానాలేనని తలంచి దేవుని స్తుతిస్తాను.

నేను చేయుటకు సమర్ధత గల ఫీట్‌లిస్ట్ :-

1.వేడినీటి సీసా పగులగొట్టుట

2. టెలిఫోన్ డైరక్టరీ పెద్ద బైబీలు సైజు పుస్తకము మధ్యగ చించుట.

3. కార్ లైసెన్సు ప్లేటు మధ్యకు పగులగొట్టుట.

4. ఇనుపరాడ్ మధ్యకు వంచుట.

5. గుఱ్ఱపు నాళము గొట్టం వంచుట.

6. సోడా క్యాన్ పగులగొట్టుట.

7. పెనమును చేతితో చుట్టుట.

8. బేస్‌బాలు బేట్‌ని విరుగగొట్టుట.

9. ఇనుపరెంచ్ వంచుట.

10. జైలులో వాడు చేతి సంకెళ్ళు విరుగగొట్టుట.

11. యిద్దరి వ్యక్తులను రాడ్‌పై ఊపుట.

డబ్ల్యూ.డబ్ల్యూ.యి. పోటీ కుస్తీలలో ఆసియవాడిగా విశ్వవిద్యాలయములో ఎన్నికగుట. ఏథెన్స్ గ్రీక్ 2004 ఒలింపిక్స్‌లో ఆహ్వానమందుకొనుట.

కెనడాలో ప్రంచ బలమైన వ్యక్తుల పోటీలో పాల్గొనుట.

ఒకటిన్నర లక్షల ప్రజల ముందు ఇండియాలో ఇతర దేశాల్లో వేదికపై ఫీట్స్ చేయుట.

4 మిలియన్ల యువతకు సందేశాలిచ్చుట. ఈ అనుభవలన్నీ ప్రభువిచ్చిన తలాంతుల ద్వారా సాధ్యమయ్యాయి. యేసే నిజరక్షకుడని నమ్మండి. ఆయనకే స్తుతి. ఆమెన్.

# నా గతిని స్థితిని మార్చిన క్రీస్తు నా రక్షకుడు.

సంగీతజైన్.

మత్తయి 11:28



"ప్రయాసపడి భారము మోయు సమస్త ప్రజలారా నా యొద్దకు రండి. నీను విశ్రాంతి కలుగజేతును".

నాపేరు సంగీత జైన్. నా జీవితములో సంభవించిన మూడు ఘట్టాలను సాక్షముగా మీతో పంచుకోవాలని ఆశిస్తున్నాను. నేను జైనుల మతస్తురాలిని. పూజలు చేయు కుటుంబుమలో జన్మించిన 10వ యేట నా జీవితంలో మరపురాని అనుభవము ఏదనగా, ప్రపంచములో నాకేదీ చింత అనేది లేదన్న మంచి వయస్సులో నా తల్లిదండ్రుల కారు వెనుక సీటులో కూర్చున్నాను. ఆ క్షణంలో నా చుట్టూ డాక్టర్లు, అంబులెన్సులుండుట చూచాను. అంతేకాదు వారి మాటల్లో నేనిక నడువలేనని చెప్పగా విన్నాను. అప్పటి వరకు నేను కేరింతలతో ఆడుతూ పాడుచూ పరిగెత్తుతూ నృత్యం చేయగల సమర్ధవంతురాలిగా జీవించాను. కారు ప్రమాదంలో నా కాళ్ళు పనిచేయనందున జారెడు కుర్చీకి పరిమితమయ్యాను. నా జీవితము తారుమారైంది. రోడ్డుపై అగి నన్ను చూచి జాలిపడేవారు. నిరుత్సాహం నన్ను ఆవరించింది. అందరి వింత చూపులు నన్ను చాల బాధించేవి. నా కలలు ఫలించవని గ్రహించాను. నీనెందుకు పనికిరాని జీవితం జీవించాల అని దుఃఖిచేదానను. సరిగ్గా నేను 12వ గ్రేడ్ చదివే రోజుల్లోయవ్వనస్తుల అందాల పోటీలో పాల్గొనాలనే ఆహ్వానమందింది. అది మిస్ఇండియా పోటీలవంటిది. వాషింగ్టన్‌లో జరుగునని తెల్పారు. 20 సంవత్సరాలలోపు వయస్సున్న వారికే పరిమితము. నేనయితే అనర్హురాలనని తలంచగా మా తల్లిదండ్రుల ప్రోత్సాహం వల్ల ప్రార్ధన ద్వారా దేవుని చిత్తాన్ని గ్రహించి పోటీలలో పాల్గొనమని ధైర్యం తెలిపారు. దేవుడు సూటిగా నాతో మాట్లాడారు. నీకు నేనిచ్చిన తలాంతులనుపయోగించుకో.

ఫలితం పొందినపుడు నాకివ్వవలసిన మహిమను నాకందించు చాలునన్నారు. దేవుడిచ్చిన ప్రతి మంచి చెడు అనుభవాలకై కృతజ్ఞత తెలుపమన్నారు ఎందుకనగా అన్ని పరిస్థితులు దేవుని అధినంలో గలవు. మా యింటికి 2గంటల దూరంలో

ఆపేజింటు జరిగే స్థలము నిర్ణయమయింది. నేను కొన్ని అవసరమై పూర్తి చేయవలసినవి యింటి వద్ద మరిచిపోయాను. సరిగ్గా సాయంత్రం 6 గంటలకు గమ్యం చేరగా భోజనం పెడ్తారని తలంచాను. కానీ నాకేమి భోజన సదుపాయాలునివ్వలేదు. తెల్లవారి ఆకలితోనే లేచాను. నాకు చాల భయము ఆందోళన అధికమైంది. నా గదిని వారంతా మరిచిపోయారు. పోటీ సమయంలో ఇంట్వర్వ్యూ ఆరంభమైంది. దానికై 25% మార్కులుంటాయి. నాముందుగా ముగ్గురు న్యానిర్ణేతలున్నారు. 5 నిమిషాలలో ఏదైనా ప్రశ్నించవచ్చును. వారికి కరచాలనం చేసాను. ఎలా వున్నారని గ్రీటింగ్స్ తెలిపాను. అన్ని మర్యాదలు పూర్తయిన వెంటనె ఒకరు ప్రశ్నించారు. “నీవైతే జారెడు కుర్చీలో ఉన్నావుకదా యిక్కడెందుకున్నావు?” అన్నారు. నాకు ఆకలిగా ఉంది, వణకు పుడ్తుంది నిద్ర వచ్చేస్తుంది. ఇక ఏడ్చుటకారంభించాను. నాతోపాటు పోటీకి వచ్చినవారు 30 మందిలో నేను మాత్రమే వీల్‌ఛైర్‌లో కూర్చుని వున్నానని ఆ రీతిగా ప్రశ్నించారా? అని తలంచాను. ఆ తర్వాత ఏడ్పు ఆపాక నేను నాగది చేరి అమ్మకు ఫోన్ చేసాను. జరిగిన అనుభవం ఆమెతోచెప్పగానే ప్రతి పరిస్థితికి అన్ని సమయాల్లో దేవునికి కృతజ్ఞత తెల్పాలమ్మా అని హెచ్చరించగా, పేలవంగా అతిస్పష్టంగా ప్రభువా నీకు వందనాలయ్యా అని నోటితో ఒప్పుకున్నాను. చివరి ఘట్టము వేదికపై అందరూనిలిచి పరీక్షించబడు సమయం వచ్చింది. ఒక్కొక్కరి పేరు చదువుతున్నారు. కనీసము 8మందిలో ఒకరిగా వస్తే అదే చాలని ఆశించాను. నా గుండె గాబరాగా కొట్టుకుంది. ఆత్రంగా ఉన్నాను. ఆ తరుణంలో 7వ వ్యక్తి పేరు తెల్పారు. సరిగ్గా నా ప్రక్క అంతంగా వున్న అమ్మాయిని పిలుస్తారేమోనని తలంచుచున్న సమయంలో నాపేరు పిలిచారు. ఆశ్చర్యంతో దేవుని స్తుతించసాగాను. నా 8వ స్థానం నుండి నాల్గవ స్థానంలో నిలిచాను. దేవుడు అదృశ్యంగా సహాయం చేస్తున్నారు. ప్రతి అడుగులో సహాయం దొరికింది. ఏమి జవాబు చెప్పాలో ప్రభువే తెలుపుతున్నాడా. ఆయన రాజ్యాన్ని నీతి మొదటే వెదకితే మిగిలనవన్నీ ప్రభువిస్తారన్న మాట సత్యము. అంతేకాదు అడుగుము నీకిస్తాను. నీపట్ల నాకున్న ఉద్దేశ్యలన్నీ నాకు తెలుసు. అవి నీకు మేలుకరమైనవన్నారు.

నా పట్ల నిజమగుట నాకు ఆశ్చర్యము ఆనందం కల్గించాయి. ఏమి చేయాలో ప్రభువే నేర్పిస్తున్నారు. క్రమంగా మూడవస్థానము ఆ తర్వాత రెండవస్థానములోనున్న పేర్లు పలుకుట వింటూ వింతనాశ్చర్య పడే సమయంలో నాకన్నా అందమైన వనిత పొడుగ్గానున్నమ్మాయి పేరుంటుందని ఆలోచించాను. నాకు రెండవ స్థానము వస్తుందనె

ఆశపడ్డాను. రెండవస్థానంలో నాకు వస్తుందని తలంచిన పేరు చదివేసరికి నా ఒక్కపేరు మిగిలిందని గ్రహించాను. నా కళ్ళనిండా నీళ్ళు నిలిచాయి. ఎంతో అందమైన వనితలు ఆరోగ్యంగా అంగవైకల్యం లేనివారుండగా నేను మొదటి స్థానంలో నిలిచి ప్రప్రథమంగా వాషింగ్టన్ చరిత్రలో మిస్‌టీన్‌గా ఎన్నికకాగలనని నా కలలోకనీసం తలంచనేలేదు. యిది నా ఒక్కదాని విజయము కాదు. అది నా పరలోకపు తండ్రిదే యీ విజయమని నమ్మాను. వెంటనే నన్ను గెలిపించిన ఒక జడ్జిగారితో ప్రశ్నించాను. "నేను మీరడిగిన ప్రశ్నకు ఏడ్చానుకదా! నన్నెలా గెలిపించారండీ అనగానే "అమ్మా, అందరిలో నీకే ఎక్కువ మార్కులు వచ్చాయి. ఎన్ని కఠిన ప్రశ్నలు ప్రశ్నించిననూ నీ కళ్లు, కన్నీళ్ళతో నిండిననూ ఎంతో ధైర్యము, బలంతో చెప్పిన జవాబులు మాకు ఆకర్షించాయి" అన్నారు. మా అమ్మ నాకిచ్చిన సలహాను బట్టి అన్ని సమయాల్లో కృతజ్ఞత తెల్పుట చాల అవసరమని ప్రతి వ్యక్తి తెలిసికోవాలి. యిది నా విజయాని కిటుకు. రాజు హృదయాన్ని నదీ ప్రవాహంగా త్రిప్పగల దేవుడు జడ్డి హృదయాలలో కృప నుంచాడు. ఈ గొప్ప అనుభవంనకు ముందు మా జీవితాలను క్రీస్తు రక్షించిన విధము ఆశ్చర్యం కల్గిస్తుంది. గతంలో 10 సంవత్సరాల వయస్సులో నేను ఎదుర్కున్న కారు ప్రమాదంలో నాకిక జీవితమే లేదని తలంచాను. నా జీవితంలో ఎదుర్కున్న గొప్ప అనుభవాలేనన్ను చాలధీరురాల్నిగా నలిపింది.

**మాకుటుంబ రక్షణాభవం**

మా కుటుంబము సదాచారాలు ఆచరించే జైనుము. మా కారుప్రమాదం పేపర్లలో ప్రచురించుట టి.వి. వార్తలు ద్వారా ప్రజలకు తెలియుట వల్ల ప్రపంచమంతా మా కోసం ప్రార్థించింది. కొందరు ప్రార్ధనలు పంపించి యిది రోజూ చదివితే మీ పాపకు స్వస్థత లభిస్తుందని తెల్పేవారు. మా తల్లి ఉదయమునుండి రాత్రివరకు అన్ని దేవతలకు ప్రార్థలను చేసేది. ఏ మార్పు సంభవించలేదు. మా అమ్మకు తలనొప్పి చాల తీవ్రంగా ఉండేది. అందరూ పంపిన ప్రార్థనలు చేయుటమానేది కాదు. చాల బాధతో ఒత్తిడితో నలిగిపోయి దుఃఖంతో గడిపేది. మా తల్లి దండ్రులు వేలకొలది డాలర్లు దానం చేసి పుణ్యం సంపాదించదలిచేవారు. డబ్బు ద్వారా పూజలు చేస్తే నాకు స్వస్థత లభిస్తుందని ఆశించేవారు. విచారము, ఒత్తిడి ఆవరించి విచారంతో గడిపేవారము.

## క్రీస్తు నమ్మిన విశ్వాసితో పరిచయం

ఒకసారి క్రీస్తును నమ్మిన వ్యక్తి మా యింటికి వచ్చి ఆయన నామంతో ప్రార్థించాడు. క్రీస్తు గూర్చి సువార్తను వివరించి స్వస్థతకై ప్రార్ధన చేసాడు. నాకయితే దేవుడికి నాపై కోపం కలుగటను బట్టి నన్ను జారెడు కుర్చీలో జీవించమని నిర్ధేశించారని తలంచేదాన్ని. పాపము వల్ల కర్మ అని సరిపెట్టుకున్నాను. కానీ క్రీస్తు ప్రభువు ప్రేమామయిడనియు, క్షమించువాడనియు, దయగలవాడు, నా కొరకై మరణించేటంత ప్రేమ కనపర్చాడని చెప్పారు. నాకు ఆయన మాటలన్నీ నమ్మదగినవిగా ఎంచి యేసును గూన్చి తలంచేదాన్ని. ఆయన ప్రేమ క్షమగలవాడని తెలిసికున్నాను. ఆయన ఒక క్రైస్తవ కుటుంబాన్ని పరిచయము చేయగా వారు మమ్ములను క్రైస్తవులు ఆరాధించే ప్రార్ధనా మందిరానికి ఆహ్వానించారు. మా తల్లిదండ్రులకు చర్చికి వెళ్ళుటకు అయిష్టత కల్గినను నా స్వస్థత కొరకై తగ్గించుకొని ప్రతి ఆదివారమే, బుధవారము చర్చికి వెళ్ళేవారము. కొన్నిసార్లు వారితో సూటిగా చెప్పేస్తే మంచిదని ఇక రాలేమని తెల్పాలనుకొనేవారము. ఒక రాత్రి మా తల్లిదండ్రులతో నేను కూడా ప్రార్ధనకు వెళ్ళాము. వారు హృదయంలో మౌనంగా ప్రార్థించారు.

" యేసూ, నీవే నిజమైన దేవుడైనచో ఈ రోజు మిమ్ములను కనపర్చుకోవాలి, లేనిచో ఇక ఎన్నటికీ మేము మీ సన్నిధికి రాము అని తెల్పాము. నేను కూడా నా తల్లిదండ్రుల కొరకు ప్రార్థించాను. "యేసయ్యా, నాకయితే నీవే నిజమైన దేవుడవనే దృఢనమ్మకముంది. నా తల్లిదండ్రులకు ఈ రోజే మీ ప్రభావాన్ని తెలియపర్చండి. లేకపోతే వారు తిరిగి నన్ను చేరుకోలేరు. మరి చర్చికి రామన్నారు అని దీనంగా భారంతో ప్రార్థించాను. చర్చి ఆరాధన పూర్తికాగానే వేదిక మీదకి ముందుగా రమ్మని ఆహ్వానించారు. కొందరు స్త్రీలు నన్నుచుట్టుముట్టి ప్రార్థించారు. నన్ను ప్రార్థించమని తెల్పారు. "యేసూ, నేను నిన్నుప్రేమిస్తున్నాను. నేనీ రీతిగా ప్రార్థించుటకు ప్రయత్నించగానే నేను మాట్లాడుటకు తడబడి మాటరాలేదు. నాపైకి పరిశుద్ధాత్మ అభిషేకం ఆవరించిందని తెల్పారు. మా తల్లిదండ్రుల కేమి అర్ధము కాలేదు. అది పరిశుద్ధమైనది గనుక పర్వాలేదని తలంచారు. కొందరైతే అది పవిత్రమైనది కాదు దురాత్మగా తెల్పారు. ఆ దుర్మాత్మను వదిలించాలంటే ఉపవాసంతో ప్రార్థించాలని, అది తర్వాత ఆదివారంగా నిర్ణయించారు.

ప్రతి ఆదివారం కూడా మేమంతా చర్చికి వచ్చి ప్రార్ధన చేయగా ఏమి

మార్పు సంభవించలేదు. నాల్గవసారి మేము వెళ్ళినపుడు నా తల్లికి చాల కోపం వచ్చింది. చర్చి సభ్యులు దురాత్మను వదిలించుట లేదు. వూరకనే చర్చికి రావడం వ్యర్ధమని తలంచి ముందుగా నున్న వేదిక సమిపానికి రావాలని తానే ప్రార్ధించుకున్నది. ఆ రాత్రి ఒక వింత అనుభవం మా తల్లికి కల్గింది. ఆ రాత్రి అప్రయత్నంగా ఆమె రెండు చేతులు జోడించి మోకరించి ప్రార్ధించింది. పరిశుద్ధాత్ముడే అమ్మతో ప్రార్ధించే ఆత్మను నింపారు గనుక మంచి ప్రార్ధన చేయగల్గింది. “యేసయ్యా, నీవు నాకు కావాలి ప్రభూ”. ఆ క్షణంలో వెన్న కరిగిన రీతిగా ఆమె తల నుండి పాదము వరకు కరిగిపోయిన భావంతో క్రీస్తు ప్రసన్నత ఉనికి అద్భుత ప్రేమ భావంతో ఆవరింపబడింది. అది చెప్ప నశక్యమైన వింత మధురానుభూతిగా మాటలలో వర్ణింపతరం కాదని చెప్పింది. ఆ అనుభూతికై ఏమైనా చేయలనిపించగా 30 నిమిషాల వరకు దివ్యానుభవంతో మైమరిపోయింది. ఆమెకు పరిశుద్ధాత్మ తాకిడి వల్ల యీ వింత అనుభవం కల్గిందని అవగాహన కల్గి మాతో సాక్షం చెప్పింది. పరిశుద్ధాత్మ అనగా ఏమి? అని తెలిసిన క్రైస్తవ భక్తులను సంప్రతించగా అది దివ్యానుభవం ఉచితంగా లభించింది. దేవుని వరమని తెల్పారు. అంతేకాడు దీని వల్ల గొప్ప శాంతి, ఆనందం, ప్రేమానుభవంతో నింపబడగలరు గాని అది సృహా కోల్పోవుట జరుగదని స్పష్టంగా వివరించారు. కొన్నిసార్లు దైవనుగ్రహంతో దేవదూతలు భాషలో మాట్లాడు అనుభవం కలుగతుందని కూడా తెల్పారు. మా అమ్మకు వారు చెప్పిన పరిశుద్ధాత్మ వివరణ పూర్తిగా అర్ధము కానప్పటికీ చాల మంచి భావముగా పరిపూర్ణంగా అది అనుభవించాలన్న తీవ్ర తపన కల్గింది. ఒకరోజు మేమంతా స్కూలుకు వెళ్ళిన తర్వాత ఆమె పరిశుద్ధాత్మ అనుభవం సంపూర్ణంగా కోరుకొని ఏకాంతంగా ప్రార్ధించాలని నిర్ణయించుకున్నది. ఆమె మౌనంగా కూర్చుని కనిపెట్టు చుండగా నోరు కాస్త తెరచుకున్నది.

ఆమెకు ఆ క్షణంలో ఆమె తెలియని భాషలో మాట్లాడుటకారంభించింది. ఆమె ఏకంగా నృత్యం చేయసాగింది. అంత ఆనందంగా గంతులు వేసే అనుభవాన్ని ఎవరూ ఎన్నడూ చూడలేదు. అది దేవునివ్వ కల్గినదే దావదు వలనే నాట్యమాడి దేవుని స్తుతించుట యిదేనా! అనిపించింది. మేము స్కూలు నుండి వచ్చేసరికి ఆనందంతో ఉత్సాహంగా కన్పించింది. నా ప్రమాదము జరిగిన నాటి నుండి మా అమ్మ దుఃఖంతో చిరునవ్వు కూడ ఆచూడని మేము నవ్వుతూ కేరింతలతో నున్నఆమెను చూచి

ఆశ్చర్యపడ్డాము. మొదటి అద్భుతము మా నాన్నగారి గుండె స్వస్థత చూచాము. మా అమ్మ తన చేతిని నాన్న బలహీనమైన గుండెపై నుంచి ప్రార్ధించారు. గతంలో కొంచెము దూరము కూడా నడవలేని స్థితిలో నున్న మానాన్నగారు ఆ తర్వాత దాదాపు మైలు దూరం సునాయసంగా నడిచారు. మా అమ్మలో గల మార్పును బట్టి మా పెద్దక్క కూడా ఆత్మాభిషేకం కావాలని కోరుకున్నది. ఆమె కూడా ఆసక్తితో ప్రార్ధించగా పరిశు ద్ధాత్మ అభిషేకాన్ని పొందగా పెంతుకొస్తు పండుగనాడు వారు అన్య భాషలలో మాట్లాడారు. అంతా ఆశ్చర్యపడిన వాక్యము నిజమయింది. వీరందరి అనుభవాలు నాలో చైతన్యము కల్గించగా నాకు కూడా యీ అనుభవం కావాలిన ఆశించాను.

నా నోరు తడబడి ప్రార్ధన ఆగిపోయింది. దురాత్మ ప్రభోధమని తలంచానుగాని ఒక దైవజనుడు 2 గంటలు ఫోనులో నా కొరకు ప్రార్ధించి, యిది పరిశుద్ధాత్మ అనుభవమేనని స్థిరపరిచారు. దేవుని స్తుతించాము. అంతలో నేను కూడా అన్యభాషలలో మాట్లాడు అనుభవాన్ని పొందాను. చర్చి వారంతా దైవాత్మను దురాత్మను గుర్తించలేని వారయ్యారు. గతంలో నేను మా తల్లిదండ్రులు చర్చి మానుకోకుండా రావాలనని చేసినప్రార్ధన ఆలకించారు. మా అందరికి పరిశుద్ధాత్మను దయచేసారు. ఆ తర్వాత రెండవ అక్క, నాన్నగరాఉ కూడ ఆత్మతో నింపబడుట మాకు పరమానందాన్ని కల్గించింది. మా కుటుంబమంతా వింతైన ఆనందం, శాంతి ఉత్సాహంతో నుండుట చూచి యితరులంతా గొప్ప ఆశ్చర్యంతో ప్రశ్నించేవారు. గత నాలుగు సంవత్సరాలుగా లేని ఆనందం ప్రభువు మాలో నిలిచి నందున మాకు గొప్ప మార్పు కల్గింది. హల్లెలూయా. నాకు ఒక చిన్న తమ్ముడు 5 సంవత్సరాల నుడి వాడి ఆనందం మా ఆనందంలో ఆధారపడి ఉండేది. కాని 13 సంవత్సరాల వయస్సు వచ్చేసరికి మూత్రపిండాల వ్యాధి సోకి చాల బాధపడేవాడు. డయాలసిస్ అవసరమని డాక్టరు తెల్పారు. 3 సంవత్సరాలు మాత్రమే జీవించగలడని తెల్పారు. సాధారణ కిడ్నీలు 0–150 మిల్లీ గ్రాముల ప్రోటీను ఉత్పత్తి చేయగా మా తమ్ముడు 9000 మి.గ్రాములు ప్రోటీన్లు యూరినులో బయట పడుట బాధ కల్గించింది. డాక్టర్ల అంచనా తారుమారు చేస్తూ క్రీస్తుపై ఆధారపడి ప్రార్ధించగా ఆయనను నమ్ముకున్న వారెవరూ సిగ్గు పర్చ బడరనే సత్యాన్ని నమ్మినందున చివరకు రోజులు 6 మి.గ్రా వరకు ప్రోటీన్లు ఉత్పత్తికి మార్పు కల్గి ఆరోగ్య వంతుడయ్యాడు. ఆ తమ్ముడు ప్రార్ధించి పరిశుద్ధాత్మను పొందుకోగల్గాడు. డాక్టర్లు నేడు ఆరోగ్యంగా వున్న తమ్ముడిని చూస్తూ మీ దేవుడు

అద్భుతము చేసారని ఒప్పుకున్నారు. నన్ను మాత్రము యింకనూ జారెడు కూర్చికి పరిమితమయ్యానని నీ దేవుడు నిన్ను స్వస్థతపర్చలేదేమి? అని ప్రశ్నించగా, ఆయన సమయంలో నన్ను కనికరించగలనని చెప్పేదానను.

నాకు సరిగ్గా 15 సంవత్సరాల వయస్సు వచ్చినపుడు ప్రభువు మా అమ్మకు ఒక వాగ్దానాన్నిచ్చారట. నేను ఆమను స్వస్థపరచకమునుపే మిలియన్ల ప్రజలు ఆమెను గూర్చి తెలిసికుంటారని తెల్పారట. సాధారణ వ్యక్తిగా జీవించు నాకెట్లు సాధ్యమగును. ఏదెట్లున్ననూ, నేను వాషింగ్‌టన్ పేజేంట్ సమయంలో మిస్‌టీన్ పోటిలో ప్రధమస్థానాన్ని పొందగా నా కథంగా టెలివిజన్‌లోను వార్తా పత్రికలోను ప్రపంచమంతా మిలియన్ల ప్రజలు నా గూర్చి తెలిసికొనగల్గారు. ప్రభువిచ్చిన మొదటి వాగ్దానము నెరవేరగా, రెండవ వాగ్దానం నా స్వస్థత కూడా ప్రభువే చేయగలరనే నిరీక్షణ కల్గియున్నాను. మరోక నూతన వాగ్దానమిచ్చారు. మమ్ములను ఆత్మ పూర్ణులుగా చేయగల్గారు గనుక స్వస్థతా వరాన్ని ప్రసాదించి మేము చేతులుంచి ప్రార్ధించువారికి స్వస్థత పొందు ధన్యత లభిస్తుందనియూ, ఆ తర్వాత నాకు స్వస్థతనివ్వగలరని తెల్పారు. మేము మా కుటుంబము యెహోను నావలె ప్రభువునె సదా సేవించగలమని నిబంధన చేసికోగల్గాము. కొన్ని నెలల తర్వాత మా దేవము ఇండియాకు ప్రయాణమయ్యాము. మాస్వకీయులు మధ్య సాక్షమివ్వాలని ఆశించాము. మేమే రక్షింపబడిన తర్వా ఇండియా ప్రయాణంలో తోడుగా వుంటాననియు, దూతలను కావలియుంచి రక్షించగరని ప్రభువు అభయమిచ్చారు. దూతను ముందుగా నడిపించి, మా నోట ప్రభుమాట వుంచగలమని తెల్పుటను బట్టి బహూ ధైర్యంతో ఆనందంతో మా ప్రయాణము కొనసాగించాము. ఆయన వాగ్దానమిచ్చి నెరవేర్చే దేవుడని నమ్మాను. దేవుడు సర్వశక్తిమంతుడు బలవంతుడైన ప్రభువనకేమి అసాధ్యము కానేరదు.

ప్రతి బోధలో వ్యాధిలోన్ను వారిపై చేతులుంచి యేసు నామముతో ప్రార్ధించగా పరిశుద్ధాత్మ ఉనికి మీపై నిలిచి అన్య భాషల అభిషేకాము కల్గేది. అకస్మాత్తుగా ప్రతి వ్యక్తి పశ్చాత్తాపం కల్గుట, అసంకల్పిత చర్యగా దుష్ట శక్తులు దూరమగుట స్వస్థతలు సంభవించుట, వారంతా ఆత్మతో నింపబడి దేవుని స్తుతించి ఆరాధించుటను బట్టి మేము పరమానందభరితులమై దేవుని కీర్తిస్తున్నాము. ఈ రీతిగా ప్రతి సంవత్సరము ఇండియా వెళ్ళి అద్భుతమైన స్వస్థతలను జరిగించుట ప్రభువు చిత్తమైనందున అమెరికాలో స్వదేశంలో ఆయన సేవ చేయు ధన్యులమగుట దేవుని చిత్తముగా

తలస్తున్నాము. ముఖ్యముగా మేమే క్రీస్తు ప్రేమకు సాక్షులముగా ఎందరో స్నేహితులలో అపరిచితులలో సువార్త బోధించు భారంకల్గియున్నాము. భూదిగంతాలలో మేము సాక్షులముగా నుండాలని 2002లో వేసవిలో వాగ్దానము పొందాము. ఈ రీతిగా ఎన్నో సంఘాలలో ఆస్పత్రులలో మారుమూలకు గ్రామాలలో వ్యాపారసధ్ధలలో వీధిమూలలలో మార్కెట్టు స్థలాలలో చేయు ప్రసంగాలన్ని ప్రజలు ఆసక్తితో వినుట ప్రభువు సిద్దపాటు యిచ్చుట వలననే సాధ్యమయ్యేది. వివిధ ప్రజల సమస్యలలో ఉద్యోగాలలో ఆర్థిక యిబ్బందులలో సకల రోగాలను స్వస్థతపర్చుటలోను మత్తుపదార్ధల బానిసలుగానున్న వారు విడుదల పొందుట. యివన్నీ యేసు దివ్య అద్భుత మధుర నామముతోనే సాధ్యములగుట విశేషము. 2005వ సంవత్సరములో నేను నా తల్లితో 5 వారాలు మిషన్ ట్రిప్‌గా విమానములో ప్రయాణము చేయుచుండగా నేను నా సోదరి మార్కెట్ పనిమీద వెళ్ళాము. సరిగ్గా 10 సంవత్సరాల వయస్సు గల బాలుడు శేఖర్ నన్ను సమీపించి కలువపూలు కొనమని అడిగాడు. అతని కండ్లు మామూలుగా కన్పించలేదు. అతని చూపులో దోషం కన్పించింది. నీకండ్లకు ఏమైనా లోపముందా? అని అడిగాను. కుడికన్ను పుట్టనప్పటి నుండి గ్రుడ్డిగా నున్నదన్నాడు. యేసు నామంతో ప్రార్ధిస్తే నీకన్ను బాగు కాగలదు బాబూ, నేను నీ కొరకు ప్రార్ధించనా? అని అడిగాను. నేను ప్రార్ధిస్తే యేసు నిన్ను బాగు చేస్తాడు అన్నాను. సైతాను నన్ను నిరుత్సాహపర్చాలని ప్రయత్నించాడు? ఒకవేళ జరుగక పోతే ఏమగును? కాని పరిశుద్ధాత్మ ఉనికి నన్ను ధైర్యపర్చింది. శేఖర్ కాస్త సిగ్గు పడిననూ ఒప్పుకున్నాడు. సరిగ్గా మార్కెటు మధ్య ప్రాంతంలో నా చేయి చూపి అతని నొసటిపై నుంచి ప్రార్ధించాడు. నేను నా సోదరి ప్రార్ధించసాగాము. ఆ తర్వాత శేఖర్‌ను ప్రశ్నించగా నాకు చూపు కన్పిస్తుంనది తెల్పాడు. హల్లెలూయా.

మాకెంతో ప్రోత్సాహం కల్గింది. విశ్వాసము పెరిగింది. ఉత్సాహంతో మరొక్కసారి ప్రార్ధించాము. ఒక్కసారిగా ఎగిరి గంతులేసాడు. యీ స్వస్థత గూర్చిన వార్త మార్కెట్ అంతా ప్రబలింది. అది అగ్ని జ్వాలలా అంతటా ప్రార్ధన అవసరాలెన్నో వుండగా అందరూ ప్రార్ధన చేయమని కోరారు. 30మంది పైగా చేరారు. ఆ రాత్రి చెవులతో వినలేనివారు స్వస్థత పొందారు. ఎన్నో నొప్పులు నుండి బాగయ్యారు. నలుగురు పరిశుద్ధాత్మతో నింపబడ్డారు. అన్య భాషల ద్వారా పరిశుద్ధాత్మ ఉనికి అనుభవించారు. చిన్నపాటి ఉజ్జీవ సభ జరిగిందని తెలుపగలము. మేము గమ్యము

చేరే హడావుడిలో నున్నాము. మేము వెళ్ళు విమాన సమయము మార్చవలసివచ్చింది. ఇక మా యిల్లు అడ్రస్ కనుగొని యిల్లుచేరగా ప్రార్ధనలు కొనసాగించాము. ఇక తర్వాత 10 రోజులు 20 లేదా 30 మంది ప్రార్ధనలు కోరేవారు. ఎందరో రోగాలునుండి విముక్తి పొందేవారు. ఉబ్బసము కీళ్ళవాతము, హెర్నియా, డిస్క్ తొలగుట, సైనస్ సమస్యలు, కంటి లోపాలు, వినికిడి లోపాలు, దుష్టశక్తి ప్రభావితులు యీ రీతిగా ఎందరో రోగాల సమస్యల నుండి స్వస్థత పొందారు. పరిశుద్ధాత్మ కొందరిని తాకింది. కర్ణభేరి లేని ఒక స్త్రీకి క్రోత్తగా అవయవము ఏర్పడుట డాక్టర్లను ఆశ్చర్యపర్చింది. ప్రభువు స్వదేశంలో సేవను జయప్రదము చేయగా మరలా తిరిగి రావలసి వచ్చింది. నేను లాయరుగా పనిచేసే అమెరికా ఉద్యోగాన్ని వదులగా చాలా క్లిష్టంగా తోచింది.

సెప్టెంబరు 11 అమెరికా వచ్చి ఉద్యోగం విరమించి తిరిగి నవంబరు 11వ తేది ఇండియాలో అనాధశరణాలయాన్ని ఆరంభించాము. మా జీవితాలను సంపూర్ణంగా మార్చురు. పరిశుద్ధాత్మ మమ్ములను వదిలి పెట్టనందున ఆనందము శాంతి మా కుటుంబాలలో సర్వదా నిలిచియుండేది. మా ప్రార్ధనలు వినుట మాత్రమే కాదు ప్రతి ప్రార్ధనకు జవాబు లభించేది. మా కన్నీరు చూచుటయే కాదు కన్నీరంతా తుడిచేవారు మా ప్రభువే. మా ఆనందాన్ని చూచుట మాత్రమే కాదు మాతో కలసి ఉత్సాహాన్ని పంచుకొనేవారు. మేము అమెరికాలో నున్ననూ ఇండియాకు చెందిన వారంగా నిలిచాము. శాఖహరులుగా నిలిచాము. హిందీ మాట్లాడేవారము. మేము క్రీస్తులో మా హృదయం మార్చుకున్నాము. సృష్టి కర్తతో క్రొత్త సస్సంబంధాలనేర్పరచుకొని అతి సన్నిహితంగా జీవిస్తున్నాము. గతంలో నేను ప్రార్ధించిన రీతిగా నీవు నిన్ను నిజదేవునిగా కనపర్చుకోమని అడిగి జవాబు పొందాను. ప్రియ చదువరీ, నీవు కూడా "యేసూ నీవు నాకు కావాలి. నిన్ను తెలిసికోవాలి. నీవు నాకు నిజదేవునిగా కనపరచుకొని దీవించు అని ప్రార్ధించు. దేవుడు దీవించునుగాక .అమెన్. ఆశ్చర్యకదుడు, ఆలోచనకర్త, బలవంతుడైన ప్రభూ నిత్యండను తండ్రి సమాధాన కర్త నా యేసయ్య. హల్లెలూయా.

# పరలోక దర్శనమిచ్చి స్వస్థతనిచ్చిన క్రీస్తు స్తుతి పాత్రుడు

**గేరీవుడ్ / అమెరికా**

ప్రకటన 1 :2



"ఆయన దేవుని వాక్యమును గూర్చియు యేసు క్రీస్తు సాక్షమును గూర్చియే తాను చూచినంత మట్టుకు సాక్షమిచ్చెను".

**పరిచయము :**

నాపేరు గారీవుడ్ నా జీవితములో జరిగిన ప్రమాదము నా జీవితదిశను మార్చింది. అది 1966వ సంవత్సరము క్రిస్మస్ జరుపు కోనుటకు రెండు రోజుల ముందు అనగా 23వ తేదీ డిసెంబరు నెలలో నేను, నాచెల్లి కారులో ప్రయాణిస్తూ వుండగా క్రీస్మస్ గీతాలు పాడుకుంటున్నాము. శుద్ధరాత్రి సద్దణంగా అనే పాటనా చెల్లి శ్రావ్యంగా పాడుతూ కుటుంభసభ్యులను కలిసికొనే ఆనందంలో యిద్దరమూ మునిగిపోయాము. అకస్మాత్తుగా నాచెల్లి గావుకేకలు వినిచూచేసరికి ప్రమాదమని హెచ్చరిస్తున్న నా చెల్లిమాట వినిపించని క్షణములో బరువైన ట్రక్ తప్పుదారిలో నుండి నా కారును గుద్దుకుంది. అకార్డియన్ మడిచినట్లు నా కారు ముడుచుకు పోయింది. నాచెల్లి గొప్ప ప్రమాదకరమైన గాయాలు కలుగాలేదుగానీ, నొప్పితో నేను బాధపడసాగాను.

నాముఖంలో ముక్కు వద్ద సన్నగా నొప్పి ఆరంభమైంది. తక్షణం నొప్పంతా మటుమాయమయింది. మరణము బాధలేనిదిగాతోచింది. నాశరీరము పైకిలేచిన అనుభవం కల్గింది. నా వస్త్రాలుతీసి ప్రక్కన పెట్టినంత తెలిగ్గావుంది. శంఖకారము లేదా ఫనల్ ఆకృతిలో నున్న మేఘములలో సుడులు తిరుగుచూ ప్రదేశించాను. సన్నని కాంతి మాత్రవే కన్పించింది. అతి త్వరలో పైకి చేరసాగాను. విమానాశ్రయంలో జారెడు మెట్లు ఎక్కినట్లు శ్రమలేకుండా వెళ్ళాను. ఆ సమయంలో పాటలు విన్పించాయి. నాకు పాటలంటే ప్రాణము, హైస్కూలు విధ్యాసమయంలో పాటల పోటిలో చాల బహుమతులు పొందాను. నా ప్రమాదకాలము కాలేజీలో సంగీతంపాడే రోజుల్లోనె జరిగింది. ఆరోజు సంగీతం కన్నా అతిశ్రావ్యంగా

మధురగానాలు విన్నాను.

విధించబడిన గొఱ్ఱెపిల్లకే మహిమ ఘనత అర్హత చెందాలి. సర్వజ్ఞానమునకు మించిన దైవానికి సదాకాలము మహిమ ఆమెన్, ఆమెన్ ఈ భావంగల పాట విన్నాను. ఎన్నో లక్షల కోట్ల దూతలు దేవుని ఘనపర్చుచూ పరలోకంలో పాడేపాట ఎంత వినసొంపుగా నుండుటుందో మాటల్లో వర్ణించలేము.

**పరలోక పట్టణవర్ణన :**

నేను పాటలు వినుచూ మేఘాలు తెరువబడగా బంగారు రంగుగల సెటిలైటు వాహనం ఆకాశంలో వ్రేలాడుట చూచాను. ఎవరైనా పరలోకాన్ని ఎలా చేరగలరు? అనే ఆలోచన నాలో కల్గింది. దేవుని వాక్యములో అతి స్పష్టంగా వివరించారు. నీ వాక్యము నా పాదములకు దీపము, నాత్రోవకు విలువైయున్నది. నేను పరలోక దర్శనానికి అతి సమీపముగాచేరియుండగా నూతన యెరుషలేము పట్టణము అందమంతా ప్రకటనలో వర్ణించిన రీతిగా స్పష్టంగా ఉందని తలంచాను.

"ఆ పట్టణపు ప్రకారము పండ్రెండు పునాదులు గలది. ఆ పునాదులపైన గొఱ్ఱెపిల్లయు, ఆపోస్తల ఉనికి కనబడుచున్నది". ప్రకటన 21:14

"దానియొక్క వెలుగు ధగధగ మెరయు సూర్య కాంతి వంటి అమూల్యం రత్నములను పోలియున్నది." ప్రకటన 21 : 21

**ఆ పట్టణ కోలతలు**

ప్రకటన 21 : 16

"ఆ పట్టణము చచ్చేకమైనది. దాని పొడవు, వెడల్పుతో సమానము నిర్ణీత కొలతలలో నిర్మించబడింది. అది 2.7 బిలియన్ల క్యూబిక్‌మైళ్ళు 7,80,000 అంతస్తులు గలదిగానున్నది. తేలికగా వందలవేల మినియన్లు ప్రజలకు సరిపోవును భూమిపైనున్న వ్యక్తులకు మించి సరిపడు పట్టణముగా కన్పించింది.

నా ఉనికి పరలోకములో నుండగా నాకు సుపరిచితమైన వ్యక్తి స్నేహితుడొకడు ప్రమాదంలో మరణించాడు. ఆయనను నా కొరకు పంపారు. అది దేవుడే నా కొరకు వ్యక్తిని సిద్ధపర్చి, పరలోకం చూపించుటకు నిర్ధేశించుట ఆశ్చర్యపర్చింది. దీనిని బట్టి మనలో ఎవరు చనిపోయినను మనకు ప్రియమైన

తల్లిగానీ మరెవరైనకావచ్చు ఒకరిని ఆహ్వానించుటకై పంపుతారన్నది. నగ్నసత్యమని అర్ధము చేసుకోవాలి. నాకైతే స్నేహితుని పంపారు, నేను గుర్తించాను. నేను ఈ లోకంలో చూచినట్లే ఉన్నారు. ఇద్దరము ఆక్షణం ఆలింగనము చేసికోనగా నేను నీ కొరకు చాల విషయాలు వివరించాలని అని నన్ను తోడ్కొని క్రొత్త ప్రాంతాలు చూపుటకారంభించాడు.

మొదటిగా నాకు చూపిన ప్రాంతం నాకు దేవుడు సిద్ధపరిచిన యిల్లు యోహాను 14:2 "నా తండ్రి యింట అనేక నివాసములు గలవు నేను మీకు స్థలము సిద్ధపరుచుటకై వెళ్ళుచున్నాను." నాకు సిద్ధపరిచిన నా యిల్లు సరిగ్గా పెద్ద భవనముగా కన్పించింది. అందంగా ఉంది. నేటి ఆధునిక భవనం వలె ఉంది. దానిచూట్టూ ఫెన్సింగ్ ఉంది. అందమైన స్థంబాలున్నాయి. మేము యిద్దరము లోనికి వెళ్ళాము. మూడు బక్కెట్లలో పెయింట్ మేము నివసించు గది ప్రాంతములో పెట్టి వున్నాయి. నాస్నేహితుడు తన చేయి ఒక బకెట్టులో వుంచి రంగు, పెయింటింగ్ గల చేతిని గోడపై విదిలించాడు. తక్షణం ఆ గోడపై సుందరమైన పూలతో డిజైను అలంకరణ ఏర్పడుట చూచాను. నేను మిగిలిన బకెట్టులోని పెయింట్ గోడపై ఒలకబోసెసాను. వెంటనే ఆగదంతా గులాబీ పరిమళం గుభాయించింది.

నా స్నేహితుడు చెప్పిన మాట నన్ను ఆశ్చర్యపర్చింది. నీకింకా ఈ పరలోకంలో నీనివాసంలో జీవించే సమయం రాలేదు. నీవు తిరిగివెళ్ళిపోవాలి అన్నాడు. నేను తిరగి ప్రయాణము చేయుటకు నడుస్తున్న రహదారంతా స్వచ్ఛమైన బంగారముతో చేయబడింది. బంగారు పనిచేయు కంసాలి వారినడిగితే చెప్పగలరు. కలుషితమైన బంగారము పసుపు రంగుగా నుండగలదుగానీ, కల్మషము లేని బంగారము పారదర్శకముగా స్వచ్ఛంగా వుంటుంది. ప్రకటనలో తెల్పిన వర్ణనంతా ఖచ్చితముగా నెరవేర్పుగా చూచాను.

**పరలోకంలో చూచిన గ్రంథాలయము :**

పరలోకములో గ్రంథాలయముంటుందని విన్నారా ? నాకయితే తెలియదు. అది ఆశ్చర్యపడల్గినంతా వాస్తవసత్యము ఎన్నో పెద్ద వాల్యూముల పుస్తకాలున్నాయి. ఎవరి పాపములు క్రీస్తు రక్తములో విమోచించబడినవో వారి పేర్లు ఒక దేవదూత సహాయము వలన జీవగ్రంథములో గొర్రెపిల్ల పుస్తకములో వ్రాయబడును. రక్తములో ముంచిన పుస్తకములో పాపాలు తుడిచివేస్తుంది.

ప్రకటన 3:5, 20:12, 21:27

"జీవ గ్రంథములో నుండి అతని పేరెంత మాత్రము తడుపు పెట్టక నా తండ్రి యెదుట దూతల యెదుట అతని పేరు చెప్ప " జీవగ్రంథము విప్పబడినది. కొందును ఆ గ్రంథములందు వ్రాయబడియున్న వాటిని క్రియల చొప్పున మృతులు తీర్పుపొందిరి. గొర్రెపిల్ల జీవగ్రంథమందు వ్రాయబడినవారే దానిలో ప్రవేశింతురు.

ఒక వ్యక్తి క్రీస్తును అంగీకరించిన వార్తను దూత అందుకుంటుంది. వెంటనే ఆ వ్యక్తి పాపాలన్నీ తుడిచివేసిన తర్వాత జీవగ్రంథములలో స్పష్టంగా పేరును వ్రాసివుంచుతుంది. నాపేరును ఆజీవగ్రంథములో చూడగా అత్యానందభరితుడనై అపురూప అద్భుత అనుభవంగా భాగ్యాంగా తలచాను. నాపేరు ప్రక్కగా వ్రాయమబడిన మాటను చూచాను.

"క్రీస్తు రక్తము ద్వారా ఋణము పూర్తిగా చెల్లించబడినది" మరికొన్ని పుస్తకాలలో ప్రార్థనావసరతలు వ్రాసివున్నాయి. ఆధ్యాత్మిక అభివృద్ధి లోకంలో ఎంత వరకు చేయ గల్గుచున్నామో వ్రాయబడు వివరణ నాకు వింతగాతోచింది. మన ద్వారా రక్షించబడిన వారి పేర్లు కూడ పుస్తకములో వ్రాయబడియుండుట స్వయంగా స్పష్టంగా చూచాను. దేవుని గూర్చి తెలిసికోగల్గిన వివరాలున్న పుస్తకాలు మరెన్నోవున్నాయి. నేర్చుకొనే అవసరత పరలోకంలో కూడా వుంటుందనియు, అది భూలోకంలోనుండి పరలోకంలో కొనసాగుతుందని గ్రహించాను. లైబ్రరీ నుండి వేరే ప్రాంతం చేరునప్పుడు ఏడు దీపస్థంభమువంటి ధివ్యమైన ప్రాంతాలు చూచుటలో ఆవాక్కయిన గొప్ప దృశ్యాలు నన్ను పరమానంతభరితుడ్ని చేసాయి.

ప్రకటన 4:5

"ఆ సింహాము ఎదుట ఏడు ద్వీపములు ప్రజ్వలించు చున్నవి. అవి ఏడు ఆత్మలు" దేవుని ధవళ సింహాసనాన్ని 24 మంది పెద్దలను చూచాను.

"ఆ సింహాసనములను 24 పెద్దలు తెల్లని వస్త్రములు ధరించు కవితల మీద సువర్ణకీరటము పెట్టుకొన్నవారై కూర్చుండిరి. మరొక పెద్దగదిలో పైన విలాసము వ్రాయుట గమనించాను.

**అందుకొనే ఆశీర్వాదాలు :**

నేను ఆ ద్వారం తెరిచి చూడగా నోరు తెరచి ఆశ్చర్యంలో నిలిచాను.

కొన్ని కాళ్ళు, చేతులు, ప్రతి అవయవము విడిగా నుండగా అవి ఎందు నిమిత్తము వుంచారో తెలియదు. భూలోకంలో అనేకులు ఒక్కొక్క అవయములు లోపంగా నున్నవారు దేవుని అర్థించినపుడు అద్భుతంగా దేవుడివ్వాలని ముందుగా సిద్ధపరచి వుంచిన ప్రత్యేక గదిని చూచాను. కొందరు భూమిపై జరిగిన అద్భుతస్వస్థత ప్రార్థనలుకు జవాబుగా దూతలు ఆ సమాచారమును పరలోకంలో గదిలోనున్న అవయవాలను అందుకోని క్రిందికి దిగి అవి అందించుట స్వయంగాచూచాను. దూతల రాకపోకలు సాగించుట సత్యమని నమ్మాను. చాలమంది అద్భుతములు జరగదని అపనమ్మకంలోఉంటారు. ఆభావము తప్పుగా అర్ధము చేసికొనుటయే నేడు నీకు నాకు అందరికీ అద్భుతములు సంభవించగలవు విశ్వాసముతో అడిగి పొందుకొనగలము

**పరలోకంలో స్వస్థతలు :**

నా ప్రమాదము ద్వారా నాప్రాణములేని శరీరము భూమిపై నుండగా నాఆత్మ పరలోకసంచారము చేసిన తర్వాత దేవుని ఆజ్ఞనుబట్టి భూమిని చేరాలి నాకిష్టంగా లేదు. నాప్రమాదస్థితిని బట్టి నా చెల్లి నాకొరకు ప్రార్థించుచుండగా యేసునామంలో నేను బ్రతకాలని పదేపదే పలుకుచూ ఏడుస్తూనె ఉంది. నేను మరణించానని డాక్టరు చెప్పగా ఆమె మరింత దుఃఖముతో తన హృదయభారంతో వేదనలో యేసు నామాన్ని ఉచ్చరించసాగింది. యేసునామము దివ్యనామము గొప్పమహిమగలనామము.

నా పరలోక అనుభావాన్ని బట్టి భూలోకంలో ప్రార్థిస్తే పరలోకంలో ఎట్టి స్పందన కల్గుతుందో నేను చూచాను. గనుక దూతలు సంసిద్ధంగావుంటారు. వారు చేస్తున్నపనులన్నీ ఆపేసి కత్తిదూసి దేవుని బిడ్డలను యేసునామముపలికిన వారిని చేరగలరు. సైతాను శక్తులు కూడా యేసునామము వినగానే వణకుటను చూచాను. నాచెల్లి ప్రార్థించగానే నా ప్రయాణము ముగిసింది. నా శరీరములోనికి నా ఆత్మ చేరింది. నా శారీరక బాధలన్నీ అట్లే నిలిచివున్నాయి. న్యూమెక్సికోలో నున్న మెడికల్ ఆస్పత్రికి చేర్చారు.

నాముఖంలో ముక్కు కోసికోని పోయింది. ముఖంలోని 100 కుట్లుపడ్డాయి. నా పెదవిక్రింద, మెడవద్ద, గడ్డము భాగము మూడుముక్కలుగా మారింది. గొంతు స్వరపేటిక నలిగిపోయింది. నేనెన్నటికీ పాటలు పాడలేనని

డాక్టర్లు తెలిపారు. పాటలేకాదు, మాట్లాడేస్థితిరాదని భయపడ్డారు. నా నలిగిపోయిన స్వరపేటిక పైభాగమును కిడ్నీవలె మార్చేస్థితిలేదు. -- వైద్యపరంగా చికిత్సలేదు. కానీ నాపట్ల జరిగిన అద్భుతము దేవునివరమే ఆ రోజు రేడియాలో బిల్‌గైధర్ పాట వింటున్నాను. ---నేను మాట్లాడలేనుగానీ మనస్సులో ప్రార్థించగల్గాను. నేను విన్నపాట --- ఆయన నన్ను స్పర్శించాయి. ఈ మాట ఆధారంగా "దేవా, నీవు నన్ను తట్టి స్వస్థత పర్చగలవు' నీకు అసాధ్యమైనదేమీ లేదు. నన్ను తాకండి ఆమెన్."

ఆ క్షణంలో ప్రభువు నా ఆస్పత్రిగదిలో నడిచినన్ను చేరుట చూచాను. నేను పరలోకంలో చూచిన ఆకారములో నేను దర్శనంలో చూచాను. ఆయన నన్ను సమీపించి నన్ను తాకారు.ఆక్షణములో ఒక నర్స్ నన్ను చేరి "గుడ్‌మార్నింగ్ ఉడ్ గారు, ఎలా ఉన్నారండీ" అని పలకరించింది. గత 9 నెలలుగా నన్ను చేరి పలికేమాట అదేనని నాకు తెలుసు. నేను ఆక్షణములో నా రెండు చేతులు పైకిలేపి "దేవునికే స్తుతి, నేను స్వస్థతపొందాను" అంటూ అరిచాను. నర్స్ ఆశ్చర్యంతో తన చేతిలో నున్న మందులట్రేని క్రిందపడేసి, డాక్టరుగారిని పిలుచుటకు పరుగెత్తింది. నా రికార్డులను బట్టి నేను మాట్లాడగల్గిన స్థితి ఏ పరిస్థితిలోనూ ఉండదు, ఎందుకనగా నాస్వరపేటిక భాగమంతా చిదికిపోయివుంది. అదే స్థితిలో నుండగా నేను మాట్లాగల్గుట చూచిన డాక్టర్లు ఆశ్చర్యపడ్డారు. ఇది ప్రభువు చేసిన దైవిక అద్భుత స్వస్థత అసాధారణ అద్భుతమని నేను సాక్షమివ్వసాగాను. అద్భుతాలు చేయగల దేవునికి సాధ్యము.

యోబు 37:14 "ఊరుకోండి దేవుని అద్భుత క్రియలను ఆలోచింపుము"

దేవుడు నా పక్షంగా గొప్ప అద్భుతాన్ని చేసారు. ఈ దినాల్లో కోరుకున్న వారికి అద్భుత స్వస్థత నివ్వగల సమర్థుడు క్రీస్తే నా స్వస్థత తర్వాత నేను నా స్నేహితులు ప్రార్థించిన ఫలితంగా అద్భుతరీతిగా గుండె జబ్బుగలవారు స్వస్థత పొందుట, దేవుని దయవలనని నమ్మి స్తుతించాను.

ఒకసారి నేను బైబీలు స్టడీ నడపించే సమయంలో ఆ గుంపులో నున్న ఒక వ్యక్తికి గుండె ప్రమాదస్థితిలో ఉన్నట్లు జ్ఞానవాక్యమనే వరం ద్వారా ప్రభువు పరిశుద్ధాత్మ ద్వారా నాకు తెల్పారు. నేను ఎవరితో చెప్పలేదు. అందరూ మీటింగు ముగిసాక బయలుదేరాను. అనుకోని రీతిగా ఒకస్త్రీ పర్స్ మర్చిపోయినందున మేము తిరిగి ఆమెకు సహాయ పదలచి వెనుదిరిగాము. సరిగ్గా ఆయింటి ముందు

అంబులెన్స్ ఆగివుంది. బైబీలు స్టడీ చేసిన గృహములో ఒక వ్యక్తి మరణించగా తిరిగి బ్రతికాడు. అతని ప్రత్యక్ష సాక్షమేమనగా "నేను యిప్పుడే పరలోకం చూచాను. అక్కడ వర్ణనంతా గేరీగారు చెప్పినట్లుగానె ఉంది. ఆయన చెప్పిన వివరాలన్నీ చాల సత్యము. నేను చూచాను అన్నారు. ఆయన చెప్పిన సాక్షాన్ని బట్టి అందరూ నన్ను ప్రార్థించమని కోరారు. మరొక 45 నిమిషాలు ప్రార్థన కొనసాగించాము. నా అనుభవాన్ని స్థిరపరుచుచూ మరొక 6 మంది అదే అనుభవాన్ని పరలోక దర్శనాన్ని దృఢపర్చారు. ఆ సమయంలో దేవుడే నిర్ణయించడని గ్రహించి దేవుని స్తుతించాము.

**పరలోక సందేశము :**

నేను చాల తీవ్రంగా గాయపడ్డాను. మరణించానని డాక్టర్లు తెలిపారు. ఆయన దయను బట్టి పరలోక అనుభవంపొంది అనేకులకు సాక్షమిచ్చి పరలోకం వాస్తవమని వివరించుటకేనా ప్రమాదాన్ని దేవుని చిత్తంలో తప్పిపోయిన ప్రజలు దేవుని చేరుటకే ఆయన సంకల్పం చొప్పున ప్రతి అనుభవాన్నిస్తారు. ఆత్మలో పునరుద్ధరణ ఆత్మలో ప్రార్థన తిరిగి విజృంబించుటకు ప్రార్థించుటకు సరిగా నేర్పించుటకు దేవుడే సహాయము చేస్తారు. నాకు నేర్పిన ప్రార్థనేమనగా దేవా, నీ వాక్యంలో చెప్పిన రీతిగా అది పూర్తిగా నెరవెరును అని ప్రార్థించాలి. సైతాను శక్తులనెట్లు ఎదిరించలో పరలోక సింహాసనాన్ని ఎట్లు కదిలించాలి? ప్రార్థన ఫలబరితమై జవాబులు పొందునట్లు నేర్పిస్తారు. అప్పుడే అద్భుతాలు అధికంగా గమనిస్తాము.

మానవులెన్నడూ చూడని రీతిగా అసాధరణ స్వస్థతలు కల్గుతాయి. యివన్నీ క్రీస్తు నిన్ను, నన్ను ప్రేమిస్తున్నారు. అంతేకాదు మన జీవితాలంటే అపరిమిత ప్రేమ గల్గియున్నారు. నీకొక అద్భుతమునిస్తారు. కాలమును నిలిపివేయు సమర్ధుడైన దేవుడు ఏదైనా అసాధారణ క్రియలు చేయగలడు. యివన్నీ తెలిసికున్న తర్వాత ఒక ప్రశ్న మీముంచనా? నీ పేరు జీవగ్రంథములో వ్రాయబడిన స్థిరతనీకుందా? మన తప్పుల జాబితా పరలోకంలో పుస్తకంలో ఉంటుంది. అవన్నీ క్రీస్తు రక్తంలో దూత ద్వారా తుడిచి వేయబడినవని తెలిసుకున్నావా? లేనిచో దేవునితో సమాధానపడాలి. నిన్ను ప్రభువుదర్శించే సమయము నేడేననియు, ఈ పుస్తకము చదువుటద్వారా వాస్తవస్థితిగ్రహించి జీవగ్రంథములో నీపేరు వుండుటకు నీవు

చేయవలసిన కర్తవ్యము ఏదనగా నీపాపాలు వినయంతో ఒప్పుకొని రక్షణ స్థిరత పొందు. ప్రభుని అపారశక్తి నిన్ను ఆవరించగలదని విశ్వసించు ఆయన సదానీలో నివసించాలని కోరుకో.

బైబిలులో వాక్యభాగాన్ని స్వంతం చేసికో ఆయన పొందిన నామము ద్వారా నాకు స్వస్థత లభిస్తుందని ఆయన త్యాగముద్వారా రక్తధారల ద్వారా మనకు విమోచన లభిస్తుంది. ఆయన వాక్యాన్ని పూర్తిగా నమ్మాలి. విశ్వాసంతో చేసే ఈ ప్రార్థన నీ జీవితాన్ని కదిలించగలదు.

ప్రార్థన :- పరలోకపు తండ్రీ, ఈ అద్భుత సాక్షాన్ని చదివినవారందరి పైనా మహిమను చాపండి భూమిపై నీ ప్రభావాన్ని అద్భుతశక్తిని ఎట్లు కనపర్చుచున్నారో అవగాహనకల్గించండి. ఈ అసాధారణ ఆద్భుత సాక్షాలను నమ్మి వారి వ్యక్తిగత జీవితాల్లో అట్టి అద్భుతాలు చేయగలవనే నమ్మిక కల్గించండి. నా జీవితంలో నేను పొందిన అభిషేకాన్ని వీరికి దయచేయండి. నీవే వాస్తవమైన సత్యదేవుడ నిగ్రహించే హృదయాన్నివ్వండి.

అసాధారణ అనుభావాన్ని నాకందించిన నీవే వారికి కూడా ప్రార్థించుట నేర్పండి. నీనామములో గల శక్తిని బహిరంగపర్చాలగలదనీ చూపిండి. నేడు ఈ అనుభవజ్ఞానం ద్వారా వీరి విశ్వాసాన్ని అధికము చేయండి. వాక్యమును నమ్మి జ్ఞానవాక్యము ద్వార దైవిక స్వస్థత అనుభవంలోకి తీసుకొనిరండి వీరంతా నా వలె అవసరతలునన్న వారి బలహీనలతలు పరిశుద్ధాత్మద్వారా గ్రహించి, నిన్ను ప్రార్థించి అసాధారణ అద్భుతాలను చూడగల ధన్యత నీయండి.

యెహెజ్కేలు 22 : 30

నేను దేశమును పాడుచేయకుండనట్లు పాకారమును దిట్ల పర్చుటకు బద్ధలైన సందులలో నిలుచుటకు తగినవాడని ఎంత విచారించినను ఒక్కడైన కనబడలేదు. ప్రాకారాలను దిట్ట పర్చుటకు సందులోనిలిచి ప్రార్థించే ప్రార్థనా పరులుగా వీరిని సిద్ధపర్చండి. వీరి సాక్షాన్ని బట్టి ఇతరులు కూడా నిన్ను నమ్మి నీవే గొప్ప దేవుడవని నమ్మకంగా దరిచేరిన వారికి గొప్ప స్వస్థతావరం ప్రసాదిస్తావనే గ్రహింపునీయుడి. పరలోకంలో దాచబడిన శరీర అవయవాలున్నా యనియు అది ఏది ఎవరికి అవసరమో అవి దయ చేయటకు దూతలు సిద్ధంగా నున్నరన్నా జ్ఞానము కల్గించండి ఆమెన్..

మీ ప్రతి నరములో ప్రతి అవయములో దివ్యశక్తి అందుకోవాలని నాప్రార్థన ప్రతి బలహీనత మరణము మిమ్ములనుండి దూరంగా నిలవాలని నా ఆకాంక్ష. మీరు ప్రవిత్మాత్మలో ముద్రింపబడ్డారని నా విశ్వాసము ప్రతి అనారోగ్యం యేసునామంలో దూరంకావాలని దేవుని సన్నిధి సదాకోరండి

ఆయన మనకు ముద్రవేసి మన హృదయములలో మనకు ఆత్మ అనుసంచరముగా అనుగ్రహించి యున్నాడు. 2 కొరింథి 1:22

ఎఫెస్సి 1:13 "మీరు సత్యవాక్యమును అనగా రక్షణ సువార్తను విని క్రీస్తునందు విశ్వాసముంచి ఈ గొప్ప సాక్షాన్ని వాగ్దానము చేయబడిన ఆత్మచేరే ముద్రింపబడితిరి. వెబ్‌సైట్ ద్వారా వివరంగా తెలుసుకొని దేవుని మహిమపర్చునట్లు దేవుని కృపసదానిలిచి ఉండుగాక ఆమెన్....

## నేను నమ్మిన క్రీస్తు అసాధారణ శస్త్రచికిత్స చేసారు

**జెనిఫర్ / అమెరికా**

కీర్తన 23:1 "యెహోవా నాకాపారి"

**బాల్యము :**

నాపేరు జెనిఫర్. మధ్యతరగతి కుటుంబములో జన్మించాను. నా ఏడవయేట మానాన్న మమ్ములను విడిచి వెళ్ళిపోయారు. ఆ రోజు నేను చాల దుఃఖించాను. ఆ రాత్రంతా ఏడుస్తూ ప్రార్థిస్తూ గడిపాను. దేవుడిని సూటిగా అడిగాను. "దేవా, మా నాన్ననాకు లేకపోతే నన్ను ఎవరు పోషింషగలరు? మా నాన్న స్థానములో ఎవరుంటారు? నా ప్రశ్నకు జవాబుగా ఆ రాత్రి ఒక మృదు మధుర స్వరము విన్పించింది. "అమ్మా, నేను నీకు తండ్రిగా వుంటాను" నా వయస్సులో నాకట్టి ఆదరణ చాలనని తృప్తిపడ్డాను. నాటినుండి నేటివరకు ఆక్రీస్తు నాకు తండ్రిగానె పోషిస్తూ నడిపిస్తూ, ప్రేమిస్తున్నారు. మా అమ్మ నేను అతి పేదవారిమిగా మిగిలిపోయాను. బోజనమునకు సరిపడ్డా సరుకులు కొనలేనిస్థితికి చేరాము.

తండ్రిలేని యింటిలో పరలోకపు తండ్రి నమ్మకముగా మా అవసరాల్ని తీర్చేవారు. ఏమీ తినడానికి లేని రోజుల్లో దేవా, నేను తండ్రిగా పోషిస్తానన్నారు

కదా! నాకిప్పుడు ఆహారము కావాలి మమ్ము పోషించండి” ఈ రీతిగా ప్రార్థించి నమ్మకముతో నుండి ఆకలితోనే స్కూలుకి వెళ్ళి ఇంటికి వచ్చేసరికి మా ఇంటి మెట్లు వద్ద మా భోజనముకు సరిపడ సరుకులు, గ్రుడ్లు, రొట్టెలు రెడీగా ఉండేవి. ఎవరు పెట్టి వెళ్ళారో పేరు తెలిసేదికాదు. తప్పక దేవుని సంకల్పములో ఎవరో పెట్టివుంటారని దేవుని స్తుతించేవారము.

ఈ రీతిగా ప్రతి అవసరములో విశ్వాసంతో చేసిన ప్రార్థన ఫలితంగా నాజీవితంలో ఎన్నో అద్భుతాలను చూచాను. యవ్వనంలోకి రాగానే స్నేహితుల ప్రభావంవల్ల నా జీవితం విభిన్నదిశలకు తిరుగసాగింది. ఒకకాలు లోకంలో మరొక కాలు ఆధ్యాత్మికతో నుండి నడుచుట అసాధ్యము. నాకు 16 సంవత్సరముల వయస్సున్నప్పుడు స్నేహితులతో పార్టీకి వెళ్ళాను. ఆసమయంలో పరిశుద్ధాత్మా దేవుని ప్రేరణకు నాకు కల్గి మెల్లని స్వరాన్నివిన్నాను.

“అమ్మా, నీవొక స్థిరమైన నిర్ణయానికిరావాలి. ఈ రీతిగా జీవించుటతగదు. నీ మట్టుకు నీ యిష్టానికి జీవిస్తావా లేదా నా చిత్త ప్రకారము జీవిస్తావా? అప్పటికి నేను నా జీవితాన్ని సంపూర్ణంగా దేవునికి అంకితము చేయాలనే నిర్ణయము కల్గింది.

**క్రొత్త అనుభవంగా పరలోక దర్శనము :**

నా జీవితము దేవుని చిత్తములో ఉండగా క్రొత్త అనుభవాలనిచ్చారు. దేవుని హృదయప్రేమను గ్రహించుట ఆరంభిచాను. ఆ సమయంలో నా ఆత్మలో నేను పరలోకాన్ని చూచే ధన్యతనిచ్చారు.

యెహాను 14:1,2

పరలోకంలో ఎన్నో గదులున్నాయి. ఒక్కొక్క గదికి నన్ను తోడ్కొని వెళ్ళగా దానిపేరు అతి సన్నిహిత సంబంధఏర్పడు గది కనిపించింది. మరొక గదిలో ఒక చెక్క కుర్చీ ఉంది. చాల ఏకాంతంగా గడపవలసిన స్థలమున్నగది, నిరాడంబరంగా అంది నేను అతి వినయములో ప్రవేశించాను. ప్రభువు నాదరి చేరి,“అమ్మా, యిక్కడ నేను చాల సమయాన్ని గడిపేస్తాను. పరలోకంలో యిట్టిగదివుంటుందని నమ్మగలవా? అని అడిగారు. ఈ గది పేరు ఎమని అడుగగా క్రీస్తు నా కిచ్చిన జవాబు ఏడ్పుగది.

ఆయన ఆకుర్చీలో కూర్చుని కిటికీగుండా చూడసాగారు. ఆయన తన హృదయములో భారాన్ని నాముందుంచారు. అమ్మా, అతి పేదవారైన పసిబిడ్డలు, న్యాయమునకు నోచుకోని అభాగ్యులు, నలిగి, కృంగియున్నవారి పట్ల నాకు చాల ప్రేమ వుంటుంది. వారి భారముల గూర్చి తలస్తూవుంటాను అన్నారు. నేను చూస్తుండగా ఆ కిటికీ గుండా భూలోకంలో ప్రతి బిడ్డ ఆక్రందన, అన్యాయము జరిగిన వారిగోడు, ప్రార్థనలు, ఇవన్నీ కన్పిస్తున్నాయి. నేను చూస్తుండగానే క్రీస్తు కన్నీరుకార్చారు. నేను ఆదృశ్యం చూడగా గుండె పగిలే ఆవేదన కల్గింది. క్రీస్తు వారికెంత దయ, ప్రేమ కనికరముంది! మన అందరి భావాలు బాధలు భరించుట ఇదేనా అని దేవుని అందమైన ఔనత్యాన్ని ఘనపర్చాను.

యెష 63:9

ఎంతగొప్ప దేవుడిని మనము కల్గియున్నామో గ్రహించగలరా? ఆయన ప్రేమ సిలువ మరణము ద్వార బాధశ్రమ అనుభవించేంతగా చేసి చూపించారు. నాకు కూడా క్రీస్తుమనస్సు కావాలని కోరుకున్నాను. ఆయన ఇనుపముక్కపై "కనికరము అనేమాట వ్రాసి నాహృదయముపై నుంచారు. నా హృదయవాంఛ ఏదనగా నన్ను కనికరము నిండిన పాత్రగా మలచాలనియే ఆ ఏడ్చుచున్న గదిలో క్రీస్తును దర్శించిన తర్వాత నా జీవిత దృక్పధము పూర్తిగా మారిపోయింది.

ప్రపంచ చరిత్రలో 6.5 బిలియన్ల జనభాలో 2.2 బిలియన్ల 15 సంవత్సరాల లోపువారే. అతి విశాదకరమైన సంగతేమనగా ఒక బలియను పిల్లలు సరియైన ఆహారం లేనివారిగానున్నారు. కొందరు వ్యభిచారము చేయువారైయున్నారు. ఈ పరిస్థితిని క్షుణ్ణంగా గ్రహించిన తర్వాత ప్రపంచములో ఈ బిడ్డలు అది పేదరికాన్ని, ఆకలిని నిరాదరణను, రూపుమాపుటకు నావంతు ప్రయత్నం ఏదైనా చేయాలని ఆశించాను. దానికై తగిన ప్రయాణసన్నహాలు చేసికోగల్గాను. ఆఫ్రికాలో బిడ్డల దీనస్థితిని ఉద్దరించదలిచాను.

నా వయస్సు 21 సంవత్సరములు చేరునాటికి ఆఫ్రికా వెళ్ళుటకు మొదటిసారిగా నిర్ణయించుకోగల్గాను. మాకు సమృద్ధిగా సొమ్ములేదు. స్త్రీల పట్ల ఆఫ్రికాలో చిన్నచూపు చేస్తారని తెలియదు. కెన్యాప్రాంతములో టుకర్నా అనే స్థలానికి చేరాము. ఆ ప్రజలు తరతరాలుగా సైతాను బంధీలుగా రక్తము బలియిచ్చే జాతిగానున్నారు. ఈ భూతముల ప్రభావము ప్రజలను పిడించగా రక్తము కక్కి,

ముక్కుల గుండా రక్తంకారి చనిపోవుస్థితి కల్గుతుంది. సైతాను. పూజలు కొనసాగించనిచో మరణము తప్పదని వారి భయము. ఎవరైనా క్రీస్తును నమ్మితే భూతవైద్యులు వెంటపడేవారు. వారి పేదరికము, కరువు, యుద్ధాలు, హింసానుభవాలు ఒక ప్రక్క ఒత్తిడి చేయగా నేను దేవుని ప్రార్థించాను. ప్రభూ, నేనెందుకీ ప్రాంతముచేరాను. ఎందుకీ బాధలన్నీ సంభవిస్తున్నాయి. ఆ ప్రాంతములో వాతావరణమంతా బీభత్సంగా ఉంది. అందరూ అసహాయంగా నిలిచారు దీనంగా దేవుని ప్రార్థించగా ప్రభువు నన్ను సూటిగా ప్రశ్నించారు. జెనిఫర్, గొల్యాతులను పడకోట్టుటకు నేను దావీదులను లేపగలవని నీవు నమ్మగలవా? నేను ఆలోచనలోపడ్డాను. నీవు అద్భుతములు చేయగలవని నేను నమ్ముతాను. దేవుడా, ఈ ప్రజల కొరకు ఈ ప్రాంతం కొరకు నీ  ఉనికి పట్ల నీ చిత్తాన్ని చూపించండి. అని మరలా ప్రార్థించాను. ఆప్రాంతములో నున్న అధికారులు, వంద పాస్టర్లు కలసి సంప్రదించి ప్రార్థనాపూర్వకముగా సైతాను క్రియలను బంధించే ప్రయత్నాలు చేసాము. యెసయ్య రక్తము ఈ తరతరాల పాపబంధాలను బంధించగలదని వివరించగా ఆ జాతివారంతా యేసు రక్తము ప్రోక్షణలో ఆయన భద్రతలో నిలిచారు. ఆయన అద్భుతశక్తిని ప్రదర్శించారు. అద్భుత సూచన క్రియల ఉనికి ఆస్థానిక ప్రజలను విభ్రంతులను చేసింది. ఆ ప్రాంతములో కరువు వచ్చిన కారణము ఏదనగా వర్షాల లోపము. ఆ ఎడారిప్రాంతములో ఆకస్మాత్తుగా వర్షం కురిసింది. మేక పర్వతం  ప్రాంతములో పెద్దమెరుపు మెరిసింది. అదే స్థలంలో భూతవైద్యులు, సైతాను శక్తుల స్థావరముగా ఉండేది. వారి శక్తులన్నీ సమసిపోతాయన్న భయం వారికి కల్గింది. దేవుని ప్రసన్నత, ఆయన సన్నిధి అధికమైనందువలన భూతవైద్యులు వారి శక్తి కోల్పోయి క్రీస్తును అంగీకరించి ఆయన శక్తిని ఆశ్రయించక తప్పలేదు.

**అద్భుత ఆపరేషను అనుభవం :**

నేను చేస్తున్న ప్రార్థన ఫలితంగా భూతవైద్యులు వారికున్న సైతాను శక్తులను కోల్పుగానే వారు నా ఆరోగ్యముపై దాడిచేసారు. భయంకర వ్యాధి నాకు సోకింది. వైద్యులు నా అనారోగ్యం అతి ప్రమాదకరమైనదనియు మరణించుట తప్పదన్నారు. మేమున్న ప్రాంతానికి 14 గంటల ప్రయాణము చేయుదూరంలో నున్న ఆస్పత్రికి తరిలించారు.  కొన్ని గంటల తర్వాత ఆస్పత్రిచేరితే మరణించేదాన్నని తెలిపారు. నా అవయవాలు పనిచేయుట ఆగిపోసాగింది. నాకు చివరిగా ఆపరేషన్ చేయదలిచారు. నా దేవుడు నాకు చిన్నప్పటి నుండి

తండ్రిగానున్నారు. ఆయన నన్ను సంరక్షిస్తారు. ఆపరేషన్ అవసరతలేకుండా సహాయపడగలరని నేను మౌనంగా రోదిస్తూ ప్రార్థించాను. నేను నమ్మిన దేవుడు నన్ను స్వస్థతపర్చుసమర్థుడు బైబీలులో వాగ్దానాలన్నీ నమ్మాను. ఆరోజు మౌనంగా నిద్రపోయాను. నాకు ఒక కలవచ్చింది. యేసు మెల్లగా నేనున్న ఆస్పత్రిలోనా పడకచేరారు. ఆయనే నాశరిరాన్నితాకి నా చర్మమును తొలగించారు. నాకు బాధకలుగలేదు. ఒక్కొక్క ఆవయవానికి మసాజ్ చేయసాగారు. మెల్లగా ప్రతి అవయవాన్ని తాకిన తర్వాత శుభ్రపరిచారు. చిరునవ్వుతో నాపైచూపు ప్రసరించారు. "అంతాబాగుంది" అని చెప్పారు. ఆ తర్వాత తొలగించిన నా చర్మాన్ని సరిచేసారు. ఏ మాత్రము మచ్చల గుర్తులేకుండా అంతా సవ్యంగా పూర్తిచేసారు. నేను లేచిన తర్వాత కూడా నాకు నీర్సంగానె ఉంది. దేవుడు నాపై చేసిన చికిత్స తర్వాత తప్పక నాకు స్వస్థత ఉండాలి గనుక నొప్పి భరిస్తూనే నేను స్వస్థత పొందానని అరిచాను. అలా చెప్పగానే అసాధారణ శక్తినాకు చేరింది.

నాకు ఆపరేషన్ నిర్వహించకనే దేవుడే కలలో నాకు పూర్తి చికిత్స చేసేసారు. డాక్టరు నన్ను చూచి ఆశ్చర్యపడి తిరిగి నన్ను పరీక్షించాలని ఆశించారు. ఆనేక రీతిగా నన్ను పరీక్షించారు. అన్నీ పరీక్షలలో నాలో ఏమీవ్యాధి లేదని తేలింది. గత పరీక్షలకు తర్వాత పరీక్షలకు గల వ్యత్యాసాన్ని గమనించి డాక్టర్లు చాల ఆశ్చర్యపడి నమ్మలేకపోయారు. సంపూర్ణ ఆరోగ్యంగల దాన్నని నిర్ధారణచేసారు. దేవునికే స్తుతి మహిమ చెల్లుగాక.

ఈ పరిస్థితలను బట్టి ప్రతి ఒక్కరికి తండ్రి తప్పక కావాలి. ఏ వయస్సువారికైనా ప్రేమించే తండ్రికావాలి. యిర్మియా 31:3

ప్రతి చిన్నబిడ్డ తల్లిదండ్రులపై ఆధారపడలేరు దేవుని పిల్లలమైన మనము దేవునిపై ఆధారపడాలి చాలమంది క్రైస్తవులకు దేవుడిపై ఆధారపడుట ఎట్లో తెలియదు. దేవుడునమ్మిదగినవాడు దేవుడు ప్రేమామయుడు గనుక ఆయన కనుదృష్టి నుండి ఎవరూ దాలిపోలేరు. ప్రతి అన్యాయాన్ని దృష్టించగలరు. మన పొరపాట్లు కూడా గమనిస్తారు. ప్రతి పరిస్థితిని చూచే దేవుడు. ఆయనకు మన జీవితాన్ని అంకితం చేయాలి. ప్రతిసమస్యకు తండ్రిప్రేమలో ప్రేమించే దేవుడే జవాబు. దేవుడు ఈ లోకంలో ప్రవేశించి మన పాపాలు, రోగాలు భరిస్తూ సంకటములను కుదుర్చేవాడు ఆయనే. మన పాపాలు మనలకు ఆయనకు దూరం

చేస్తున్నాయి. చిన్న పిల్లల మనస్సుగలవారమై తండ్రిని కోరుకోవాలి. ఆయనపై ప్రతి అవసారనికి ఆధారపడాలి. అదే మన ధ్యేయము.

ఈ ప్రార్థన మన జీవితాలకు సరిపడు జవాబునందించగలదు. ప్రియప్రభువా, నీ నామంలో చిన్నపిల్లవంటి విశ్వాసంలో నీవు దేవుడవని ప్రార్థించువారికి నీ ప్రత్యక్షత దయ చేయువాడవని నీదరికి వచ్చాము. అద్భుతములు చేయువాడవనే ధైర్యంతో నీదరికి చేరాము. ముందుగా చిన్న అద్భుతాల ద్వారా విశ్వాసాన్ని బలపరచి పెద్ద అద్భుతాలు అనుభవించే ధన్యతనీయండి. ఎదుర్కోనే సాహసము నియండి. సైతాను శక్తులను ఎదుర్కోనే ధన్యత నీయండి. ఈ పుస్తకము చదివే ప్రతివ్యక్తిపై విశ్వాసములే అన్యోన్యసహవాసము నీయండి. ఆత్మీయ సోపానాలు అధిరోహించే ధన్యతనీయుడు. నీరాజ్యము చేరు కృపనీయుడు యేసునామములో ప్రార్థిస్తూన్నాను. ఆమెన్.

మీరు వెబ్సైట్ దర్శించి వివరంగా నేర్చుకోండి

## నా గ్రుడ్డి జీవితానికి వెలుగు చూపించిన నా రక్షకుడు

**కిమ్/ కొరియా**

యెషయా 42:6

గ్రుడివారి కన్నులు తెరచుటకు చీకటిలో నివసించువారిని బందీగృహములో నిండి వెలుపలికి తెచ్చుటకును యెహోవాయను నేనే నీతి విషయములో నన్ను పిలిచి నీ చేయిపట్టుకొనియున్నాను.

నా పేరు కిమ్ నేను గ్రుడ్డివనితను అనాధను బిచ్చగత్తెను పేదరికము చవిచూచాను. క్రీస్తే నన్ను చేయిచాచి పట్టుకుని ఆదరించి నన్ను బ్రతికించి ఆదరించి నన్ను ప్రపంచములో నలుమూలలలో సాక్షిగా నిలిపారు. నాజీవిత సాక్షము క్రీస్తుకు మహిమతేవాలని నా ఆకాంక్ష. నా బాల్యము కోరియాలో గడిచింది. తల్లిదండ్రులలో ఆనందంగా గడిపిన నా చిన్ననాటి జీవితంలో బాంబుప్రేలుడు వల్ల చిన్నాభిన్నమైన బ్రతుకుగా మారింది. నేను 1947వ సంవత్సరములో సామాన్య కుటుంబములో కంటిచూపుతోనే జన్మించాను. చివరిగా నేను నా కళ్ళతో చూచిన దృశ్యమేమనగా బాంబుప్రేలుట. అప్పుడు నావయస్సు కేవలము 3 సంవత్సరాలు మాత్రమే 1950లో

కమ్యూనిష్టులు ఉత్తరంగా కొరియాలో ప్రయోగించారు. దక్షిణ కొరియా ప్రాంతంలో నివసిస్తూన్న మారుమూల కుగ్రాములో నున్న మాకు బాంబులను ప్రభావంవల్ల మా జీవితాలన్నీ హీనదశకు చేరాయి. ఆక్షణంలో మానాన్న మమ్ములను నేలపై కొరిగి దాక్కోవాలని ఆదేశించారు. ముఖాలు దాచుకోమన్నారు. నేను చిన్న వయస్సులో ఆతృత కొద్దీపైకి చూచాను. నా పొరపాటువల్ల బాంబు తీవ్రత నాకళ్ళనుతాకింది. ఆ రోజునుండి నేను కేవలము నీడలు ఆకారాలు మాత్రమే గుర్తించే స్థితికి చేరుకున్నాను. గ్రుడ్డి జీవితానికి నా జీవితము చేరింది.

మేము బౌద్ధమతాన్ని అనుసరించేవారము బుద్ధుని విగ్రహానికి మాకున్న పేదస్థితిలో పలహారంగా కొద్దిగా అన్నాన్ని పెట్టేవారం ఆకొంచెమె అన్నము విగ్రహానికి బదులుగా మేమే తింటే ఆకలి తీరేది కదా! అని అలోచించేదాన్ని. మేము పేదవారమేగానీ బాంబులు కురిసిన తర్వాత మరి ఎక్కువ పేదరికాన్ని అనుభవించాము. చివరకు మేమంతా జపాను సముద్రప్రాంతానికి యాత్రికులముగా బయలుదేరాము. వలసపోయే యాత్రికులముగా ఎన్నో సుదీర్ఘమైన రాత్రిపగటి వేళల్లో మైళ్ళ కోలది గతుకురోడ్డుపై నడిచేవారము. ఆమురికి రోడ్డుపై నిద్రిస్తూ తిరిగి లేచి దారిలో ప్రయాణికులను బిక్షము అడుక్కుంటూ బిచ్చగాళ్ళగా పేదరికంలో అలమటించాము. మానాన్న ఈ దుర్భర జీవితములో మేము బాధపడుట చూడలేక ప్రాణముపై ఆశను కోల్పేయేవాడు. ఒక రోజు ఉదయము మేమంతా రోడ్డుపై ప్రయాణిస్తూవుండగా ఒక ట్రక్కు శబ్ధంచేస్తూ ఎదురుగా వస్తూవుండగా మానాన్న కేకలు వేసాడు. వెంటనె ట్రక్కు ఎదరుగా రండి దానిక్రింద పడి అందరము చచ్చిపోతాము. ఈ రీతిగా బ్రతుకుట అసాధ్యము చెప్పాడు. అంతలో ఆకస్మాత్తుగా మా అమ్మ మమ్ములను “అయ్యా, వద్దు, మేము చనిపోము బ్రతుకుతాము అంటూ పెట్టికేకలు వేస్తూ మమ్ములను బలవంతంగా రోడ్డుపై నుండి ప్రక్కకు ఈడ్చేసింది. ఆ తర్వాత మానాన్న మేమంతా మరణించాలన్న నిర్ణయాన్ని మానుకోలేదు. పోనీ ట్రక్కు క్రిందపడి చావకపోతే, నదీజాలాలలో పడి చద్దాం అని అరిచాడు. నన్ను మా చెల్లిళ్ళను వేగంతో ప్రవహించే నదీ జాలలోనికి త్రోసేసాడు. ఆక్షణంలో నాతల్లి ఆక్రందన, వేదన నేను మర్చిపోలేను. వేగంతో ఆమె నీటిలోకి దూకేసింది. మమ్ములను రక్షించాలనే ఆతృత నేను పసి పిల్లలగా చూచి బిగ్గరగా ఏడ్చేసాను.

నా చిన్న చెల్లి అసహాయస్థితిలో అమ్మ చేతిలో రక్షణ లభించక ఆనదిలో కోట్టుకొనిపోయి ప్రాణం కోల్పోయింది. ఈ స్థితి పగవారికి కూడ రాకుడదని ఆ

తర్వాత తలంచుకోని కుమిలి కుమిలి ఏడ్చాను. నా చిన్నారి చెల్లి జీవితం అంతం అయిపోయింది. దేవుని ప్రత్యేక సంకల్పము గ్రుడ్డిదాన్ని అయిన నన్ను రక్షించి సాక్షిగా జీవించాలన్న ఆయన దయకై నేనెన్నడూ కృతజ్ఞత చెల్లిస్తాను. అద్భుతంగా నా తల్లి చేతిలో నేను సంరక్షణ పొందాను. నేను బాల్యంలో బైబిలు వాక్యాలు తెలియని రోజుల్లోనే దేవుని వాగ్ధనము నా పసిజీవితాన్ని రక్షించి నిరూపించింది.

యెషయ్యా 43 :1-2

"భయలపడకుము, పేరు పెటింట నిన్ను పిలిచియున్నాను. నీవు నా సొత్తు  నీవు జలములలో బడి దాటున్నప్పుడు  నేను నీకు తోడైయుందును నదులలో బడి వెళ్ళినప్పుడు అవి నీ మీద పొర్లిపారవు ఆ నదీ ప్రవాహంలో నన్ను రక్షించిన ఆమ్మ తిరిగి నాకు కన్పించలేదు. అదే నన్ను చివరిగా అమ్మను చూచిన సమయము అదే ఘడియలుగా మిగిలింది. మా అమ్మ చెప్పిన మాటలేమనగా "అమ్మా మనము ముగ్గురము ఒక్క గుంపుగా అడుక్కుని తిండి సంపాదించాలంటే చాల క్లిష్టమగును. అని నాకు చెప్పి మా నాన్న చెడు తలంపులలో అందరినీ చంపాలని ప్రయత్నించిన తీరును ద్వేషిస్తూ, శాశ్వతంగా నా తండ్రి నుండి దూరమయి బ్రతకాలని తలించింది. భర్తను గౌరవించే స్థితిదాటి పోయింది. భర్తను అసహ్యించుకోనసాగింది. యుద్ధము తీవ్రత ప్రాంతము చేరాము. మా నాన్న చేసిన మంచి పని ఏదనగా, వరల్డ్ విజన్ వారు నిర్వహించే అనాధ  శరణాలయాన్ని గ్రుడ్డివారికి, ప్రత్యేకించిన పాఠశాలలో నన్నుంచాడు.

మానాన్న చివరిగా చెప్పిన దేమనగా "అమ్మా కిమ్, నేను నీ బాధ్యత స్వీకరించే  స్థితిలోలేను, నీవు యిక్కడ అనాధ శరణాలయంలో బ్రతకాలి. అంతే" అన్నాడు. ఆ కొరియన్లు దృష్టిలో గ్రుడ్డివారిని చాలహీనంగా చూస్తారు. నేను బాధతో అరిచి "నాన్న, నన్ను వదలి వెళ్ళకు అని ప్రాధేయపడ్డాను. వెంటపడి పరిగెత్తి మానాన్నను చేరాలని ఆయాసపడ్డానుగానీ, మా నాన్నను చేరలేకపోయాను. అదే చివరిగా నేను మానాన్నను చూచాను.

ప్రభువు మాహాదయవల్ల అమెరికా క్రైస్తవ మిషనరీవారు ఆ సంస్థ నిర్వహకులైన హారీ మేరీహెల్ గార్లు నన్ను గుర్తించి చేయూతనిచ్చారు. మొదట్లో అనాథగా అమ్మనాన్నలకు దూరంగా క్రొత్తవారి మద్య గ్రుడ్డిపిల్లగా బ్రతుకుట చాల దుర్భరంగా ఉండేది. నా కన్నులలో ఎడమకన్ను  విపరీతంగా వాచి

పాడైపోయిందని ఆపరేషన్ ద్వారా దానిని తీసి వేయదలచారు. కనీసం ఆకారాలు కన్పించే గతం నుండి పూర్తిగా చీకటి ప్రపంచాన్ని చేరాను. నాలాంటి ఆభాగ్యులను క్రీస్తు ప్రేమలో ప్రేమించే విశ్వాసులను దేవుడు ముందుగానే సిద్ధపర్చారు.

ఆ సంస్థ నిర్వాకులు గొప్పక్రీస్తు ప్రేమను చూపగలవారగుటచే నన్ను ప్రేమతో ఆదరించి నేను నోరు తెరచి బైబీలు వాక్యాలు వల్లించుట పాటలు శ్రావ్యంగా పాడగల్గే ప్రత్యేక పద్ధతిలో బొడుపులున్న పుస్తకాలు పరిచయము చేసి బైబీలు వాక్యాలు చదివే సమర్థత కల్గించగా నేను చాల బైబీలు భాగాలు నేర్చుకోని వల్లించేదాన్ని. నేను తప్పక పరలోకం చేరగలనన్న దృఢ విశ్వాసం నాకు వుండేది కాదు. కేవలము. అమెరికా వాసులకే పరలోకంలో ప్రవేశముంటుందని తలంచేదాన్ని ఆరోజుల్లో 1953వ సంవత్సరము అమెరికాలో కొరియాలోని బాలబాలికలను పెంచుకోడానికి పిలుపులందాయి.

దేవుని దృష్టిలో నా జీవితము గూర్చి ప్రత్యేకముగా నిర్ణయము చేస్తున్నారని నేను స్పష్టంగా గ్రహించాను. 1956వ సంవత్సరలో అక్టోబరు నెలలో ఈ వనిత హరీహోర్ట్ గారు వ్రాసిన మ్యాగ్జిన్‌లో వ్యాసాన్ని చదివిందట. ఈవా అమెభర్త జార్జిగారు. నలుగరు పిల్లలకు తల్లిదండ్రులుగా నుండి, పిల్లల పెంపకాన్ని గూర్చి తెలిసికున్నారు. క్రైస్తవ మిషనరీవారంతా నేను పాడగలనని వాక్యాలు వల్లించగలనని తెలిసికోగల్గారు. 1957 మేలో నన్ను అమెరికా తరలించుటకు నిర్ణయించారు, హేరీగారు ఈవా జార్జిగార్లకు ఉత్తరము వ్రాసి పెంచుకొనె జవాబిచ్చి నన్ను పెంచు కొనుటకు అనుమతిచ్చింది. నవంబరు నాటికి క్రొత్త యిల్లు చేరుటకు పూర్తిగా సంసిద్ధమయింది. చాలా కాలము ప్రయాణము చేసాక నేను పోర్ద్‌లాండ్ అమెరికా చేరాను. అది కృతజ్ఞత పండుగ సమయము హరీగారు ఈవాగార్ని నన్ను పరిచయము చేసారు. ముగ్గురు కలిసి చికాగో వెళ్ళాలని రైలు ఎక్కాము చివరకు నాక్రొత్త కుటుంబము చేరాను. అది ఇండియానలో ఉంది.

నేను ఆప్రాంతం చేరాక ఇంగ్లీషు నేర్చుకొనుటకు ఆరంభించాను. క్రొత్త వాతావరణానికి బాగా ఆలవాటుయ్యాను. నేను చిన్నతనంలో దైవవాక్యాన్ని బట్టీపెట్టానుగాని దాని అర్థం సరిగ్గా తెలిసికోలేకపోయేదాన్ని నాకప్పట్లో 12 సంవత్సరాలు ఆ ప్రాంతంలో బిల్లీగ్రెహెము గారు సువార్త సభలను నిర్వహించారు. అమెరికా పౌరులకు పరలోక పౌరసత్వం లభిస్తుందనియు నాలాంటి అనాధ

పిల్లలనైన అడుక్కునే ఆభాగ్యురాలికి పరలోకం లేదని తలంచేదాని కొరియా ప్రజలకు మగసంతానము పట్ల మక్కువ గుర్తింపు ఎక్కువ. నేను ఆడపిల్లనగుట వల్ల అయోగ్యురాలినని భావించేదాన్ని నాకు సువార్త సభలలో చెప్పిన సందేశము క్రొత్తగాతోచింది. క్రీస్తు సువార్త ప్రకాశము నాలో ప్రభావితం చూపింది. నాకు 16వ సంవత్సరం వచ్చేసరికి ఒక గొప్ప వ్యక్తితో పరిచయం కల్గింది. ఆయనను గూర్చి ముందుగావిన్నాను. ఆయన వరల్డ్ విజన్ వ్యవస్థాపకుడు బాబ్‌డియర్స్ ఆయనను మొదటిగా యవ్వనస్తులు క్రీస్తు కొరకు అనే అంతర్జాతీయ సదస్సులో చూచాను.

నా యవ్వనంలో క్రీస్తును రక్షకునిగా స్వీకరించి ఆయన కొరకు నా జీవితాన్ని సంపూర్ణ సేవకై సమర్పించుకున్నాను. కానీ మిషనిరీ జీవితము గూర్చినాకు సరయైన ఆవగాహన లేదు. ఆఫ్రికా మారుమూల ప్రాంతంలో ఆకలితో అలమటించే వారికి శ్రమలతో సేవచేయాలా ఆ ప్రాంతానికి వెళ్ళి సేవ చేయలేనని తలంచాను. ఏది ఏమైనా దేవుడు సేవకంటూ పిలిస్తే సరియైన వనరులిన్నీ అందించి చేయవలసిన పనిని తెల్పుతారు. ఎక్కడికి పంపాలో సరిగ్గా సిద్ధపరుస్తారు. అద్భుతంగా గ్రుడ్డివారు చదివే బ్రెయిలీ పద్ధతీలో ఇండియానా విశ్వవిద్యాలయమలో మాస్టరు డిగ్రీని పొందుటకు స్కాలర్‌షిప్ మెత్తము దేవుడే సమకూర్చారు. ప్రపంచమంతా తిరుగచూ క్రీస్తు నా పట్ల చూపిన కృపలను గూర్చిచెప్పుటకు నన్ను సంసిద్ధముయ చేసారు.

1970వ సంవత్సరములో నన్ను కొరియాకు చెందిన ప్రముఖ పత్రికా విలేఖరి ఇంటర్వ్యూ జరిపి నా గూర్చి తెలిసికున్నారు. కొరియా వారిని అమెరికా వారు పెంచుకోనే రీతిగా ప్రశ్నించారు. కొరియా యుద్ద జ్ఞాపకాలు కొరియా వారికి బాధకల్గిస్తాయి. అయినను అమెరికన్ల ప్రేమను కొనియాడారు. ఆ తర్వాత 1972వ సంవత్సరములో ఒక ఉత్తరము కొరియా నుండి నా పేరున వచ్చింది. నాపూర్తి జీవితగాధను కోరియాలో వాని పత్రికలో ప్రచురించగా ఎందరో చదివారు. నేను కొరియాబాషను చదువనందున నా స్నేహితురాలు నాకు ఆ ఉత్తరము చదివి విన్పించింది. నన్ను చంపాలని ప్రయత్నించి నన్ను అనాధశరణాలయంలో వదిలిపెట్టిన నా కన్నతండ్రినా గూర్చి పత్రికలో చదివాడట.

అది కొరియా టైమ్స్ అనే పత్రిక ద్వారా నా ఉనికిని నా అడ్రసును తెలిసుకోగల్గాడు. అప్పటికే మా నాన్న చాల వృద్ధుడునందున రోగిగా బలహీన

స్థితిలో నుండి నన్ను చూడలని కోరాడు. అమెరికా నుండి వెళ్ళాలంటే నాకు అసాధ్యమన పని. 1973వ సంవత్సరములో నేను డాక్టరేటు డిగ్రీ పూర్తిచేసి ప్రత్యేక స్కాలర్‌షిప్ తరుపున ఆస్ట్రియా వెళ్ళుటకు అనుమతి లభించింది.

అమెరికా ఆష్టియా ప్రతినిధి నా కధనువిని జాలిపడి నన్ను దక్షిణ కొరియా ప్రాంతము వెళ్ళి మానాన్న బ్రతికివుండగా చూచుటకు అవకాశము కల్గించుటకు నా ప్రయాణఖర్చులన్నీ భరించుటకు సంసిద్ధమయ్యాడు. నామనస్సులో ఒక చింత ఆవరించింది. నేను ప్రయాణమై కొరియా చేరే వరకు నా తండ్రి బ్రతికి ఉండగలడో లేదోనని ఆలోచించి నా స్థితిని గతిని మార్చి నాశనకరమైన ఊబినుండి బండపై నిలిపి నా అడుగులను స్థిరపరిచిన నా దేవుడే సమస్తము సమకూర్చునని ప్రార్థించి కనిపెట్టసాగాను.

1974వ సంత్సరములో బిల్లీగ్రహెము అసోషియేషన్‌వారు తమఖర్చులతో కోరియా టైమ్స్ ద్వారా ఆహ్వానం పంపారు. దక్షణ కోరియా చేరాను. ఎన్నో సంఘాలవారు నా సాక్షము వినుటకు ఆహ్వానాలు పంపారు. అక్కడ కొరియా పాస్టరుగారికి టికెట్టు టెలిగ్రాము చూపించాను. మా నాన్న అడ్రస్ ఉంది గనుక తెలిసికోన్నారు. మా సంఘము బాధ్యత వహించినన్ను మీ నాన్నను చూచే భాగ్యము అవకాశం కల్గిస్తాము దిగులు పడకమ్మా అని ధైర్యం చెప్పారు. నేను 17 సంవత్సరాల తర్వాత తిరిగి కొరియా చేరాను.

నేను నా గతం తెలిసిన ప్రముఖులు పత్రికా విలేఖరులు నా వెంటనుండగా నా కార్యక్రమాలన్నీ పత్రికలో ప్రచురించారు. ముఖ్యంగా నా కన్నతండ్రిని చూచే తరుణం కోసం ఆత్రంగా వేచియున్నారు. నా ప్రయాణములో రెండుసార్లు మానాన్నను దర్శించాను. నేను మ్యూజిక్ ద్వారా పాటలు పాడి సాక్షము చెప్పునపుడు నన్ను దర్శించి చాలా ఆనందించారు. చివరకు నేను అమెరికా తిరగి వచ్చిన తర్వాత మా నాన్న స్వయంగా వ్రాసిన ఉత్తరంలో "అమ్మా, నీకొరకు నేను ప్రార్థన చేస్తున్నానన్న మాట నాకు ఆశ్చర్యం కల్గింది. నా జీవితంలో మా నాన్న దేవుని గూర్చి మాట్లాడుట వినలేదు గనుక చాల ఆశ్చర్యపడ్డాను. నన్ను కలిసికున్న కొంతకాలం తర్వాత మా నాన్న మరణవార్త అందింది.

నేను మానాన్న బ్రతికిన రోజుల్లో నేను కలిసిన తర్వాత టి.వి. ఇంటర్వ్యూలో మాట్లాడిన వివరాలేమనగా "అమ్మా నీ పట్ల నేను చేసినదంతా తప్పుగానున్నదని

నేను వివరించాను గానీ నీకు దేవుడు మేలు చేసాడని నమ్ముతున్నాను. “దీనిని బట్టి ఆయన రక్షణకై ప్రార్థించాడని రక్షణానుభవం తర్వాత నాకొరకు భారంతో ప్రార్థించాడని దృఢంగా నమ్మి దేవుని స్తుతించాను భయంకరగతంగల నాన్న పరలోక వారసుడైనప్పుడు నేను నాన్నను చూడగలనన్న నిరీక్షణ నాకుంది. అదిక్రీస్తు రక్తములో కడుగబడిన రక్షణానుభవ ఫలితముగా నమ్ముతాను. నేను నేడు ఒంటరిగా జీవిస్తూ నా ఆఫీసు పని, నా ఇంటిపనులు సవ్వంగా గ్రుడ్డిదాన్నయిననూ చేసికోగల్గుతున్నాను. అది దేవుని మహాకృప.

“నేను ఆకలిగొందెని  మీరు నాకు భోజనము పెట్టితిరి దప్పిగొంటిని దాహమిచ్చితిరి పరదేశినైయుంటిని నన్ను చేర్చికుంటిరి. యిదే ప్రేమ నేను ఇతరులలో చాచాను” మత్తయి. 25:35

నేను మ్యూజిక్ నందు ప్రభువు కృపవల్ల ఆయన అందించిన తలాంతులను బట్టి ప్రపంచము గుర్తించే రీతిగా పియానో వాయించగలను పాడగలను. సాక్షము చెప్పగలను. అనేక స్కూలు సంస్థలవారు, మిలటరీ మీటింగులలో నన్ను ఆహ్వానించగా వెళ్ళి క్రీస్తు కొరకు సాక్షమిచ్చుటలో పరమానందాన్ని పొందగల్గుతున్నాను. ముఖ్యంగా గ్రుడ్డివారి మధ్య అనాధలమధ్య సేవచేయుట ధన్యతగా భావిస్తున్నాను. చర్చిలో కొందరికి ఫ్లూటు వాయించుటలో తర్ఫీదునిస్తున్నాను. మరణించుటకు సంసిద్ధమయిన వారిని కనుగొని వారికి నా చేయి నందించి వారికి నా ప్రేమను కనపర్చుటలో ఆనందిస్తాను. నేనొక అనాధను మరణించుటకు తగిన దానైన నన్ను క్రీస్తు బ్రతికంఇచి నా వంటి అ భాగ్యులను ఆదరించి ప్రేమించుటకే అని నమ్ముతాను. కొరియా యుద్ధంలో నేను గ్రుడ్డిదాన్నాయ్యాను. రెండుసార్లు మరణం నుండి జీవములోనికి నన్ను నిలబెట్టిన క్రీస్తునకు నేనే రీతిగా కృతజ్ఞత తెలుపగలను? నా జీవితమంతా నీ స్తుతి గానం ప్రచురింతును దేవా అని సదా కీర్తిస్తాను. హల్లెలూయ. ఆమెన్..

# ప్రభుని దర్శనము ద్వారా అద్భుత అనుబంధము కల్గింది

**టాడ్‌వైట్ / అమెరికా**

మత్తయి 28:19



"మీరు వెళ్ళి సమస్త జనులను  శిష్యులుగా చేయుడి"

నాపేరు టాడ్‌వైట్ నా బాల్యమంతా బాధలతో విచ్ఛిన్న కుటుంబములో గడించింది. నా 12 వ యేట నుండి త్రాగుడుకు బానిసయ్యాను. చేడు స్నేహాలు వల్ల దుండగుల చేష్టలకు బలై తుపాకీగుండ్లు తగిలిననూ అద్భుతంగా రక్షించబడ్డాను. దేవుని అద్భుత స్వరాన్ని విన్నాను. దేవుని అద్భుతశక్తిని కనుగొన్నాను. ఆయన సేవను చేపట్టాను. అసలు నా తల్లిదండ్రులు విడాకులు తీసికొనగా బాల్యంలో బాధపడేవాడిని నా తల్లి చాలకష్టపడి మూడుపనులు చేస్తూనన్ను బ్రతికించింది. నాకు సరియైన పెంపకములో తండ్రి భయములేనందున రౌడిగా బ్రతికాను. ఎవరికీ లొంగని స్థితిలో హాస్టలులో చేర్చారు. నా జీవితము త్రాగుడు వ్యసనముతో 22 సంవత్సరముల వయస్సు వరకు కొనసాగింది.

చివరకు నేవీలో చేరి తర్వాత తిరిగివచ్చేసాను. నా ప్రవర్తన సరిలేనందున ఏ స్థలములో సరిగ్గా నిలువక జైలుపాలయ్యాను. జైలులో నుండగా ఒకఅమ్మాయి పరిచమైయింది. ఆమెతో పెండ్లి అయ్యాక 9 సుదీర్ఘ సంవత్సరాలు కలిసి జీవించాను. త్రాగుడు జీవితంలో ప్రధారకర్తవ్యంగా విచ్చల విడిగా జీవించసాగాను. నాతో ఒక వ్యక్తి కలిసినప్పుడు చిన్నవాగ్వాదం జరిగినందున అకస్మాత్తుగా కాల్పులు జరుగగా ఆసందర్భములో నాకు మెల్లని స్వరము విన్పించింది. "నీపై ప్రయోగించిన బుల్లెట్లున్నీ నేనే తీసివేసాను. నీకు హానికలుగకుండా రక్షించాను. ఇకనైనా నాకొరకు జీవించగలవా? నేనీమాటలు విని ఇంటికి చేరగా నాతో నున్న స్త్రీనన్ను చూస్తూ విసుగ్గా అరచి, నీతో నేను జీవించలేను వెళ్తానని బెదిరించింది.

ఆమెకు దేవునిపై నమ్మకము లేదు. నాస్తికురాలు, నేను కూడా గతంలో అట్లేవున్నాను.  దేవుని స్వరము విన్నప్పటికీ, దైవవాక్యం గూర్చి నా ప్రవర్తనలో తెలియదు. నా కెట్టి పూర్తి మార్పునివ్వలేదు. క్రీస్తును గూర్చి సాక్షమివ్వాలని

తెలియదు.  నా ప్రవర్తన ద్వారా నాలో నున్న స్త్రీకి మంచి మార్పుగల జీవితాన్ని చూపించలేక పోయాను. ఆమె నన్ను వదలి వెళ్ళిపోవడానికి సంసిద్ధమైనపుడు నేనే వెళ్ళిపోతానని ఈల్లు విడిచి వెళ్ళిపోయాను. నాలో నిజమైన పరివర్తన కల్గింది. క్రీస్తు స్వరానికి లోబడ్డాను. క్రీస్తు బిడ్డగా మారదలిచాను. వెంటనె యవ్వనస్తుల సవాలు అనే క్రైస్తవ సంస్థలో సభ్యుడు నయ్యాను. వీరి క్రైస్తవ కార్యక్రమాలు, దైవవాక్యపఠనము, ప్రార్థనా, ఆరాధలు నన్ను ఆత్మీయంగా బలపర్చాయి. అది అమెరికాలో హారిస్‌బర్గ్, పెన్సిన్‌వేలియా ప్రాంతంలో నున్న సంస్థలో చేరి రెండు నెలలు గడిపాను. ఆరోజుల్లో దేవుని ప్రసన్నత సన్నిధి అనుభవించాను.
ఆసమయంలో క్రమంగా మూడురోజులు క్రీస్తు సన్నిధి స్పష్టంగా నాకు కనపర్చారు. నా జీవితాన్ని పూర్తిగా మార్చారు. క్రీస్తులో స్థిరనమ్మకము ఏర్పడుటకు ముందుగా చాల రాత్రులు నిద్రలేని స్థితిలో చెడ్డకలలువస్తూ వుండేవి. సైతాను నన్ను బాధించే సమయము రాత్రి గనుక, నామనస్సు చిత్తముభావాలన్నీ కలత చెందేవి. చేసేదేమి లేక గట్టిగా అరుస్తూ దుప్పటి కప్పుకుని భయంగా గడిపేవాడిని ఒక రోజు నేనున్న సంస్థనుండి బయలుదేరి రోడ్డుపై నడుస్తువుండగా వింత అనుభవం ఎదుర్కోన్నాను. అది హేరిస్‌బర్గ్ సెంటరులోనా చేతిలో గిటారువుంది. నాకు అది వాయించుట తెలియకపోయిన ఆ తీగలను మీటుతూ వుండిపోయాను.

ఒక పేదవ్యక్తి ఇల్లు లేనివాడిని గ్రహించాను. అతను నెమ్మదిగా ఒక బండిని త్రోసుకుంటూ వెళ్తున్నాడు. అతని వస్త్రాలు మిలటరీలో వ్యక్తులు వాడే రీతిగా బూట్లు కూడా ధరించాడు. తన కండ్లకు ఈత కొట్టే సమయంలో వాడు కళ్ళద్దాలు ధరించాడు. యేసు చెప్పిన సందేశము నా మనస్సులో కదిలింది. నిన్నువలె నీపొరుగు వారిని ప్రేమించాలి. నీ కెందుకో పలుకరించాలని తలించి ఇదిగో ఏమయ్యా బాగున్నావా? యేసు నన్నెంతగా ప్రేమిస్తున్నారో తెలుసా? ఈ రీతిగా ప్రప్రథముగా పలుకరించాను. వెంటనె తాను బండిని త్రోసికుని వెళ్తూ, దగ్గరగా వచ్చి, ఔనండి నేను యేసును ప్రేమిస్తున్నాను. నీకు తెలుసా యేసు నన్ను కూడా ఎంతగా ప్రేమిస్తున్నారో గ్రహించగలవా? అంతేకాదు నీలో సైతాను శక్తి పనిచేస్తుంది అని చెప్పగా ఆశ్చర్యపడ్డాను.

అతనెవరో తెలియదు, ఎక్కడ నుండి వచ్చాడో తెలియదు. నాతోపాటు నేను చేరిన టీనేజ్ గుంపువాడు నాతో ఉన్నాడు.అతనిలో కూడా దయ్యముందని చెప్పాడు. వెంటనె ఆ అబ్బాయికి చాల కోపం వచ్చింది. ఆ అపరిచితుని

తప్పించుకోని వెళ్ళిపోయాడు. నాకేమీ వింతగా తోచలేదు. నాగూర్చి ఏదో చెప్పాలని ఆశించాడు. నాతో క్రీస్తు గూర్చిన సువార్త చెప్పుటకారంభించాడు. నేను అతని గూర్చి వివరంగా తెలిసికోవాలని ఆశించాను. అయ్యా, మీరే ప్రాంతము నుండి వచ్చారు? మీరు ఏదైనా సంఘములలో ప్రసంగము చేయవచ్చు కదా! వెంటనె ఆయన జవాబిచ్చారు. "నేను 20 సంవత్సరాల క్రితము ఆయన సిలువను మోసి వెంబడించాలన్నారు. ఎవరైతే క్రీస్తుసువార్త సందేశాన్ని వినుట కిష్టపడిన వారికి చెప్పుటకై దేశాదేశాలు తిరుగుచున్నాను.

నా బండినిండా బైబిళ్ళు వున్నాయి. మనము ప్రార్థించుకుందాము ఇక నేను వెళ్తాను అన్నాడు. ఆయన ప్రార్థించాక నాకేమీ అనిపించలేదు. నేను నా స్నేహితులను కలుసుకోగా వారంతా అపహాస్యం చేయసాగారు. ఏమిటి? నీది రోడ్డుప్రక్కనున్న బికారిగాడితో ఏమి సంప్రదింపులు జరుపుచున్నావు? సరేనని వెనక్కు తిరిగి చూచేసరికి అక్కడ ఆ వ్యక్తిలేడు. ఎక్కడికి వెళ్ళాడో తెలియలేదు. ఆ రాత్రి నాకొక కల వచ్చింది. నేనొక లోయలో చిక్కుకున్నాను అంతా కదలుతుండగా దయ్యాలన్నీ మీద పడి వేధించసాగాయి. వెంటనె నా కొక స్వరం విన్పించింది. "భయపడకు నేను నిన్ను విడువను ఎడబాయను. నేనెల్లప్పుడూ నీతో ఉంటాను" నేను ఉలిక్కిపడ్డాను. వెంటనె ప్రార్థనా గదిని చేరాను. నేను ఎప్పుడూ అదేగదిలోకి వెళ్ళి ప్రార్థిస్తూవుంటాను. నేను యవ్వనస్తుల గుంపులో చేరినప్పటినుండి అదే ప్రార్థనాగదిలో ఏకాంతంగా ప్రార్థించుట అలవాటు చేసికున్నాను. నిజముగా దేవుడుంటే నేను కనుగోనాలి. అని ఆశించాను.

అప్పట్లో బైబీలుతో అంత పరిచయము నాకు లేదు అర్థమయ్యేదికాదు. రక్షణానుభవం కల్గిన ఆరువారాలతో బైబీలును సరిగ్గా అర్థము చేసికోగల్గాను. అది చాల ప్రాముఖ్యమైన పుస్తకముగా గ్రహించసాగాను. నాకిష్టమైన వాక్య భాగాన్ని ధ్యానించాను గాడాంధకారపులోయలో నేను సంచరించినను ఏ అపాయమునకు భయపడడను. నీ దుడ్డుకర్ర నీ దండముకన్నాదరించును. అదే నాకు కావలసిన దేవుడు నాతో మాట్లాడి భయపడవద్దని అభయమిచ్చిన దేవుడు. దేవుడే నాతో సూటిగా మాట్లడుచున్న అనుభవం కల్గింది. ఆ తర్వాత రోజు ఎవరితో నా అనుభవాన్ని చెప్పుకోలేదు. ఆ రాత్రి కూడా అదే కలవచ్చింది. మూడవ రోజుకూడా వరుసగా అదే కలరావడం ఆశ్చర్యం కల్గించింది. మూడవరాత్రి ఒక వింత అనుభవముగా ఒక దివ్య కాంతినన్ను వెంబడించింది. ఆలోయలో నాతో ఆకాంతి

వెంటాడింది. ఈ పర్యాయమున భయము పై చేతి స్పర్శతాకింది. అవే మాటలు, అదే స్వరము విన్పించింది. భయపడకు నిన్ను విడువను, ఎడబాయను నీ త్రాగుడనే వ్యసనాన్ని నీకు దూరము చేస్తాను. ఇంటికి వెళ్ళు, నీ అనుబందాన్నీ నీ బంధువులతో స్నేహితులతో మరింత సన్నిహితం చేసికో. నేను ఈ మాటలు విని లేచి ఈ అనుభవాన్నీ సత్యమని నమ్మాను. నాతోనున్న త్రాగుడు వ్యసనము పూర్తిగా పోయింది. నన్ను మార్చింది. ఆ యవ్వనస్తుల కార్యక్రమము కాదుగానీ యేసు నన్ను పూర్తిగా మార్చారు.

**కుటుంబమంతా యేసును నమ్ముట :**

నేను పూర్తిగా మారిన వ్యక్తిగా యిల్లు చేరేసరికి వివాహము కాకుండా ఒక బిడ్డకు తండ్రిగా, నాతో జీవిస్తున్న స్త్రీని గమనించగా, ఆమె కుడా క్రీస్తును నమ్మినట్లు తెలుసుకుని ఆశ్చర్యపడ్డాను. మేము ఆతర్వాత నాలుగురోజులలో పరిశుద్ధ వివాహము చేసుకున్నాము. దేవుడు ఆశ్చర్యకరుడు. నాకిప్పుడు ఎంతో ఆనందకరమైన విలువైన కుటుంబ బాంధవ్యాలు, కుటుంబ జీవితం క్రీస్తుతో కల్గింది. బైబీలు సత్యము ఆధారంగా ఒక భర్త తన భార్యను ప్రేమించినట్లు క్రీస్తు రక్తంలో కడుగబడిన వ్యక్తిగా క్రీస్తు నన్ను మార్చాలని, తన తల్లిని తనను కూడా రక్షించారని నమ్మింది. నాకు మరొక ఆడపిల్ల కల్గింది. యిద్దరి కుమార్తెలతో వీధుల్లో, షాపులలో క్రీస్తు కొరకు ధైర్యంగా సాక్షమివ్వసాగాను. ముఖ్యంగా బండిత్రొసుకుంటూ మాట్లాడిన రోడ్డు మీద వ్యక్తి తప్పక దేవుడు పంపిన దేవదూత అయివుంటారని నమ్మాను.

అకస్మాత్తుగా కన్పించి, ఎన్నో జ్ఞానవాక్కులు తెల్పి, సువార్తతో పాటు నాతో త్రాగుడు వల్ల చాలా దయ్యాలున్నాయని వివరించిన రాత్రి నాకు దర్శనాలు కల్గుట స్వరము వినగల్గుట ద్వారా దేవుని చిత్తము నాపట్ల ప్రత్యేకత కల్గియున్నదని నమ్మాను. నా జీవితంలో గణనీయమైన మార్పు ఆ తర్వాత కల్గింది. నాతో రోడ్డుపై మాట్లాడిన వ్యక్తివలె నేను రోడ్డుపై నడిచే వారిని పలుకరించి క్రీస్తు సువార్త చెప్పుటకు ధైర్యము కల్గియున్నాను. గతములో దయ్యాలశక్తితో పీడించబడినను. క్రీస్తు నన్ను కనికరించి అపరిచిత వ్యక్తి ద్వారా నాలో బలహీనతలను చూపి స్వరంలో మాట్లాడి నన్ను పూర్తిగా తనబిడ్డగా మార్చుకున్న రీతిని బట్టి ఆ రోడ్డు మీద బండిలాగు వ్యక్తి ఇతరుల పట్ల క్రీస్తు ప్రేమ

కల్గియుండుటను బట్టి నన్ను హెచ్చరించినా జీవితాన్ని మార్చాడు. నేను కూడా యితరులను ప్రేమించి వారికై సమయము వెచ్చించుట అవసరమని గ్రహించాను. యిట్టి పరిచర్య ఆత్మ నింపుదలను బట్టి ఆ సాహసము కల్గునని గ్రహించాను. గతంలో సైతాను బలం కల్గినను నేడు దైవబలము కల్గియున్నాను.

ఈ పరిచర్య వల్ల రోడ్డు మీద నున్న అపరిచితులు, షాపులోనివారు దైవ సందేశం ద్వారా వారి జీవితాన్ని నావలె మార్చుకొను ధన్యతను పొందుకొనుట దేవుని మహా కృపతో పాటు ఉత్తమ ప్రణాళిక అయివున్నది. ఒకసారి ఆమెరికాలో వర్జీనియా ప్రాంతంలో ప్రసంగించాలని బయలుదేరి వెళ్ళాను. అది నా మొదటి రోజు, నా హృదయములో ఏమైందో దేవుడు నా కేమి అందించగలడోనని ప్రార్థించసాగాను. ఆ సమయంలో ఒక స్వరం విన్పించింది. “ఆక్షణము ఈ స్థలమునుండి పారిపో” నాదగ్గర నున్నవారంతా ఆశ్చర్యంగా చూస్తున్నారు. ఎక్కడికి వెళ్తున్నాడు? ఆక్షణములో రోడ్డుమీవ ఒక వ్యక్తి జారెడు కుర్చీలో కూర్చునిఉన్నాడు. వెంటనె నేను ఎలా వున్నారండీ? అని అడిగాను నేను బాగున్నాను. ఎందుకలా అడిగారు? అన్నాడు. మీరు ఈ కుర్చీకి ఎందుకు పరిమితమయ్యారు. ఏమయింది? అని అడిగాను. ఆయన జవాబిచ్చారు.

“నేను1976 వ సంవత్సరములో ఒక బ్రిడ్జిమీద నుండి పడి నాకాలు విరుగగొట్టుకున్నాను. నాకు రెండు స్టీలు రాడ్డులను తొడనుండి అమర్చారు, మోకాలిలో ఒకటి కాలునిలిచి ఉండునట్లుండుట వల్ల కాలు మడుచుకొనటకు వీలులేనంత శక్తి హీనతమైనది తెల్పాడు. దేవుడు నీ మోకాలు బాగుచేయగల నేర్పుగలవాడు అన్నాను. నేను నమ్మలేనని చెప్పాను. నేను నమ్ముచున్నాను గనుక నేను నీకోసము ప్రార్థిస్తాను. అన్నాను. నా ప్రక్కటి ఎముకలు కూడా విరిగాయి చాలా నొప్పి కొరకూ ప్రార్థిస్తానని చెప్పగా నన్ను ముట్టుకోవద్దు అన్నాడు. నెమ్మదిగా నాచేయి ఆనించి యేసునామములో ప్రార్థించాను. ప్రక్కటెముకుల్లారా, ఈ క్షణములో మీకు స్వస్థతకల్గుగాక అని ధైర్యముతో ప్రార్థించాను. ఆ తక్షణము ఆవ్యక్తి కళ్ళు పెద్దవికగా ఆశ్చర్యంతో చూడసాగాడు.

“అయ్యా, నా నొప్పి మొత్తము పోయింది. సరే యిప్పుడు నీ మోకాలు కొరకు ప్రార్థిస్తాను. అన్నాను. ఆయన మెల్లగా మాట్లాడుచూ ఈ మోకాలు స్వస్థత అసాధ్యమండీ” అన్నాడు. ఈ సంభాషణను గూర్చి ఆ సంఘములో ప్రతివ్యక్తి

కూడా తెలుసుకొని పరుగున వచ్చి మమ్ములను చుట్టారు. వింత ఏమని చూడసాగారు. నేను ప్రార్థించిన తర్వాత, ఏమీ మార్పు సంభవించలేదు. నేను ముందే చెప్పాను కదా! అని అన్నాడు. మరలా ప్రార్థించాను. కొంచెము కదలిక మోకాలులో కన్పించింది. ఆ తర్వాత మూడు లేక నాలుగు సార్లు ప్రార్థించగా దేవుని వాక్యము స్తుతివంటిది.

అతి స్వల్పకాలములో మోకాలు పూర్తిగా వంగింది. అత్యాశ్చర్యములో తన మోకాలు స్వస్థత పొందుటకు బట్టి లేచి నిలిచి అసాధ్యమైన పరిస్థితి సాధ్యమైనదని వింతైన అనుభవము పొందగా ఆనందంతో అందరితో తన సంతోషాన్ని వ్యక్తపర్చాడు. కాలిలో స్టీలురాడ్ వుండగా ఇట్టి అనుభవం పొందుట అసాధ్యమే. దేవునికి సమస్తము సాధ్యము జనులునమ్మారు. మూడవ అద్భుతముగా ఆయన నడుము నొప్పికై నేను ప్రార్థించాను. అద్భుతంగా నడుమునొప్పినుండి విడుదల పొంది నిటారుగా నిలబడ్డాడు. వంగి భూమిని తాకాను. 30 సంవత్సరాలుగా నడకలేని వ్యక్తి నడుచుట ద్వారా అందరికీ విభ్రాంతి కల్గింది. చివరకు డాక్టర్లు పరీక్షించగా అతని మోకాలులో అమర్చిన స్టీలు రాడ్డు పూర్తిగా మాయమయింది. అది అమర్చిన డాక్టర్లు నర్సులంతా ఆశ్చర్యపడ్డారు.

**నమ్మినవారు ఆశ్చర్యకార్యాలు చూడగలరు :**

చాలమంది క్రైస్తవులు విశ్వాసంతో నమ్మకంతో ప్రార్థించుటకు విఫలమౌతారు. ఎందుకనగా ప్రార్థించినను ఫలితము పొందలేమనే సంశయము కల్గియుంటారు. దేవుని నీ ప్రార్థనలనెన్నడూ తృణీకరించడు ఆయన ప్రేమనిన్ను ఎన్నడూ తృణీకరించదు. అపజయమునకు తావులేదు. స్వస్థత పొందకపోయినచో, రోగికి విశ్వాసం లేదంటారు. క్రీస్తు చెప్పిన సందేశములో ఆవగింజంత విశ్వాసము చాలని తెల్పారు. యేసు చెప్పిన దేమనగా నా నామములో ప్రార్థించగా దయ్యములు పారిపోతాయి. క్రొత్తబాషలు మాట్లాడగలరు. దయవుంచి ప్రార్థించగా స్వస్థత లభిస్తుంది. అద్భుతాలన్నీ యేసునామంలో ప్రార్థించగా సాధ్యమని నమ్మాలి.

నమ్మిన విశ్వాసులకు గుర్తులు ద్వారా అద్భుతాలు కన్పించగలవు ప్రార్థించగా అద్భుతాలు జరుగునని వాక్యము తెల్పుచున్నది గనుక తగిన విశ్వాసముకావాలి. మరి మహమద్దీయును, భూతవైద్యులను ఎదుర్కోనుటెట్లు? హిందువులుతో క్రీస్తును గూర్చి సంప్రందించుటెట్లు? నేనైతే వారిని ప్రేమతో క్రీస్తును

గూర్చి ధైర్యంగా ప్రకటిసస్తూ ఆలింగనము చేసికొనుటకు ఆశిస్తాను. నా నమ్మకమేమనగా నా విశ్వాసము ఎదుటివారి అవిశ్వాసము సామాన్యమైనదే కాని అసాధారణ కార్యాలు సాద్యము చేయగల అద్భుత శక్తిగల క్రీస్తును నమ్ముటయే నా విజయరహస్యము ప్రియచదువరీ, ఈ అనుభవాలన్నీ నీకు సర్వసాధారణ అనుభావాలు కావాలి. నీకు దృఢ విశ్వాసము క్రీస్తుపట్ల చాలనిచో నావిశ్వాసము అభివృద్ధిపర్చు ప్రభూ, అని దీనంగా ప్రార్థించాలి. దయ్యము పట్టిన చిన్నవాని తండ్రి ఎలుగెత్తి ప్రార్థించిన రీతిగా నాకు అపనమ్మకము రాకుండా సహాయం చేయండి ప్రభువా అని ప్రార్థించాలి.

క్రీస్తు మన కొరకు పరలోక రాజ్యాన్ని సిద్ధపర్చారని నమ్ముట కాదుగానీ, ఆయన పరలోకము మన స్వంత మగుటకు ధర చెల్లించాడు. పరలోకాన్ని నీతో నిలుపుటకాశిస్తున్నాడు. పరిశుద్ధాత్మ ద్వారా పరలోకము నరకమును నశింపజేసి బంధింపబడినవారికి విడుదల కల్గించాలని దేవుని ఆశయం చర్చికి వేళ్ళాలనే అచారము కాదు. నీవే ఒక సంఘముగా పరిచర్య చేయుటకు సిద్ధపడు.

నా జీవితంలో విలువైన ప్రత్యేక సాక్షము కల్గియుండి అద్భుత రక్షణ విడువలను పొందాను. ఈ అనుభవాన్ని యిల్లులేని అపరిచితుని ప్రేమగల వాక్కులద్వారా పొందగల్గాను. జ్ఞాన వివేకముతో మాట్లాడే ఆ వ్యక్తి ద్వారా విశ్వాసాన్ని అద్భుత దర్శనాల్ని పొంది దైవ స్వరాన్ని విని, లోబడుట ద్వారా గొప్ప సాక్షిజీవితాన్ని పొందుకోగల్గాను. యిట్టి అనుభవం ప్రతి విశ్వాసి పొందాలని నా ఆకాంక్ష ఈ అద్భుతాలు నిండిన జీవితము ప్రతి విశ్వాసి జీవితంలో స్వంతంకావాలి. స్వస్థత చాల సులభంగా లభించవచ్చుగాని ప్రార్థించే వ్యక్తివిగా మారాలి. ప్రార్థించుటకన్నా ప్రార్థనాపరుడిగా జీవించాలి. అవిశ్వాసాన్ని అధిగమించి ప్రార్థించుట నేర్చుకొన్నప్పుడే అద్భుతాలు చవిచూస్తాము. అట్టి జీవితము ప్రతివ్యక్తి పొందాలని ప్రార్థిస్తున్నాను.

ప్రియ తండ్రీ, నీ నామములో నేను చదువరుల కొరకు ప్రార్థిస్తున్నాను. వీరంతా గొప్ప ధైర్యముతో నిబ్బరంతో మా చుట్టూనున్న ప్రజలు స్వస్థత పొందాలనియు, అద్భుతాలు చవిచూడాలని ప్రార్థిస్తున్నాను. నన్ను నీవు వుపయోగించుకొనవలసిందిగా ప్రార్థిస్తున్నాను. రోగులు స్వస్థత పొందునట్లు నన్ను ఉపయోగించుకొండి మరణము నుండి జీవంలోకిరావాలి. అద్భుతాలు, సూచక క్రియలు ద్వారా నీ మంచిని కనపర్చండి.

నీ దివ్యమార్గము చూపించండి. అసాధారణ మార్గంలో నడుచు ధన్యత నీయండి ఎలా రోగులకై ప్రార్థించాలో బయలుపర్చండి. నేను నీ కృప కొరకు కనిపెడ్తూ సంసిద్ధంగా ఉన్నాను. నాకు నీ మార్గాలు బోధించండి. యేసునామంలో ప్రార్థిస్తున్నాను. ఆమెన్...

నా ప్రార్థన బలమైన స్తుతివలె పనిచేయాలని నా కోరిక పరిశుద్ధాత్మడే మనలను సర్వసత్యములోనికి నడిపించాలి. నా నిత్యప్రార్థన ఏదనగా కేన్సర్ రోగులపై, మానసిక బాధలు, అరుగుదల లేనివారు, ఎముకలతో, రక్తంతో అవయవాల లోపంలో నున్నవారికి యేసునామములో స్వస్థత లభించుగాక. పరలోకంలో దాగిన విభిన్న అవయువాలు భూలోకంలో లోపమున్నవారు ప్రార్థనద్వారా పొందుకోవాలని ప్రార్థన దైవిక స్వస్థత లభించి నా చేతులు వ్యక్తులపై నుండి ప్రార్థించగా అన్ని పరలోకం నుండి దిగివచ్చి గొప్ప అద్భుతాలు పొందాలని నా దీనప్రార్థన. ప్రతి విధమైన అసాధారణ అద్భుతాలను నేను మీరు పొందుటకు దేవుని అద్భుత కృప నిలిచివుండుగాక ఆమెన్....

## భవిష్యత్తు సంఘటను చూపించి నిరూపించిన క్రీస్తునా ఆరాధన

**జాన్ సన్ / అమెరికా**

యర్మియా 29 : 11



“నేను మిమ్ములను గూర్చి ఉద్ధేశించిన సంగతులు నేనెరుగుదును, రాబోవు కాలమందు మీకు నిరీక్షణ కలుగునట్లుగా అవి సమాధానకరమైన ఉద్దేశములేగాని హానికరమూనవి కావు ఇదే” యెహోవా వాక్కు.

నా పేరు జాన్‌సన్ నా అద్భుత స్వస్థత గురుంచి డారెన్‌గారు దేవుని ఆదేశము ప్రకారము పిల్మ్‌తీయగా, నాఅనుభవాల్ని కూడా రికార్డు చేసారు. ఆరోజుల్లో రోడ్డుపై బిచ్చగాడి కాలుస్వస్థత పొందుట కూడా ఫిల్మ్‌లోనుంచారు. సాధారణ జీవితంలో అసాధరణ అద్భుతాలను గుర్తించి ఆశ్చర్యపడ్డాడు. నాకు దేవుడిచ్చిన ప్రత్యేక తలాంతుద్వారా భవిష్యత్తు విషయాలు దేవుడే పరిశుద్ధాత్మ ద్వారా బయలుపర్చేవారు.

ఆమెరికా దేశంలో తెల్లభవనంలో అధికారులకు వెంటగానె వద్ద కూడా దేశపరిస్థులు వివరించే ధన్యతనిచ్చారు.

అమెరికా ప్రెసిడెంట్‌గా జార్జ్ డబ్ల్యు. బుష్‌గారి పదవీకాలంలో వారి సన్నిహితులైన అలెన్‌గారు రెండుసార్లు పదవిలో నిలుస్తారని తెల్పాను. అలెన్ గారు ప్రముఖ ఉద్యోగిగా ఛైర్‌మెన్‌గా వారముల ముందుగా తెలియజేయబడింది. మరోక ముఖ్యమైన సంఘటనగా ఖగోళ ప్రపంచములో తోకచుక్క కన్పిస్తుందని తెలిపారు. నాసా వారు ఆశ్చర్యపడ్డారు.

ఆకాశంలో గుర్తుగా యితరంలో తోకచుక్క ఉనికి వుంటుందని దేవుడే బయలుపర్చారు. భూప్రపంచ పరిస్థితులు తారుమారు కాగల సమయం వస్తుందన్నారు. ఈ తరంలో మతోద్ధారణ జరుగునైయుందుని తెలిపారు. 1500 సంవత్సరములో మార్టిన్ లూథర్‌గారి తరంలో క్రీస్తు విశ్వాసులను తెలిపారు. రాజ్యము గూర్చి అవగాహన కల్గించారు. ఈ నూతన పరిస్థితుల ప్రభావంగా ప్రజలు దేవునికి అతి సన్నిహితులుకాగలరని తెల్పారు. సరిగ్గా 1600 సంవత్సరంలో మతోద్ధారణ కాలంలో తోకచుక్క ఉనికి ప్రజలు చూచారని నాసావారు ఆశ్చర్యపడ్డారు. సామాన్యుడైన నాకు ప్రభువు అసాధారణ అనుభవాలునందించారు.

**బాల్యము - పరిచయాలు**

నా బాల్యజీవితంలో చర్చికి వెళ్ళే అనుభవంలేదు. నా కుటుంబము దేవుని సేవించేవారు కారు. కాని ఒకసారి నా గదిలో నుండి తెలియకనే ప్రార్థనలోనుండిన సమయంలో "ప్రభువా నీవు వాస్తవంగా దేవుడవైతే ఈ గదిలోనికి ఈ క్షణం ప్రవేశించండి. ఆమెన్" ఆ సమయంలో నాగది అంతా చీకటిగా వుంది. తక్షణం ఆగది అంతా వెలుగు మయమయింది. అది 45 సెకన్లు కాలము నా కళ్ళు మెరిమెట్లు కల్గినకాంతి కన్పించింది. నా ముందుగా ఒక వ్యక్తి నిలబడివుండుట చూచాను. ఆ తర్వాత ప్రార్థించే భంగిమలోనున్నాడు. నేను గతంలో చూడనంత సుందరంగా నవ్వుతూ కన్పించారు.

అంత పెద్దగా నవ్వుచున్న ముఖాన్ని నేన్నెడే చూడలేదు. అతని కండ్లు చుట్టూ మేఘముంది. కరెంటు శక్తి వాస్తవంగా కన్పించింది. అతని శరీరమంతా ప్రేమతో నిండిఉంది అంతప్రేమను నేనెన్నడూ అనుబవించలేదు. కరెంటు షాకు

కల్గిన భావము కల్గింది. ఆ తర్వాత వ్యాపార రిత్యా కాలిఫోర్నియాలోనుండగా సామాన్య జీవితాన్ని గడిపేసారు. నాచుట్టూనున్న ప్రజల జీవితంలో ఎంతో శూన్యత కన్పించింది. ఎంతో మంచి పేరు డబ్బు, గొప్ప వస్తు సంపదలున్ననూ ఏదో వెల్తిగానున్న భావం నాతోనూ వుండేది. ఎందుకీ భావముందోనని తెలియక దీనిగూర్చి ధ్యానిస్తూ ప్రార్థించసాగాను. మరోకసారి నా గదిలోకి ప్రవేశించిన వ్యక్తి దైవమయితే ఏ పేరులో నున్నారో ఎట్టివాడో తెలియలేదుగాని మరోకసారి ప్రవేశించి ఎంతో ప్రేమిస్తున్నానని తెల్పారు. ఈ రీతిగా మూడున్నరవారాలుగా ప్రతిరోజు ఆ దైవసన్నిధి నాతోడుగా వుండేది. నా దగ్గరున్నది. బైబీలు గ్రంధమే గనుక దానిని చదువుట  ఆరంభించాను.

చాలమంది జీవితాల్లో  వ్యభిచారులు, హంతుకులు, మోసగాళ్ళయిగా వారంతా జీవితాల్నీ మార్చుకోగల్గారు. వారంతా సామాన్య ఉద్యోగులు చేసేవారు వారంతా దేవుని శక్తి వలననే జీవితాన్ని మార్చుకోగల్గారని గ్రహించాను. ఎందుకో చర్చికి వెళ్ళాలని ఆశించి ఒక రోజు క్రైస్తవులు ఆరాధించే స్థలమునకు వెళ్ళాను. అక్కడ పరిస్థితి చూచి ఆవాక్కయ్యాను. చాలమంది చాల నిరాశలోనున్నారు. నావలె దేవుని సన్నిధి అనుభవించినవారు నాకు కన్పించలేదు. దేవుడు మాట్లాడేవాడంటే నమ్మినవారు తక్కువ దాదాపు రోజూ నేను దేవుని సన్నిధిని అనుభవించానని నా స్నేహితులతో చెప్పేవాడిని. దేవునితో సత్సంబంధం ఎట్లుంటుందనగా వీచే బలమైన గాల ప్రభావమును పోలివుంటుంది.

**ఆత్మీ గాలి తాకిడి :**


దేవుడు స్వరము సృష్టించిన సృష్టికర్త పరలోకనివాసి. ప్రతి పరిస్థితిని దేవుడే ఆధీనంలో నుంచుకోగలరు. దేవుడు తన దూతలను వాయువులుగా చేస్తారని వాక్యంలో వ్రాసివుంది. అదే అద్భుత దైవిక సన్నిధి దేవ దూతల ఉనికి కారణమగును. నేను కాలిఫోర్నియా, అమెరికాలో నుండగా దేవుని పరిశుద్ధాత్మ ద్వారా ఆరోజు బలమైన గాలులు వీస్తాయనియు, అది దైవిక ప్రభావము వల్ల అద్భుతాలు సంభవిస్తాయని తెల్పారు. నేను స్వయంగా ఎవరినీ తాకనప్పటికీ పరిశుద్ధాత్మను ఆహ్వానించగానే అద్భుతాలు జరుగుట గ్రుడ్డివారు స్వస్థతపడుట గ్రహించాను. శరీరంలో గడ్డలు మటుమాయమయ్యాయి. సమీపంలో నున్న ఆస్పత్రిలో రోగుల బాగుయ్యారు. రోగుల బంధువులు మీటింగు సమయంలో గాలి తాకిడిని అనుభివించారు. డబ్బాలు శబ్ధంలో ఊగిపోయేవి.

ఆ రోజు వార్తాపత్రికల్లో శాంతా నెల్లా ప్రాంతం కాలిఫోర్నియాలో ఈదురుగాలులు తీవ్రత వివరించాయి. మరొకసారి మీటింగులోనున్న సభ్యులందరినీ బయట నిలువమని తెల్పాను. ఆత్మీయానుభవాన్ని అనుభవించారు. ప్రభువే వారందరికీ కనీసము 115 మందికి బయట గాలి ప్రభావాన్ని గమనించమని హెచ్చరించారు. చివరకు కార్లు నిలపేస్థలాన్ని చేరాము. నేనయితే ఎవరినీ చేతిలో తాకలేదు.ఆ క్షణంలో బలమైన గాలివీచింది. అక్కడున్న 115 మందికి కళ్ళు తెరచి వుండగానే దైవదర్శనాలు కల్గాయి. ఆత్మీయ గాలి బలంగా పనిచేసి దైవసన్నిధి అనుభవించారు. కొందరు రథాలు, కొందరు దేవ దూతల్ని చూచారు.

## పరలోకము నరకము దర్శనమిచ్చిన యేసు నా ప్రభువు

**కెల్లీ, ఆమెరికా.**

యోహాను 5:20



" మనము సత్యవంతుడైన వానిని ఎరుగవలెనని దేవుని కుమారుడు వచ్చి మనకువివేకమును అను గ్రహించియున్నాడు".

నా పేరు భూకంపం కెల్లీ. నేడు నేను కుస్తీ పోటీలలో ప్రావీణ్యం గడిపించాను. గతం నుండి సైతాను శక్తులతో ఎట్లు పోరాడాయో ఎవరికీ తెలియదు. నా బాల్యంలో నాలుగు సంవత్సరాల వయస్సు నుండి త్రాగుడు బానిసనయ్యాను. ఆ తర్వాత భూతవైద్యాలు, మ్యాజిక్, సంబంధమైన పూజారులతో సంబంధం కల్గి వారివలె వుండాలని కోరుకునేవాడిని. దీనిలో ప్రావీణ్యత పొంది, నేను కూడా ఎవరిని శపిస్తే వారు సైతాను శక్తుల ప్రభావము వల్ల మరణించుట రోగ గ్రస్తులగుట పరిపాటి. చివరకు నాకు కూడా మరణము సంభవించగా నాఆత్మ నరకము చేరింది. దేవుని మహాకృప తిరిగి బ్రతికాను. పెంతుకొస్తు పాస్టరు సహకారంతో రక్షాణానుభవాన్ని పొంది దేవుని చిత్తానికి విధేయడను. ఆయనను ప్రేమిస్తే సేవ చేస్తున్నాను.

రెండవసారి నాకు మరణము సంభవంచగా పరలోకం దర్శించాను. ఈ పర్యాయము మెదడు చెడిపోవుట వల్ల మరణం ఎదుర్కొనుట వల్ల క్రీస్తు దర్శనములో

నా స్వంత కుమారుడు హత్య చేయబడుట వల్ల మరణము ఎదుర్కొన్న నాకుమారుని కొందరు యుద్ధము, హింస, నిర్లక్షము, వేదన, గర్భస్రావము యీ పరిస్థితులలో మరణించిన చిన్నారులను చూచాను. నాకు క్రీస్తు ప్రత్యేక సందేశాన్నిచ్చారు. నా పరిచర్య ద్వారా నా అనుభవాలను యితరులతో పంచుకొను ధన్యత లభిస్తుంది. మా నాన్నగారి వారసత్వంగా నాకు జాన్ కెల్లీ అని పేరు పెట్టారు. కానీ 1983లో 1981లో లాస్ఏంజిల్స్ ఒలింపిక్స్ బాక్సరుగా ఒక్క పెద్ద దెబ్బ భూకంపంవలె శక్తి వంతంగా నా ప్రత్యర్థిని క్రిందకి పడిపోవునట్లు కొట్టాను. చూచిన జనమంతా ఒక్కసారిగా కేరింతలు కొడ్తూ నన్ను అభినందించి వెంటనే భూకంపం కెల్లీ అంటూ కేకలు వేసారు. ఇక నాకది ముద్దు పేరుగా మిగిలింది. నిజంగానే ఆ పేరు దేవుని అనుగ్రహముగా నాకు పరలోకం చేర్చుటకు నా సేవ భూకంపము వలె వింత సంచలనాన్ని కల్గించాగలదని క్రీస్తు నన్ను అభినందించి ప్రోత్సహించారు. గతంలో మా తల్లిదండ్రుల తరాలనుండి భూతవైద్యుడ్ని గూర్చిన వెళకువలన్నీ సంపాదించు కోగల్గాను. గావీ నేను యవ్వనంలో అడుగు పెట్టిన వయస్సులో క్రీస్తును అంగీకరించాను. నా జీవితంల సంశయంగా తెల్పాను. అయితే నేను క్రీస్తును నమ్మిన పెంతుకొస్తు విశ్వాసిగా వావాహం చేసికొనుట నా భగ్యమని భావిస్తాను.

నా బాల్యము వివరణ  నేను నా తల్లి గర్భంలో పెరుగుట మా నాన్నకు అయిుష్టంగా ఉండేదని మా అమ్మ తెల్పింది. నా తల్లిని గర్భస్రావం చేయుంచుకోవలసిందిగా నిర్భంధము చేయగా నాపై సూదులను ప్రయోగించారు. అద్భుతంగా ఏదో వింత ఆత్మీయ శక్తి అ సూదులు నాపై ప్రభావము చూపనీయక అడ్డుకున్నదని అమ్మ నాతో తెల్పింది. చేసేదిలేక మరోక రీతిగా నా తల్లిని కొట్టి బాధించి నేను మరణించే స్థితికి తేవాలని తల్లి గర్భాన్ని బాధించగా దేవుడే తన ప్రత్యేక సంకల్పం చోపున నేను బ్రతకాలని ఆశించి ఆ ప్రయత్నాన్ని విఫలము చేసారు. యీ అనుభవమంతా నా జీవితంపై దేవుని అపారప్రేమ కృప వున్నదని నేను ఎల్లపుడూ స్తుతిస్తాను.

**భూతవైద్య పూజారి జరిగా నా బాల్యము.**

చిన్నప్పటి నుండి మా నాన్న నన్ను నిర్భయంగా చూచేవాడు. రోజు దెబ్బలు కొట్టేవాడు బాల్యంలో ఎన్నో గాయాల బాధలు నిర్ధయగల బాధల నుండి నేను

తప్పించుకున్నాను. చిన్నతనంలో త్రాగుట కలవాటు పడ్డాను. 5వ సంవత్సరములో భూతముల ప్రభావానికి లోనయ్యాను. ఈ అలవాట్లన్నీ మా నానమ్మ వల్ల ప్రభావిత మయ్యాయి. మా నాన్న వాళ్ళ అమ్మ చేతబడి ప్రభావం యితరులకు ప్రయోగించేది. ఎవరికైనా చేతబడి ప్రయోగించగా ఆ వ్యక్తి అక్కడే మోకరిల్లు చూచేవాడిని. నాకు భయము ఆశ్చర్యంతో అవాక్కుయ్యేవాడిని. ఒక్క మాట చేత పెద్ద వ్యక్తి కాళ్ళ మీద పడుట నాకు వింతగా తోచేది. నాకారోజుల్లో నాకు కూడా అట్టి శక్తి ప్రభావం కావాలని కోరుకునేవాడిని. మా నానమ్మ పలికిన మాటలు నేర్చుకొని నేను పలుకగానే నా కడుపులో సుడులు తిరిగిన భావంతో నేను సైతాను శక్తులకు లోనయ్యేవాడిని. నాకు 13 సంవత్సరాల  వయస్సు వచ్చేసరి అన్న దురలవాట్లకు లోనయ్యాను. చేతబడి జరిగించే వ్యక్తి నా హటయ్ ప్రాంతము పారంపర్యంగా వచ్చిన అలవాట్లను బట్టి ఆప్రాంతము ప్రెసిడెంటుకు  సహకారిగ ఉండమని సలహాయిచ్చారు.

నా ఉనికి ప్రత్యేకత ఏదనగా నా కుటుంబంలో ఏడవ బిడ్డను గనుక ఆ ప్రాంతము యువరాజు దగ్గర పనిచేయాలని నన్న నియమించారు. నాలో దుష్ట శక్తుల శక్తి అప్పటికే ఆవరించగా మరింత ఎక్కువ నేర్చుకోదలచాను. ఒకరోజు మా నాన్న, నానమ్మ మట్టిరంగు సూటుకేసులో నా వస్తువులుంచి నన్ను మెన్‌హటన్ నుండి ఓడ మీద ప్రయాణము చేయించి ఒక ద్వీపంలో నున్న రాజు దగ్గర పని చేయాలని పంపదలిచారు. అందుకొరకై కారులో నన్నుంచారు. అంతలో మా అమ్మ గమనించి నా బిడ్డను ఎక్కడకి పంపుతున్నారు? యీ మాట చెప్పు చూ వారిని అడ్డగించినది. వారు నా చేలయి లాగి అమ్మ చేతిని త్రోసేసి వెనుక ద్వారం గుండా పాపాలని ప్రయత్నించే  సమయం ఎంతో ఎత్తుగా నున్న దూతలిద్దరు వారిని అడ్డగించగా మా నాన్న, నానమ్మ భయంతో వెంటనే నన్ను వదిలిపెట్టేశారు.

మా తల్లి చేసిన విశ్వాసముతో కూడిన ప్రార్ధనా ఫలితంగా దుష్టశక్తుల పట్ల నేను పనిచేయు ప్రయత్నము నుండి పూర్తిగా విడుదలపొందాను. నేను హటాయ్ వెళ్ళినప్పటికినీ నా దుభ్యాసాలతో నేను మునిగిపోయాను. మా నాన్న దుష్ప్రభావము వల్ల యితరులపై ప్రయోగించే శాపములు ప్రయోగించుట ఆరంభించాను. ఆరోజుల్లో నాకు క్రీస్తును నమ్మిన స్నేహితులుండేవారు. వారిపైకి నా దుష్ట శక్తులను ప్రయోగించాను. వారిలో నున్న దైవశక్తి నాలో నున్న సైతాను శక్తులను మించినదైనందున అవి తిరగి నాపై చెలరేగాయి. రెండవసారి ప్రత్నించాగా తరిగి

అవి నాపై దాడి చేసాయి. అపుడు కూడా ఎతైన దూతలు నాకు కన్పించి కత్తులతో స్నేహితులను సంరక్షించుట చూచాను. ఆ దూతలు 8 నుండి 9 అడుగులు ఎత్తుగా ఉన్నరు. ప్రప్రధముగా దేవుని శక్తి గొప్పదని గ్రహించాను. నా త్రాగుడు అలవాట్లు ఎక్కువైనందున నాగుండె ఆగిపోవుట సంభవించింది. ఆ అను భవము వివరంగా తెల్పుటకాశిస్తున్నాను. నాకప్పటికి 15 సంవత్సరాల వయుస్సు. నేనే ఎత్తుగా ఎదుగుటకు మాత్రలు వాడమని ఎవరో చెప్పగా 3 లేదా 4 మాత్రలు వాడాను. కలుపు మొక్క కాల్చిన పొగ పీల్చాను. ఎన్నో డాలర్లు విలువ గల కోకైన్ వాడాను. నా వయస్సు ఎక్కువ లేదు. నా వయస్సుకు మించిన పదార్ధలు సేవించగా స్పృహ కోల్పోయాను. కారు ఎక్కించుకొని నన్ను యిల్లుచేర్చారు. నా గుండె ఆగింది. చనిపోయానని భావించారు. వెను వెంటనే సైతాను శక్తులన్నీ నన్ను ఆవరించాయి. అవి భకరముగా అరుస్తూ నన్ను చుట్టుముట్టాయి. అవన్నీ బిగ్గరగా అరుస్తూ "ఇదిగో, నీవపుదు నరకములో నున్నావుసుమా" అన్నారు. నిజముగా నరకము వాస్తవమైనది ఇది మనకోరకు నిర్ధేశించనదికాదు. అది పరలోకం నుండి త్రోయబడిన దూతలు దాని అనుచరులకై నిమయమించబడిన స్ధలము అక్కడకే నేను చేరాను. నరకము చాల ఏకాంత స్థలము భయంకరమైనది. అసహ్యకరమైనది. గంధకపు వాసన కల్గి, అసహ్యకరమైన స్థలముగా కన్పించింది. చాల భాధ దుఃఖము వేదనకరంగా నిలిచినందున జనాలు భయంకరంగా అరుస్తూ కన్పించారు. వారి మధ్యగా నేనున్నాను. అక్షణములో వెలుగుతో నిండిన చేయి కన్పించింది. ఆ చేయి నన్ను పైకి లాగుటకు ప్రయత్నించింది. దుష్ట శక్తున్నీ బిగ్గరగా అరుస్తూ అతను మాకు చెందినవాడు అన్నాయి.

ఇదిగో కెల్లీ, నీ తల్లి నీ కొరకు చేసిన ప్రార్ధలనల వల్ల నీవీ నరకము నుండి రక్షించబడుచున్నావు. యీ మాటలు వెలుగుతో నిండిన చేయు పట్టుకున్న వ్యక్తి పలికాడు. నేను దఃఖముతో పశ్చాత్తాపంతో " ఓ దేవా నేను నరకము నుండి తప్పించబడుటకు అర్హుడను కాను. నేను చాల క్రూరమైన నీచుడను. ఏ రీతిగా నీకు కృతజ్ఞత తెల్పగలనో తెలియుట లేదన్నాను. దేవుని గూర్చి తెలిసికొనకముందు మరలా డ్రగ్సుతో పెద్ద వ్యాపారిగా నుండాలని ఆశించే రోజుల్లో అతని సోదరి చర్చికి రమ్మని ఆహ్వానించింది. నేను తప్పక రక్షణ పొందాలని ఎంతో తాపత్రయపడింది. అప్పటికే కొన్ని మిలియన్ల డాలర్ల విలువగల మారక ద్రవ్యాలతో వ్యాపారము చేయాలని ఆశిస్తూ నేను చర్చికి రాలేనని చెప్పేసారు. నన్ను బలవంతం చేయగా నా సోదరితో చర్చికి వెళ్ళుట తప్పలేదు.

చర్చి ఆవరణములో ప్రవేశించి ఆఖరి బెంచీలో కూర్చున్నాను. ప్రసంగము పూర్తయిన వెంటనే, సరే నాపని ముగిసిందని తలంచాను. రెండవ రోజు మీటింగుకు వెళ్దామని నా సోదరి చెప్పగా, నాకు చాల డబ్బు రాగల వ్యాపారము కాచుకొని వుంది రాలేనన్నాను. చాల బలవంతం చేయాగా రెండవసారి తర్వాత మూడవసారి వెళ్ళాను. ఎప్పటి వలె వెనుక బెంచీలో కూర్చున్నాను. ప్రసంగీకుడు ప్రసంగించుచూ మధ్యలో గట్టిగా అరిచాడు. హే ఇదిగో వెనుక సీటులో నున్న యవ్వనస్తుడా నీతోనే మట్లాడదలిచానన్నాడు. నేను కాదు మరెవరోనని తప్పించుకోదలచాను. "దేవుడు నిన్ను రక్షించాలని ఆశిస్తున్నాడు. వెంటనే ముందుకు రా" అన్నాడు. నాకయితే యేసును అనుసరించాలనే ఆ పద్దతులను ఆచరించాలనే ఆశయం ఏ మాత్రము లేనందున నిర్లక్షంగా నిలిచాను. అంతలో నాతో ఒక స్వరం పలుకుట విన్నాను. "నేను నిన్ను ప్రేమిస్తున్నాను" I love you మరలా ఆ స్వరం విన్పించింది. చూచావా నీపైకి తుపాకీ గురి వుంచగా దేవుడనైన నేను తప్పించి నిన్ను బ్రతికించాను. నిన్ను ఎన్నోసార్లు తప్పించాను. నీవు నాకు కావాలి. నిన్ను వుపయోగించుకుంటాను. నేను వెనుక బెంచీలో నిలువలేక ముందుకు వెళ్ళి ప్రసంగీకుని చేరాను. నా జీవితంలో ప్రతి సంభవాన్ని వివరంగా చెప్పగా నేను ఆశ్చర్యపడ్డాను. నేను అడిగాను. అయ్యా, నా అంతరంగిక విషయాలు, నా చేతబడి క్షుద్రశక్తుల అనుభవాలన్ని మీకెలా తెలిసాయి అని ప్రశ్నించాను. నాకవన్ని విషయాలు దేవుడే తలియజేసాడు అనగా మరల దేవుని స్వరము నాతో చెప్పింది. " నేను నిన్ను నా సేవకై వుపయోగించుకోగలను. ఎవరూ చేయించలేని రీతిగా క్రోత్త అనుభవాన్ని నీకు చూపిస్తాను. అని దేవుని స్వరము విన్న తర్వాత దేవుని ప్రశ్నించాను. "ప్రభువా, నా జీవితము చాల నీచమైన ఘోరపాపాలు నిండినదే కదా! ప్రజలకెంతో చెడు చేసాను. నేను శాపాలు పెట్టగా కొందరు మరణించారు. నేను అర్హుడను కాదు" యీ మాటల్ని చెప్పగా దేవుని ప్రేమ నన్ను నిండుగా తాకింది. ఆయన నన్ను రక్షించారు. ఆయనకు నా హృదయాన్ని సమర్పించాను. నా పాపాలకై పశ్చాత్తాపపడ్డాను. నా మనస్సులో వింతైన నెమ్మది కల్గింది. ఆ క్షణం నుండి నీ జీవితంలో గణనీయమైన మార్పు కల్గింది. రక్షణానుభవం గూర్చిన నా సాక్షాన్ని వివరంగా అందరితో చెప్పసాగాను. క్రీస్తే నిజమైన దేవుడు సువార్త బోధించుట కారంభించాను. నేను విశ్వాసియైన సెలీనా అనే అమ్మాయి వివాహము చేసికొన్నాను. మా యిద్దరి జీవితాలు యితరుల సేవలో క్రీస్తుకొరకు అంకితమయి చేసాము. వీధుల్లో తిరిగే అనాధలను చేరదీసాము. త్రాగుడు వల్ల జీవితాన్ని నాశనము చేసికుంటున్న

అభాగ్యులను ఎవరూ పట్టించుకొని నిరాధారులందరినీ చేరదీశాము.

1981 నుండి 2001 వరక 20 సంవత్సరాలలో 50 మందికి క్రీస్తు ప్రేమను చూపించి క్రీస్తు అనుచరులుగా మార్చాను. నాకు దేవుడు ముగ్గురు బిడ్డలను బహుమతిగా సంతానమిచ్చారు. 1998 వ సంవత్సరము డిశంబరు 6వ తేది నేను నా బిడ్డలతో వంటగదిలో సర్దాగా ఆటలాడుగూ గతంలో నేను నేర్చుకన్న పోటీకుస్తీ ఆటవారితో ఆడసాగాను. నా కోడుకు స్నాటు నన్ను పట్టకొని ఏడ్చాదు. "అరె బాబూ దెబ్బ తగిలిందా అని అడిగాను. లేదు నాన్నా, నీవు ఎన్నడూ నీ సేవ ఆపవద్దు. అనాధలకు సేవ చేయాలి. క్రీస్తు సువార్తను ప్రకటించాలి. మరువవద్దు అన్నాడు. ఎందుకీ రీతిగా మాట్లాడాడో నాకీ తెలియలేదు గానీ ఆ తర్వాత యిల్లు విడిచి బయటకు వెళ్ళాడు. ఏమయిందని నా భార్య ప్రశ్నించగా, నన్ను ప్రసంగిచుట ఆపకూడదనియూ ప్రజలకు సహాయపడాలని చెప్పాడు" అంతే ఎందుకో దుఃఖంగా వున్నాడని చెప్పాను. ఆ తర్వాత రోజు నేను నెవాడాలో ప్రసంగిస్తున్న సమయంలో నా భార్య నన్ను ఫోను ద్వారా పిలచినపుడు ఆమె స్వరం చాల దుఃఖంతో నుండగా ఏదో శోకం దాగి వుందనిపించి ఆందోళన పడ్డాను. ఎవరో దుండగులు నా కుమారుని కారు దాడి చేసారు. వెంటనే తుపాకీతో పేల్చగా వెంటనే మరణించాడని తెలిసి చాల కృంగిపోయాను. వెంటనే గతదినము నాతో చెప్పిన మాటల్ని బట్టి దేవు తనకు జరగబోవు మరణం గూర్చి అవగాహన కల్గినందున నాకు సందేశాన్నిచ్చి చాల దుఃఖముకనపర్చాడని నమ్మాను.

దేవుని సన్నిధి చేరుటకు సంసిద్ధమయ్యాడని పించింది. పరలోకంలో నీడ కన్పించలేదు. అంతా వెలుగుమయంగా కన్పించిది. నన్ను పరలోకాన్ని సమీక్షించమని తెల్పారు. ఆ స్థలంలో నేన ఆశ్చర్యపడిన దృశ్యము నాకు పరమానందాన్ని కల్గించింది. నేను పోగొట్టుకున్న నా కుమారుడు స్కాట్ కన్పించాడు. "బాబరూ స్కాట్ అది నీవేనా అని అరిచాను. నేను అతనిని కౌగిలించుకొవాలని ఆశించాను. "డాడీ, నీవెక్కడికి రారాదు. నీవు దేవునితో చేసిన నిబంధనను బట్టి నీపరిచర్య ముగించిన తర్వాత నీవు పరలోకము చేరగలవు. అప్పటి వరకు వేచియుండాలి డాడీ అని తెల్పాడు. "బాబూ, పరలోకం నాకు చాల బాగుంది. నేను వెనక్కు వెళ్ళాలని లేదు నీతోనే వుంటాను" అన్నాను. పరలోక దర్శన కాలంలో నాకు తలనొప్పి లేదు. దేవుని అద్భుత ప్రసన్నత నన్ను ఆవరించింది. ఏ స్థలము చేరినా దేవుని ఆలింగనము ఆ ప్రేమ తాకిడిని స్పష్టంగా అనుభవించుట పరమానందంగా వుంది. ఆయన ప్రేమను దూరం

చేసికొని తిరిగి భూలోకానికి రావాలని లేదు. నా కుమారుని మరణము నన్ను చాల బాధకుగురి చేసింది. ఆత్మీయంగా దిగజారిపోయాను. దేవుని చిత్తానికి తిరుగుబాటు చేస్తున్నానే గ్రహించాను. నాకు తలనొప్పి తీవ్రమయింది. ఆస్పత్రిలో పరీక్షించగా మెదడులో తీవ్రమైన వ్యాధి వున్నట్లు నిర్ధారణ చేసారు. ఆ తర్వాత మెదడులో రక్తస్రావం జరిగింది. ఆపరేషన్ బల్ల మీద మరణించినట్లు తెల్పారు. ఈ పర్యాయము నా శరీరములోని ఆత్మ పరలోక ప్రవేశము కల్గు ద్వారా ఏడు లేదా ఎనిమిది మంది దూతలు కన్పించారు. పరలోకమంతా చెప్పలేనంత సుందరంగా కన్పించింది. విలువలేని రాళ్ళ అందము, పుష్పాల అందాలు నీనెన్నడూ చూడలేదు. సమీపంలో నదికి పమీపంగా నడుస్తూ వుండగా వజ్రాలు ద్రవరూపంగా నిలిచిన అందం కన్పించింది. బంగారు మయంగా వున్న పరలోక దృశ్యాలు నాకు ఆహ్లాదాన్ని కల్గించాయి. ఆ దూతలు పాడు గానాలు భూలోకంలోనున్న ఏ క్వయిరులో వినని వింతగా శ్యావ్యంగా పాడసాగారు. ప్రకృతంతా తలవంచి ఆరాధిస్తున్న దృశ్యం నాకు అత్యంత సంతోషాన్ని కల్గించింది.

నేను భూలోకానికి చేరే ముందు దేవుడు భూమిపై అనేకులతో తెల్పగల సందేశాన్ని బోధించారు. నేను నా కుమారుని నుండి దూరమైన తర్వాత మూడు రకాల గుంపులుగా నున్న బిడ్డలను గమనించాను. వారంతా ఆనందంగా కేరింతలు కోడ్తూ ఆడుతూ పాడుతూ కన్పించారు. నేను కూడా వారితో కలసి ఆనందంగా గడపాలని ఆశించాను. “నీకు వారితో గడపాలని ఉంది కదా! వారెవరో తెలిసికోగోరుచున్నావు కదా! అని దేవుడు చెప్పారు. మొదటి గ్రూపు వారంతా హత్య చేయబడినవారు, యుద్ధాలలో మరణించినవారు, చనిపోవుటకు వదిలిపెట్టినవారు. వీరంత నా దగ్గర చేరారు. నా కొరకు నా రాజ్యం కొరకు ప్రత్యేక ఉద్దేశ్యంగలవారే యీ రెండవ గ్రూపు వారు. ఆనారోగ్యలతో, కఠిన హృదయము గల వారి వల్ల గర్భస్రావణ వల్ల యిక్కడకి చేరారు.

వీరు బ్రతికితే చాల సేవ చేయాలని ఆశించిన వారైనందున నన్ను చేరారు. మూడవ గుంపు చేరు సరికి దేవునిలో దుఃఖం కన్పించింది. నేను చాల ఆశ్చర్యపడ్డాను. చాల బాధపడుట ఆవేశంతో వుండగా, ఆయన కన్నీటి చుక్క క్రిందపడగా అది ఒలంపిక్ స్విమ్మింగ్ పూలు పరిమాణంగా మారింది. గర్భస్రావం చేయగా మరణించిన వారి పట్ల దేవునికి అపారమైన ప్రేమ కన్పించింది. “ప్రభూ, మీరింత దుఃఖం బాధ వీరిపట్ల కల్గియుండుట నాకు చాల వింతగా ఉంది అన్నాను”. ఆ తర్వాత మూడవ గుంపు

వారిని చూచాను. నేను కొందరిని నామకార్ధ క్రైస్తవులకు అప్పగించాను. ఆ క్రైస్తవ గృహాలు నన్ను నమ్మలేదు. వారిని పోషించగలననే విశ్వాసం కోల్పోయారు. వారు గర్భస్రావం ద్వారా బిడ్డల మరణానికి బాధ్యులయ్యారు. ఈ పరిస్థితులన్నీ చూచిన తర్వాత మానవుల హృదయాలన్ని ప్రక్షళన ద్వారా పవిత్రపర్చబడి వారిలో భయము అస్థిరత ఏర్పడుతుంది. ఒక్కొక్క సారి దేవుడు మనల్ని విడిచి పెట్టాడా, నిర్లక్షం చేస్తున్నారా, లేదా ఓడిపోయామని భావిస్తున్నారా? యీ స్వరాలు నిన్ను కృంగదీస్తాయి. మీరు వినవలసిన ఒకే స్వరముంది.

అదే దేవుని మెల్లని మృదు మధురస్వరము. వాస్తవమైన స్వరము జీవితము చాల ప్రశస్థమైనది. విలువైనది. నీలో నున్న జీవితాన్ని నాశనం చేయరాదు. గొప్ప వ్యక్తివి కావాలంటే మంచి జీవితాన్ని కోరుకో. రెండవ విలువైన జీవిత సత్యాన్ని మీకు తెలుపనాశిస్తున్నాను. అదే క్షమ. నిన్ను బాధించిన వారిని క్షమించాలి. అది క్షమించినపుడు నిన్ను బాధిస్తుంది. చాలమంది జీవితాల్లో వారు కోరుకున్న ఆశలు నెరవేరవనే నిరాశ గలవారై యుంటారు. ప్రార్ధించగా బ్రతుకుటకు మారుగా మరణించుట, ఉద్యోగం పోగొట్టుకోనుట, విడాకులు పొందుట, బిడ్డలు పెద్దలముందే మరణించుట, ప్రమాదము ఎదుర్కొనే యిళ్లు కాలిపోయు ఆస్థి కోల్పోవుట, సునామీ ప్రభావము వల్ల నిరాశ్రయలులగుట యివన్నీ బాధపూరితఘట్టాలు యిట్టి దుఃఖకరమైన అనుభవాలను బట్టి దేవుని నిందించుట జరుగుతుంది. దేవుని ప్రేమేయము లేకపోవచ్చుగానీ కేవలము మనిషిలో నున్న పాపములే కారణాలు. దేవుడు ప్రేమామయుడు. నీలో క్షమించలేని పాపం మిగిలిఉంటే పాపము లేని క్రీస్తు తప్పక యితరులను క్షమించే మనస్సు నీకిస్తాడు. నా జీవిత సాక్షము దేవుని అపారమైన ప్రేమను అపారక్షమను, అపారశక్తిని అనుబంధం చాటిచెప్పుచున్నదని విశ్వసించాలి. నా జీవితాన్ని క్రీస్తు పాదాల చెంత సమర్పించాను గనుక నా జీవితంలో ఎన్నో అద్భుతాలు చవిచూచాను. మనము ఆరాధించగల దేవుడు ఎవరూ లేరు క్రీస్తును ఆరాధించి స్తుతించి కృతజ్ఞతలో ఘనపర్చుట మనవిధి. నా పరిచర్యలో సైతాను శక్తుల నుండి ఎందరో విడుదల పొందారు. అద్భుతాలు చవిచూచారు. దేవుడు మనలను లోతైన నిండైన సహవాసంలోనికి పిలుస్తున్నారు. దేవుని నిందిస్తూ విసుక్కొనకుండా ఇతరులను క్షమిస్తూ, బాధించిన వారిని క్షమించి ప్రేమిస్తుండాలి. నేను మీ కొరకు ప్రార్ధిస్తాను.

**ప్రార్ధన :-**

ప్రార్థన ఆలకించు తండ్రీ, నాకు సంభవించిన బాధరకమైన అనుభవాలను బట్టి చాలసార్లు నిన్ను నిందించాను. క్షమించమని కోరుకుంటున్నాను. నన్ను నీవెన్నడూ ప్రేమించుచున్నావని నా కొరకే నిలిచావని, నా పక్షంగా నాకు అనేక అద్భుత కార్యాలు చేయు ప్రేమామయుడవని నాకు వ్యతిరేఖంగా ఏమి చేయవని నా దృఢమైన నమ్మకము. యేసు ప్రియ నామములో నన్ను బాధించిన వారిని నీవిచ్చిన ప్రేమతో క్షమించ గల్గుచున్నాను. నీ సమర్ధతలో నాకు వ్యతిరేఖంగా నిలిచి నాకు కీడు చేయు యత్నించిన వారిని శిక్షించక క్షమించండి. ప్రతి నేరభారం నుండి వారిని తప్పించండి. నీవు నా దురభ్యాసాలన్నీ రూపుమాపి, సైతాను శక్తుల పై విజయాన్ని ప్రసాదించినందుకై వందనాలు. నా సాక్షము నా సేవ త్రాగేవారిని, సైతాను బంధాల నుండి విడుదల చేయు తలాంతులలో నన్ను నీ మహిమార్థం వాడుచున్నందున వందనాలు. నీ మాటలు వాగ్ధానాలు బంధితులను విడుదల చేయగలవు. నీవు నాకిచ్చిన ఆత్మీయ స్థైర్యాన్ని అధికము చేయండి. “మన మనోనేత్రాలు వెలగాలని, పిలుపుకు తగిన నిరీక్షణ గలవారమై, పరిశుద్ధాత్మలో మన స్వస్థత యొక్క విలువలు గ్రహించు ధన్యతనీయండి. దైవశక్తిని ప్రార్ధన ద్వారా విడుదల చేయగా అద్భుత కార్యాలు సూచనక్రియల ద్వారా అనేకులు నిన్ను నమ్మ ధన్యత నీయండి. మెస్సియావగు నీవు అనుగ్రహించి విమోచన అనే ధన్యత ద్వారా అనేకులు ఉజ్జీవంలో నిలిచే కృప నీయండి. మేమంతా నీ జతపనివారము. నీచేత నిర్మించిన బడిన నీవారము.

యెర్మియా 2:60

నీవు ముందుగా సిద్దపరచినవి చేయుటకును, నీవు సృష్టించిన నా చేతి పనియై యున్నామని గుర్తింపునీయండి. నీ ద్వారా మంచి పనులు, అద్భుతాలు సూచకక్రియలు, ఆశ్చార్యకార్యాలు, స్వస్థతలు రక్షణానుభవాలు అందరూ అనుభవించు ధన్యత నీయండి. ప్రతివ్యక్తిలో దాగిన ఆత్మీయ నిధులను వెలికి తీయండి. వారి శక్తులు నీ మహిమార్ధం వాడే కృపనీయండి.

ఎఫెస్సీ 4:29

మా నోటిలో దుర్భాషలు రానీయకండి. వినువారికి మేలు కల్గునట్లు మాజీవితాలు పరిశుద్ధాత్మతో నింపండి. నీవు అధిక శక్తి సంపన్నుడవు గనుక నీ ఆపారశక్తిలో నీ కొరకు నమ్మకమైన సాక్షులుగా మమ్ము మలచండి. నీకే సదా మహిమ ఘనత చెల్లిస్తూ నీ నామంతో ప్రార్థిస్తున్నాను. ఆమెన్.

# మెదడు పనిచేయని కోమా నుండి క్రీస్తు రక్షించారు.

**రిచర్డ్ మేడిసన్.**

కీర్తనలు 115:12

ఆయన మమ్ములను మరిచిపోలేదు. ఆయన మమ్మును ఆశీర్వాదించును.



**<u>పరిచయము :-</u>**

నాపేరు రిచర్ట్ మేడిసన్. నా జీవితంలో బాల్యం నుండి క్రీస్తు ప్రేమనన్ను వెంటాడింది. ఒక ప్రమాదంలో నా ఎముకలన్నీ విరిగినాయి శరీరంలోపలి భాగంలో గాయాలయ్యాయి. ఆస్పత్రి చేరగానే నేను మరణించానని డాక్టర్లు తెలియజేసారట. కనీసము నెలరోజులు 27 రోజులుగా కోమాలో అపస్మారక స్థితిలో నిలిచాను. నా తల్లి అవిరామంగా అచంచల విశ్వాసంతో చేసిన ప్రార్ధనల ఫలితంగా నన్ను సంపూర్ణంగా ఆరోగ్యవంతునిగా నిలిపారు. మా క్రైస్తవ విశ్వాసులున్న సంఘసభ్యులు, స్నేహితులు, బంధువుల ప్రేమ సహకారము నన్ను సజీవంగా నిలబెట్టింది. నా స్వస్థత తర్వాత ప్రభుని నాకు స్వస్థత వరాన్ని యిచ్చినందున నా పరిచర్యలో యేసు నామంతో గ్రుడ్డివారు చూపు పొందుట, చెవిటివారు వినుట, రకరకాల వ్యాధి గ్రస్తులు స్వస్థత పొందుట దేవుని దయయే. కేవలము 2010 సంవత్సరములో 20 మందికి పైగా కోమా నుండి సజీవులగుట విశేషము. విశ్వాసులపై దేవుని పరిశుద్ధాత్మ అభిషేకము ప్రభావము వల్ల వారి గృహాలలో నావంటి ఆత్మీయ వరాలు పొందుట ఆశ్చర్యం కల్గిందచింది.

**బాల్య జీవితము :-**

నా తల్లి నాకు జన్మనిచ్చిన 6 నెలల వయస్సులో క్రిందపడినందున తల చిదికి 6 దినాలు కోమాలోనున్నా. ఆ తర్వాత జీవములో నుండి 5 సంవత్సరాల వయస్సు చేరాక నా బంధువైన మామయ్య మతి స్థిరము లేక అమ్మమ్మను తుపాకీతో 5 సార్లు కాల్చాడు. ఆ క్షణంలో నేను పరుపు క్రింద దాక్కొనుట వల్ల మరణము తప్పించుకోగల్గాను. ఆయన చివరకు ఆత్మహత్య చేసికొని మరణించాడు. అద్భుతంగా మా అమ్మమ్మకు సహాయపడిన వారు ఆమెను బ్రతికించారు. ఆ తర్వాత 8 వ ఏట

బట్టలు ఉతికే మిషన్‌లో ఆటలాడే సమయంలో దాక్కున్నాను. అది స్విచ్ ద్వారా పనిచేయుట కారంభించగా నా కేకలు విని దగ్గరున్న బంధువులు నన్ను రక్షించారు. ఇక యవ్వనుడిగా నుండగా మాదక ద్రవ్యాలు అధికముగా సేవించగా మరణస్థితి నుండి కోలుకున్నాను. యీ రీతిగా దేవుడు ఎన్నో ప్రాణాపాయాల నుండి తప్పించుచూ పోరాటాల నుండి విడిపించారు. చివరకు ఏప్రిల్ 13వ తేది 1986వ సంవత్సరములో రోడ్డు ప్రమాదంలో భయంకర స్దితిలో గాయపడి కోమా చేరాను.అదే నా జీవితానికి గొప్ప మలుపుగా నిలిచింది. ఆ ప్రమాదము వల్ల నా ఎడమకాలు పొత్తి కడుపులోనికి యిరుక్కుపోయింది. ఎడమతుంటి విరిగింది. కుడి పాదము చిదికింది. నేను కారులో సీటు బెల్టు వాడనందున నా శరీరము స్టీరింగు చక్రానికి కొట్టుకుంది. దానివలన రొమ్ముపైనఎముకలు విరిగిపోయాయి. వెన్నెముక కీలకభాగమైన మెడ ఎముకలు చిట్లాయి. నా నోటి దవడ బాగము విరిగింది. కుడి కన్ను కూడా పాడయింది. నన్ను కారు నుండి విడదీయడానికి 39 నిమిషాలకాలము పట్టింది. వెంటనే అమెరికాలో టెన్నెసీ యూనివర్సిటీ అస్పత్రిలో చేర్పించగా మరణించానని తెలిపారు. ఇక అంత్యక్రియలకు సంసిద్ధము కావాలని హెచ్చరించారు. ప్రభువు కృప వల్ల పరిస్థితులు తారుమారయ్యాయి. దేవుని చిత్తము నేను బ్రతకాలని నిర్ణయముండుట వల్ల డాక్టర్లు వెంటనే నన్ను తిరిగి చెక్ చేసి చూస్తామని ప్రయత్నించారు. నేను మాటలాడలేని స్థితిలో చేతిలో యేసు అనే పేరు కాగితముపై వ్రాసాను. నా బంధువలలో కొందరు అద్భుత స్వస్థతల పట్ల నమ్మకము గలవారగుట వల్ల నా స్థితి నిరీక్షాణాస్పదముగా లేనప్పటికినీ, ప్రార్ధించుటకారంభించారు.

డాక్టర్లు నేను చాల రక్తము పోగోట్టుకున్నందున 124 యూనిట్లు నాకు ఎక్కించారు. దీనివల్ల కామెర్లు, రక్తము విషపూరితము కాగా నిమోనియా జ్వరము వచ్చింది. యీ విపరీత పరిస్థితులను ఎదుర్కొటకు డాక్టర్లు శ్రమించారు. మంచముపై ఐస్ ముక్కలుంచి జ్వరతీవ్రత తగ్గింపు ప్రయత్నించారు. కనీసము నా ఎముకలు సరియగు స్థితికి 25 రోజులు కృషి చేయగా నేను మెదడు పని చేయని స్థితిలోనె పడివున్నాను. నమ్మిన వారి యెడల అద్భుతాలు సంభవించగలవని నా తల్లి, అంటీ, అంకుల్ నిశ్చల భక్తి విశ్వాసాలు కల్గి ప్రార్ధించేవారు. నా తల్లి అంత్యక్రియలు గూర్చి ఆలోచన రానీయలేదు. నా మామయ్య గార్కి ప్రభువు దర్శన మిచ్చి నా మెడకు స్వస్థత లభిస్తుందని 2 రోజులు ముందుగా తెల్పారు. డాక్టర్లు 3 స్టీలు పేట్లు 19

స్క్రూలు, 2 పిన్నులు నా తుంటి భాగముపై అమర్చారు. ఆపరేషన్ సమయంలో లివరు మూత్రపిండాలు పూనిచేయుట మాని వేసాయి.

డాక్టర్లు మాత్రం మేము ఎట్టి చికిత్స చేయుటకు సిద్ధంగా లేమని తెలిపారు. నా తల్లి మాత్రము నా బిడ్డ జీవిస్తాడు. పరలోకంలో క్రీస్తు సింహాసనాన్ని కదిలించే ప్రార్ధన మేము చేస్తున్నాము అని డాక్టర్లకు తెలిపింది. ఒక రాత్రి నాకు ఆత్మలో నేను నడిచి మా అమ్మ ప్రార్థించే స్థానంలో ఆమె ప్రార్థించిన స్థలము ప్రక్కగా చేరాను. నన్నెవరూ చూడలేదు. నేను ప్రార్థించాను. “యేసు ప్రభువా, నీవు సజీవుడవు. నన్ను దర్శించి సహాయము చేయండి”. ఆ క్షణంలో ఒక పెద్ద హస్తము నాపై చేరింది. నా తలను తాకింది. ఒక గం భీర స్వరము విన్నాను. “నీనే యేసును. నేను వాస్తవమైన రక్షకుడను. నీకు బ్రతుకుటకు మరోక అవకాశనిస్తాను” యీ రీతిగా అభయమిచ్చారు. ఆ అద్భుత స్వరం విన్న వెంటనే నేను సృహ లోనకి రాగా నా ప్రక్కనున్న నర్సును చూచాను. గతంలో నేను పసుపు రంగుకు చేరి, శరీరమంతా వాపులతో గాయాలతో నిలిచాను. ఎన్నో ట్యూబులతో అవరోధలెన్నో శరారమంతా ఆవరించాయి. నా శరీరము వాసన వేసింది. తల బాస్కట్ బాలు వలె వాచి వుండేది. నేను అకస్మాత్తుగా లేచి కూర్చున్నాను. నేను యేసును చూచాను.

ఆయన నా తలను తాకి నాతో మాట్లాడారని చెప్పదలచాను. నా గొంతులో గొట్టాలుండుటచే గొంతు పైకి రాలేదు. నా సమీపంగా ఉన్న నర్సు నాకు కల్గిన అద్భుత స్వస్థత చూస్తూ 5 అడుగులు ఎగిరి గంతులు వేస్తూ అవాక్కయి నిలిచింది. వెను వెంటనే 12 మంది డాక్టరు పరుగున వచ్చి నా పడక చేరి ఎన్నో ప్రశ్నలు వేసారు. నా అనుభవాలన్నీ కాగితము పై వ్రాసి చూపించాను. ఆశ్చర్యంతో నిండిన నర్స్ నేను మాట్లాడాలని ప్రయత్నించుట చూచి వ్రాయమని ప్రోత్సహించింది. “సమీపంలో చర్చి వున్నదా”? అని ప్రశ్నించాను. నా గొంతు నరాలు సరియగుటకు ఆపరేషన్లు నిర్వహించారు. “రిచర్డ్ సమీపంలో ప్రార్ధన గది ఉంది. మీ తల్లిదండ్రులు ఆ ప్రాంతంలో ప్రార్థిస్తున్నాను. సరేనండి నేను ఆ గదిని చూచాను. ఆ గదిలో ఎర్రరంగు తివాచీని, మా అమ్మనాన్నలు ప్రార్థించిన స్థలము స్పష్టంగా చూచానని చెప్పగా ఆ నర్స్ మరొకసారి ఆశ్చర్యపడింది. వెంటనే మరోక నర్స్ సహాయంలో ప్రార్ధనా గదికి ప్రవేశించి “మీ బంధువు లెవరైనా రిచర్ట్ పేరున అస్పత్రిలోనున్నారా” అని ప్రశ్నించింది. నా తల్లి ఆమెను చూచి “అమ్మా, సమాధి క్రమము కొరకు ఎదురు చూచుట లేదుగానీ

నా కుమారుని స్వస్థతకై వేచి యున్నాను. అందుకై ప్రార్ధిస్తున్నామని ” తెల్పింది. “అమ్మా, మీరు సజీవుడైన దేవుని ప్రార్ధిస్తున్నాను. వాస్తవమైన దేవుడ గనుక కోమాలో నుండి రచర్ద్ లేచాడు.

మిమ్ములను ప్రార్ధించుట కూడా చూచానని క్రీస్తు అకారనియు ఆయన మాట్లాడేరని తెల్పాడు. నర్స్‌మాటలు విన్న మా తల్లి, ఆంటీ తక్షణము పరుగన నా గది చేరగా నేను ప్రశాంతంగా ఆరోగ్యంగా కూర్చుని వున్న నన్ను చూస్తూ ఆనందంతో కన్నీరు కార్చారు. వెంటనే “మేము నమ్మిలేకపోతున్నాను. దేవుడు నిజంగా స్వస్థత కోరుకున్నట్లుగా యిచ్చారు. అద్భుత స్వస్థత పొందాడు” అని దేవుని మనస్సారా స్తుతించారు. నా తల్లికి గల అచంచల విశ్వాసము ఎట్లు కల్గిందనగా ఆమెకు ప్రభువు స్పష్టంగా దర్శనమిచ్చారు. నా తల్లి రెస్ట్ రూమ్‌లో ఆమె ముఖము కడుగుచున్న సమయంలో ఒక షీటు ఆమెను కప్పిందట. దర్శన రూపంగా ఆ షీటు క్రిందపడి ఒక గౌనుగా మారిందట. ఆ క్షణంలో తన కుమారుడు దైవ సేవకుడై క్రీస్తును సేవించగలడని నమ్మిందట. నా పరిస్థితి యింకను బలమైన మత్తుమందులు వాడి నొప్పి నివారించుటకు డాక్టర్లు ప్రయత్నించగా నేను కాగితంపై వ్రాసి చెప్పాను. “యేసు న్ను బాగు చేసారు. ఏ రకమైన మత్తుమందులు వద్దు”. గతంలో సిగరెట్లు మారక ద్రవ్యాలు తీసికొనే కోరిక నాలో పూర్తిగా పోయింది. నేను ఆస్పత్రిలో 49 రోజులున్నాను. జారెడు కూర్చిలో నిలిచి యిల్లు చేరాను. ఒకరోజు ఎనిమిది వారాల తర్వాత నేను ఏకాంతంగా ప్రార్ధిస్తున్నాను. నేను క్రీస్తు విశ్వాసిగా లేను. ప్రార్ధించుట సరిగ్గా తెలియదు. “ ప్రభువా నా కాలిలో కదలిక నిచ్చి నేను నడిచే ధన్యతనీయండి” అని ప్రార్ధించాను వెంటనే గొప్ప స్వరాన్ని విన్నాను.

## “లెమ్ము, నడవు”

ప్రభువా, మీ మాటలు మీరే చెప్పారని గ్రహించాను యేసూ, నాకు ఏ భాగము నడిచేలాగ లేదంది'' అని చెప్పగా, భావము ముఖ్యము కాదు విశ్వాసము అవసరమన్నారు. నన్ను పూర్తిగా విశ్వసించాలి. లేచి నిలిచి నడవాలి అని ప్రోత్సహించరు. వెంటనే జారెడు కూర్చిని నిలిపి లేచి నిలబడ్డాను. డాక్టర్లు చాల జాగ్రత్తలు తెలిపారు. కానీ నేను లేచి పరిగెత్తి ఆధారం కొరకు వెదికాను. 30 అడుగులు పరుగెత్తగానే ఒక అపరిచిత వ్యక్తి నన్ను ఆపాడు. మరొకసారి డాక్టర్లు ఈ అద్భుత అనుభవం చూచి ఆశ్చర్యపడ్డారు. నా నడక సరియగుటకు ఆంటీ అంకుల్ అందించగా

మెల్లగా నడక కొనసాగించాను. నేను నడుచుట కేవలము యేసుక్రీస్తు నాకందించిన గొప్ప అద్భుత శక్తి వలననె సాధ్యమని సాక్షమిచ్చాను. కొన్ని రోజుల తర్వాత రోడ్డుపై నడిచే వ్యక్తి నన్ను చేరి నీవున్న చేతికర్ర నా కంటే బాగందునన్నాడు. వెంటనే నా చేతి కర్ర యిచ్చేసాను . నేను మరొకటి పొందగలగని తెల్పాను. నాకు దేవుని వాక్యం జ్ఞాపకమొచ్చింది.
హెబ్రీ 13:2

"సహోదర ప్రేమ నిలువరముగా ఉండనీయుడి అతిధ్యమం చేయమరువకుడి. దానివలన కొందరు ఎరుగకయే దేవ దూతలకు అతిధ్యము చేసిరి. యీ అనుభవం తర్వాత నాకు పరిచయముయిన అపరిచతుడు దైవదూత కావచ్చు. ఎందుకనగా ఆరోజునుండి నేను కర్రవాడే అవసరత లేక కుంటి స్థితి నుండి సామాన్యంగా నడిచేసాను. యీ రీతిగా ప్రభువు నా జీవితంలో గొప్ప అద్భుత స్వస్థతనిచ్చి నాకు ఆత్మీయ అభిషేకాన్ని ఆయన సేవకై అమ్మకోరిన రీతిగా నన్ను ప్రతిష్టంచారు.

## నేటి నా సేవా ఫలితాలు :-

యేసు నామంతో ప్రార్ధించుట ద్వారా అద్భుత స్వస్థతలు అనేకులు పొందగల్గుట దేవుని కృపయే. నేను ప్రార్ధించిన 35 మంది కోమాలో నున్న వ్యక్తులలో 20 మంది స్వస్థత పొందారు. ఒక వ్యక్తి గ్రెగ్ అలబామా అమెరికాలో నివసించే రోజుల్లో రెండు కళ్ల మధ్య తుపాకీ దూసుకొని పోయింది. మెదడు మొద్దు బారింది. నోసటి నుండి తూటా దూసుకొని వెళ్ళింది. అతని తల్లి 6 నెలలుగా యింటి వద్ద ప్రార్ధిస్తూ ఆశను కోల్పోయింది. వారు నన్ను ప్రార్ధించమని ఆహ్వానించగా వెళ్ళి ప్రార్ధించాను. నా గూర్చి వారు విన్నారు. నేను చేతులుంచి ప్రార్ధించిన వారం తర్వాత ఫోను అందింది ఆఫోనులో గ్రెగ్ తల్లి ఆతృతలో మాట్లాడసాగింది. తూటా ముక్కలు తలలో నుండగానె ఆమె కుమారుడు గ్రెగ్ లేచాడని తెల్పింది. మరోక సంర్భములో నాకు తెలిసిన స్నేహితుని భార్యకు గుండెజబ్బు తర్వాత కోమా చేరింది. స్వస్థత పొందే నిరీక్షణ కోల్పోయారు. నాకై కబురు చేసి ప్రార్ధించమన్నారు. యేసు నామంలో అభిషేకంలో ప్రార్ధించగా ఆమె కోమా నుండి కోల్కొని భర్తను ఆప్యాయంగా పలుకరించింది. ఎట్లు యీ అద్బుతం సంభవించిందోనని నన్ను ప్రశ్నించారు". ప్రభువు నాకు ఆదేశమిచ్చన దేమనగా ఆ స్త్రీ కాలుమట్టి ప్రార్ధించమన్నారు. నాకు దుఃఖము కల్గింది. ప్రార్ధించుటకభిషేకమును పొందాను. ఆమె భర్త మైకెల్ గార్కి చెప్పాను. నీ

భార్యను ప్రభువు తప్పక స్వస్థతపర్చుటకు సిద్ధంగానున్నారు. నమ్మండి. రిచర్డ్ మాడిసన్, అందరి వంటి సామాన్యుడనే గాని ప్రభువనిపై అచంచల విశ్వాసము సాధారణ పరిస్థితులనధికమించి అవధులు లేని సమర్ధత గల క్రీస్తు శక్తిని ఆశ్రయించుట వల్ల అద్భుతాలు సాధ్యము కాగలవు. అసాధారణ అనుభవాలను అపేక్షించాలి. నిజ జీవితంలో అద్భుత అభిషేకనుభవాల్ని యింటిలో నుండి కూడా పొందవచ్చు. దేవుడే వాక్యాన్ని నమ్ముటకు,వాక్యమును ప్రకటించుటకు, విశ్వాసంలో నిలుచుటకు, ప్రతీ అనుభవాన్ని క్రీస్తే నేర్పించగలరు. దేవుని చిత్తమునకు పరిమితి లేదు. ఆయన మహిమ కనపర్చు రీతికి అవధులుండవు.

“విశ్వాసమనేది నిజ స్వరూపమున, అదృశ్యమైనవి వ్నువనుటకు ఋజువునై యున్నది నమ్మండి, మీరు పొందగలరు. నా ప్రార్ధనలో ఏకీభవించండి”. “ప్రభూ, నీ సన్నిధికై వందనాలు. దేవుని బిడ్డగా నన్ను ఆహ్వానించి ఆసాధారణ అద్భుతాల నందిస్తున్నందకై వందనాలు. పరిమితులన్నీ దూరపరిచి అపరిమితమైన నీ చిత్తము మాపట్ల నిరూపించండి. ప్రభూ, విశ్వాసంలో ఎట్లు నిలకడగా వుండాలో బయలు పర్చండి. అసాధరణ శక్తులలో ఎట్లు నింపబడాలో చూపండి. హెబ్రీ 1:1

వాక్యాధారంగా నావలె అద్భుత స్వస్తత పొందగోరు వారి పట్ల చేయగలవని నమ్ముచున్నాము. మా విశ్వాసాన్ని బలపర్చండి. నీ మహిమను చూచే ధన్యతనివ్వంది. ప్రభువా, నీ శక్తి పొందుటకై మేము ఆకలితో తపనతో నిలిచాము. ప్రకటన 19:10

గత అనుభవాలు మాకు చాలవు. అద్భుత స్వస్థతలు మా వినికిడిలో జరిగే ధన్యతనీయుడి చనిపోయిన వారిని లేపు అద్భుత పునరుద్ధాన శక్తితో మమ్ములను నింపండి. రోగులకు స్వస్థత నీయండి. అద్భుతాలు జరిగించండి. మార్కు 16:17

యేసు నామంలో అన్ని దేశాలవారు నీ నామాన్ని ఎత్తిపెట్టి గౌరవించే ధన్యత నీయండి. ఈ సాక్షము చదివే వారిపై నీ అభిషేకాన్ని రానీయండి. వీరి శరీరాత్మలపై నీ సన్నిధి కాంతి ఉదయింపనీయండి. నీ స్వరాన్ని వినే ధన్యతనీయండి. నీ చేతిలో స్వస్థత శక్తిని తాకనీయండి. కోమాలో వారు లేవాలి, మరణించిన వారు జీవించుట, కుంటివారు నడవాలి అన్న శ్రమలు బాధలు రోగాలపై స్వస్థతాధికారాన్నివ్వండి. ఎట్లు ఉపవాసమండి ప్రార్ధించాలో వాక్యాన్ని సమర్ధవంతంగా యితరుల హృదయాలు తాకే రీతిగా ప్రసంగించాలో నేర్పండి. ప్రతి ఒక్కరికీ విశ్వాసముంటుంది గానీ ఎట్లు ప్రయోగించాలో నేర్పండి. యెహోవా 37:1-10

జీవానికై ఎండిన ఎముకలో శక్తిని ప్రవహించిన శక్తిని ప్రసాదించండి. వయస్సుతో పాటు అభిషేకమును అభివృద్ధి పర్చింది. నీవు గొప్ప సమర్ధత నాకంటే గొప్ప కార్యాలు చేస్తారని వాగ్దానం నెరవేర్చండి. బహు వినయంతో తగ్గింపులో మా జీవితాలన్నీ నిన్ను మహిమ పర్చాలని వినియోగించండి. ఆమెన్.

మీరు మరింత స్పష్టమైన వివారాలను వెబ్సైట్ ద్వారా తెలిసికోండి. ఇవన్నీ వాస్తవసత్యాలు. www.rick madison.ord.

## చీకటి శక్తుల బలము నుండు క్రీస్తు నామం నన్ను విడిపించింది.

**భారతి.**

నిన్ను పేరు పెట్టి పిలిచియున్నాను. భయపడకుము.యెషయా 41:0

ప్రభువు నామంలో మీకు శుభములు. నా పేరు భారతి. సనాతన హిందూ కుటుంబములో జన్మించాను. పూజలతో నా జీవితం గడిచేది. మా తాత ముత్తాత్తల వంశంలో శాస్త్రాలు పురాణాలు భూతవైద్య మంత్రాల గూర్చిన పుస్తకాలుండేవి. నాకు కూడా అది చాల యిష్టంగా ఉండేది. తాతగారి మరణం తర్వాత నేను ఆ పుస్తకాల్లో విషయాలు చేతబడి పద్దతులను ప్రయోగించడానికి యిష్టపడేదానిని. ప్రజల మంచితనం పొందాలని పుస్తకాల్లో చెప్పినట్లు ఆచరించి మనుష్యులను బాగు చేయాలని యత్నించేదాన్ని. మంత్రాలు ప్రయోగించే మానాన్న అకస్మాత్తుగా మరణించగా నేను మంత్రాల పుస్తకాలు చదువుట తగ్గించేసాను. అప్పట్లో 11వ తరగతి చదివేదానిని. దుష్టశక్తుల ప్రభావం నా పై తీవ్రంగా పనిచేసేది. నా ఆరోగ్యము క్రమంగా క్షిణింపసాగింది. నేను ప్రయోగించిన శక్తులన్నీ నాపై దాడి చేసాయి. ఆ తర్వాత 12వ డిగ్రీ చదువు చుండగా చాల నిరాశకు గురయ్యాను. నాకు చాల దుఃఖం ఆవరించింది. నా స్నేహితుల వల్ల క్రైస్తవులు వుపయోగించే క్రొత్త నిబంధన గ్రంధాన్ని కొందరు స్కూలు దర్శించి పాటలు పాడి క్రీస్తు నామంతో ప్రార్ధించి ఒక్కొక్కరికి ఆ పుస్తకాన్ని అందించారు. నాకు కూడా ఒక పుస్తకము అందగా తీసి చదవాలన్న ఆసక్తి కల్గింది. వెంటనే బైబీలు తెరచి చదివాను. ఎందుకో నా మనస్సులో కల్గిన ఆశాంతికి నిజమైన దేవుని కనుగొనుటలో ఆసక్తి కల్గింది. ఒకరోజు ప్రార్ధనలకు అందరితో వెళ్ళాను. పాటలు శ్రావ్యంగా పాడసాగారు. నేనే మార్గము సత్యం జీవం అనే భావం

గలపాట విన్పిచింది. నేను నమ్మదగిన రక్షకుడను ప్రయసబడి భారం మోసేవారలరా నా యొద్దకు రండి నేను మీకు విశ్రాంతి కల్గిస్తాను. యీ మాటలతోపాటు నా శాంతి మీకిస్తానన్నారు. యీ వాక్యాలు ధ్యానంగా విన్నాను. ఆక్షణంలో అద్భుతం జరిగింది. గొప్ప కాంతి కన్పించింది. ఆ కాంతిలో సిలువపై వ్రేలాడే క్రీస్తు స్పష్టంగా కన్పించారు. అదే దర్శనము చూచాక క్రీస్తే నిజదేవుడనియు గర్భంలో పిండముగా నుండగానె చూచురని స్పష్టంగా నమ్మాను. గొప్ప నెమ్మది నాలో నెలకొన్నది.

మత్తయి 27:46

" నా దేవా, నా దేవా నా చేయి ఏలా విడిచితిని? ఈ వాక్యం నన్ను ఆశ్చర్య పర్చింది. ఆయన పట్ల చాల జాలిపడ్డాను. ఆయన మాంత్రికుడని తలంచి అసహాయుడిగా మాట్లాడాడేమి అని తలంచాను. ఆయన ఏదో మాయ మంత్రం చేసి సిలువ నుండి తప్పించుకోగలడని తంలచాను. ఆయన కోరకు కన్నీరు కార్చాను. అప్పట్లో మా కాలేజీ విద్యార్థినులలో కొందరు క్రీస్తు నామంతో ప్రార్థించుకొనేవారు. మాలో కొందరిని ఆహ్వానించేవారు. నాకు క్రీస్తు గూర్చి తెలిసికోవాలనే తపన ఉండేది కాని నిరాకరించాను. నిజదేవుడిని తెలిసికోవాలని ఆశించేదాన్ని. నాలో అశాంతి నిలిచిఉండేది. అపోస్తలుల కార్యంలో పేతురు శక్తిని పొందిన కాలము నకారంభము పెంతుకోస్తు పండుగనాడు అందరూ కలిసి కనిపెట్టు సమయంలో పరిశుద్ధాత్మ అన్ని వలె దిగి వచ్చింది. వారంతా అన్య భాషల్లో మాట్లాడారు. ఆనాటి అనుభవం నాకు కల్గింది. దేవుని శక్తి నన్ను ఆవరించింది. అకస్మాత్తుగా నా నాలుక తడబడింది. అన్య భాషలు నాకు అసంకల్పితంగా తాకాయి. దేవుని స్తుతించుచూ పరవశం పొందాను. గతంలో నాలో నున్న అనారోగ్యము అశాంతి, ఆనందం నాలో విరిసాయి. క్రీస్తును స్వంత రక్షకునిగా నేను అంగీకరించాను. నా స్నేహితులు క్రీస్తులో అనుభవమున్న వారంతా నాకు సహాయపడి ఎలా ప్రార్థించాలో ఎలా వాక్యాన్ని ధ్యానించాలో స్పష్టంగా నేర్పించారు. నాలోకల్గిన క్రైస్తవ మత నమ్మకాన్ని నా యింటివారు గ్రహించి ఎగిరిపడ్డారు. చాల అగ్రహంతో నన్ను వ్యతిరేకించారు. నన్ను ఎక్కడికీ వెళ్ళనీయకుండా యింట్లో బంధించారు. నాకున్న పుస్తకము క్రొత్త నిబంధనను ఓర్పుగా చదువుటకారంభించాను. నేను బైబీలు చదువుట చూచిన నా యింటివారు బైబీలు చింపేసేవారు. వెంటనే గిడియన్ బైబీల్సు మాతోబ్బువులుస్కూల్లో పొందిన పుస్తకాలు దాచిపెట్టినవి నాకు సహాయపడేవి. ఆనలో వున్న పట్టుదల, క్రీస్తును ప్రేమించుటతో నాకున్న నిజాయితి, నా గత అనుభవాలు గుర్తించుకోగానే నా యింటివారు ఒక్కొక్కరూ క్రీస్తు ప్రేమను

తెలిసికోగల్గారు. నా ఇంటివారంతా క్రీస్తే దేవుడని నమ్మారు. నావలె ఒత్తిడితో పాపంలో నున్న ముగ్గురు స్నేహితులు కూడా క్రీస్తే దేవుని నమ్ముటకు నా సాక్షము దేవుడు సహాయపడ్డారు. క్రీస్తుకే స్తుతి మహిమ కల్గుగాక.

# రుచి చూచి ఎరిగితని. యెహోవా ఉత్తముడైన రక్షకుడు.

**మమతాసానిరాజు , సామ్యూల్.**

యెషయా 40:31

యెహోవా నా కొరకు ఎదురు చూచువారు నూతన బలం పొందెదరు.

ప్రభువు నామములో మీకు వందనాలు. నాపేరు మమతాసాగిరాజు సామ్యూల్. నేను బాల్యంలో ఒక సంవత్సరం వయస్సులో నుండగా నాకు భయంకరమైన వ్యాధి కల్గింది. మెదడువాపుతో పాటు మెలంజెటిస్ వల్ల కొన్ని గంటలు బ్రతుకుతానన్నారు. నుదిటిపై పెద్దగా వాపు వచ్చింది. మరణానికి చివరి అంచులో నున్నాను. మేమున్న అస్పత్రి దగ్గర ఒక క్రైస్తవ దేవాలయం మా అమ్మ చూచింది. నేను బ్రతాకాలని అమ్మ మోకరించి నీ వు నిజమైన దేవుడవని నమ్ముతున్నాను. నా బిడ్డను బ్రతికించు అని ఏడ్చి ప్రార్థించింది. నేను మరణిస్తాన్న చివరి అంత్యక్రియులు జరపాలని బంధువులందరినీ పిలిచింది. అద్భుతంగా నా నుదిటి మీద వాపు తగ్గి శాంతంగా నిద్రపోవుట చూచింది. నేను పెద్దయ్యాక మా అమ్మ నీనెలా బ్రతికానో వివరించింది. మేముపెద్ద కులంలో జన్మించి హిందువులుగా నున్నందున చర్చికి వెళ్ళుటకు అనుమతి లేదు. క్రైస్తవ మతం స్వీకరిస్తే అందరూ చిన్నచూపు చూచేవారు.

1995లో నేను నా స్నేహితులతో దొంగతనంగా చర్చికి వెళ్ళి సండే స్కూలులో పాఠాలు క్రీస్తు గూర్చి వినేదాన్ని. నేను చర్చికి వెళ్ళకపోయినా నా యింటిలో నిర్భందించినా రహస్యంగా బైబీలు చదువుకొనేదాన్ని. మా అమ్మ క్రొత్త విశ్వాసం గూర్చి అలోచించుట మానివేసింది. నేను వాక్యంలో మంచి మాటలు చదివి ధ్యానించి ఆనందించేదాన్ని. నాకు యిష్టమైన వాగ్ధానాన్ని ఆశ్రయించాను. నేను వాక్యం కొరకు ఆకలి దప్పికలో తపనతో నుండి రెస్ట్‌రూమ్‌లో కూడా వాక్యం చదువుకొనేదాన్ని. అందరూ నిద్రపోవు సమయంలో ఆయనను ప్రార్థించేదాన్ని. ఆయన నా చేయిపట్టి నడిపించేవారు. 11వ తరగతిలో నాకిద్దరు క్రైస్తవులు స్నేహితులుండేవారు. వారు నా

ఆత్మీయ ఎదుగుదలకు సహకరించేవారు. కాలేజీ ఆరంభించక ముందు ఒక గంట ప్రార్థించుకొనేవారము. నాపై ఎవరో చేతులుంచలేదు కానీ నాకే పరిశుద్ధాత్మ అభిషేకం అధికంగా వచ్చింది. దేవుని సన్నిధి కొరకు వాక్యం కొరకు చాల తపనతో నుండేదాన్ని. అందువల్ల పరిశుద్ధాత్మభిషేకం వల్ల నా జీవితము మారింది. నా తండ్రి నేను యేసును ప్రేమిస్తున్నట్లుగా గ్రహించినను రాత్రివేళ యింటి నుండి బయటకు త్రోసేసాడు. ఖాళిగా న్ను రోడ్డున పడ్డాను. నా స్నేహితులు నన్ను గుర్తించి నా బందువుల యింట్లో దింపారు. ఆ రోజుల్లో మా నాన్నగారి వ్యాపారము పూర్తిగా కూలిపోయింది. మా ఫ్యాక్టరి సంపద అంతా యితరుల చేతికివ్వవలసివచ్చింది. మా నాన్న మమ్ములను వదిలి శ్రమలను తప్పించుకుని ఒంటరి వాళ్ళను చేశాడు. నేను పని చేసికొని ఆపనితో కాలేజీ చదువవలసి వచ్చింది. ఆ తర్వాత 3 సంవత్సరాలు చదువు ఆపివేసాను. నా ముఖంపై చిరునవ్వు తొలగిపోయింది. నా పడక దిండు కన్నీటితో తడిచిపోయేది. ఒక్క పూట భోజనము చేసేవారము. నేను యవ్వనంలో నుండి సిగ్గుపడే మనస్థత్వంతో నుండేదాన్ని. ఈ ఆర్థిక ఒత్తుడులన్నీ తట్టుకోలేకపోయేవాడిని. ఈ పరిస్థితులన్నీ అద్భుతరీతిగా ఆశ్చర్యంగా మార్చారు.

రోమా 5:3,5

శ్రమలలో ఆనందించమని వాక్యం తెల్పుతుంది. శ్రమ ఓర్పు నీరిక్షణ కల్గిస్తుంది. ఈ నిరీక్షణ సిగ్గు పర్చునేరదని నేర్పింది. దేవుడు తన అపార కృపను కుమ్మరించారు. ఈ బాధల్లో ఆయన నన్ను మరింత సన్నిహితుల్ని చేసారు. నన్ను మందిచ వ్యక్తిత్వంతో మార్చుదలిచారు. నాకు చర్చికి స్వేచ్ఛగా వెళ్ళే అవకాశం కల్గించారు. ఆ తర్వాత 22 పరీక్ష పేపర్లు వ్రాసి నా 76% మార్కులతో నా చదువు పూర్తి చేయగల్గాను. దేవుడు నా బంధువులు స్వకీయుల మధ్య ఆయన దయ ప్రసన్నతతో నిలిపారు. నా నమ్మకాలను గౌవించసాగారు. నా కుటుంబము ఏ పాపములో గాని దురలవాట్లలో పడకుండా కాపాడుకోగల్గాను. నా తల్లి తన విశ్వాసానన్ని తిరిగి క్రీస్తులో నిలిపింది. నాకొక మంచి ఉద్యోగము నా 21 సంవత్సరాల వయస్సులో పొందగల్గాను. నన్ను యింటివారు గౌరవించుట మా నాన్న తిరిగి యిల్లు చేరుట అద్భుత అనుభావాల్ని దేవుడిచ్చారు. చర్చి కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గోనగల్గాను. 2001లో న్యూ లైఫ్ అసెంబ్లీస్ ఆఫ్ గాడ్‌లో యువజనుల కార్యక్రమాల్లో పాల్గొని ఆత్మీయ మేము పొందాను. ప్రార్ధనలను నడిపించే ప్రార్ధనా సెల్‌లో చేరాను. ప్రముఖ పాత్ర వహించాను. మంచి

స్నేహితులను సంపాదించుకోగల్గాను. సువార్తను సాక్షాన్ని యితరులతో పంచుకోగల్గాను. నేను నా ఉద్యోగాన్ని విరమించి ప్రత్యేకంగా నడిపింపు దేవుడు యివ్వగలడని నిరీక్షించాను. నా పెండ్లి విషయము ప్రత్యేకంగా ప్రభుని ప్రార్థించాను. శాంతిదూత అయిన క్రీస్తు నా తల్లిదండ్రులకు కూడా శాంతినిచ్చి సరియైన సమయంతో సరియైన వ్యక్తితో దేవుడు జతపర్చగలడని నమ్మాను. నా నమ్మకాన్ని బట్టి అద్భుతంగా నా పెండ్లి నిర్ణయించారు. క్రీస్తును నమ్మిన వ్యక్తిని భర్తగా స్వీకరించుటకు నేను ఎక్కువ శ్రమపడలేదు. అది దేవుని వల్ల కల్గిన కార్యాము. అందరికీ శాంతి లబించింది. రూతువలె నమ్మకంగా పని చూచుకుంటే ప్రభువే బోయాజును నీకు సమీపానికి తెచ్చి అందిస్తారు. యిదే నా అనుభవం.

యీ దినాల్లో చాలమంది యవ్వనస్తులు లోకాశలకు లోంగిపోతున్నారు. మగవారిని ఆకర్షించుటకు వింత వస్త్రధారణను ఉపయోగిస్తున్నారు. మనుష్యుల దయతో దేవుని దయలో మనము వర్ధిల్లాలని గ్రహించాలి. మన జీవితాల్లో మన సాక్షాన్ని నిలుపుకోవాలి. మన ప్రవర్తన, మన నడక, మన పొరపాట్లు మన మాట, మన వస్త్రధారణ యివన్నీ మన ప్రవర్తన వ్యక్తిత్వాన్ని తెలియజేస్తాయి. నిర్లక్ష జీవితం వల్ల చాల సమస్యల నెదుర్కొన వలసివస్తుంది. నా బాల్యం చాల చేదు అనుభవాలతో నిండియుండగా మీ కట్టి అనుభవాలు లేకపోవచుచ. మంచి దైవికమైన కుటుంబము సంఘము, స్వేచ్చగా ఆరాధించగల అవకాశాలుండవచ్చు. మంచి స్నేహితులు మంచి ఉద్యోగము వసతులన్నీ లభించవచ్చు. యివన్నీ వుండగా నీ ఆశీర్వాదాలన్నీ నిష్ప్రయోజనం చేస్తూ వ్యర్థమైన చెడు సహవాసాలు జోలికిపోవద్దు. నీ జ్ఞానాన్ని స్వేచ్ఛను దర్వినియోగ పర్చవద్దు. కొందరు దుఃఖకరమైన యింటిలో జీవించువచ్చు. దీనిని బట్టి నీ జీవితం పాడుచేసికోవద్దు. యేసు నీకు మాదిరిగా నున్న గొప్ప హీరోగా నిలుపుటలో నీవు నీ నిజమైనసత్య దేవునిపై నమ్మకాల్ని మోసము పోకుండా జాగ్రత్త వహించు. ప్రభువు నిన్ను ప్రేమిస్తున్నారని గ్రహించు. నీవింకా దేవుని ప్రేమను రుచి చూడకపోతే నా అనుభవం నీకు మంచి నేర్పుగాక. ఆమెన్.

# దురాత్మ శక్తులను దూరపరచేది యేసురక్తమని నమ్మాను.

**పర్మింధర్, పూరి.**

కీర్తనలు 91:13

కొదమ సింహములను నాను బాములను అణగద్రొక్కిదవు. యేసు పరిశుద్ధ నామములో మీకు శుభములు. యేసుక్రీస్తునకు నా నిండు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాన.

“ప్రభువా, నన్ను నీవు నీ బిడ్డగా ఎన్నుకున్నందుకై వందనాలు. నీవిచ్చిన ప్రేమ, శాంతి పరిశుద్ధాత్మకై వందనాలు. ఆమెన్.

**పరిచయము:-**

నాపేరు పర్మింధర్ (సన్నీ). నా ప్రాంతము ఢిల్లీ, ఇండియా. నేను గతంలో సిక్కు కుటుంబంలో జన్మించి క్రీస్తును రక్షకునిగా అంగీకరించాను. నేను పంజాబ్‌లో బాటూలా ప్రాంతంలో జన్మించాను. సినిగెరియాలో కూడా నివసించాము. మాది క్రైస్తవ కుటుంబము కాదుగానీ, మా మతంలో భక్తితో ఉండేవారము. ఎవరికీ బాధ కల్గించే వారము కాదు. మా నాన్నగారు లెక్కల చెపు లెక్చరర్‌గా ఉండేవారు. అమ్మ యింటిపని చూచేది. చాల మంచి ప్రేమతో ప్రేమించేది. మేము మా కుటుంబుమలో 5 మంది వుండేవారము. చిన్న తమ్ముడు పెండ్లయిన సోదరి ఉంది. మేమే మా కుటుంబము క్రీస్తును తెలిసికొను సందర్భమేమనగా మా అక్క జీవితంలో విలువైన ఘట్టము అద్భుతములను బట్టియే.

**సోదరి జీవితంలో అద్భుతము :-**

1998వ సంవత్సరములో మా సోదరి మరణపు అంచులను తాకినపుడు ఒక్క ఫోను ద్వారా క్రైస్తవ భక్తుని ప్రార్ధన వల్ల హిందూ కుటుంబీకులమైన మేము నిజమైన దేవుని కనుగొన్నాము. గతంలో ఎన్నో సంవత్సరాలుగా హిందూ పూజలెన్నో చేసాము. గురువులను సన్మానించి ఆశ్రయించాము. కానీ యేసు విజేతగా మా జీవితాల్లో గొప్పగా నిలిచిపోయారు. 1980వ సంవత్సరంఓ సైతాను శక్తులచే తీవ్రంగా పీడించబడినది. ఆరోజుల్లో జ్యోతిష్కులు, పండితులు, మహ్మదీయు మతగురువులు, దేవాలయాలు, దర్ఘాలు గురుద్వారాలు యివన్నీ తిరిగాము. ఎక్కడా విడుదల లభించలేదు. మీ కుటుంబానికి కుటుంబ బాబజీ చాల దయగలవాడు వరా కొరకు వేదాలు మంత్రాలు చెప్పేవాడు. సిక్కు మత గ్రంధాలు ధ్యానం చేసేవారము. మీకీ

పరిస్థితిలో ఒత్తిడి, అశాంతి, విశ్రాంతి లేని స్థితి, వాగ్వాదాలు, యివన్నీ సంభవించాయి. యీ బంధాల నుండి మాకు విడుదల లభిస్తుందా లేదా అని చాలా దుఃఖపడేవారము. రాత్రివేళ నల్లని చీకటి నీడలు మా చుట్టూ వెంటాడేవి. మీ అమ్మగారికి తరచుగా కనబడేవి. రాత్రి వేళల్లో నిద్రవుండేది కాదు. ఎవరూ కనబడేవారు కాదుగానీ ఎవరో సంచరిస్తున్న భావముండేది. మా అమ్మ చిన్నతనం నుండి సిక్కు ఆచారాల్లో ఏమి తినకూండా ఉపవాసంలో సిక్కు వేదాలు చదివి దేవాలయాలో పూజలు నిష్టతో చేసేది. యింట్లో వుందని ఎన్నడనూ ఆలోచించని మా నాన్న కూడా నమ్మారు. సిక్కుమత గ్రంధాలు కొన్నిసార్లు మాత్రమే వాటిని ధ్యానిస్తే ఉపశమనము కల్గేది. గురువుల పటాల ముందు ఎన్నో గంటలు నిలిచి ప్రార్ధన ధ్యానాలు చేసేదాన్ని. ఈ సైతాను శక్తి ప్రభావవము విభిన్నంగా ఉండేది. ప్రమాదాలు గానీ అనారోగ్యంగానీ సంభవిచేది. నా చదువు, నా ఆరోగ్యాన్ని దెబ్బతీస్తూ బాధించేది. శాంతి, స్వేచ్ఛకై తపించేదాన్ని. నెలల తరబడి పానీయలతో బ్రతికేదాన్ని. తరచుగా కడుపులో నొప్పి వచ్చేది. ఎవరూ కారణం తెలిసికోలేకపోయేవారు. 1992 వ సంవత్సరంలో నా బరువు తగ్గిపోయింది. నేను సిక్కు గురువులను సూటిగా ప్రశ్నించాను. మీకు శక్తి ఎంతవరకు వుంది? మా బాధలు తొలగించలేరా? మీ బాధలు మీకు వాటిని రాయివలె అడ్డుగా నిలిచాయి. శాశ్వతంగా తొలగించుట కుదరదు. వాటినోక అంచుకు తెచ్చి వుంచగలము అంతే అన్నాడు. కనీసం ఆ జవాబుకై నెమ్మది పొందాను. ఆ బాధలట్లు బాధించు చుండగా మా యిల్లు అమ్మడం జరిగింది. అది 1992 వ సంవత్సరములో దగ్గరగా నున్న యింట్లోకి చేరాము. మా ఆంటీ రాకపోకలు ఆగలేదు. 1998లో మా ఆంటీ స్వటరు వాడునపుడల్లా మా అక్క ఆరోగ్యం గణనీయంగా దిగజారిపోయేది. మరలా గురువులను అశ్రయించాము. మా అక్క ముఖం ఛాయ తగ్గిపోయేది. ఆమె కండ్లు భయంకరంగా మారాయి. ఏవో పిచ్చి చూపులు మాయగానున్నట్లు కన్పించేది. మా పిలుపుకు జవాబునిబ్బని మరోలోకంలో వుండేది. అక్కా, నీవు చెడు సహవాసంలో ఉన్నావా? అని ప్రశ్నించాను.

నా శరీరము నల్లగా మరింది. ముఖమంతా ముడతలు వచ్చేసాయి. కాఫీగానీ టీగానీ నోటిలో పెట్టుకోలేకపోయాను. సమోసా కూడా తినలేకపోయేదాన్ని. మా అక్క దగ్గు వచ్చి దగ్గినందున చాల బలహీనమైన మరణ స్దితి చేరేది. యీ సైతాను శక్తి ప్రభావాలన్నీ మా యింట్లో వున్న ఆంటీ ప్రయోగించేది. ఆమె మాతోనే నివసించేది. ఒకసారి స్వెటర్ బహుమతిగా నిచ్చిన తర్వాత అక్క దానినుపయోగించగానె

కూలిపోయింది. మా తమ్ముడు కూడా ఈ శక్తులకు బలైపోయాడు. మా పరిస్థితులన్నీ గమనిస్తూ మా తల్లి దుఃఖించేల బాధ కల్గించేది. ఆమె శ్రమను చూచి చాల బాధతో ఏడ్చేదాన్ని. మా కుటుంబం పట్ల అసూయతో మా కుటుంబం నాశనమవ్వాలని పట్టుదలతో నుండేది అది బహిరంగంగా ఒప్పుకొన్నది. మా అమ్మకు దర్శనాల్లో ఎవరీ పనులు చేయిస్తున్నరో తెలిసేది. ఈ బాధలను తీసివేసే శక్తి సిక్కు పూజలలో లేదుగాని కారణం తెలిసేది. అక్కకు నీళ్లందించి ధైర్యం చెప్పారు. ఆక్షణంలో మా అక్క అమ్మ ఒడిలో పడిపోయి కూలిపోయి స్పృహ కోల్పోయింది. మా అమ్మకు మతిపోయి పిచ్చి కేకలు వేస్తూ, "నీ అక్క యికలేదు. ఆమె పని అయిపోయింది" అంటూ అరిచింది. మా ప్రక్కగా నున్నసిక్కు డాక్టరును పిలిపించాము. కళ్ళు పట్టి చూస్తే ఆమెకు కదలిక లేదు.

**అద్భుతమైన ములపు, దేవుని ప్రణాళిక :**

నా అక్క అచేతనంగా పడి వుండగా వెంటనే నేఉ మధ్యగదికి చేరి, మా అక్కను ఎలా బ్రతికించాలో ఆలోచించసాగాను. అది దేవుని ప్రణాళికయే. గతంలో నేను 3 నెలల డిప్టమో చదివే రోజుల్లో నాకు క్రైస్తవ స్నేహితులుండేవారు. వారి ద్వారా విన్సంట్ అనే భక్తుడు శక్తిమంతుడనియు ఆయన క్రీస్తు నామంతో ప్రార్థిస్తే దేవుడు తక్షణము వింటాడని తెల్పారు. నా డైరీ వెదికాను. వెంటనే ఆ పుస్తకము ఆయన ఫోన్ నెంబరు లభించింది. మా ఆంటీ అక్కకిచ్చిన స్వెట్టరు పై మరలా కాల్చబడిన బూడిద జల్లబడింది. అది మాకు తెలిసింది గానీ దానిని, దాని దోషాన్ని తోలగించుట మా వేదాలకు శక్తి లేదని ఒప్పుకున్నాడు. మాకు గొడ్డలిపెట్టు వంటి సత్యము తెలిసి చాల దుఃఖపడ్డాము. మా గురువు మమ్ములను తప్పించుకొని తిరిగేవాడు. ఇక మీరే మీ ప్రార్థనలు చేసికోవచ్చునన్నాడు. ఆ దుష్టశక్తులు ఆయనపై ప్రభావము చూపిస్తాయని ఖంగారుపడ్డాడు. ఒక రోజు మా అక్క చాలా భయపడుతూ, మా కుక్కను హత్తుకొని ఖంగారుగా చెప్పినదేమనగా ఒక గడ్డమున్న వ్యక్తి సమిపించి నన్ను ఒక ప్రత్యేకంగా ఒక సమయంలో నన్ను తీసికొని వెళ్ళిపోతానన్నాడని తెల్పింది. 4.30 గంటల ఉదయకాలంలో లేచి కిటికీ దగ్గర నిలిచి ఒక వ్యక్తి నన్ను చూస్తూన్నాడని తెల్పింది. మా మామయ్య అమ్మ అక్కను దగ్గరకు తీసికొన్నారు. ధైర్యం చెప్పారు. వెంటనే ఆయనను ఫోను చేసాను. నీనెవరినో గుర్తించలేదుగానీ దేవుని సేవకుడు వినయంతో విధేయతలో నుంటాడు. గనుక ఏ సమస్యలో నున్నానో అడిగారు.

నా అక్క చలనం లేని స్థితిలో పడి వున్నది. మీరు ప్రార్థించగచలార? సరిగ్గా 5 నిమిషాలు మాట్లాడాను. నీవెళ్ళి నీ అక్కను గమనించండి అన్నాడు. ఆ క్షణంలో ఆమె కళ్ళు తెరిచింది. హల్లెలూయా. మీ అక్కను యేసయ్య అకారమ్మా. నూతన జీవితము యేసు యిస్తున్నారని తెల్పాడు. అంతేకాదు. కొంత సమయమిస్తే ఆమె కోలుకోగలదని తెల్పారు. యేసుకు అసాధ్యమైదేమి లేదు. సర్వశక్తి మంతుడు సమస్తము తెలిసినవాడు స్వస్థపర్చు యేసు నా అక్కను దర్శించాడు. “అమ్మా, మీ యింట్లో బైబీలున్నదా? కాస్త ఆలోచించాను. బైబీలు గూర్చి నాకొక గత చరిత్ర ఉంది. 1992వ సంవత్సరములో మేమంతా ఉమ్మడి కుటుంబంగా నివసించేవారము. ఐ.ఐ.టి కోర్సులో వార్షిక వేడుకల సమయంలో రోడ్డుపై తిరిగి వచ్చు వేళలో కొందరు అమెరికాకు చెందిన యవ్వనస్తులిద్దరు, 20 లేదా 23 సంవత్సరాల వయస్సున్నవారు కన్పించార. మాకు వింతగా తోచి వారిని సమీపించాము. మీరు ఎక్కడ ఏమి చేస్తున్నారని ప్రశ్నించగా, యేసుక్రీస్తు సువార్త బోధిస్తున్నాయని తెల్పారు. మీకు క్రీస్తు గూర్చి తెలుసా? అని అడిగారు. క్రిస్మస్ పండుగకు దేవుడనా? అన్నాను. నమ్ముటలేదు గాని అన్ని మతాలు గౌరవిస్తాము అన్నాను. మేము యేసు నామంలో ప్రార్థిస్తూ మా తలలు వంచి కండ్లు మూస్తారా? ఒక చేయి మీ హృదయంపై నుంచండి అన్నారు. మీరు మంచి మాటలతో ప్రార్థించారు. పరలోక ప్రార్ధన చెప్పారు.నల్లగట్టి వున్న పుస్తకాన్ని బహుమతిగా యిచ్చారు. అదే గిడియన్స్ క్రొత్త నిబంధన బైబీలు గ్రంధము.ఆ దినాల్లో మా యింట్లో వారికి చాల ఉత్సాహంగా తెల్పాను. ఆ పుస్తకాన్ని చదవాలని ప్రయత్నించగా ఏమి అర్థం కాలేదు.

సువార్తలు కవుల వలె తోచాయి. యిది పరిశుద్ధ గ్రంధ లేఖనాలు కాకపోవచ్చు ఆత్మీయంగా తోచాలి కదా! అని తలంచాను. తిరిగి యీ పుస్తకము యిచ్చేయాని తలంచాను. ఎలా వదిలంచుకోవాలని చూచాగా కుదరలేదు. పాత పుస్తకాలు కొనే వాడికిద్దామని ప్రయత్నించాము. ఆ తర్వాత దాని విషయాలుపూర్తిగా మర్చిపోయాము. 1992లో ఆ యిల్లు అమ్మేసాము. అనుకొని రీతిగా ఆ పుస్తకం మీతో క్రొత్త యిల్లు చేరిన్లు గమనించాము. “బాబూ, నీవు బైబీలు చూచావా? మాయింట్లో నల్లట్ట పుస్తకముండాలి చూస్తానండి అన్నాను. అద్భుదరీతిగా వెంటనేనేను ఆ పుస్తకాన్ని చూడగల్గాను. గిడియన్ న్యూటిస్ట్‌మెంట్ పుస్తకము దొరికిందని తెల్పాను. వెంటనే బైబీలు చివర కీర్తనలు సామెతలు వున్నాయి. 41, 91, 23, 35 అధ్యాయాలను

కీర్తనలో పేజీలు తీసి చదివి అక్క వినే రీతిగా గట్టిగా ఉచ్చరించాలని హెచ్చరించాడు. జాకబ్ సతీమణిగారు ఆయన గృహంలో దైవ వాక్యబోధన జరుగుతుందని తెల్పారు. దేవునికి కృతజ్ఞత తెల్పడని కూడ సలహాయిచ్చారు. ఆ తర్వాత కీర్తనలు మా జీవితంలో ఒక భాగంగా ధ్యానాంశముగా గౌరవంగా చదువుకుంటున్నాము. మా అక్క ఆరోగ్యము కుదుటపడింది. మేమంతా ప్రార్ధనకు వారింటికి వెళ్ళాము. మా జీవితాలకు క్రొత్త శకము ఆరంభమైనంది. ఆ ప్రార్ధనలో అందరూ గట్టిగా అరుస్తూ స్తుతి చిల్లిస్తూ ప్రార్ధన చేస్తూ ఆరాధించుట చాల వింతగా తోచింది. మేము వింతగా ముఖాలు చూచుకున్నాము. మేమారాధించే క్రమము వేరుగానుందని తలంచాము. కాని మా అక్కకు చర్చిలో మంచి దర్శనము కల్గింది. మంచి వ్యక్తిలో వివాహమయింది. అందమైన జీవితం ఆరంభించింది. ఆమె ఆరోగ్యముతో పాటు నా ఆరోగ్యము సరియై ఆనందంతో జీవించసాగాము. మా విశ్వాస జీవితాన్ని బట్టి స్వకీయులు స్నేహితుల నుండి విమర్శలు పోరాటలుఆరంభమయ్యాయి. సజీవుడైన సృష్టి కర్తతో మేము అతి సన్నిహితులుగా జీవించగలమని ఎన్నడూ తలంచలేదు. యితరుల కొరకు కూడా మేము ప్రేమించి విజ్ఞాపన ప్రార్ధనలు చేయగలమని తలంచలేదు. చాలమందికి క్రీస్తుశక్తి, ప్రభావము ప్రేమ గూర్చి వివరించసాగాము. మా ఇంట్లో ప్రతివారము ప్రార్ధన సమావేశాలు ఏర్పాటు చేసుకుంటూ క్రీస్తు ప్రేమలో సాగిపోతున్నాము.

బైబీలులో కనుగొన గల్గిన వాగ్ధానాలు మరెక్కడైనా చూడలేమని నమ్మాము. పాపముల నుండి విమోచించగల వారెవరూ ప్రపంచంలో ఏ గురువు లేరని నమ్మాను. ఎందరో మహాను భావులు ఈ లోకంలో జన్మించి మంచి చేయవచ్చు గురువులు గానీ ఎవరైనా పాపమును గ్రహించలేరు. ఏ దేవుడూ దేవుళ్ళని పిలిపించుకొని ఆరాధించేవారు. దెయ్యపు శక్తి నుండి మా అక్కను రక్షించలేపోయారు. పాపాలు క్షమించు అధికారం కలవారు కారు. నిత్యజీవం పట్ల నిరీక్షణనివ్వలేదు. యేసు మాత్రమే చనిపోయి సిలువ మరణం పొంది తిరగి లేచారు. సైతాను మరణం పొంది తిరగి లేచారు. సైతాను శక్తులను జయించారు. సజీవుడై మనలను సంరక్షిస్తూ మన ప్రతి ప్రార్ధన ఆలకించగలరు. నిజమైన గురువు యేసే. నీనే పునరుద్ధానము జీవమునైయున్నానన్నారు. నన్ను నమ్మిచో మరణం లేదుగాని జీవిస్తారు. ఎంత గొప్ప నిరీక్షణ! అవధులు లేని ప్రేమలో ప్రేమించే దేవుడు మనకున్నారు. నియమాలు పరిధిలు లేని ప్రేమ చూపిస్తారు.

1998 నుండి ఆత్మీయంగా మా ఆత్మీయ ఎదుగుదలలో క్రమమొంది శ్రమలున్నను నిన్ను విడువను. ఎడబాయనని తెల్పిన దేవుడన్నాడు. ఆయన చిత్త

కృప ద్వారా పరిశుద్ధత్మ నడిపింపులో నిత్యము నడిపిస్తున్నారు. కొంతకాలము క్రితము మా యింటిలోనె సహవాసాన్ని ఏర్పాటు చేసి రక్షణ పొందిన హిందూ కుటుంబాన్ని ఆహ్వానించాము. ఎన్నో అద్భుతాలు మాపట్ల ప్రభువు చేసారు. గతంలో చేసిన పండుగలు దీపావళి వంటివి చేయలేదు. యింటి ప్రక్క వారు కొందరు బంధువులను పిలిచి ప్రార్థించమని అడిగారు. దేవుడు మా ప్రార్ధనలాలకించాడు. మరొక కుటుంబము ప్రభువు తెలిసికొనుటకు సిద్ధంగా ఉంది. నా తల్లి సంపూర్ణంగా ఆత్మలో నింపబడివుంది. ఆమెకు ఆత్మ వివేచన వరము ప్రభువిచ్చారు. యితరులు జీవితంలో ఏదైనా వివరంగా చెప్పగల్గుట ఆశ్చర్యం కల్గిస్తుంది. చాల మందికి ప్రభువు నా తల్లికి యితరుల ఆత్మీయ అవసరాలు తెలియజేసి సువార్త బోధించుటలో సమయము గడిపుచుండుట ప్రభువును ప్రేమించు పనియే. ప్రభువు మన పట్ల చూపిన ప్రేమకు ఏమివ్వగలము? నా గుండె చీల్చి చెప్పాలనే ఆశ ఉంది అంతగా ప్రభువుని ప్రేమించగలను. ఎందరో యింకనూ చీకటిలో జీవిస్తూ నిజదేవుని ఉనికి గ్రహించేలేనివారిగా నున్నారు. క్రీస్తు మీ కుటుంబము పట్ల చూపిన ప్రేమను వర్ణించుటకు మాకు మాటలు చాలవు. మా అక్కను రక్షించిన క్రీస్తు శక్తి మా చీకటి బ్రతుకులను మార్చింది. మరణం నుండి జీవమిచ్చింది. స్వంత వారే మా నాశనం కోరి చేతబడి చేసి వివిధ కష్టాలపాలు చేసిన పాడులోకం భయంకరమైంది. ఎవరూ రక్షించలేని నిస్సహయులమయ్యాము. కానీ ఏ గురువు ఏ పూజలు మాకు రక్షణ యివ్వలేదు. కేవలము క్రీస్తు నామంలో చేసిన ప్రార్ధన విజ్ఞాపన జీవితాల్ని గొప్పగా మార్చగల్గింది. అట్టి క్రీస్తును అందరూ రక్షకునిగా స్వీకరించాలి. సిక్కుమతం నుండి క్రైస్తవ మతంలోనికి మార్చగల్గిన శక్తి యేసునామమే. నీ రక్తమే నన్ను శుద్ధీకంచున్. నీరక్తమే నా బలం.

# ప్రభుని దర్శనము ద్వారా తిరిగి నడిచాను.

**లెన్ని, లెట్టి.**

యెషయా 35:5

"గ్రుడ్డివారి కన్నులు తెరవబడును. చెవిటి వారి చెవులు విప్పబడును. కుంటివాడు దుప్పివలె గంతులు వేయును".

క్రీస్తు దేవుడు జనులు ధన్యులు. గొప్ప అద్భుతాలు చవిచూస్తారని నా జీవితమే సాక్షము. నాపేరు లెన్నీ, నా 15వయేట ప్రమాదానికి గుయ్యాను. నా తల్లి విశ్వాసము, భక్తుల ప్రార్ధన సందేశాలు, క్రీస్తు ప్రేమ నన్ను తిరిగి నడిచే ధన్యతను ప్రసాదించాయి. నా తల్లి నా కొకు చాల ప్రయాసపడింది. ఆమె అనుభవం నా స్వస్థతకు ప్రధాన అంశమైనందున ఆమె సాక్షము వివరిస్తాను.

నా పేరు లెట్టి మారెల్లి. ఆమెరికాలో పెన్సిన్ వెలియాలో నివసిస్తున్నాను. నా జీవితంలో సుదీర్ఘ రాత్రి నేను న ఆ15వ సంవత్సరాల వయస్సున్న నా బాబు గదిలో సుదీర్ఘ ఆలోచనలు బాధ చింత ఆవరించగా గడిపాను.

అది (Rehab Hospital) రిహేబ్ హస్పటల్, ఆపరేషన్ తర్వాత చికిత్స చేయు ప్రాంతము. ప్రశాంతంగా నునన వాతావరణము నా కుమారునికి ప్రమదములో వెన్ను విరిగి తీవ్రంగా గాయనపడ్డాడు. లేచి నడవలేని స్థితిలో మండము మీద గడిపే స్తితి కల్గింది. అప్పట్లో నేను 6వ తరగతి ఉపాధ్యాయినిగా ఉద్యోగము వదిలిపెట్టాను. నా భర్త యిద్దరు కుమార్తెల ఆలనాపాలనా వారికే వదిలేసాను. నా ప్రాణమంతా మంచం మీద అసహాయ స్థితిలో నున్న నా కుమారినతో అంకితమయ్యాను. ఒకరోజు మంచులో స్నేహితులతో ఆటలాడే సమయంతో గుండె భాగము నుండి క్రింది వరకు చలనము లేని స్థితి సంభవించింది. నేను ఆస్పత్రి గదలో నిద్రరాని రాత్రి వేళల్లో నేను నమ్మిన నా ప్రభుని ధ్యానిస్తూ ప్రార్ధనలో గడుపుట ద్వారా సమయము వెచ్చించుట కలవాటయ్యాను.

ఒకరోజు ఫిబ్రవరి నెల వాలంటైన్ వేడుక సమయంలో నేను నా భర్తతో మంచి పార్టీలో వినోదంగా గడిపే రెస్టారెంటులో నుండగా అపరిచిత వ్యక్తి నుండి ఫోను వచ్చింది. "మీ అబ్బాయి మంచులో పడిపోయు నేకు ఒరిగిపోయు తీవ్ర

ప్రమాదస్థితిలో నున్నాడు. యాక్సిడెంట్ వల్ల అసహాయస్థితికి చేరాడండీ" యిపుడు ఎమర్జెన్సీ వార్డుకు చేర్చాము రండి" అని తెల్పారు. పరుగెత్తి మేము ఆస్పత్రి చేరగా లెన్నీ వెడై పెద్ద పట్టీతో కన్పించాడు. బగ్గరగా ఏడ్చాను. "అమ్మా, నేను బాగున్నాను. నాకేమి నొప్పి తెలియడం లేదు. క్రింద భాగమంతా స్పర్శలేదు అని ప్రశాంతంగా చెప్పాడు. ఆపరేషన్ కై సిద్ధం చేసారు. ఆ సమయమంతా నా రక్షకుని ధ్యానంలో ప్రార్ధనలో కన్నీరు కార్చాను. డాక్టర్లు తుంటి ఎముకను కొసి తీసారు. వెన్నెముక కీలక భాగమైన మెడకు అమర్చామని తెల్పారు. యీ ఆకస్మిక ప్రమాదస్దితిలో మా కుటుంబము యీ శ్రమను తట్టుకొనె ధైర్యాన్ని ప్రసాదించమని తల్లిగా ఏడ్చి ప్రార్ధించుట తప్ప నేను చేయగల్గిదేమి లేదు. డాక్టరు చెప్పినదేమనగా "చూడండి, మీ అబ్బాయి ప్రమాదము, గాయాలు గతంలో ఎవరికైనా జరిగిన ప్రమాదం వంటిది కాదు. ప్రతి ప్రమాదమూ, విభిన్నాలు ఆపరేషన్ పూర్తయిన వెంటనే (Rehab Center) ఎక్సర్‌సైజులు చేయించు పునరావత కార్యక్రమాల నిర్వహించు ఆస్పత్రికి చేర్చారు. రోజులలో చికిత్స కాదుగానీ కొన్ని నెలలుగా ఆ ప్రాంతంలో గడిపాము. ఎన్ని గంటలు చికిత్స జరిగిననూ, తిరిగి నడిచి తిరిగే సూచనలేమి కన్పించలేదు. మెదడు యిచ్చే సందేశాలననుసరించి కాలుకదపాలి. కడ్డీల సహాయంతో లేచి నిబడాలంటే అతి క్లిష్టంగా తోచేది. ఇక డాక్టర్లు చెప్పినదేమనగా 95% తిరిగి నడిచే అవకాశాలు లేవు. 5% మాత్రమే ఛాన్సు వుందని చెప్పేసారు.

నాకు తెలిసిన సత్యమేమనగా 5శాతము అవకాశమున్నది. అదే విశ్వాసంతో దేవుని సన్నిధిలో గోజాడి ప్రార్థించే అవకాశము కల్గించింది. నా కమారుడెపుడూ సర్ధాగా ఉండేవాడు. యితరులను నవ్విస్తూ నవ్వుతూ ఉండేవాడు. నేను నా బిడ్డకు ధైర్యము చెప్పే అవకాశమివ్వకుండా నా బిడ్డ నాకు ధైర్యము చెప్పి సంతోషపెట్టుటకు ప్రయత్నించేవాడు. నా కుమారునికి ఆటలంటే ప్రాణము. బేస్‌బాల్, ఫుట్‌బాల్, బాస్కట్ బాల్ యివన్నీ సర్ధాగా యిష్టంగా ఆడేవాడుగాని ఇప్పుడు మంచము మీద పరుండి కాళ్ళు కదపలేని దుస్దితికి చేరాడని నాకు చాల చింత, బెంగతో కుమిలి ఏడ్చేదాన్ని. ప్రతి ఆటలో నేర్పించే కోచ్ చేసే ప్రముఖులతో నా బిడ్డకు సుపరిచిన అనుభవాలున్నాయి. ఒక రోజు నా కుమారునికి చికిత్స చేసే వ్యక్తి పలుకరించి "బాబూ, నీ యింటి పేరు (Martelli) మార్టెల్లీ అన్నారు కదా! ప్రముఖ బాస్కెట్ బాల్ కోచ్‌గా నున్న (Phil Martelli)ఫిల్ మార్టెల్లీ గారు నీకు సమీపబంధువా? అని ప్రశ్నించాడు. ఫీల్‌గారు

సెయింట్ జోసెఫ్ విశ్వ విద్యాలయంలో ప్రముఖుడు. ఆయన ఫిలడెల్ఫియాలో వుంటారు.

ఆయన ప్రతిభ దేవమంతా మంచి క్రీడాకార్లను తర్ఫీదు చేయగల సమర్థత గలవాడని పేరుంది. వెంటనే లెన్నీ జవాబుగా, లేదండి కానీ నాకు పరిచయం కల్గి నన్ను కలిస్తే, నేను చాల ఆనందిస్తాను. ఆయన పేరు తెలసు అని తెల్పాడు. ఆయన వెంటనే ఫిల్ గారి ఆఫీసుకు ఫోన్ చేయగా ఒక గంటలో తగిన జవాబు వచ్చేసింది. నా కుమారుని ఆనందం రెట్టింపు కాగల జావాబుగా " బాబూ , నేను నిన్ను చూడడానికి వాస్తను. సరిగ్గా బుధవారం సాయంత్రం నాలుగు గంటలకు అనుకూలమేనా? అని ప్రశ్నించారు. అనుకొని రీతిగా ఆఫోను నేను అందుకున్నాను. నా కుమారుడి లెన్నీ వింత ఆశలు పెట్టుకున్న తర్వాత ఫిల్గారు రాలేకపోతే నాబిడ్డ నిరుత్సాహపడగలరని తలంచి, ఆకస్మాత్తుగా ఆయన ప్రవేశం నా కుమారుని ఆనందపర్చాలని తలంచి ఓర్పుగా వేచియున్నాను.

అనుకున్న రీతిగా చెప్పినట్లే సరిగ్గా బుధవారం నాలుగు గంటలకు నా కమారుని దర్శింఇచ ఆదరించుటకు ప్రముఖ ఆటగాడు విచ్చేసారు. సరిగ్గా మగతగా నిద్రలో నున్న నా కుమారుడు ఫిల్గారిని చూడడంతో అవాక్కయ్యాడు. ఆనందోత్సాహంతో కరచాలనము చేసాడు. పేరు ఒకటైనా ఏ రీతిగా బంధువులు కానప్పటికీ ఎంతో ఆప్యాయత కనపర్చి బాబూ లెన్నీ, నీకు ఆస్పత్రి చికిత్స ప్రోత్సాహకంరగా ఉందా? అన్ని ప్రశ్నించాడు. "నేను యింకనూ నడవలేని స్థితిలోనె ఉన్నానండి" అని తెల్పాడు. బాబూ లన్నీ, నీవు త్వరలో నడుస్తావు. నిన్ను నేను నా ఆటలాడే గ్రౌండ్లో సెంటరులో నాతో నిన్ను నిలబెట్టి అభిమానులందరి సమక్షంలో చేతులూపి ఆనందంగా కన్పించుటకు సిద్ధపడు. త్వరలోనె యీ అనుభవంకై ఎదురుచూడు. సరేనా? యీ మాటలు నా కుమారినిలో క్రోత్త జీవాన్ని కల్గించాయి. "సరేనండి, తప్పక త్వరలో కలుద్దాము. ధన్యవాదాలు" అన్నాడు. ఆరోజు మొదలు నూతన ఉత్సాహంతో శ్రమలో ప్రాక్టీసు చేయుట కారంభించాడు. ఆ తర్వాత తరచుగా ఫోనులో ఫిల్గారు మాట్లాడి ధైర్యం చెప్పేవారు. లెన్నీ స్నేహితులు తరచుగా వచ్చి ఆనందపర్చేవారు. ఆస్పత్రిలోనే పాఠాలు నేర్చుకోనేవాడు. నావంతు ప్రార్ధనా భారం పెరిగింది. స్వస్థత 51% మాత్రమేనన్న నిరీక్షణ నన్ను నిలిపింది. ఒక రోజు నా కుమారుని దర్శించి ప్రార్ధించిన విశ్వాసి ఒక ప్రార్ధన వ్రాసిన కార్డును నా చేతిలో నుంచింది. ఆకార్డు పై ఒక పునీతుని ఫోటో ఉంది అయన పేరు ఫెడ్రిఫో ఇటలీ

వాస్తవుయడు. గొప్ప భక్తుడు. ఆయన ఫోటోతో పాటు ఆయన ఆదర్శాలు ముచ్చటగా మూడు మాటలున్నాయి. (Pray, Hope and don't worry) ప్రార్థించు, నిరీక్షించు, చింతవద్దు. నా బిడ్డ నడవలేని స్థితిలో నుండగా ఎలా చింతించకుండా వుండగలను? ఎన్నో రీతులుగా కనిపెట్టి అసిపోయాను. లెన్నీ వున్న కిటికీ గుండా కొంచెము వెలుతురు కన్పించగా కార్డు మీద మాటలన్నీ మళ్ళీ చదివాను. ఆ కార్డు చివర ప్రింటు చేసివున్న ప్రార్థన కన్పించగా ఆశతో చదివాను. ప్రభూ, నమ్మకంతో నీదరి చేరాను.

నా బిడ్డ స్వస్థతకై తగిన కృపనివ్వండి. ఇదే మాటలు నా కొరకే దేవుడు తగిన సమయంలో అందించాడనే నమ్మకంతో పదేపదే చదువుట కారంభించాను. ఆ ప్రార్థన అతి క్లుప్తంగా వుంది గానీ నేను కొరిన స్వస్థత చాల పెద్ద కోరికగా నా ముందుంది. నాకు నిద్రలో కూడా అదే ప్రార్థన వల్లించసాగాను. ఆ రాత్రి ఒక్కసారిగా ఉలిక్కిపడ్డాను. మగత నిద్రలో నుండగా నేను నా కుమారుడు మాత్రమే కాక మరొక వ్యక్తి నా గదిలో నుండుట గమనించాను. ద్వారము ప్రక్కగా ఒక స్పష్టమైన వ్యక్తి ఆకారాన్ని గమనించాను. సరిగ్గా గుర్తించుటకు ప్రయత్నించాను. ఆ వ్యక్తి డాక్టరు కాదు. నర్సుకూడా కాదు.

ఒక వ్యక్తి పొడవైన అంగీ ధరించి వున్నారు. ఆ అంగీ చాల మెత్తగా వుండి. నడుమునకు త్రాడు కట్టి ఉంది. ఆ వ్యక్తి వునికి వల్ల గదంతా వింతైనా శాంతి, కాంతి కన్పించింది. మెల్లగా ఒక చేయి నా కుమారుని కుడి కాలును తాకింది. అదేకాలు సరిగ్గా నిలువలేని స్థితిలో బాధ కల్గించేదిగా వుండేది. ఆ చేయి ఆ కాలుపై నెమ్మదిగా నిలిచింది. ఆ తర్వాత మెల్లగా ఆ చేయి కాలికి దూరమైంది. ఆ ఆకారము కదిలి గది నుండి దూరమగుట గమనించాను. ఒక్కసారిగా ఊపిరి బలంగా పీల్చుకున్నాను. ఏమి వింత? ఏం జరిగింది. నిజంగా నేను చూచింది భూమిపై జరిగే అద్భుతమేనా? అనిపించింది. వెంటనే ఆ ప్రార్థన కార్డును తీసి గమనించి ప్రార్థించు, నిరీక్షించు, చింతవద్దు. ఒక్కసారిగా ప్రశాంతత కల్గింది.

ఒక్కసారిగా నాలో నుండి బాధించిన చింత మొత్తము నాలో నుండి తీసివేయబడి, భారమంతా తొలిగిపోయిన భావన కల్గింది. మెల్లగా నా కళ్ళు మూత పడగా నిద్రించాను. నా నమ్మకంలో క్రీస్తు ఉనికిని నేను చూచానా? లేదా పటంలో నున్న పునీతుని ఆకారమా నాకు తెలియదు. దేవుని సన్నిధిని అనుభవించుట నిజమైన

అనుభవం. ఏది ఎట్లున్నా, ఆ తరువాత రోజు నేను అద్భుతాన్ని చూచాను. నా కుమారుడు లెన్నీని చిక్త్సి నిమిత్తము నడిపించే ప్రయత్నంలో యిద్దరు నర్సులుథెరఫీ చేయటకు నడింపించే ప్రయత్నంలో బరువును కాలిపై మోపారు. అద్భుతంగా నా కుమారుడు కాలు చక్కగా నిలిపాడు. క్రొత్త విధములో నన్నేమి చేయమంటారు? అని అడిగాడు. నడిచేసెయ్ అన్నారు. మెల్లగా ఒక్కొక్క అడుగు వేస్తూ ముందుకు సాగాడు. ఆ హాలే పొడుగునా అడుగులు వేసేసాడు. కాస్త చేయూత అందుకొవలసిన వచ్చింది. "ఎలా నడవగల్గావు బాబూ" అని అడిగాను. నేను నడిచాను అమ్మా, అదంతే అంటూ కళ్ళల్లో నీరు నిండగా అరిచి చెప్పాడు. ఆ రోజు మొదలుకొని నా కుమారుడు మెల్లగా నడుచుట కారంభించాడు. చివరకు సన్నని కఱ్ఱలు చేయుతగా తీసికొని స్వయంగా ఎవరి సహాకారము లేకుండగనె నడుచుట నిజంగా ఒక గొప్ప అద్భుతమే. 95% లెన్నీ నడిచే యోగ్యత లేదని డాక్టర్లు నిర్ణయించగా పరమ డాక్టరయిన ప్రభువు, నేను చెప్పుకున్న చిన్న ప్రార్ధనను ఆలకించి నన్ను చేరి నా బిడ్డకు అద్భుత స్వస్థత నిచ్చారని స్పష్టంగా సాక్షము చెప్పుకోగల్గుచున్నాను. ఆ తర్వాత కొద్దిరోజులలో ఆస్పత్రి జీవితం వదిలి, ఇల్లు చేరాము. తిరిగి స్కూలులో చదువుటకు ప్రయత్నాలన్నీ ఆరంభించి విజయము పొందాడు. సరిగ్గా ఫిల్‌గారు ప్రోత్సహించి ఆభయమిచ్చిన రీతిగా కొద్ది రోజులలో సెయింట్ జోసెఫ్ విశ్వవిద్యాలయము బాస్కట్ బాల్ కోర్టులో కోచ్ ఫీల్‌గారి సమక్షంలో అనేకమంది విద్యార్థుల చప్పట్లు కేరింతల మధ్య నిలిచాడు. దేవుని స్తుతించి ఘనపర్చు అవకాశం లభించింది. ప్రతి రంగంలో ప్రతిభను కనపర్చగల్గినను పరుగెత్తి ఆట ఆడుటకు సమర్ధుడుగా లెన్నీ లేడు. ఆయినను నడిచాడు బ్రతికాడన్న నిజము నాకు గొప్ప అద్భుతమే. ఆ రాత్రి ప్రభువు సన్నిధిని నేనుచూచాను. స్వస్థత ఆరోజే ఆరంభమయింది. ప్రార్థించు, నిరీక్షించు చింతవద్దు. దేవుని చిత్తములో ఆయన సమయంలో, ఆయన పద్ధతిలో ప్రతి పని జరుతుందని నమ్మాను. లెన్నీ స్వస్థతలో ప్రాముఖ్యత వహించినది దేవుని తర్వాత డాక్టర్లు, ఫిజియోథెరఫి, కోచ్‌ఫీల్‌గారు, లెన్నీ స్నేహితులున్నారు. ప్రతి పనికి సమయముంది. సమయముగా గాయాల్ని మాన్పుతుంది. నిజంగా ఆమాట నిజము. నా జీవితంలో మిగిలిన పని ఒక్కటే. ప్రార్థించు, నిరీక్షించే, చింతవద్దు. యిదే నాకు మీకు కావాలి. హల్లెలూయా.

## స్వస్థత దేవుని నుండి లభిస్తుంది గాని రోగులను ఆదరించే వ్యక్తిగా నన్ను నిలిపారు.

**లిల్లీ, మేరిల్యాండు, అమెరికా.**

ముత్తయి 25

రోగినై యుంటిని నన్ను చూడవచ్చితిరా? నాపేను లిల్లీ షాక్‌నీ. నా బాల్యము నుండి నీనొక నర్సుగా నుండి రోగుల పరిచర్య చేయాలని ప్రత్యేక కోరికతో ఉండేదాన్ని. నేను నాల్గవ సంవత్సరముల వయస్సులో నుండగా మా అమ్మ ఒక బొమ్మకు బ్యాండేజీ కట్లు కట్టి నన్నునర్స్ వేషములో ఫోటో తీసి తరచుగా నాకు చూపించి ఆనందిచేది. ప్రపంచములో అతి ప్రఖ్యాతి గాంచిన (John Hopkins) జాన్ హపిన్స్ ఆస్పత్రిలో నేను నర్సుగా పరిచర్యలోనున్నాను. గత 29 సంవత్సరాలుగా నా పరిచర్యను గుర్తించి నన్ను ఎన్నో రీతులుగా అభినందిస్తూ 40 అవార్డులనిచ్చారు. గత డిసెంబరులో (Most Amazing nurse award) ప్రతిభకు గుర్తింపుకు గొప్ప నర్సుగా గుర్తించి గౌరవించారు. యీ అనుభవం ప్రపంచములో కొందరికే లభిస్తుంది. యీ ప్రగతికి ఆధారము నాలో అచంచల భక్తి విశ్వాసములేనని నమ్ముతాను.

నాలో యీ భక్తి విశ్వాసాలాలకు అంకురార్పణ కావించింది క్రీస్తు విశ్వాసులైన నా తల్లిదండ్రులే. నా జీవితంలో నాకు రొమ్ము కేన్సర్ వ్యాధి సంభవించింది. నా భర్త ఆదరణ అప్యాయత అవధులు లేని ప్రేమను మరువలేను. ఆయన సహకారంతో నేడు నావలె వ్యాధిగ్రస్తుల నెంరదినో ధైర్యపరిచి ప్రార్థించే సదవకాశం వనియోగించుకోగల్గుచున్నాను. నా పరిచర్యలో వేలాది మంది ఆదరణ పొందుటను గుర్తించిన నా భర్త నేను ఎన్ని ఫోనులు చేస్తున్ననూ ఎంత ఆలస్యంగా ఉద్యోగంలో నుండి యింటికి చేరిననూ సహృదయంతో సహకారాన్నందుకొనుట నా భాగ్యము. దేవుని కృపలో నా వెబ్‌సైట్‌ను గుర్తించి నేను డైరెక్టరుగా ప్రధాన బాధ్యతలు స్వీకరించినందున నా గూర్చి తెలిసికొని నా సంప్రదింపులకై వేచియుండువారెందరో సలహాలను పాటించి మేలుపొందుట దేవుని నడిపింపుగా భావిస్తాను.

ఒకరోజు ఎంతో ఆందోళనతో నిండిన ఫోను కాల్ అందుకున్నాను. ఆమె గొంతులో భయం, ఆతృత నన్ను కదిలించింది. "అమ్మా, నీవెలా భావిస్తున్నావో నేను గ్రహించగలను. నాకు కూడా యీ అనుభవం కల్గింది. నాకు కూడ రొమ్ము కేన్సరు

వచ్చింది. ఎన్నో శ్రమలనెదుర్కున్నాను. నేను చేస్తున్న ఉద్యోగంలో మెదడులో కణితులు ఆపరేషన్ చేయు సమయంలో కొన్ని గంటలు గడుపవలసివచ్చింది. గడ్డ సమస్యతలో నలిగిపోతున్న రోగుల బంధువర్గము కనిపెట్టుపోతున్న రోగుల బంధువర్గము కనిపెట్టు గదిలో దుఃఖిస్తూ నిలిచిన వేళల్లో నేను ఆపరేషన్ గదినుండి బయటకు వచ్చి వారిని దర్శించి " అంతా సవ్యంగా జరిగిపోతుందండి. ధైర్యంగా వుండాలి. మనము నమ్మిన దేవుడు మన పట్ల శ్రద్ధ వహిస్తారిని నమ్మండి. ప్రార్ధించండి, నరీక్షించండి. దిగులుపడకండని హెచ్చరించేదాన్ని. నిజానికి ఆస్పత్రి జీవనం సులభమైనది, సుఖంగా సంతోషంగా గడిపే జీవితం ఎన్నడూ కాదు. అది శ్రమ బాధలో నిండినది, స్వస్థత లభించే స్థలము. నేను యవ్వనంలో నేను కోరిన ఉద్యోగములో చేరిన వెంటనే చూచిన దృశ్యాన్ని మరవలేను. మేరిల్యాండ్‌లో మా ఆస్పత్రి ఆవరణములో ఎదురుగా పది అడుగుల ఎత్తులో పాలరాతిలో చెక్కబడిన క్రీస్తు విగ్రహము నిలచి ఉంటుంది. ఆయన ముఖంలోకి చూస్తూ ఆయన పాదాలు తాకుట నాకిష్టంగా ఉండేది. విగ్రహాలను గౌరవించుట లేని నా స్నేహితులు హెచ్చరించేవారు గాని నేను నా హృదయంలో దేవునిని తలంచుకోనే ప్రార్ధనా స్దలంగా ఎంచుకున్నాను. అది నా ప్రార్ధనా గదిగా ఎంచి " ప్రభువా ఈ రోజు నా ఉద్యోగంలో నా రోగులకు ఆదరణనిస్తూ దుఃఖితులకు ఓదార్పుగా కారుచీకట్లో నిలిచిన వారికి కాంతి కారణంగా నా జీవితాన్ని మలచండి అంటూ దీనంగా ప్రార్ధించేదాన్ని. దేవుడు ఆరోజు అవసరమగు సమయోచిన జ్ఞానాన్ని అందించమని అర్ధించినపుడు నాకు ఆరోజంతా దేవుని సన్నిధి ప్రసన్నత నాలో నిలిచి ఉండేది. ఏ విశ్వాసికయినా ప్రతి దినము అనుదినాహరమివ్వండి అని ప్రార్ధించి దేవుని హస్తం నిత్యం తోడుగా వుండాలని కోరుకొను బాధ్యత నిర్వహించే డైరెక్టరుగా ఎన్నికోబడుట వలన నా స్నేహితులనేవారు "లిల్లీ నీకు 40 సంవత్సరా వయస్సు వచ్చునాటికి నీలో శక్తి అగ్నికి ఆహుతి అయిపోగలదు. ఎక్కువ శ్రమ చేస్తున్నావు. జాగ్రత్త" అనేవారు.

ఒకరోజు, నా 38 సంవత్సరాల వయస్సులో నా రొమ్ముపై గడ్డను గమనిచాను. గతంలో లేని భయం కల్గింది. మెమోగ్రాము చేయించుకున్నాను. నేను భయపడిన రీతిగా నాకు బయాప్సీ అవసరమని గ్రహించాను. ఆ పరీక్ష ఫలితము నేను భయపడినట్లే రొమ్ము కేన్సరుగా స్థిరమయింది. భయం నాలో పెరిగింది. ఆందోళనతో నేను ప్రార్ధనా స్థలమును చేరి ప్రార్ధించే ప్రశాంతత కోల్పోయాను. నా భర్త ఒక ట్రక్కు డ్రయివర్.

ఆయన పేరు ఏల్. మంచి ఆదర్శాలున్న ప్రేమమయుడు. నేను యింటికి వెళ్ళి నా భర్తతో నా పరిస్థితి తెల్పాను. నాకు రొమ్ము కేన్సరని డాక్టరు తెల్పారని చెప్పగానే ఆయన అవాక్కయ్యాడు. నన్ను ఆలింగనము చేసికొని, లిల్లీ నేవీమి భయపడకు. నీవు నేను కలసి ఈ బాధను భరిదాము. నీకు తోడుగా నీ బాధలో నేనుంటాను. అధైర్యపడవద్దు అని అభయమిచ్చారు. ఆ తర్వాత కొద్ది వారాలకు నాకు ఎడమ భాగము రొమ్ము తీసివేయుటకు ఆపరేషన్ నిర్ణయించారు. ఆరోజు తెల్లవారిన వెంటనే నా భర్త నన్ను ఆస్పత్రిక కారులో తీసికొని వెళ్ళారు. ఆస్పత్రి చేరగానే అనుకొని రీతిగా పాస్టరు గారు కన్పించగానే ఆశ్చర్యపడ్డాను. ఏమిటండీ వేళగానీ వేళలో యిక్కడున్నారు. అఓ ఉన్నారేంటి? అని అడిగాను. అమ్మా, దేవునికి వేళగాని వేళ గంటలు వుండవు. అన్ని సమయాల్లో దేవుడు మనలో ఉంటారు అన్నారు. నిజమే సర్వ సమయాల్లో దేవుడు మనకుతోడు. నేను మౌనంగా దేవుని స్మరిస్తూ ఆస్పత్రిలో ఆపరేషన్‌కు సిద్ధమయ్యాను. నా భర్త నన్ను దగ్గరకు తీసికొని ధైర్యం తెల్పారు. ఆస్పత్రి బల్లపై నన్నుంచి ఆక్సిజన్ పెట్టి లైట్లు వెలిగించారు. నా గుండె వేగంగా కొట్టుకోసాగింది. మౌనంగా ప్రార్థించుకోగల్గాను. "ప్రభూ, నేనీ పరిస్థితిలో చేయగల్గిన దేమిలేదండి. కేవలము నిన్ను సంపూర్ణంగా నమ్ముకుంటున్నాను. అంతే నాకు తెలుసు. మీరు నాతో ఉన్నారు. వందనాలు. ఆమెన్.

వెనువెంటనే నేను అపస్మారక స్దితికి చేరాను. వెంటనే నాకు స్పష్టంగా ఒకపాట విన్పించింది. అది నా బాల్యంలో అమ్మ నాకు నేర్పిన పాట. 30 సంవత్సరాలుగా నాకు జ్ఞాపకము రాని పాట. " ఈరోజు రహదారిలో నేను ఆయనను చూచాను. నేను చూచినపుడు నా చూపులో చూపు కలిపి నావైపు తేరిపార చూచినవ్వారు. నేను రహదారిపై ఆయనను కనుగొన్నాను. ఆయనే గలలయలోని క్రీస్తు, నాకు అద్భుత స్వస్థత అందించు గొప్ప ప్రభువు. యీ పాట నా చెవికి తాకుచుండగా ఆపరేషన్‌పూర్తయింది. త్వరలో కోల్కోన్నాను. నా రొమ్ముపై గాయాన్ని చూచి నా భర్త చాల బాధపడేవారు. నా భర్త నన్ను అప్యాయంగా చూస్తూ త్వరలో మామూలు వ్యక్తివి కాగలవవు, బాధపడవద్దు. నేను నీకున్నానంటూ అభయమిచ్చేవారు. నా ఆపరేషన్ జరిగిన కొన్ని రోజుల్లోనే నాకు ఫోన్ కాల్ వచ్చింది. అది మా ఆస్పత్రిలో పనిచేసే డాక్టరు సెక్రటరీకి నావలె రొమ్ము కేన్సరన్నారట. విపరీతంగా భయపడుచూ వణికిపోతూ అధైర్యపడుచున్న ఆమెకు ధైర్యం చెప్పుటకు నీవె తగిన వ్యక్తివన్నారు. నాకు కల్గిన

సహాను భవం నావంటి శ్రమలో నున్న వారికి సరియై సలహానివ్వగల సమర్థత వుంటుందని నాకు స్పష్టంగా అర్థమయింది. క్రీస్తు తను శ్రమపడి, శ్రమలో వున్న మనకు ఆదరించుటకు సంసిద్ధుడైన రీతిగా నేను ఆరోజు మొదలు ఎంతో మంది కేన్సర్ బాధితులకు మాట ద్వారా ఊరటనిచ్చే భాగ్యం లభించింది. ఎందరో కుటుంబీకులు నామాటకై వేచియుండేవారు. నాకు ఆ తర్వాత రెండు సంవత్సరాలకు మరోక ప్రక్క రొమ్ము తీసివేయవలసి వచ్చి ఆపరేషన్ జరిగింది. ఆ తర్వాత నేనుప్రతిభగల వాలంటీరుగా రొమ్ము కేన్సరు రోగులకు కౌన్సిలింగ్ చేస్తూ ఆదరిస్తూ నేటికి నా ఉ ద్యోగాన్ని సవ్యంగా కొనసాగిస్తున్నాను. ప్రతిసారి ఫోను వచ్చినపుడు ఏదో ఒక భయంకర వార్తతో బాధతో వారిగోడు చెప్పుకోనేవారు. నేను వారికి తగిన జవాబునిచ్చుటకు సర్వదా ససిద్ధంగా వుంటున్నాను. పాస్టరు గారు చెప్పినట్లు మనకెన్నడూ దేవుడు దగ్గరలేని సమయాలుండవు. ఇమ్మానుయేలుగా మనలో నుండి మనలో నుండి మనకు తన సంకల్పము చొప్పున సమయోచితంగా మాట్లాడి ఆదరించి ధైర్యం చెప్పే సమర్థులుగా నిలుపుతారని నా స్వీయానుభవం. ప్రతి వ్యక్తి తలాంతులలో పనిచేయాలని మనలను పుట్టించారని గ్రహించాలి. యితరులకు సహాయపడుటలో దైవన దీవెన వుందని తెలిసికోవాలి. అట్టి రీతిగా సహయకులుగా నిలవాని నా ఆకాంక్ష. హల్లెలూయా.

# అసాధారణ అనుభవాలు క్రీస్తుతోనే సాధ్యము

**సిధ్‌రాధ్.**

సామెతలు 1:7



యెహోవా యందు భయభక్తులు కలిగియుండుట తెలివికి మూలము.

**పరిచయము :-**

నేనోక యూదుడను. క్రీస్తును రక్షకునిగా స్వీకరించాను. ఒక రోజు అనుకొని రీతిగా కాధరిన్ కౌల్‌మేన్ అనే పరిశుద్ధాత్మభిషేకము గల ప్రసంగీకురాలి ప్రసంగము ద్వారా క్రీస్తు ద్వారా స్వస్థతల గూర్చి తెలిసికున్నాను. గతంలో కరెంటు లేని రోజుల్లో ఆశక్తి గూర్చి మనకు తెలియదు. ఎలా వాడుకోవాలో తెలియదు. నేడు స్విచ్చ్‌ని నొక్కుతున్న ఉపయోగకరమైన అనుభవాలు

పొందగల్గుచున్నాము. యిదే రీతిగా ఆత్మీయుంగా ఆధ్యాత్మికతలో కూడా పరిశుద్ధాత్మ ద్వారా ఎన్నో అద్భుత స్వస్థతలు పొందుట ఈ దినాల్లో చాల తరచుగా జరిగే అనుభవాలుగా గ్రహించాను. నేను క్రీస్తును అంగీకరించిన తర్వాత క్రీస్తు ద్వారా స్వస్థతలు పొందిన వారి అనుభవాల్లో అద్భుత గాధలన్నీ వారితో స్వయంగా ఇంర్వ్యూ ద్వారా సేకరించి వీడియోలు పుస్తకాలు ద్వారా ప్రపంచం నలుమూలలా క్రీస్తు మహిమ కార్యాలు ప్రచురించుటలో ఆనందిస్తున్నాను. www.sidroth.org వెబ్‌సైట్ ద్వారా కంప్యూటరు సహాయములో అందరికీ అందుబాటులో నుంటుంది. దేవుడు వాస్తవమైన నిజమైన సజీవ రక్షకుడు. యూదులు నిరిక్షించే మెస్సియా క్రీస్తే. గొప్ప శక్తితో అనేకుల జీవితాల్ని వెలిగిస్తున్నారు. నిత్య జీవానికి నిజమైన ద్వారము యేసే. నేను సర్వే చేసిన అనుభవ సాక్షాలలో స్వస్థతలు రెండు రకాలని నా నమ్మిక. మొదటి రక్తంలో అద్భుత స్వస్థతలు అకస్మాత్తుగా తక్షణము జరుగుట. క్రీస్తు జీవించిన కాలంలో ఆయన వస్త్రపు చెంగును గాకి స్వస్థతపోందారు. మాటపై నమ్మికతో స్వస్థత పొందార. చేతిలో ముట్టి స్వస్థపర్చారు. క్రీస్తు 5 రొట్టెలు విరిచి వేలమందికి పమచే అద్భుతాలు, తుఫానును మాట ద్వారా అణిచివేయు అద్భుతాలన్నీ ఆక్షణంలో జరిగినవే. రెండవ రకము అద్భుతాలన్నీ దైవాన్నీ వాక్యాన్ని విశ్వాసంతో అంగీకరించగా అభ్యాసము వల్ల జరుగుతాయి. వాగ్ధానాలు ధ్యానించాలి. ధ్యానించుట అనగా బిగ్గరగా ఉచ్చరించాలి. మనస్సుతో వాక్యాన్ని భద్రంచేసుకుంటే మనస్సులో వాక్యాన్ని భద్రం చేసికుంటే ఆ విస్ఫోటశక్తి ఆత్మకు గొప్ప బలాన్నిస్తుంది. కష్టాలను శ్రమలు ధైర్యంగా ఎదుర్కొగలరు. సహించగలరు. సింహాలకెరమైనా మరణమైనా ధైర్యంగా నిలుస్తారు. మొదటిరకం అద్భుతాలలో శారీరక అవయువాల్లో గణనీయమైన మార్పు క్రొత్తగా సృష్టించబడు అద్భుతం జరుగగలవు.

**ఒక అద్భుత స్వస్థత సాక్షము :-**

నేను ఇంటర్వ్యూ చేసిన ఒక స్త్రీకి కడుపులో ఆపరేషన్ వల్ల కొన్ని పాడైన భాగాలు గాస్టిక్ ట్రబుల్ వల్ల తీసివేయవలసి వచ్చింది. కొన్ని ట్యూబులు కడుపులో అమర్చారు. అవి చిరాకు కల్గించగా తీసివేసుకున్నది. కాని ఆ రోజుల్లో బిల్లీ బర్క్ గారి స్వస్థత మీటింగులకు హాజరయింది. ఆయన దైవవాక్యం సాక్షము వివరించారు. “నాకు బాల్యంలో 9 సంవత్సరాల వయస్సులో మెదడు కాన్సరు సంభవించింది. ఒక భక్తుడు పరిశుద్ధాత్మ శక్తితో యేసు నామమున ప్రార్ధించినా నాకు స్వస్థతతో

పాటు క్రీస్తు పరిచారకుడనై స్వస్థతా వరము పొందగలనని దేవుడు వాగ్దానం చేసారు. నేడు మన మధ్య రోగములు స్వస్థత చేయుటకు రక్షకుడైన స్వస్థపర్చే క్రీస్తు ఉనికి సంచారం జరుగుచున్నది. విశ్వాసముతో రండి స్వస్థత పొందండి" అన్నారు. బిల్లీ బార్కె గారి స్వస్థతా ప్రార్ధనలో నా వద్దకు వచ్చిన స్త్రీ తలపై చేతులుంచి ప్రార్ధించిన దైవజనుని ప్రార్ధన ద్వారా క్రింద పడిపోయింది. కొన్ని గంటల తర్వా లేచి ఆరోగ్యంతో ఆకలిగా ఉందని తెల్పింది. దగ్గరలో నున్న రెస్టారెంటులో బంగాళదుంప వేపుడు కోక్ త్రాగేసింది. గతంలో ఏమి తినలేని అసహాయతలో బాధపడేది. కానీ ఆరోజు సామాన్య ఆరోగ్యముగల వ్యక్తిగా తినుట ఆశ్చర్యం కల్గించింది. ఆమె తర్వాత సోనోగ్రామ్ వైద్య పరీక్ష చేయించుకొనగా క్రొత్త అవయవాలు ఎక్స్రేలో కన్పించాయి. యిది మొదటిరకము అద్భుతము. రెండవ రకము అద్భుతములో పక్షవాతము, కేన్సరు, మారక ద్రవ్యాల త్రాగుబోతులు మారి మానుకోనుట దైవవాక్యం ద్వారా దొంగలు వ్యభిచారలు విశ్వాసులగుట అద్భుతకార్యాలే. నాకు పరిచయమయిన డేల్, పెర్ (Dale and Peral) దంపతులలో భార్యకు స్ట్రోక్ వల్ల కోమాకు చేరిన మెదడు వ్యాధిగ్రస్తురాలు స్వస్థతకై ఆమె గదిలో స్వస్థత కొరకైన దైవవాక్యాలు, మ్యూజిక్, దైవ సందేశములు అవిరామంగా విన్పింపజేసాయి. క్రీస్తు పొందిన గాయాల ద్వారా స్వస్థత లభిస్తుందనేది అక్షరాల సత్యమే. విశ్వాసము ద్వారా ఆమె స్వస్థత పొందగా వారిద్దరూ దేవుని సాక్షులుగా జీవించుచున్నారు. డాక్టర్ల మందులు కూడా కొన్నిసార్లు దేవుని చిత్తంలో స్వస్థతకు సహాయపడగలవు. ప్రభువు అందరికీ ప్రభువు. పక్షపాతికాడు. దేవుని శక్తిని ఒక పెట్టెలో నుంచి బంధించలేము. దేవునితో అతి సన్నిహిత సంబంధ బాంధవ్యముతో క్రీస్తును ఆశ్రయిస్తే ఆయన ఆదేశాలను అద్భుతాలను చూడగలము. మన ఆత్మలో కలసే తృష్ణ తపన క్రీస్తే తీర్చాలి. క్రీస్తు వాగ్ధానాల నిధిని సంపదను స్వంతం చేసికొనుటకు ప్రయాపడాలి. ః

యకోబు 4:8

వాక్యాధారంగా దేవునికి అతి సమీపంగా రాగలము. క్రీస్తు ద్వారా అద్భుతాలను ఆనాడు ఈనాడు తప్పక జరుగుచున్నాయని నమ్మాలి. నేను నా అనుభవంతో సేకరించిన కొన్ని సాక్షాలను మీకు పరిచయం చేయుటకు సంతోషిస్తున్నాను. భయంకర వ్యాధి బాధితలు, అంగవైకల్యము గవారు, దైవ దర్శనము పొందినవారు, మరణించి పరలోక దర్శనాలు చూచినవారు, భూతవైద్యుల మాయలనుండి రక్షించబడినవారు.

ప్రపంచమంతా పర్యటించి అద్భుతాలను వీడియో ద్వారా సేకరించిన అనుభవాలు, విభిన్న ప్రాంతమువారు, విభిన్న అద్భుతాలు అనుభవాలన్నీ వ్రాయగల్గాను. అందరిలో ఒకే ఒక సామాన్య అనుభవం పోలిక ఏదనగా యేసు నామంలో గల శక్తిని ఆశ్రయించుట బైబిలు సత్యవారమగుట యీ సాక్షముల ద్వారా చదవరులంతా గొప్ప విశ్వాసులై నిత్యత్వానికి వారసులు కాగలరని నా ప్రగాఢ నమ్మిక. అట్టి ధన్యత ప్రభువు మీకందించుగాక . ఆమెన్. హల్లెలూయా.

## ఫిల్మ్ ద్వారా నాలో విశ్వాసాన్ని కల్గించిన క్రీస్తు స్తుతిపాత్రుడు.

**డారెన్ విల్సన్, అమెరికా.**



కీర్తన 119:140

"నీ మాటలు మిక్కిలి స్వచ్ఛమైనది. అది నీ సేకునికి ప్రియమైనది.

**పరిచయము :-**

నా పేరు డారెన్ విల్సన్. అమెరికాలో జీవిస్తూ క్రీస్తును స్వయంగా ఎరగని వానిగానే జీవించే రోజుల్లో ఒక అద్భుత దర్శనము నా జీవితాన్ని మార్చింది. ఒక ఎవాంజిలికల్ క్రైస్తవ కళాశాల ప్రొఫెసర్‌గా నుండగా ఒక దూత కన్పించి నన్ను ఫిల్మ్ తీయాలని ఆదేశించింది. నాకు నమ్మలేని నిజాలు ఈ దర్శనాలు. అవి కాకమ్మ కథలుగా తీసివేసేవాడిని. దేవుని ప్రేమ బలవంతము చేయగా దేవుని సలహాను అంగీకరిస్తూ ప్రపంచమంతా యీ రెండు సంవత్సరాలలో పర్యటించాను. పన్నెండు దేశాలపైగా దేవుని కృపలో అనేక అద్భుత సాక్షాలను ఫిల్మ్ తీయుట ద్వారా క్రీస్తు ప్రేమను ఆయన అసమాన శక్తిని ప్రకటిస్తున్నాను. నా స్వంత బంధువలు బంగారు నోటి పళ్లు పొందగా దూతల దర్శనము, మరణము నుండి జీవము పొందుట, అద్భుతాలు, రక్షణానుభవాలు చైనాలో భూమి అంతర్భాగంలో రహస్య సంఘాలు అద్భుతాలు స్వస్థతల ఫలితంగా ఒక ముస్లిము పల్లెటూరంతా క్రీస్తు అనుచరులగుట నేటి తరములో నమ్మలేని నిజాలన్నీ ఫిల్మ్ ద్వారా రికార్డు చేయు బాధ్యత ప్రభువందించుట నా భాగ్యము. నా అసలు ఉద్యోగము అమెరికాలో ఇల్లనోయిస్‌లో జడ్‌సన్ విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్‌గానున్నాను.

(I llinois, usa) నేను తీసిన (Finger of God) ఫిల్మ్ పేరు దేవుని చేతి వ్రేలు జవాబిచ్చింది. నన్ను ఒక స్త్రీ సూటిగా ప్రశ్నించింది. నీకు సంభవించిన అద్భుతమేది? అని నేను అడిగిన వెంటనే, దేవుడు బంగారు నోటి పన్ను యిచ్చారని తెల్పింది. ఆ స్త్రీ ఎవరో కాదు గానీ నా సమీప బంధువు, పేరు (Patsy) పాట్సీ, అంకుల్ పేను (Bob) బాబ్. నా జీవితంలో నేనేది తేలికగా నమ్మేవాడిని కాదు. కానీ క్రమంగా నేను దేవుడు అద్భుతాలు చేస్తాడనియే, అజ్ఞాతంగా నిలిచే స్నేహితుడని నమ్మాను. దేవుడెందుకీ అద్భుతాలు చేస్తున్నారు? సామాన్యంగా ఉండే దేవుడు అసాధరణ అద్భుతాలెలా చేస్తున్నారు? నాకు అంత సులభంగా యీ అద్భుతాలను నమ్మే అనుభవము కల్గిందని భావిస్తున్నారా? నేను చాల గమనికతో వింతైన దర్శనం ద్వారా ఈ అద్భుత కార్యక్రమాన్ని స్వీకరించాను. నాకు ఫిల్మ్ తీసే డబ్బు లేదు. నాకెవరూ తెలసి ప్రోత్సహించేవారెవరూ లేరు. మూడవదిగా క్రైస్తవ ఫిల్మ్ తీయాలని ఆలోచించలేదు. దీనికి దూరంగా పయనిస్తూనె వున్నాను.

**గత అనుభవం :-**

అది 2006 సంవత్సరము మేనెలలో నా తండ్రి, నా భార్య నన్ను బలవంతంగా కెనడాలో చర్చికి రమ్మన్నారు. అది పెద్ద సదస్సు జరిగేసమయము. నా భార్యను సంతోషపెట్టాలని వెళ్ళాను. నేనేది చేసినా చాల ఆలోచించి నిర్ణయించుకుంటాను. నేను వెళ్ళిన ప్రాంతంలోని వారంతా ఉద్రేకపూరిత ఉత్సాహంతో నున్నారు. కాస్త పాటలుపాపడే సమయంలో ఊగుతున్నారు. నేనుచాల వెనుక బెంచీలో చివరకు కూర్చున్నాను. అది సదస్సుకు చివరి రాత్రి సమయమైనందున ఒక్కసారిగా ప్రసంగీకుడు వేదిక నుండి లేచి ప్రజలారా, మన మధ్య దేవుని సన్నిధి వుంది. దేవదూత ఉనికిని ప్రత్యక్షంగా చూచాను. ఆ దూత పేరు (Break through) విప్లవాత్మక గల మార్పు అని అర్థము. నైజీరియా ప్రాంతం నుండి వచ్చారు. దూతల సమూహము ఆధ్యాత్మిక పరిచర్య చేయుటకై వచ్చారు. మనము దేవుని ఆరాధించుటలో ఆనందించాలి అన్నారు. వచ్చిన దూత పేరు తెల్పారు. 10 సంవత్సరల పరిచర్య ముగించి ఈ ప్రాంతం వచ్చారని తెల్పారు. యివన్నీ వ్యర్థమై కబుర్లుగా నాకు తోచింది. నేను అకస్మాత్తుగా కళ్ళు మూసుకున్నాను. ఏదో ఒక ఆకారము నా ముందుంది. కళ్ళు తెరిచి చూస్తే ఏమి లేదు. ఆ ఆకారము నాతో మాట్లాడుట ఆరంభించింది. నా చెవిలో ఆ గొంతు రింగుమని వినిపిస్తుంది.

నేను బాల్యము నుండి క్రైస్తవ సంఘు వాతావరణములో పెరిగాను దూత మాటలకు సరే అనాలని తెలుపు. "ARE YOU READY" నీవు సిద్ధంగా ఉన్నావా? అన్న ప్రశ్న నా చెవికి సోకగానే నేను వెంటనే అవును  అన్నాను. ఆ ఆకారము నా తలపై చేతినుంచి మరలా ప్రశ్నించింది. అవును అన్నాను. మూడవసారి నా ముఖము పై వంగి చాలా గట్టిగా అరుస్తూ నీవు సిద్ధంగా వున్నావా? అని ప్రశ్నించింది. ఆ దూత నాతో ఏమి మాట్లాడుతుందో నాకర్ధము కాలేదు. వెంటనే జవాబుగా "సినిమా తీయాలి" Make that Movie అని తెల్పారు. నన్ను వదలి వెళ్ళటకు ప్రయత్నించగా "ఆగు" అని అరిచాను. నాకు అర్థం కాకుండా యీ దర్శనము ముగిసిపోతుందని భావించాను. నా మాటలు విని ఆ దూత నా ముందుగా వచ్చి నిలిచింది. ఈ పర్యాయము ఆ దూత చాల మృదువుగా ప్రేమతో మాట్లాడుటకు ప్రయత్నించింది. నేను బ్రేక్ త్రూ అనేపేరుగల  దూతతో మాట్లాడుట ఆరంభించాను. ఆ దూత చేయి నన్ను చేరింది. చాల ఆప్యాయంగా సౌమ్యంగా అడిగారు. " నీకేమి కావాలి? నీకేమి అవసరము? నాకేమి అవసరము లేదు అని గోణిగాను. ఆ దూత వెళ్ళిపోవుట యిష్టపడక కనిపెట్టినపుడు నేను "సరే యిపుడు మీరు వెళ్ళండి" అన్నాను.

నేను వింత అనుభవం పొందిన రీతి నా కుటుంబము గ్రహించి ఏదో జరిగిందోనని భావించి, నన్ను ఒంటరిగా కాసేపు వుంచాలని నిర్ణయించారు. నేను మేడపైకి వెళ్ళి కాస్సేపు కూర్చుని మౌనంగా ప్రార్థించుట ఆరంభించాను. దేవుని అద్భుత ప్రేమ వింతైన, ఆయన ఆప్యాయత గల సన్నిధి అనుభవించాను. ఆయన చూపిన ప్రేమ భారమును మునుపెన్నడూ అనుభవించలేనందున నేను నేలకొరిగిపోయాను. వెంటనే ఒక గంభీరమైన స్వరం విన్పించింది. "లేచి నిలబడు" ఆ ఆజ్ఞను పాటిస్తూ లేచి నిలబడ్డాను. అరగంట క్రితము నేనుచూచిన సంఘస్తులంతా దేవునిని తన్మయత్వంతో ప్రార్థిస్తూనేవున్నారు. నేను వారిని చాల తక్కువగా అంచనా వేసానుగానీ నా దర్శనము తర్వాత వీరంతా ఎంతో భక్తి భావంతోనున్న మంచి విశ్వాసులుగా నాకు తోచింది. సరే, వీరందరి కొరకు ఫిల్మ్ తయారుచేస్తావా? అని ప్రశ్నించగా సరేనండి అని జవాబిచ్చాను. నా దగ్గర సోమ్ము లేదు. ఎవరినీ యాచించాలని తలంచలేదు. "ప్రభువా, మీరు సమకూర్చినచో నేను మీ పని చేయగలు" అన్నాను. మాట యిచ్చి నేరవేర్చగల సమర్థుడు. క్రీస్తు నా అవసరాలన్నీ తీర్చాడు. 25 వేల డాలర్ల సోమ్ము నాకందింది. నా కెమెరా తీసికొని దేవుని చిత్తంతో ప్రతి దేశాన్ని

దర్శించుట ఆరంభించాను. ప్రప్రథమంగా అమెరికా, కెనడా, ఆఫ్రికా, మెజాంబిక్, బల్గేరియా, టర్కీ, ఫ్రాన్సు, స్విజ్జర్లాండ్ యింకా మరెన్నో స్థలాలు దర్శించాను. దేవుని అద్భుత స్వస్థతలు, దర్శనాలు గల స్థలాలలో ఫిల్మ్ తీయగల్గాను. అన్నిటిలో నాక నచ్చి మెచ్చిన అనుభవము ఆఫ్రికాలో ఎదుర్కున్నాను. అది ఫ్రాన్సిన్ అనే వ్యక్తిని గూర్చి వివరంగా ఫిల్మ్ తీసాను. అది దక్షిణ ఆఫ్రికా ప్రాంతము. మోజాంబిక్ ప్రాంతము వెళ్ళు దారిలో ఫ్రాన్సిన్ అనే వ్యక్తిని కొందరు దుండగులు చచ్చేవరకూ కొట్టారు. అద్భుతంగా జీవించి క్రీస్తు పునరుద్ధాన బలం సరిగ్గా ఫ్రాన్సిస్ అనే వ్యక్తిని గూర్చి విన్నానుగాని స్వయంగా చూచి ఆయన నోటి మాటల సాక్షము సేకరించాలని ఆశించగా అద్భుతంగా విమానాశ్రయము జాన్నెస్ బర్గ్ Johsnnesburg Airport వద్ద కలిసాడు.

**ఫ్రాన్సిస్ చెప్పిన గాథ :-**

ఒకరోజు నేను చర్చి వద్ద సంఘస్తులు విచ్చేసిన గేటు మూయుటకు వెళ్ళే సమయములో నలుగురు ఆగంతకులు బాగా మాదకద్రవ్యాలు త్రాగేసి నన్ను ఎదుర్కొని బేస్‌బాల్ ఆడే కర్రలతో చావగొట్టారు. “అయ్యో, ఎందుకిలా కొడ్తున్నారండీ” అని అరిచాను. నేను మిమ్ములను చంపేస్తాము. ఇది నీకు ఆఖరురోజు అంటూ 27 సార్లు కత్తితో పోడిచారు. ఆ తర్వాత ఎవరో గమనించి నన్ను ఆస్పత్రిలో చేర్పించారు. ఆస్పత్రిలో డాక్టర్లు నేను మరనించానని నిర్ధారణ చేసారు. చర్చి వారందరికీ వార్త తెలిసింది. చేసేదిమి లేక కన్నీటితో ప్రార్థించుట ఆరంభించాను. నేను ఆ రాత్రి 11గంటలకు చనిపోయి వుంటాను.

ఆ ఉదయము 12:15, 12:30 సమయానికి ప్రాణము వచ్చింది. నా ముఖమంతా వాచిపోయింది. మాట్లాడలేని అసహాయత. మత్తుమందు యిచ్చినందున నిద్ర వచ్చేసింది. నాకు తెలియకనే నా నోటిలో మట్లాడిన మాట ఒకటే వారిని క్షమించండి. నాకు సృహ లేదు. ఈ మాటలన్నీ చర్చి సభ్యులకు చేరాయి. పోలీసు వారు వచ్చారు. యింత తేలిగ్గా పోలీసు కేసులు ఒక ముగింపుకు రావడం ఆఫ్రికా దేశంలో క్లిష్టమైనది. పోలీసువారు చెప్పినదేమనగా “రాత్రి దుండగలు మీ చర్చి సభ్యుని చంపి సువార్తను బట్టి వారిలో ఒకరిని పట్టుకోగల్గాను. మీలో ఎవరికైనా పోలీసు కేసులో సంతకము పెట్టగల్గితే మిగిలిన పనులను చూస్తాను”. యీ మాటలు చెప్పగా మా సంఘస్తులంతా ఏక కంఠంతో చెప్పినదేమనగా ఆ శత్రువులను క్షమించమని

మేము నమ్మిన క్రీస్తు సిలువ పై చెప్పిన మాట చెప్పాడు. మేము ఎట్టి పోలీసు రిపోర్టులలో జోక్యము కలుజేసికోమండి" అన్నారు.

ఏ సమయంలో నేను క్షమించమని చెప్పానో వెంటనే నాకు అద్భుత స్వస్థత కల్గింది. నాలో గాయాలన్నీ, వాపులన్నీ మటుమాయమయ్యాయి. నా దగ్గర గత రెండు సంవత్సరల క్రితం గాయపడినప్పటి రక్తసిక్తమయిన చొక్కా వుంది. నాకు 27 కత్తి పోట్లు తగిలాయి. యిది నేను నమ్మిన క్రీస్తు చేసి అద్భుత స్వస్థత. నేనే స్వయంగా చెపు సాక్షము. నమ్మదగినదండి అంటూ ఫ్రాన్సిస్ తన కథ ముగించాడు. నేను దూత ఆదేశించిన ఫిల్మ్ తీయుటకు విదేశియాత్ర కొనసాగించాను. నేను ఫింగర్ ఆప్ గాడ్ Finger of God అనే ఫిల్మ్‌లో చేర్చిన రెండవ అనుభవంగా చైనాలో భూగర్భంలో దాగి క్రీస్తును ఆరాధించే గొప్ప విశ్వాసుల అనుభవాల్ని ఫిల్మ్‌లో సేకరిచాను. నేను అండర్ గ్రౌండు చర్చిని దర్శించుట మరో గ్రహంలో అడుగుపెట్టిన అనుభవం కల్గింది. ఎన్నో సంవత్సరాలుగా ఈ చైనాలో విశ్వాసులు రహస్య ప్రాంతాలలో క్రీస్తును ఆరాధిస్తున్నారు.

చైనా దేశస్తులు కొందరు  ఉదయాన్నె 4.30 కి లేచి రెండు గంటలు క్రీస్తును ఆరాధించుటకు విచ్చేస్తారు. మరొక సంఘము వారు ఒక గుహవంటి ప్రాంతంలో కూడుకుంటారు. అదే వారికి అతి క్షమంగల ప్రాంతము మరి కొంతమంది అతి మారు మూల ప్రాంతంలో నున్న పొలము ప్రాంతంలో జనసమూహాలకు దూరంగా ఉన్న స్థలంలో ప్రార్థనా స్థలముగా ఎన్నుకున్నారు. మరి కొందరు బిల్డింగులో 12 గంటలు సుదీర్ఘ కాలము, మంచి ఎండవేళలో 12% వేడిగానున్నను ప్రార్థన చేసికుంటారు. చైనాలో షంగై పట్టణము కనీసము మూడువేలు చిన్న సంఘాలుగా యింటిలో ఆరాధించే సంఘములుండుట చాల ఆశ్చర్యాన్ని కల్గించింది. ఈ చైనా భక్తుల ప్రార్థన ఫలితంగా కొన్ని అద్భుతాలు గమనించాను. ఒక ప్రముఖ ప్రసంగీకురాలు అస్వస్థతగా నుండగా ప్రార్థన ద్వారా స్వస్థత లభించింది. ఆమె క్రీస్తును గూర్చిన శు భవార్త ఎవరు వింటే వారికి ప్రకటిస్తూనె వుంటుంది. మరోక స్త్రీ, తన 18వ ఏట సైతాను శక్తులచే పీడించబడుచుండగా ఒక చైనా భక్తుడు యేసు నామముతో ప్రార్థించగా స్వస్థత లభించింది. ఆమెకూడ నేడు క్రీస్తును ప్రచారం చేయు సువార్తీకురాలైంది. ఒక ప్రసంగము విన్న ఒక వేయిమంది ఒక్కసారిగా క్రైస్తవులుగా ప్రభువును అంగీకరించుట ఆశ్చర్యపడదగిన విషయమే. మరొక సంఘములో ఒక్కసారి 6 వేల

మంది ఒకేసారి ఆరాధించగల ప్రార్థన స్థలము చూచాను. వరంత మూడువందల వేల విశ్వాసులుండుట ప్రభువు ప్రణాళికయే. ఈ చైనా సంఘస్తులంతా భక్తితో ఆరాధిస్తారు. పాటలు పాడి డ్రామారూపంగా సువార్త బోధిస్తారు. వ్యాధిగ్రస్తుల కొరకు ప్రార్థిస్తారు. నా వినికిడిలో నేను స్వయంగా గ్రహించినదేమనగా ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులు స్వస్థత పొందారు.

ఈ స్వస్థతలాధారంగా అనేకులు క్రీస్తును వెంబడించుట ప్రాముఖ్యకారణంగా గమనించాను. సామాన్యంగా చైనాలో నిర్వహించే భూగర్భంలో చర్చిలన్నీ నిర్వహించే వారంతా యవ్వనంలోనున్న వారేనని గ్రహించాను. వారి జీవితాశయము తెలిసికొొగా వారంతా క్రీస్తుప్రేమను కనబడిన వారందరికి తెలుపుటకే యిష్టపడేవారు. వారికి దేవుని వాక్యము నేర్చుకోవాలనే తృష్ణ, తపన కల్గి క్రీస్తును మరింత సన్నిహితంగా తెలిసికోవాలని ఆశించేవారు. ఒకసారి నేను చాల మారుమూలగానున్న ఒక గ్రామాన్ని దర్శించాను. వారంతా ఒకపెద్ద హాలులో సమావేశమయ్యారు. నేను గోడను చేరి ఒక మూల కూర్చున్నాను. కూర్చునుటకు స్థలము చాలనందు అందరూ నిలబడి వున్నారు. అంతలో ప్రసంగీకుడు వారిని ప్రశ్నించాడు. ఎంతసేపు ప్రసంగించుటకు అనుమతి ఉంటుందోనని కోరాడు. వారిచ్చిన జవాబు విని ఆశ్చర్యపడ్డాను. ఉదయం 8.30 నుండి రాత్రి 7 గంటల వరకు ప్రసంగించ వచ్చునన్నారు. అంతేకాదు ఆ ప్రసంగీకునికి అభ్యంతరము లేనిచో మరుసటి రోజు వచ్చి పూర్తి సమయము వినియోగించవచ్చు అన్నారు.

ఏ విషయం మీద ప్రసంగించవచ్చునని ప్రశ్నించగా, ఆదికాండము నుండి ప్రకటన వరకుచెప్పవచ్చును. మరుసటి రోజు కూడా వినియోగించుకోవచ్చుననే ఆసక్తి కనపర్చారు. వారి వద్ద బైబిళ్ళు లేవు. నేను ఆశ్చర్యంగా నాలో నేను ప్రశ్నించుకున్నాను. మనలో ఎవరైనా ఉదయాన్నే 4.30 గంటలకు లేచి ప్రతి రోజు రెండు గంటలు దేవుని ఆరాధించగలమా? లేదా రోజుకు 10.1/2 గంటలు కేవలము కూర్చునే స్థలము మూడు రోజులు వాక్యాన్ని వినగల సహనము ఆశ, ఆసక్తి వాక్యము పై ఆకలి దప్పిక వుంటుందా? వారికట్టి అతి వేగంగా సంఘాలు, సభ్యులు అధికముగుట చరిత్రగా వింటున్నాము. అసాధారణ అద్భుతాలు జరుగుట ఆ ప్రాంతంలో అతి సామాన్యమవుట నేను ఫిల్మ్‌లో సేకరించగల్గాను. మరొక సందర్భములో నేను తీసిన ఫిల్మ్‌లో చేరిన వ్యక్తి పేరుజీసన్. దేవుని సన్నిధిని ఎరిగిన వాడిగా గ్రహించాను. నేను ఫిల్మ్ తీస్తున్నందుకు

అభినందిస్తూ యిదినో డారెన్, దేవుని ప్రసన్నతను ఆధ్యాత్మిక ఉనికిని అతి స్పష్టంగా అనుభవించుట కాశ ఉండా? " చాలా యిష్టంగా ఉంది జేసన్, ఆరంభించు" అన్నాను. సరే, నీ కళ్ళ జోడు తీసివేసియి అని ఆజ్ఞాపించి, అతని చేతును నాకళ్ళపై నుండి చిన్న ప్రార్ధన చేసి ప్రారంభిచాడు. "ప్రభూ, ఈ వ్యక్తి ఆత్మీయ నేత్రాలు తెరువండి. అతను నీ సన్నిధిని చూడగల ధన్యతనీయండి" అతని ప్రార్ధన ముగించగానే, చూడా డారిన్, నా చేతులను నీ కళ్ళ నుండి తీయగానే నీవు అద్భుత దృశ్యాలు చూడగలవు భయపడకు" అన్నాడు. డారెన్, దయపై పైన చిమ్మి వైపు చూడు పైకి చూడాలి సుమా" అని హెచ్చరించగానే నేను పైన ప్రేలుడు వల్ల మెరుపులను ఆకాశములో ఫెయిర్ వర్క్స్ జూలై నాల్గవ తేదీ అమెరికా దినోత్సవంలో వేడుక వలె కన్పించింది. యిదేమి? అనగా యిదే దేవుని మహిమ. మరొకసారి తిరిగి చూడగా పొగమంచు కన్పించింది. అది దేవుని మహిమయే. మేఘ స్థంబము దేవుని మహిమను గూర్చి తెలిసికోలేదా? అన్నాడు. నా అనుభవంలో యిది గొప్ప వింతగా తోచింది.

నా కెమెరాను నా చేతిలో నుంచి అది క్లిక్ చేయుట మర్చిపోయాను. యిద్దరము కలసి ఖాళీ ప్రదేశాన్ని చేరాము. ఆ మేఘము మమ్ములను అనుసరించుట స్పష్టంగా గమనించాను. ఆ వీధంతా పొగమంచు ఆవరించింది. గతంలో దూత నాకు ఫిల్మ్ తీయమని చెప్పగా ఆ దూత సందేశము పంపు వ్యక్తిగా గుర్తించాను గాని ఆరోజు నేను దేవుని ప్రత్యక్ష సన్నిధి వాస్తవంగా అనుభవించాను. జేసన్ నోరు తెరిచి నాతో చెప్పిన దేమనగా డారిన్, ఇక ఏమి చేయదలచిననూ దేవుని సన్నిధి మనలో నుండి గనుక కానించేద్దామా?" అన్నాడు. " ఏదైనా చేద్దాము" అన్నమాట నన్ను విభ్రాంతుడిని చేసింది. ఆ సమయంలో యిల్లు లేని అనాధ వ్యక్తి మాకు ఎదురయ్యాడు. చాల అసహ్యమైన వస్త్రధారణతో వాసన వేస్తూ మురిగ్గా కన్పించాడు. కుంటు కంటూ మమ్ములను చేరి, ఏదైన సహాయము చేయమని అడుక్కుంటున్నాడు. వెంటనే జేసన్ ఆ వ్యక్తిలో మాట్లాడసాగాడు.

"అయ్యా, నీకు డబ్బు కంటే విలువైన సహాయము చేయదలచాను" యీ మాటలు చెప్పిన జేసన్, అతని కాలు స్వస్థతకై ప్రార్ధించాడు. నేను ఆశ్చర్యంగా చూస్తూ నిలబడ్డాడు. అ దిక్కులేని వ్యక్తికి ఎవరూ లేరు, ఏదీ స్వంతంగా నున్న వస్తువులు లేవు. రోడ్డు పై బిచ్చము అడుక్కొని రోడ్డుపై జీవించే అభాగ్యుడు. నేను చూస్తూ వుండగా, ఆ రోడ్డు మీదనున్న వ్యక్తి వీపు, మెడ, కాలు స్వస్థత పొందంగా ఆ భారము

పోయిందని దేవుడు అద్భుత స్వస్థతనిచ్చారని గ్రహించాను. క్రీస్తు ప్రేమ జేసన్‌లో సమృద్ధిగా నుండినందున ఆ ప్రేమలో ఆ దీనస్థితిలో నున్న అనామకుని ప్రేమించగల్గాడని నమ్మాను. ఆ క్షణం వరకు చిప్పలో డబ్బులు వేయమంటూ అర్థించిన వ్యక్తి వెంటనే పొందిన స్వస్థతను బట్టి అడుగు మర్చిపోయాడు. అత్యానంద భరితుడై ఊహించని మేలును బట్టి సంతోషించాడు. నేను జేసన్‌లో గడిపిన మధుర ఘడియలన్నీ ఫిల్మ్‌లో బంధించాను. మరొక సందర్భంలో నన్ను ప్రభావితం చేసి వ్యక్తి హైడీబేకరు. ఆమె గొప్ప విశ్వాసి దేవుని ప్రేమ నన్ను బలవంతం చేస్తుందనే గొప్పపుస్తకరచయిత కొండమీద ప్రసంస సారాంశాన్ని అనుభవాలతో రచించిన ప్రఖ్యాత రచయిత.

ఆమె ఆఫ్రికాలో గణనీయ సేవలందిస్తుంది. ఆమె రోడ్డుపైన జీవించే అనాధలను పోషించుటలో అధిక ఆసక్తి గల గొప్ప త్యాగజీవి. ఆమె పోషణతో (7000) ఏడువేలమంది అన్ని వయస్సుల వారు సంరక్షించబడుచున్నారు. ఎక్కువగా మహమద్దీయుల మధ్య సేవ చేస్తున్నారు. గ్రామాల మొత్తము వీరి ప్రేమకు స్పందించగలరు. ఆమె విజయానికి కారణమేమనగా క్రీస్తు అపారమైన ప్రేమ ఆమెలో నదివలె ప్రవహిస్తుంది. రెండు గ్రామాలలో ఆమె సేవను ఫిల్మ్ తీయుటకానందించాను. టర్కీ దేశంలో లంబడీ గ్రామంలో అనాధల పట్ల పరిచర్యలో పాటు ఆఫ్రికాలో మోజాంబిక్‌లో చేసిన సేవ. నేను దేవుని ఆజ్ఞను పాటించి విభిన్న దేశాలు దర్శించాను. ఒకసారి (Istambul) ఇస్తాంబుల్ ప్రాంతంలో జిప్సిలు జీవించే గ్రామమునకు నేను వెళ్ళినపుడు హైడీబేకర్ నాతోనున్నారు. ఒక స్త్రీకి ఒక కన్ను లేదు. గ్రుడ్డిగా నుంది. ఆమెకు ఆ ప్రాంతంలో నున్న వారి భాషరాదు గనుక ఆ ప్రాంతంలో నున్న పాస్టరు గారిని ఇంగ్లీషులో తర్జుమా చేయమని అడిగింది. ఆ పాస్టరు గారు చాదస్థముతో వాదించసాగాడు. హైడీ బేకర్ ధ్యేయమేమనగా ముందుగా క్రీస్తు ప్రేమను రోగి తెలసికోవాలి, రక్షణ కార్యము జరగాలి, దేవుని చిత్తంలో స్వస్థత కోరాలి. దానికి బదులుగా మా సంఘ సభ్యురాలు కావాలి. ఆ తర్వాత మీరు కోరిన ప్రార్ధన చేద్దామని పాస్టరు చెప్పగా ఆమె ఎంతో భారంతో ప్రేమ నిండిన వ్యక్తిగా ఆమె క్రీస్తు పరిచర్య చేసింది. నాజీవితంలో క్రీస్తు ప్రేమ అధికంగా పొంగి పోరిలే రీతిగా జీవించిన వ్యక్తి హైడీబేకరేనని సాక్షమిస్తారు. అట్టి గొప్ప వ్యక్తిని ఫిల్మ్ తీయుట నా భాగ్యము.

రెండవ సందర్భములో మరలా హైడీబేకర్‌తో ఆఫ్రికాలో మొజాంబిక్ ప్రాంతము దర్శించాను. ఆమెతో నా అనుభవము అపురూపము. ఆశ్చర్యంతో నేను

తీసే కెమెరా అప్రయత్నంగా క్రింద పడిపోయింది. అది ఒక మహమ్మద్దీయులు నివసించే ఒక కుగ్రామము. ఆఫ్రికా మారు మూలలోనికి హైడీబేకరు వెళ్ళి ప్రేమ చూపుటకు సాహసిస్తూ అసౌకర్యాలన్నీ ఒర్పుతో భరిస్తూ మట్టి నేలపై గుడిసెలో జీవనం చేస్తూ వారి బాధల్ని పంచుకొనే రీతి నన్ను మురిపించింది. ఆ గ్రామములోని వారికి క్రీస్తు ఎవరో తెలియదు. వారిని ఆకర్షించుటకై ఆమె పాటలు పాడచూ, నృత్యం చేస్తూ ప్రజలను సేకరించేది. సరిగ్గా 15 లేదా 20 నిమిషాలు సువార్తను బోధించేది. క్రీస్తు ఎవరు? ఏం చేస్తారు? నేడు మన జీవితాల్లో ఏం చేస్తారో వివరించేది. ఆమె తన స్వీయసాక్ష్యాన్ని చెప్తూ, ప్రతి వ్యక్తికి తగిన ప్రేమ చూపే దేవుడు. యేసుక్రీస్తును నమ్మి అద్భుతాలు చూడమని ప్రోత్సహించేది.

ఒక్కొక్కసారి క్రీస్తు జీవిత గాధ ఫిల్మ్ చూపి వివరించేది. కొందరు వ్యధిగ్రస్తులకై చేతులుంచి ప్రార్ధించగా స్వస్దత పొందుట చూచి ఆశ్చర్యపడేవారు. ఆ గ్రామంలో మొదటిగా ఒక చెవిటి స్త్రీని తీసికొని హైడీబేకర్ ముందు నిలబెట్టారని ప్రభువు ప్రేరణచే దయతో చెవుడు గల స్త్రీని ప్రభువు బాగు చేస్తారు ముందుకు రావాలి" అని కోరింది. 20 నిమిషాలు గడిచినా ఆమె పట్టువదలక ఆమెకూ వేచియున్నది. ఆమె ఎవరో తెలియదుగాని ఆమె వచ్చేవరకు మరొకరికి ప్రార్ధించదలచలేదు. ఎందుకింత ఆలస్యమయిందని ప్రశ్నించగా నాకు మీ మాట వినబడలేదని సైగచేసి చెప్తూ, ఎవరో నాలోపం గుర్తించి మీ ముందుకు తేవడానికి ఆలస్యమయిందని తెల్పింది. ఆ స్త్రీ చేతిలో రోజుల పసిపాప ఉంది. హైడీబేకర్ తన ప్రార్ధనలకు సహాకారులుగా అనాధప్రార్ధనలకు సహకాలుగా అనాధపిల్లలను తోడుగా వుండుట పరిపాటి. వారితో కలసి స్వస్థత ప్రార్ధనలు చేయగా ఆమె సంపూర్ణ స్వస్దత పొందింది. నా ఫిల్మ్‌లో యీ వివరాలన్నీ సేకరించాను. నాకిద్దరు బిడ్డలున్నారు. వారి మాటలు నేను వినగలను. వాడు ఏడిస్తే తెలసికొని ఓదార్చగలను. నా కళ్ళల్లో నీరు ప్రవాహాలయ్యాయి.

నాతో నున్న కెమెరా పట్టుకున్న వ్యక్తి కూడా పిల్లలు గలవాడే గనుక ఆ స్త్రీని చూస్తూ దుఃఖించాడు. మొదటి సారిగా ఆమె బిడడ్డ ఏడ్పు వినగల్గింది. నేనీ ఫిల్మ్ పనిచేయమని దేవుడు ఎందుకు ఆదేశించాడంటే, క్రీస్తు ప్రేమ ప్రపంచంలో ప్రతి వ్యక్తిని తాకుతుంది. జాతి కులమతాల కతీతంగా క్రీస్తు ప్రేమ చూపి తనవారిగా మార్చుకోగలరని ప్రతి వ్యక్తి గ్రహించుట కొరకే నన్ను యీ ప్రత్యేక పరిచర్యకై పిలిచారు. నాకయితే నా హృదయాంతర్భాగంలో దాగిన బలహీనతలన్నీ సరిచేసి క్రీస్తు ఎంత ప్రేమామయుడో గ్రహించుకోగల్గాను. మూడవ సత్యమేమనగా దేవుడు లోకాన్ని ఎంతో ప్రేమించిన ప్రేమామయుడు. నిన్ను ఎన్నడూ విడువడు, ఎడబాయడు. ఆయన

ప్రేమనుండి ఏదీ వేరు చేయలేదు. రోమా 8:35-39

హెబ్రీ : 13:5

మరణమైన హింసయైనా ఏదీ మనలను విడదీయలేదు. నేను మీ కొరకు ప్రార్థించాలని కోరుకుంటున్నాను. యీ ప్రార్థన అనేక అద్భుతాలకు ఆరంభము కాగలదని ప్రభువు నందు నమ్ముతున్నాను. పరలోకపు తండ్రీ, నేను నీవు చేయు అద్భుతాలను నమ్మనందులకు క్షమించండి. నేను నీ సంపూర్ణ అధికారంతో చేయు గొప్ప కార్యాలు పరలోకము నుండి దివ్య శక్తిచే భూమి మీద జరుగునవి చూడనాశిస్తున్నాను. ప్రభూ, నా ఆత్మీయ నేత్రులు తెరవండి. నా దృష్టిని మార్చండి. నీ దివ్య దృష్టిలో గొప్ప విషయాలు చూడగల ధన్యత నీయండి. ప్రభూ, నీవు జరిగించే అద్భుతాలకు నేను భాగముగా నుండాలని ఆశిస్తున్నాను. నా స్వీయ అనుభవంలో ప్రభువు నేర్పిన విలువైన పాఠాలు మరువలేను. క్రీస్తు మనలను స్వయంగా సంధిచే దేవుడ. మనలో అత్యంత ప్రేమనిండిన సహవాసం కోరేవాడు. నిజముగా క్రీస్తుతో అన్యోన్య సహవాసాన్ని కోరితే ఆయనను తప్పక కనుగొనగలము.

యిర్మియా 29:11 14

" నేను మిమ్ములను గూర్చి ఉద్దేశించని సంగతునలు నేనెరుగుదును. రాబోవు కాలమంది మీకు నిరీక్షణ కలుగునట్లుగా అవి సమాధానకరమైన ఉద్దేశములే గాని హానికరమైనవి కావు. నన్ను నేను మీకు కపపరుచకొనెదను. రెండవ సత్యమేమనగా దేవుడు గొప్ప శక్తిసంపన్నుడు. ఆయన మన అన్ని అవసరాలు తీర్చగలడు. మన శ్రమలన్నీ భరించగలడు. ఏ సవాళ్ళయినా ఎదుర్కొనగా జయమునీయగల సమర్థుడు. క్రీస్తు తన ఐశ్వర్యము చొప్పున ప్రతి అవసరమును తీర్చగలడు. నీవు చేయు అద్భుత స్వస్థతలు ఎన్నో వున్నాయి. మరణించిన వారిని లేపు రీతిని చూడాలని ఉంది. స్వస్థతలు దూతల దర్శనాలను, చూచి నిన్ను ఘనపర్చుకోవాలనే ఆశ వుండి. గతంలో నీనేదీ నమ్మలేకపోయాను. నీ ప్రేమను సమృద్ధిగా నీవిప్పుడు అనుభవించుచున్నాను గనుక నీ సన్నిధి క్రొత్త విధంతో నన్ను తాకనీయండి.

ప్రభూ యేసు నామంతో నీ దివ్య అభిషేకాన్ని రానీయండి. అసాధరణ స్వస్థతా శక్తితలో నా జీవితాన్ని మార్చండి. నీ కృపలో దివ్య దర్శనాలనుచూడగల్గి మంచి కలలు పొంది నీవందించే స్వస్థతలను పరలోక దర్శనంతో జరిగే అసాధారణ అద్భుతాలను వీక్షించే కృపనీయండి. నేనునేడు గమనించే అద్భుత స్వస్థతలను బట్టి ఆత్మీయంగా ఈతరంలో నిలిచిపోయే గొప్ప శాశ్వత అనుభవాలుగా నిలవాలి. రాబోవు

తరంలో చెప్పుకోగల గొప్ప అనుభవాలనివ్వండి. దేవుని కృపలోనీ జీవింతంలో దేవుని కాలంగా మారాలి. ఈఅనుభవాలన్ని గణనీయంగా నీ జీవితంలో అద్భుత మార్పుని కావాలని మంచితనము విశ్వాసనీయత నీలో భాగముగా మారాలి. ప్రభువు నీకట్టి కృప నిచ్చి గొప్ప సాక్షిగా నిన్న నిలబెట్టాలని యేసు నామంలో దీనంగా ప్రార్ధిస్తున్నాను. ఆమన్. డారెన్ అనే నేను నామకార్ధ క్రైస్తవునిగా అద్భుత సాక్షాలను నమ్మలేని స్థితినుండి దూర్‌దర్శన్‌లో ఫిల్మ్ తీయాలని ఆదేశాలను స్వీకరించి, వివిధ ప్రాంతాలలోనేను పొందిన అద్భుత అనుభవాల ఫలితంగా నాలో తగ్గింపుతో క్రీస్తు ప్రేమను సమృద్ధిగా అనుభవించాను. గనుక మీరు కూడా క్రొత్త పరిధిలో ప్రవేశించి ఆత్మీయ నేత్రాలలో గొప్ప అనుభవాలు పొందుకోవాలని మనసారా ప్రార్ధిస్తున్నాను. దేవుని కృప సదా నిలవాలి. ఆమెన్. హల్లెలూయా.

## అదృశ్యమైన దృశ్యాలు చూడగల్గిన ధన్యత నా ప్రభువిచ్చారు.

**జోనాతాన్ వెల్తాన్.**



"విశ్వాస సమనునది నిరీక్షింపబడు వాటి యొక్క నిజ స్వరూపమును అదృశ్యమైనవి వున్నవనుటకు రుజువునై యున్నది".

నా పేరు జోనాతాన్. మా తల్లి దండ్రలకు యిద్దరు బిడ్డలుండగా ఆరాధన సమయంలో దేవుని సన్నిధి ప్రసన్నత ఆవరించిన అద్భుత సమయంలో నా తల్లితో ప్రభువు మాట్లాడారు. నీకు మూడవ బిడ్డ కావాలా? అప్పటికే ఒక ఆడపిల్ల ఒక బాబు వున్నారు కదా! అని ఆలోచిస్తూ వుండగా మరొకరికి ఈ ధన్యత యివ్వగలను. ఒక ప్రత్యే సమయంలో ఒక ప్రత్యే ఉద్యేముతో నేను ఒక బిడ్డను ఈ లోకంలో నా మహిమ కొరకు పుట్టంచదలిచాను. నా తల్లి దైవభక్తి గలది గనుక వెంటనే నాకు బిడ్డ కావాలిని ఒప్పుకొనగా నేనుజన్మిచాను. నా జీవితంలో 19 సంవత్సరాల వయసు్స వరకు సాధారణ జీవితవే జీవిసా్తూ నా పని నేనుచూచుకొనేవాడిని. ఒకసారి ప్రార్ధనా సమవేశంలో ఆరాధనలో నుండగా ఒక ప్రవచనాత్మగల దైవజనుడు నన్నుపేరు పెట్టి పిలిచారు. "జోనాతన్ దేవుడు నీకు

విచేచనా వరాన్ని యివ్వదలిచాడు. దేవుడు నిన్ను గొప్ప పవిత్రాత్మ పూర్ణునిగా సేవ చేయు సేవకునిగా చేయనున్నారు. నాకు ఆమాకు అర్ధము తెలియలేదు. ఆ తర్వాత తెలసిన దేమనగా ప్రవచన వరము అత్యధిక ఉన్నతస్థాయిలో నుండు వ్యక్తి యితరుల హృదయాలోచానలు మర్మాలు గ్రహించగల్గిన నేర్పరిగా నుండుట నీవు కోరుకున్నదానికంటే అత్యధికముగా నిన్న ఆత్మతో నింపుతాను. ఇక ఆత్మతో వేచించుటకారంభించాను. ఇక దర్శనాలు ఆరంభమయ్యాయి.

**దర్శనము ఆరంభము :-**

మొదటిగా ఒక పుస్తకాల ఫెల్ఫ్ కాలుచున్నట్లుగా చూచాను. ప్రభువు నాతో నడిచి కొన్ని పుస్తకాలు చూపి చదువువలసినదిగా చెప్పారు. ప్రవచనములు, వివేచన వరము వివరాలన్నీ నా ఆత్మీయ అభివృద్ధికి సహయపడ్డాయి. చాలమంది వివేచన వరం గూర్చి కలవరం కల్గియుంటారు. పౌలు వివరించిన వరాల్లో తొమ్మిది వరాలలో ఒకటి ఆత్మలను వివేచించుట. కొందరు దెయ్యముల శక్తితో అన్ని చెప్పగల్గుచున్నారని యీ వరాన్ని నమ్మలేకపోవుట జరుగును. దేవుని దూతల సన్నిధి, పరిశుద్ధాత్మ ఉ నికిని బట్టి పనిచేయు వరము ప్రత్యేకత గలది విలువైనది. ఒక్కసారిగా యీ వరములు అందుకున్న తర్వాత 30 రోజులు వరసుగా దర్శనములు రాసాగాయి. నేనా ఆశ్చర్యంతో తన్మయత్వము చెందాను. నేను వీధులలో పడి వెళ్ళునపుడు కొన్ని స్థలములలో సర్పాలు కన్పించేవి. కొన్ని బిల్డింగులపై సైతాను శక్త ఉనికి సర్పాలు చుట్టులుగా నిలిచివుండుట గమనించేవాడిని. ఒక్కొక్కసారి స్టోరులో కత్తులు, బరిసెలు, ఈటెలు కన్పించేవి. కొన్నిసార్లు దేవదూతలు కన్పించేవారు. దైవారాధన జరిగే సమయాల్లో దేవదూత సన్నిధి చూచేవాడిని. ఆరాధన ఆగిపోయిన సమయాల్లో దూతలు దుఃఖించుట గమనించి ఆశ్చర్యపడేవాడిని. కొన్ని అర్ధము కాని సందర్భాలలో దేవుని ప్రశ్నించేవాడిని లేదా పుస్తకాలు చదివి సందేహాలన్నీ తీర్చుకొనేవాడిని. ఏదైనా ఒక వ్యక్తిని చూచిన వెంటనే అతడు విశ్వాసిగానున్నాడా లేదా భక్తి హీనుడా అని తెలిసిపోయేది. దేవుని నమ్మిన విశ్వాసులైతే దేవుని మహిమను వారు భరిస్తూ ఉంటారు. గొప్ప వెలుగు వారిని చుటివంటూ ఆకాంతి నాలుగు దిక్కులూ ప్రసరించుట చూచేవాడిని. అట్టే దేవుని ఎరుగని వారి వద్ద చీకటి కన్పించేది.

2 కొరింధి 4:4

"ఈ యుగ సంబంధమైన దేవత మనో నేత్రములకు గ్రుడ్డితనమ కలుగజేసెను నిజముగా క్రీస్తు ప్రేమను అపార శక్తిని గుర్తించని వారికి ఈ ముసుగు మూయబడినందున వాస్తవాల్ని గుర్తించలేకపోతున్నారు. చాలసార్లు విశ్వాసులకై చీకటి ప్రభావం కల్గి వెలుగు ప్రకాశించిక నిరోధిస్తుంది. అంతేకాదు రోదన బాధలు నిరుత్సాహము, నిరాశ వల్ల రోగాల వల్ల విశ్వాసి నలిగిపోయి కృంగిపోయవునట్లు ప్రభావితం చేసే సైతాను శక్తులను గొప్ప ప్రార్దన ద్వారా ఎదుర్కొవాలి. నాకు ప్రభువిచ్చిన వరము కొంత పరిమిత కాలము తర్వాత సమసిపోయింది. ప్రభువా, నాకీవరాన్ని ప్రసాదించి దానిని నిరోధించుట ఎందుకు? అని ప్రశ్నించగా "జోనాతాన్, నీవు స్వయందా ఆ శక్తిని పొందుకొనుటకు నీవు ఆ శక్తిని తిరిగి పునరుద్దీకరించి ఉజ్జీవాన్ని రగిలించుటకు నీవే స్వయంగా నీ ప్రార్ధన సిద్ద పాటలతో పొందుకోవాలని నీకు నేర్పించుటకే నేనీ రీతిగా ఆ శక్తిని నిరోధించానన్నారు.

ప్రకటన 1:0

" ప్రభువు దినమందు ఆత్మ వశుడనైతిని ప్రభువు సమయము వుంటుందని గ్రహించాలి. ఆత్మ ఉనికి సర్వకాలాల్లో నిలిచివుండదు. ఆ ఆత్మ ఉనికి కాలములోనె శక్తివంతంగా పనులు కొనసాగించాలి. ఎందువలననగా చూస్తున్న యితరులు ఆశ్చర్యాలతో వింతగా ఏమి జరుగుతుందో తికమక పడిపోగలరు. నేను చూస్తున్న ఆత్మీయ దర్శనాలో ఎంతో వింతైన వస్తువులను చూచగా వాటికి సంబంధించిన బలహీనతలను బయలుపర్చగా చాల ఆశ్చర్యచకితుడనయ్యాను. నేను చూస్తున్న వ్యక్తులు, కత్తులు, బాణాలు ఈటెలు ఎందుకనగా వీటి వల్ల వారు బాధితులుగా శ్రమలో నున్నారని నేను గ్రహించగల్గాను. వీటికి సృష్టమైన సకారణలేమనగా (Depression) నిరాశ, (conforgeienen) క్షమించలేనినేరము (better than and resarutment) గుండెల్లో పగ, తీవ్ర ఉగ్రత నుంచుకొనుట, (Fear) భయము, (rejection) నిరాకరింపబడిన ఆత్మన్యూనతా భావముగా నాకు సృష్టీకరణ చేసారు. ఒకసారి ఒక స్త్రీని దర్శించగా ఆమెపై 8 అడుగుల కత్తి దూసుకొని పోయినట్లుగా వీక్షించాను. ఈ అనుభవానికి బైబీలు పరంగా "కత్తి పోటు వంటి మాటలు పలుకువారు గలరు. జ్ఞానుల నాలుక ఆరోగ్యదాయకము. నేను వెంటనే ప్రభువా నాకు జ్ఞానవాక్యములు పలుకు నాలుక నీయండు ప్రార్ధించాను. మరోక పర్యాయము నామీటింగు సమయంలో ఒక స్త్రీ వచ్చి నాకు దగ్గరగా కుర్చుని నేను స్వస్థతా ప్రార్ధన చేయు సమయంలో నన్ను

గమనించుట చూచాను. ఆమె శరీరంలో పెద్ద కత్తి దూసికొని పోయి ఉంది. ఆ కత్తి 8 లేదా 10 అడుగుల పొడవు ఉంది. దానిపై "భయము" క్షమించలేని మనస్సు అని వ్రాసి వుంది. నిరకరణ మరియు గుండెల నిండా మత్సరము అని కూడా ఉంది. Rejection, unforgivemen, betterness నేనుఆమెను మెల్లగా సమీపించాను. నేను మీ మీద చేయు వుంచి ప్రార్థించమంటారా? అని అడిగాను. వద్దండి. దయచేసి ఆ రీతిగా చేయవద్దు అని తెల్పింది. ఎందుకనగా ఎవరైనా చేయి పెట్టినట్లయిన చాలనొప్పిగా వుంటుందని తెల్పింది. నేను చాల మందులు వాడుట వల్ల నాకీ పరిస్థితి వచ్చినట్లుంది అని తెల్పింది. నేను చూచిన కత్తిపోట్లను గూర్చి వివరించి ఏదోరీతిగా ఆమో గురించి ఒకటిన్నర గంటలు ప్రార్థించాను. ఆమె ప్రార్థన ముగిసిన తర్వా నెమ్మది పొంది నన్ను ఆలింగనము చేసికుంది. కృతజ్ఞత తెల్పింది. ఆ తర్వాత డాక్టరు పరీక్షకై వెళ్ళగా అద్భుతంగా పూర్తి స్వస్థతగానున్నట్లు తెలిసికొని దేవుని శక్తిని గ్రహించాను. నేనీ రీతిగా అపరిచితులపట్ల భారంతో ప్రార్థించుటకు ఏకైక కారణమేమనగా నాకు దేవుడిచ్చిన ఆత్మీయ బలంలో గల అధికారం పొంగిపోర్లుట ద్వారానే యేసునామంలో వారంతా క్రీస్తు అపార ప్రేమ ద్వారా వారి సంస్యలతో విడుదల పొందాలనే ఆకాంక్ష వలన చేయగలను. మరొక ప్రశ్న మిగిలింది. అదేమనగా కత్తిపోటు వల్ల బాధితుల పట్ల దయ కనికరం చూపుటకు ప్రార్థించగా వారి కత్తిని బయటకు తీయగలను డానీ ఆ కత్తి వల్ల గల గాయము అనగా పగ వల్ల బాధ పూర్తిగా సమసిపోదు. మరింత రక్తస్రావం ద్వారా పచ్చిగాయం మానాలంటే దానికి స్వస్థత కావాలి. అనగా గత మానసిక గాయం మానాలంటే కొంత వ్యవధి కావాలి. ఆత్మీయ శక్తి వాక్యాధారంగా ఆత్మీయ పరిపక్వత లభించింది.

**నా దర్శనానుభవాలు:–**

ఒక్కొక్కసారి నేను యవ్వనంలో నున్న భార్య భర్తలను చూడగానే వారికి భవిష్యత్తులో పుట్టబోవు పిల్లలను చూడగల కృప దేవుడిస్తున్నారు. వారికేమి తెలియదు. మీకు పిల్లలు కావాలా? అని అడిగితే కావాలనేవారు. నేను చూచిన దర్శనాలు వారితో పంచుకొనగా చాల ఆనందిస్తూ ఆశ్చర్యపడి దేవుని ఘనపర్చేవారు. మరొక పర్యాయము నేను విదేశాలలో నుండగా బ్రెజిల్ (Brazial) పట్టణంలో ఒక అద్భుత దర్శనాన్ని చూచాను. ఒక ప్రార్థనా సమావేశములో నుండగా వేదికపై నున్న ఆరాధన సమయములలో నున్న ప్రసంగీకుడు సమీపంతా మొదటి వరుసలో కూర్చున్నాడు.

15 అడుగుల ఎత్తులో నున్న దేవదూతలిద్దరు కన్పించారు. నేనెన్నడూ చూడలేదు. ఆయన నన్ను చూచి ప్రార్థించాడు. "ప్రభువా నాముందున్న వ్యక్తికి గతం కంటె మరెక్కువగా ఆత్మాభిషేకాన్నివ్వండి. నేను వెంటనే దూతలను వారి చుట్టూ అగ్ని జ్వాలలను చూచాను. నాకు సమీపంగా అగ్నిలో నుండి వచ్చి నిలిచాను. "ఆహా! ఎంత అద్భుతంగా ఉంది! అతి తలంచాను. నేనా దృశం చూస్తూ తప్పించుకొని దూరంగా వెళ్ళాలని తలంచాను. అంతలో దూత నన్ను సమీపించి నాతో అడుగెలో అడుగు వేయదలచింది. నన్ను ఆకస్మాత్తుగా సమిపించి నా గుండెపై చేయించి నన్ను నేలపైకి త్రోసింది. నేను బంతివలె దొర్లసాగాను. నా శరీరాన్ని అగ్ని ఆవరించగా నా బట్టలన్నీ మురికిగా మారాయి. సిమెంటు నేలపై పడిన నేను చెమటలు పట్టగా ఆత్మలో నింపబడ్డాను. ఆ సమయంలో ప్రార్థనకై విచ్చేసిన వారిని గమనించసాగాను. ఆ తర్వాత నాకు సమీపంగా 6 అడుగులు గల చిన్న సైజు దూతలు కన్పించారు. వారి కాళ్ళనుండి అగ్నిజ్వాలలు లేస్తున్నాయి. వారు కూడా మా ఆరాధనలో పాల్గొన్నారు. కాసేపట్లో నేను గమనిస్తు వుండగా ఒక మేఘము మాపై ఆవరించుట గమనించాను. అది నాకు మంచిగా తోచలేదు. ఆ తర్వాత దేవుని సన్నిధి మేఘములో నిలిచియుంటుందని తలంచాను. నాలో నేను ఆలోచించసాగాను. బైబిలు నుండి నిర్గమా కాండము మొదలు ద్వితిమోపదేశకాండము వరకు చక్కని మేఘము ఆవరించుట లిఖించబడినది గుర్తుకు వచ్చింది. దేవుని సన్నిధి నిలిచి యుండుటకు మేఘము గుర్తుగా నుండినది గనుక ఆ ఆవరణములో గొప్ప అద్భుతాఉ జరుగుట ఆరంభమయినది. యిదంతా నేను నలపై పడపియుండగా ఆత్మ వశుడనే యీ అనుభవాల్ని దర్శించాను. నూతన దుప్పటి ఎలిషా, ఏరియా నుండి పొందిన అనుభవం కల్గింది. నా రొమ్ము పై నీరు చల్లినట్లు గ్రహించాను. నేను ఎవరు నీరు జల్లుచున్నారో పరికించసాగాను. ఎంతో సహజంగా యీ అనుభవం సంభవించింది. నేను వెంటనే ప్రవచనాత్మకంగా బోధించు ప్రసంగీకునితో మాట్లాఆను. అయ్యా, మీరేమి చూచారో చెప్పండి. యీ రీతిగా అడిగినదెందుకనగా నేను చూచినది నిర్ధారణ చేసికో దలంచాను. నేను ఏమి చూచానో అదే అనుభవాన్ని ఆత్మీయ నేత్రాలలో ప్రసంగీకుడు సహితము సరిగ్గా అదే దృశ్యాలు చూచానని తెల్పగా అందరమూ ఆశ్చర్యపడ్డాము. ఆ మాత నన్ను తాకినపుడు ఒక దుప్పటిన నాపై వేసారట. దానికి అగ్ని జ్వాలలు మంట వుండగా అంచులలో నీరుకారుచ్నుదట. గత వేసవిలో నేను వాషింగ్టన్ స్టేటులో నుండగా గర్భకోశంలో కేన్సరు గల 83 సంవత్సరల వయస్సు స్త్రీ నా కొరకు ఫోన్

చేసింది. ఆమె చివరి స్టేజి కేన్సరుతో బాగా బాధపడ్తుంది. నేను కారులో వెళ్ళిదర్శించాను. కీమోధెరఫీ చికిత్స ఆరంభించింది. దానికి ముందే గర్భసంచిని తీసివేశారు. 90% ఆపరేషన్‌లో కేన్సరు భాగాన్ని తీసిననూ, 10% భాగము మిగిలింది. నీకు మరణము తప్పదు. నాలుగు నెలలు నీకు జీవించుటకు సమయముందని డాక్టర్లు తెలిపారు. నీవు చాల వృద్ధురాలవు గాన నీకు స్వస్థత అసాధ్యమన్నారు. " అమ్మా, నీవు ఎంతో గంభీరంగా ఆస్పత్రి నుండి యిల్లు చేరగలవు. కేన్సరును నీవు కల్గియుండవు. యిదే దేవుని చిత్తము". నేను యీ మాటలు ద్వారా ధైర్యము చెప్పాను. మేము ఏకీభవించి ప్రార్థించాము. ఆమె హృదయంలో క్షమించరాని పాపము, తన మనవసంతతి (Grandkids) పట్ల భయాలు నిలిచి వున్నట్లు ప్రభువు చూపారు. ఒక గంట సమయం భారంతో ప్రార్థించాము. తక్షణమే ఏమి మార్పులేదు గాని రెండు వారాల తర్వాత ఆమె ఫోను చేసింది. "అయ్యా, దేవుడు నాకు అద్భుత స్వస్థతనిచ్చారు". నాకు సంపూర్ణ స్వస్థత లభించింది. అన్నారు. ప్రతి వ్యక్తి విచేచన వరము పొందగలరు. నాకీ అవగాహన, వివేచన వరము లబించుటకు నాకెట్టి ప్రత్యేకత లేదుగానీ, అతి సామాన్యుడనే. సామాన్య జీవితంలో అసాధరణ అద్భుత శక్తి గల దేవుని ప్రేమను పోందాను. నా జీవితం పట్ల దేవునికి ప్రత్యేక ప్రణాళిక ఉంది.

హెబ్రి 4:1

ప్రతి ఆత్మను నమ్మక, ఆ ఆత్మలు దేవుని సంబంధమో కాదోపరీక్షించుడి సాధారణ వ్యక్తికి గల జ్ఞానేంద్రియములను ప్రయోగించినట్లే, చూపు, వాసన చూటుడ, రుచి చూచుట, స్పర్శ, వినికిడి యివన్నీ కాక చూపు ద్వారా ఎక్కువ గ్రహింపు గల్గియుండగమలు. ఈ అనుభవాల కొరకు దేవునిని అడగాలి గొప్ప వరాలు ప్రసాదించుట దేవుని చత్తమే. నా జీవితము బాల్యమునుండి అద్భుత రీతిగా నడిచింది. నకు దేవుడిచ్చిన వరాన్ని సరిగ్గా ప్రయోగించు కొనగల్గుచున్నాను. ప్రతి వ్యక్తికై విభిన్య పరిచర్యలను దేవుడిచ్చారు. దేవుని ప్రేత్యక అభిలాష ఏదనగా ఆయన పిలుపు మేరకు సంపూర్ణంగా ఆయన చిత్తంలో జీవించాలి. ఓ చదువరీ, నీ పట్ల దేవుని ప్రణాళికను సరిగ్గా గ్రహించగల్గావా? ప్రవచనాత్మకంగా దేవుని నుండి పొందిన ప్రత్యేక పనిని నేను నిర్వహించగల్గాను.

రోమా 4:17

"కృపా వరములలో శ్రేష్టమైనదానిని ఆసక్తితతో ఆపేక్షించాలి". యీ వరాలను

పొందుట ప్రతి వ్యక్తి హక్కుగా నున్నది. అది పరిపక్వమైన విశ్వాసికి ముందుగా గుర్తుగా నున్నది. అట్టి ధన్యత ఈ పుస్తకము చదువు వారికి దేవుడివ్వాలని నా ప్రార్ధన.

ప్రార్ధన :- పరలోకపు తండ్రి, యీ సాక్షాన్ని చదివి అంగీకరించు నీ బిడ్డలను దీవించండి. ఆత్మీయ దీవెనలు వరాలు ప్రసాదించండి.


లూకా : 11:13

యీహలోకపు తండ్రి, తన బిడ్డలకు మంచి యీవులనిచ్చిన రీతిగా పరలోకపు తండ్రివైన నీవు మంచి వరాల నందించు సమర్ధుడవు. శక్తిమంతుడవు, నా జీవితములో నీవిచ్చిన అద్భుత ఆత్మీయ తర్ఫీదునకై నిండు వందనములు. నాకు యిచ్చిన రీతిగా చదువు వీరికి కూడా ప్రసాదించండి. నీ రాజ్యస్థాపనకై వీరంగా నిన్ను ప్రేమించి మంచి సాక్షులుగా నీ పరిచర్య చేయు ధన్యతనీయండి. వీరు నేర్చుకున్న సత్యాలు యితరులను నేర్పించు నేర్పు ఓర్పునీయండి. నీవు నిత్యత్వంలో అందించే ఉన్నత పిలుపునకు తగిన బహుమానాన్ని అందుకొను తపనతో గురి యొద్దకే పరుగెత్తు ధన్యత నీయండి. నా దీన ప్రార్ధన ఏదనగా, ఈ సాక్షము చదివే ప్రతి వ్యక్తి ఆత్మీయ ప్రత్యక్షతను గ్రహించి వారికై నీవు నిర్ధేశించిన వరాలను సక్రమముగా సమర్ధవంతంగా ఉపయోగించి అనేకుల రక్షణార్ధం మేలు కొరకై వాడు ధన్యత నీయండి. యేసు పవిత్ర నామంతో ప్రార్ధిస్తున్నాను. ఆమెన్.

నా వెబ్‌సైట్ దర్శించి మేలు పొందండి. www.jonwelton.com

# దూతల దర్శనాలు రాత్రి వేళలో నన్ను క్రీస్తు ప్రేమలో నిలిపాయి.

**స్టీవెన్, అమెరికా.**



యెహోవా ముందు భయభక్తులు గలవారి చుట్టూ దూత కావలయుండి రక్షించును. కీర్తనలు 34:0

**బాల్యము పరిచయము :-**

నా బాల్యమంతా మిస్సిసిప్పిలో గడిపాను. నా అమ్మమ్మ నివసించే ప్రాంతంలో నాకు దైవ భయాన్ని నేర్పింది. ఆమె చాల గొప్ప విశ్వాసి. ఒకరోజు యింటిలోని వారంతా పనుల భారంతో బయటకు వెళ్ళగా నేను ఒంటరిగా మిగిలాను. మా అమ్మమ్మ బైబీలు వాక్యాలు నేర్చుకోవాలని హెచ్చరించిగా నా బైబీలు తీసి చదువుట ఆరంభించాను. ఆ తర్వాత నేలపై మోకరించి ప్రార్థించాను. ఆ సమయంలో ఒక గొప్ప స్వరము విన్పించింది. నాకు ఆ మాటలు సరిగ్గా అర్థం కాలేదు. బైబీలులోనే నేను గతంలో చూడలేదు.

" దేవుని యొద్దకు రండి అపుడాయన మీ యొద్దకు వచ్చును". యాకోబు 4:8

**దూతల సందేశము సేవారంభము :-**

దేవుడు నా కొరకు నిర్ణయించిన పనులన్నీ సమర్ధవంతంగా చేయాలని నిర్ణయించుకున్నాను. ఒకేసారి 5 మంది దేవదూతలు నన్ను దర్శించారు. నాలో గొప్ప ఉజ్జీవాన్ని ఆత్మీయంగా కల్గించాలని కోరినట్లు భావించాను. నేను ఒక రోజు ఉదయాన్నే 3 గంటలకే లేచాను. ఏదో వింత జరుగుతుందని ఆశించాను. 2 సమూ 5:23,24

దావీదుకు మల్బరీ వృక్షము వద్ద కల్గిన అనుభవం నాకు కల్గునని తలంచాను. ఎందుకో చాల అలసిపోయాను. కాసేపు ప్రార్థించి తిరిగి నిద్రపోయాను. ఆ తర్వాత లేచి చాల దూరంగా మెళుకువలో నుండగా అర్థవలయాకారంగా 5 మంది దూతలు ఎదురుగా నిలిచారు. అందరూ నావైపే చూస్తూ నవ్వుతూ కన్పించారు. మహిమాయుతంగా అందమైన దూతల దర్శనము, అతి పరిశుద్ధాత గల దూతలను

చూచే భాగ్యముకై చాల ఆనందించాను. ఒక్కొక్క దూత ఒక్కొక్క ప్రత్యే పనికై నియమించబడి గతంలో గొప్ప చరిత్ర గల అనుభవజ్ఞులై యున్నట్లు తెలిసికున్నాను. ఐదు అనే సంఖ్య కృపకు సూచన, ఆ కృపకు నీనెంత మాత్రము అర్హుడను కాను గానీ ఉజ్జీవాన్ని రగిలించుటకు నిర్ణయించబడిన ప్రముఖులుగా గుర్తించాను. వారిం సందేశాలు వ్యక్తిగతంగా, సభముఖిగా గుంపులు వారికి తెల్పు గొప్ప ఉజ్జీవము గల సమర్ధత గలవి. వారు ఒకే ధాటిగా 30 నిమిషాలు బోధను కొనసాగించారు. నేను మధ్యలో బోధను ప్రశ్నించుటకు కొద్ది సమయమిచ్చారు. వారి సందేశము సారాంశమేమనగా దేవుని సంతోషపెట్టు జీవితము జీవించాలని అది అతి పరిశు ద్ధంగా నిలిచి వుండాలని హెచ్చరించారు. దీనికై ప్రతి వ్యక్తి వారి కర్తవ్య నిర్వహణను సమర్ధవంతంగా కొనసాగించాలని తెల్పారు. కొందరి అభిప్రాయంతో పరిశుద్దత అనగా వారు ధరించే వస్త్రాలు మంచివిగా ఉండాలని గాని కొన్ని ప్రత్యేక పనులు చేయాలని కొరారు. పరిశుద్ధత అనగా అంతరంగములో పవిత్రత కల్గి యుండాలి. హృదయ శుద్ధి కల్గియుండాలి. పరిశుద్ధాత్ముడే మన హృదయాన్ని పవిత్రంగా ఉ ంచగల్గి దేవునికిష్టులుగా జీవించాలని నడిపించు సమర్ధత కల్గియుంటుంది. దీనికి తగిన రీతిగా మన బహిరంగ ప్రవర్తన కూడా ప్రత్యేకత గలదైయుండాలి అనేది ప్రాముఖ్యంగా గుర్తించాలి. కొన్ని విషయాలు మనచెవిలో వినిపించుకోవాలని ఆశించము లేదా చూడాలని కోరుకోలేము. మనలోని పరిశుద్ధత దేవదూతలు ఆకర్షించే మంచి లక్షణము. మనలో చెడుగానీ మంచి గాని ఉంటే దేవదూతలు తక్షణమే గుర్తించగలరు. టివిలో హింసాత్మకంగా నున్న షోలు చూచినపుడు చెడు తలంపులు మనలో కల్గుతాయి గనుక జాగ్రత్త పడాలనియు, ఆత్మీయంగా దేవుని సన్నిధి నుండి దూరము చేయగల సైతాను పనిగా తలంచాలి. దేవదూతలు, పరిశుద్ధాత్ముడు మన తలంపులను నిర్ధేశించగలరు. మనము గ్రహించుకోవాలి. మన తలలో అనేక దుష్ట తలంపులు నిలిచివున్నచో, స్వార్ధము, నిరాశ, అపవిత్రత, అవినీతి మనలో నివసిస్తాయి. యివన్నీ దూరం చేసికొని దేవునికి దగ్గర కావాలంటే పవిత్రత కావాలి. పరిశుద్ధాత్మ నివసించగల పరిశుద్ధత కల్గినపుడే దేవునికి యిష్టంగా జీవించగలము. దేవునికి యిష్టంగా జీవించగల జీవితము విధేయత, వినము, దూతల దర్శనము ద్వారా తెలిసికొన్న గొప్ప సత్యమిదే. నాకు కన్పించిన దూతలలో ఒక దూత అతివినయముగా నన్ను అమితంగా ఆకర్షించింది. నా జీవితంలో అంతటి వినయముగల వారిని చూడలేదు. ఆ దూత గొప్ప ఉజ్జీవాన్ని అందించే పని కల్గిఉంది. మాకీ ధన్యత ఎందుకు

కల్గినదో తెలుసా అంటూ ఆ దూత తెల్పిన వివరమేమనగా మేము సంస్త ఘనత మహిమ కేవలము దేవునికే చెల్లిస్తాము.

ఆయననే సమస్తాన్ని గ్రహించుకోగలరు. ఆ దూత పాత నిబంధనలో మోషె జీవితాన్ని జ్ఞాపకము చేస్తూ అతి వినయము గల భక్తుడు. మోషెననియు భూమిపై జీవించిన వ్యక్తులలో సాత్వీకుడు మోషోనన్నాడు. భూమిపై విజేతలుగా న్ను వారి ప్రగతీ భూమిపై జీవించే మానవుల దృక్పధము. దేవుని చిత్తములో దాని కొలత విభిన్నాలు. మనము మనుష్యుల సంఖ్య, శకిత, అంధకారము, డబ్బు పరపతిగా గణన చేయగలము గానీ దేవుడు విధేయత, వినయంగా లోబడుట గమనిస్తాడు. దేవుని దృష్టిలో విజయము ఎట్లుండుననగా ఆయన దృష్టిలో వినయ విధేయత కల్గియుండాలి. దేవుడేమి చెప్పినదే చెయ్యాలి. ఆ నియమానుసారంగా ఆత్మాభిషేకము లభిస్తుంది. ఆ సందర్భంలో ప్రతిఫలము ద్వారా నిజమైన తాజా ఉజ్జీవము, వాస్తవమైనది పవిత్రమైనది. పొందగలము. ఆ దూతల దర్శనము ముగించగానే పరిశుద్ధాత్మాభిషేకాన్ని సంపూర్ణ పరిమితిలో అందుకోగల అనుభవం నీకు కావాలా అని వారు ప్రశ్నించారు. ఖచ్చితగా నాకు కావాలి అని జవాబిచ్చాను. వారంతా తమ చూపుడు వ్రేలును చాల సున్నితంగా నాపై నుంచారు. నేను నేలపై ఒరిగిపోయాను. ఆ క్షణములో కరంటు షాకు తాకిన అనుభవం కల్గింది. నాలో ఏ శక్తి లేని నీరసము ఆవరించగా మంచముపై ఒరిగిపోయాను. నాకేమి నొప్పి బాధ కలుగలేదు. రెండు గంటలుగా నా శరీరము కంపించుట కారంభించింది. నాకు ప్రత్యేకించుకున్న ప్రార్ధనా గదిలోనే ఒంటరిగా యీ ఆత్మీయ అనుభవాల్ని అభిషేకాన్ని పొందాను. నా భార్య, నా కుమార్తె మరొక గదిలో నుండగా లేచివెళ్ళి వారిని లేపాను.

**పరిశుద్ధాత్మ అభిషేకానుభవం :-**

నాలో జరుగుతున్న ఆత్మీయ మేల్కోలుపు చైతన్యము దేవుడే కల్గిస్తున్నాడు. ఎంతగా లోతైన సమర్పణ దేవుని చిత్తానికి సమర్పించి గల్గితే అంత లోతైన ఆత్మీయ అభిషేకాన్ని పొందుకోగలమని నమ్మాను. “ ప్రభువా, నీ కొరకు ఏదైనా చేయగలను”. నేను నా నోరు విప్పి హృదయ పూర్వకంగా సూటిగా స్పష్టంగా తెలియజేసాను. మరింతగా నా హృదయాన్ని ఖాళీ చేసికొని దేవుని ఉనికి మరింత సమృద్ధిగా నాలో నిలిచి ఉండాలని ఆపేక్షతలో తపనతో వేచియున్నాను. గతంలోప్రప్రధముగా కాగితము తీసికొని వ్రాసుకో అని ప్రభువు తెల్పి ఏడు ముఖ్యాంశాలు, నా జీవిత విధానంలో

నిర్వహిచవలెనని బ్లూ ప్రింటు ప్రణాలికను వ్రాయించిన రీతిగా, 40 దినాలు ఉపవాసదీక్షలో దేవుని నడిపింపుకై జాగ్రత్తగా వేచియున్నాను. అమెరికాలో ఎంతో గొప్ప ఉజ్జీవము రానైయున్నదని ప్రభువు తెల్పారు. సరిగ్గా 40 రోజుల ఉపవాసంలో 10వ రోజుననె గొప్ప ఉద్యమముగా ఉజ్జీవము అమెరికాలో రానైయున్నదనియు, అద్భుతాలు సూచిక క్రియలు జరుగనైయున్నాయని తెల్పారు. నేటికి కొన్ని సంఘాలలో ఉజ్జీవమారంభమైంది. అమెరికాలోకొన్ని మలుపులు మార్పులు సంభవింపనైయున్నావన్నారు. నేటికి దక్షిణ అమెరికాలో, ఆఫ్రికాలో మరికొన్ని ప్రాంతాలలో ఉజ్జీవమారంభిమయింది. నేటి సముద్ర తీరప్రాంతాలలో స్వల్పంగా ఆరంభమైంది. గొప్ప సృజనాత్మక అద్భుతాలు త్వరలో అమెరికాలో జరుగనైయున్నాయి. అమెరికా చరిత్రలో కనివిని ఎరుగని అద్భుతాలు త్వరలో జరుగనైయున్నాయి. త్వరలో 24 గంటలు ఉజ్జీవ సభలు జరుగనైయున్నాయి. వారానికి 7 రోజులుగా క్రమంగా జరుగుతాయి. గొప్పగా ఆత్మీయ అభిషేకము విస్తృతంగా ప్రజలపైకి రాగలదు. బాగా కాలిపోయిన వ్యక్తులు బాగవుతారు. క్రొత్త చర్మము లభించుట నా మీటింగు సమయంలో ప్రభువు చూపించారు. నామాను సైనాధిపతికి కుష్టురోగము నుండి స్వస్థత ద్వారా పసిపిల్ల వాని శరీరము లభించిన రీతిగా గొప్ప అద్భుతాలు జరిగాయి.

2 రాజులు 5:1,4

కొందరి బిడ్డలు మానసిక వికలాగులైన వారి పట్ల గొప్ప అద్భుతాలు లభించాయి. దేవుని మహిమ కనబడింది. వారి మానసిక స్థితి సంపూర్ణంగా కోల్కోనుట అనేకులకు ఆశ్చర్యాన్ని కల్గించింది. అనేక అద్భుతాలు సూచన క్రియలు సృష్టీకరణ అమెరికా సంఘాలలో సంభవిస్తాయన్న వాగ్ధానము నేడు ప్రభువు కృపలో నావంటి వారిని దర్శించి వారి సేవల ద్వారా గొప్ప కార్యాలు నెరవేరుట ప్రభువు దివ్యమైన కృపయే. నాదిన జీవితంలో విజయం ప్రతిప వ్యక్తి కోరికయై యున్నది. అది ప్రతి విశ్వాసికి లభ్యము కాగలదు. ఆ విశ్వాస విజయానికి తాళము చెవి వుంది. నేను గతంలో మెకానిక్కుగా పనిచేసేవాడిని. కానీ ప్రభువు పిలుపు మేరకు సంపూర్ణ సువార్తకై నా జీవితాన్ని సమర్పించుకున్నాను. నేను పనిచేసే రోజుల్లో నా తాళాలు పోగోట్టుకున్నాను. అద్భుతంగా తిరిగి పొందాను. అమెరికాలో నార్గ్ కారోలీనాలో నుండగా మరోక సారి తాళాలు పోయాయి. అవి మరొక సారి దొరికాయి. యీ అనుభవాల తర్వాత వర్జీనియాలో ఉజ్జీవ సభలను నిర్వహించు వేళలో వరుసగా 5

రోజులుండవలసి వచ్చింది. ఒంటరిగా హోటలు గదిలో నుండగా మొరక చివరి మిటింగు పూర్తిచేయు బాధ్యత కల్గియున్నాను. నా భార్య నా కుమార్తె బజారుపనుల్లో బయటకు వెళ్ళారు. ఎవరో నా గదిలో ప్రవేశించినట్లు గ్రహించాను. ఆ గది వాతావరణమంతా మారింది.

**ఉజ్జీవమునకు తాళంస్తుతి :-**

యిదే రీతిగా నీవు పోగోట్టుకున్న తాళాము పొందగలవు అని గొప్ప స్వరము విన్నాను. Praise is the lost keay vicotry స్తుతి మాత్రమే పోగొట్టుకున్న విజయాన్ని పొందు తాళము చెవిగా గ్రహించాను. ఆత్మీయ జీవిత గమనంలో స్తుతించుట ప్రాముఖ్యమైన అంశముగా నేర్చుకోవాలని ప్రతి విశ్వాసి తెలిసికోవాలి. అది లోపించుట వల్ల ఎన్నో ఆత్మీయ అనుభవాలు పొందలేని వారిగ నున్నారు. ఈ స్తుతి, అనుదిన చర్య కావాలి. నా అనుభవంలో ఒక వృద్ధ స్త్రీ అనుభవం స్తుతించుట ప్రాముఖ్యత స్పష్టంగా గ్రహించవచ్చును. స్తుతి మన ఉచ్ఛ్వాసనిశ్వాసములుగా నుండాలి అది మన ఊపిరిగా నుండి జవీవత స్టైలు కావాలి. పరలోక దీవెనలు పొందుటకదే కిటుకు. యిటీవల మేము నిర్వహించిన ఉజ్జీవ సభ కాలంలో ఒక అద్భుత స్వస్థత వివరించాలని ఆశిస్తున్నాను. ఒక స్త్ర స్వస్థత కొరకై కొన్నిరోజులుగా ప్రార్థించాము. చివరిగా స్తుతించి ఆరాధించే సమయంలో కలలో అస్వస్థతతో నడవలేని స్త్రీకి స్వస్థత లభించగా అందరి మధ్యలో నృత్యం చేస్తూ, గంతులు వేస్తూ కన్పించిన స్త్రీ పాదాలలో స్వస్థత చూచాము. కాలిఫోర్నియా నుండి విమానంలో ప్రయాణం చేసి స్వస్థత మీటింగుకై విచ్చేసింది. పాదములో 5 స్థలాలో విరిగిన ఎముకలున్నాయి. ఎక్స్‌రేలే స్పష్టంగా కన్పిస్తున్నాయి.

విశ్వాసంలో ప్రార్థనలో ఏకీభవించింది. కాలతో నడవలేనందున ఊచ కర్రలు సహాయంతో వచ్చింది. ఆమె విశ్వాసము ఎంత గొప్పదనగా తను తప్పక స్వస్థత పొందగలను. గనుక టెన్నిసుబూట్లు ధరించాలి. గనుక సంసిద్ధంగా క్రొత్త బూట్లు తెచ్చుకుండి. దేవుడు అసాధారణ స్వస్థతనిస్తాడని నిరీక్షించింది. ఆశ గల ప్రాణాన్ని తృప్తి పర్చగల దేవుడు ఆమె ఆశను తీర్చి స్వస్థత తర్వాత క్రొత్త బూట్లు ధరించి చూపించి సాక్షమిచ్చింది. దేవుని ఘనపర్చింది. తిరిగి ఆమె కాలిఫోర్నియాలో డాక్టరు పరీక్షకు వెళ్ళింది. ఆమె పాదంలో ఏడు ఎముకలు విరిగాయాన్నారు. రెండవ ఎక్స్‌రే ద్వారా క్రొత్త ఎముక పెరిగినట్లు కనుగొని పూర్తి స్వస్థత పొందినందున ఆశ్చర్యపడ్డారు.

ప్రియ చదువరీ, నా స్వీయానుభవంలో దేవదూతల దర్శనం ద్వారా గొప్ప వరాన్ని విశ్వాసాన్ని పొంది గొప్ప అద్భుతాలు ఎదుర్కుంటున్నాను. మరి నీ ఆశయమేమి? యిట్టి అద్భుతానుభవం నీకు కావాలా? దూత దర్శనమే కావాలని లేదు అది పొరపాటు. వెదకితే దొరికే దేవుడు మనకున్నాడు. మొదటిగా నా బాల్యంలో విన్న మాట ఏదనగా మీరు దేవుని సమీపించండి ఆయన మీ యొద్దకు వస్తాడు. ఆయనను సమీపించదాలంటే అతి వినమయు కావాలి. లోబడే స్వభావం కావాలి. ఆయన మెల్లని స్వరాన్ని వినాలి. నేర్చుకోవాలి. విధేయత చూపాలి. దేవుడులో అతి సన్నిహిత సంబంధాలు కల్గి యుంటేనే విజేతలుగా నిలచి విజయాలు సాధించగలము. ఆయనకు అతి సన్నిహితులుగా నిలవాలంటే ఎక్కువ సమయం దేవుడితో గడపాలి. వాక్యాన్ని ధ్యానించాలి. మన హృదయాలు తెరిచి దేవుని ప్రేమలో ఆహ్వానించాలి. దేవుని సన్నిధిలో కనిపెట్టాలి. ఆశతో నిరీక్షించాలి. పూర్ణ హృదయంలో పూర్ణ ఆత్మలో మనస్సుతో వేచి యుండాలి. అపుడే దేవుని మెల్లని స్వరాన్ని వినగలము. విశ్వాసం లేకుండా దేవునికిష్టుడై యుండలేదు. ఆయనను వెదకు వారికి ప్రతి ఫలము నందించువాడు ఆయనే. వినయంతో కనిపెట్టు వారికి బహుమాన మివ్వాలని ప్రతి ఫలమిచ్చుటకు ప్రేమ గల దేవుడు. ఎల్లపుడూ సంసిద్దంగానున్నారు.

యిర్మయి 29:11

మనపట్ల దేవుని ఉద్ధేశ్యములు ఏరిగినవాడు. అవి మేలుకరమైనవి. ఆయనకు మొఱ్ఱ పెట్టాలి. ఆయన వింటాడు. వెదికే వారికి దొరుకుతాడు. ఆసక్తితో ఆయనను వెదకాలి. ఆయన ప్రేమను పొందాలంటే మనము ఆయనను ప్రేమించాలి.

కీర్తనలు : 25:14

యెహోవా మర్మము ఆయన యందు భయభక్తులు గలవారికి తెలిసియున్నది. ఆయన తన నిబంధనను వారికి తెలియజేయును. మనలను చేరుటకు సంసిద్ధంగా నున్న దేవుని చేరుటకు జాప్యం చేయకు. త్వరపడు. ఈ క్షణమే ఆయనను చేరుటకు ప్రయత్నించు ఆయన నిన్ను చేరుటకు సంసిద్ధంగా నున్నాడు గనుక మొదటి అడుగు వేయి ముందుకుసాగు. నా ఆసక్తి గల జీవితానుభవం నీలో ఆత్మీయ చైతన్యాన్ని కల్గించాలనని నా ప్రార్దన.

ప్రియమైన యేసు రక్షకా, ఈ పుస్తకము చదువుచున్న ప్రతి వ్యక్తిపై పరిశు

ద్ధాత్మ అనే ఆత్మభిషేకాన్ని ప్రసాదించండి. పరిశుద్ధత వీరి జీవిత గమనమై అనుదినము పవిత్రంగా జీవిస్తూ నీకు అతి సన్నిహితంగా జీవించే కృప నీయండి. గొప్ప వినయము విధేయత వీరి జీవితంలో నిలుపండి. దేవదూతలు వీరి జీవితం పట్ల ఆకసాత్తులగుట ద్వారా పరిశుద్ధాత్మ సహాయం వీరి ఎల్ల వేళాలా అందు కృప నీయండి. యేసు నామంలో గొప్ప అద్భుతాలును ప్రకటిస్తున్నాను. గతంలో అమెరికా చరిత్రలో గల ఉజ్జీవాన్ని రానీయండి. అసాధారణ అద్భుతాలను చవిచూడగల ధన్యత నీయండి. నీరాజ్యము భూమిపూ వచ్చుగాక.

ప్రకటన 11:15

ప్రభువా, అసాధారణ అద్భుతాలు చవిచూసే అనుభవాన్ని చదవరులకీయండి. నీ సన్నిధి నుండి దూరమయ్యే దౌర్భాగ్యాన్ని దూరపర్చండి. స్తుతి విజయానికి తాళం గనుక సదా స్తుతించుట నేర్పండి.

కీర్తన 9:1

స్తుతికి పాత్రుడవు నీ నామము అన్ని నామముల కన్నా ఘనమైనదని తెలియజేయండి.

కీర్తన 9:11

ప్రతిచోట నీకు బలమైన సాక్షిగా నిలిచి నీవు చేసిన అద్భుతాలను ప్రచురించే ధన్యత నీయండి. నీకన్నా ఏది గొప్ప అద్భుతం కానేరదు.

కీర్తన 147:5

నీవ మా పానీయ భాగమైయున్నావు. నిన్నే ఆరాధిస్తున్నాము. గొప్ప అద్భుతాలు సంభవించుట ద్వారా ఆ అద్భుతాలన్నీ నీ ఘనతను ప్రచురించు అవకాశాన్ని కల్గించు ధన్యతనీయండి. నీవు మాకు దేవుడైనందుకు కృతజ్ఞతలు. మాతో సదా నిలిచి దీవిస్తూ ఉండాలని ప్రార్థిస్తున్నాను. యేసు దివ్య నామములతో. ఆమెన&.

నావెబ్‌సైట్ దర్శించి దీవెనలు పొందండి.

www.stevenbooks.org.

# క్రీస్తులోనే గొప్ప పెన్నిధి కనుగొన్నాను.

**సునీల్‌రానె, గోవా.**



"దేవుని చిత్తమేదో పరీక్షించి తెలసికోనునట్లు మీ మనుస్సు మారి నూతన మగుట వలన రూపాంతరము పొందుడి". రోమా 12:2

నాపేరు సునీల్. గోవాలో జన్మించాను. సనాతన హిందూ ఆచారాలతో పెరిగాను. దేవుని గూర్చి తెలిసికోవాలని నిత్యమూనాకు ఆశుండేది. విగ్రహాలను రోజూ పూజించే సమయంలో కొన్ని కంఠతాగా చెప్పు శ్లోకాన్నీ వల్లించేవాడిని. చాల విషయాల్లో పండితులను ప్రశ్నించాలని ఆశించేవాడిని.

నేను విగ్రహాల ముందుగా కొన్ని తీపిపదార్థాలు అర్పించేవాడిని. తెల్లవారేసరికి అవి కన్పించపోగా, నా అర్పణ అంగీకరించారని సంతోషపడేదాన్ని, తెల్లవారు వరకు ఒక రోజు కనిపెట్టి చూడగా నాకు నిరుత్సాహము కల్గురీతిగా దేవుడుకాదుగానీ ఎలుకలు తినుట చూచాను. ఒకసారి పూజలు చేసే వేళలో మంత్రాలు వల్లించే సయంలో ఒకరిని ప్రశ్నించుచున్నట్లు విన్నాను. నీవేమి వల్లిస్తున్నావో నీకు అర్థమవుతుందా? సంస్కృతంలో నున్న శ్లోకాలలో ఒక్క మాట కూడా నాకు అర్థం కాలేదు. ఆ తర్వాత నేను పూజలు చేసిననూ చాల కంగారుగా సంశయంతో చేయసాగాను. దేవాలయాలను దర్శించుట ఆపివేశాను. తర్వాత ఏం చేయ్యాలి? ఎలా ప్రార్థించాలి?

ఒక రోజు ఆరుబయట పండుకొని ఆకాశం వైపు చూస్తూ తెలియని దేవుడికి ప్రార్థించసాగాను. "ఓ భగవంతుడా! విశ్వాన్ని సృష్టించిన వాడా, నీవెట్లుంటావో తెలిసికోవాలని ఉంది. నీవుంటే నాతో మాట్లాడండి. నాకు సహాయము చేయండి. నిన్నే అన్వేషిస్తున్నాను. ఆ తర్వాత దేవుని కనుగొనాలనే ఆశతో చాల స్థలాలు సంచరించాను. ధ్యానిస్తూ ఆశ్రమాలకు వెళ్ళాను. గుఉవులను దర్శించాను. ఎన్నో ఆధ్యాత్మిక పుస్తకాలు చదివాను. 1996లో ఉద్యోగము కూడా కొనసాగించేవాడిని కానీ ఆధ్యాత్మిక అన్వేషణ మొదటి పనిగా ఎన్నో షాపులు తిరిగి వేదాల పుస్తకము విష్ణుపురాణము కొని దాన్ని గూర్చి చదివి తెలిసకోగల్గాను. ముఖ్యంగా ఋగ్వేదము

10వ పుస్తకంలో చెప్పబడినట్లు, ఆదియందు దేవుడు అత్యున్నతమై ఉండెను". ఆదేవుని నోటి నుండి మొదటి మాట ఆరంభమయింది. అది వెలుగు రూపమై ఆయన ద్వారా సర్వం సృష్టించబడిన దేమనగా, "ఈ లోకంలో పాపమంతా ప్రథమపుత్రుని ద్వారా సమసిపోతుంది". అతను చెక్కబండపై త్యాగం చేయువాడై యుంటాడు. అతని వస్త్రాలు బలిగా అర్పిస్తారు. అది అతని బాడీ రక్తసిక్తమగును". ఈ వచనా లేమి నాకు అర్థం కాలేదు. ఆ తర్వాత ఖురాను, బైబీలు కూడా చదివాను. క్రొత్త నిబంధన అను క్రైస్తవుల మత గ్రంథంలో నాకున్న ప్రశ్నలకు సరియై జవాబు లభించింది. నా మనస్సుకు వికాసము కల్గింది. బైబీలు చదువు చున్నప్పుడు నాలో గొప్ప తపన, ఆసక్తి, ఆనందమతో నా మనోభావాలు గత పుస్తకాలు చదివినపుడు వలెకాక, భిన్యంగా బావించుట నాకే ఆశ్చర్యము కల్గింది. నేను భోజనము స్నానము చేయుట మరిచపోయి ఆ బైబీలు చదువుటలో లీనమయ్యేవాడిని. క్రీస్తు వాక్యము రెండు అంచుల ఖడ్గమై నా హృదయాన్ని తాకింది. నాలో వింత పరిణామాలు కల్గించింది. నజరేయుడైన యేసు ఊమకందని రీతిగా నాలో మార్పు తెచ్చారు. ప్రతి వాక్యము సరిగ్గా గ్రహించగల్గాను. క్రీస్తు జ్ఞానము గురించిన నిధికి బంధించిన పెట్టెకు తాళము దొరికినంత ఆనందం కల్గింది. ముఖ్యంగా కొన్ని వాగ్ధానాలు నన్ను అశ్చర్యపర్చాయి. ఉన్నతమైన దేవుని నోటినుండి వచ్చాను. అన్ని జీవరాసులలో ప్రథముడను. నేను సృష్టించిన వెలుగు ఎన్నటికీ సమసిపోదు. వేదాలలో చదివిన వాక్యానికి సన్నిహితంగా తోచింది. నా జీవితంలోయేసు గూర్చిన సత్యాలను తెలిసికోనుటకు బట్టి చాల ఆనందించాను. ఆ క్షణం నేను సాక్షంగా పడి కన్నీటితో ప్రార్థించాను. పరిధుద్ధాత్మ తాకిడి నన్ను తాకగా కరంటు ప్రవహించినంతగా భావించాను. నా శరీరములో వణుకు ఆరంభమైంది. ఏడ్చుటకారంభించాను. నా పాపాల కొరకు మరణించన క్రీస్తే నా రక్షకుడని పూర్తిగా చాటి చెప్పు వచనాలెన్నో వేదాలలో కన్పించాయి. బలిపశువు క్రీస్తే ప్రథమ పుత్రినిగా జన్మించిన వాని యందు నమ్మినవారు ఆయన నామాన్ని నోటితో ఉచ్చరించువారు. ప్రపంచములోనె విడుదల పొందగలరు. మరే నామముతో రక్షణ లభించదు. బైబీఉలులో యీ రీతిగా వర్ణించు వచనాలు చాల వున్నాయి.

రోమా 10:9

"యేసు ప్రభువని నీ నోటితో ఒప్పుకొని దేవుడు మృతులలో నుండి ఆయనను లేపెనని నీ హృదయంలో విశ్వసించిన యెడల నీవు రక్షించబడుదువు". భగవద్గీతలో

చెప్పినదేమనగా మతపరమైన నియమాలు క్షీణించగా ప్రభువు వేంచేసి పవిత్రులను సంరంక్షించి దేవుని స్మరించునట్లు స్థిరపరిచి, చివరి అవతారంలో ఆయన సజీవులను మరణించిన వారిని తీర్పు తీర్చుటకు తెల్ల గుఱ్ఱమెక్కి కత్తి చే బూని (కళికావతారం) వస్తాడని వ్రాసారు.

ప్రకటన 19:11-16

క్రీస్తు రెండవ రాకడను గూర్చి వ్రాస్తూ తెల్ల గుర్రము ఎక్కివ వస్తారని ఉంది. యీ విషయాలు గ్రహించిననూ నీనొక హిందూవుగానే ఉన్నాను. నా కుటుంబీకులకు స్నేహితులకు ఏమని చెప్పాలి? క్రీస్తును విశ్వసిస్తున్నాని చెపుటకు సందేహించాను. క్రైస్తవ జీవితాన్ని వాస్తవంగా ఎలా గడపాలి? ఆచారాలన్నీ మంచి క్రొత్త ఆచరాలనెట్లు అలవర్చుకోవాలి? క్రీస్తు శరీర రక్తములో పాలు పొందాలంటే ప్రభు రాత్రి భోజనం స్వీకరించలికదా! క్రీస్తు పాదాల వద్ద నా సమస్యలన్నీ సమర్పించి ప్రార్థించాను. 1999 అక్టోబరులో దుబాయి చేరాను. ఆ ప్రాంతంలో నాకు ఉద్యోగం లభించింది. సమీపంలో ఒక సంఘాన్ని దర్శించాను. పాటలు పాడుట చూచాను. నాకు కాథలిక్ సంఘము, టస్లాంటు సంఘములో శాఖల గూర్చి అవగాహాన లేదుగానీ, క్రీస్తే నా రక్షకుడు క్రీస్తే నా సృష్టికర్త. సజీవుడై నా కొరకై మరణించి లేచి పనరుద్ధానుడయ్యాడని నమ్మాను. ఆయన శక్తి ప్రభావం ద్వారా నేను సంఘంలో వాక్యము ప్రార్థన సహవాసంలో భాగమై క్రీస్తు ప్రేమలో సాగిపోతున్నాను. హల్లెలూయా.

# క్రైస్తవ్యము మతము కాదు క్రీస్తుతో సస్సంబధమేనని తెలసికున్నాను.

**శారీన్ శారిఫి, అమెరికా.**



కీర్తనలు 23:

"కృపాక్షేమమే లేమీా వెంట వచ్చును".

ప్రభువు నామములో మీాకు వందనాలు. నా పేరు శారీన్. కెనడాఓ జీవిస్తున్న ముస్లింమతమునకు చెందిన కుటుంబంలో నున్నాను. నా కుటుంబము గొప్పగా ఆచారాలేమి పాటించేవారము కాము. ప్రభువు నన్ను వెదకి రక్షించగా నేను మాత్రము క్రీస్తును రక్షకునిగా అంగీకరించాను. గతములో నేను దేవుని నమ్మాను. అందరు దేవుళ్ళూ ఒకటేనని నమ్మకంతో ఆరాధనలు విభిన్నంగా వుండవచ్చునని తలంచాను, నా బాల్యంలో చర్చికి, హిందూ దేవాలయలకు వెళ్ళి ఆదాధనలు జరిగించేవారము. నిజమైన దేవుని తెలిసకొని సత్యారాధన జరిపించాలనే ఆశతోనె మా అమ్మ మమ్ములను విభిన్న దేవుళ్ళను వెంబండించేవారని గ్రహించాను. చాలకాలము వరకు నిజదేవుడును కనుక్కోలేకపోయాము. నేను వెదకిన స్థలాల్లో నిజదేవుని కనుగోలేదు.

హస్తసాముద్రిక జ్ఞానంతో ఆధారపడ్డాను. వారైనా సరైన జవాబు చెప్పాతరని తలంచాను. నేను చాల మంచి వ్యక్తిగా జీవించాను, త్రాగుడు వంటి దురభ్యాసాలేమిలేవు. చెడు స్నేమితులెక్కువ వుండేవారు. వారు నాకు చింత చివరకు మిగిల్చేవారు. చాలమంది స్నేమితుల కుటుంబాలన్నీ విచ్ఛిన్నమైన గతముగలదే. అందరికీ మంచి జరగాలనే మా కోరిక. నా జీవితంలో నిజమైన తండ్రి కావాలనే నా ఆశయము ఎందుకనగా నా తండ్రి త్రాగుబోతు. నా తల్లి ఏ రీతిగా బ్రతికిన తండ్రినయినా గౌరవించాలని కోరక నా తండ్రితో నేను మనస్సు విప్పి మాట్లాడే వాడిని కాదు. నాకు ఏడు సంవత్సరాల వయస్సుండగానే మా నాన్న అమ్మను వదిలి వెళ్ళిపోయారు. నేను కాస్త పెద్దయ్యాక నాన్న యెడల ప్రేమ గౌరవము కల్గిన తర్వాత ఆయన మరణించాడు. నాకు వయస్సు 20 సంవత్సరాలుంటాయి. అప్పటి నుండి చీకటిదారిలోనె ప్రయాణిస్తూ వచ్చాను.

నేను కనుగొన్న మార్గము గర్వకారణము కాకపోయిననూ క్రీస్తే మార్గమని

చెప్పిన ఆ దివ్యమార్గాన్ని కనుగొన్నాను. నేను ఒక మహామ్మదీయురాలిగా పుట్టినందున చాల దుఃఖపడ్డాను. క్రైస్తవ మతాన్ని గూర్చి వివరంగా తెలసికోదలిచాను, ఎలా కొనసాగాలో అర్ధము కాలేదు. సరిగ్గా ఈ నిర్ణయము తీసికొన్న 2 వారాలలో మా అక్క అమ్మ వారి ఉద్యోగాలు పోయాయి. మేము ఒక చిన్న యిల్లు కొనుక్కున్నాము. డబ్బు చాలక కోన్ని వస్తువులను అమ్ముకున్నాము. డబ్బు లేక ఒంటరిగా అసహాయలుగా మిగిలిపోయాము.

నా స్నేహితురాలు హిందూ మతం నుండి క్రైస్తవునిగా మారినట్లుగా తెలిసి ఆమెను పలుకరించగా బైబీలు స్టడీకి తన యింటికి నన్ను ఆహ్వానిచ్చింది. నా తల్లికి తెలియకుండా నేను ఆ ప్రార్ధనలకు వెళ్ళాను. ఆ స్థలములో వారి ఉజ్జీవము, విజ్ఞాపన ప్రార్ధనల ఫలితంగా నాలో నా పాప స్థితిని గుర్తించి పశ్చాత్తాపంతో సిలువ శక్తిని ఆయన రక్తధారలు నా పాపములు కడిగి వేసిన అనుభవంతో నేను అత్యంత ఆనందభరితురాలనై నా జీవితం క్రోత్త మలుపును చేరింది. నేను క్రీస్తులో పొందిన ఆనందమును బట్టి నా తల్లి ఎట్లు భావిస్తుందోనని కనిపెట్టాను. గతంలో నా బాల్య స్థితిలో చర్చికి తీసికొని వెళ్ళిన అనుభవమును బట్టి నన్ను నా విశ్వాసాన్ని అంగీకరించగలదని ఆశించన నాకు పూర్తి నిరాశ ఎదురైంది. ఆమె నాపూ చాల ఆగ్రహాన్ని కనపర్చింది. నేను చర్చికి వెళ్ళుచున్నందున ఆమె తననుండి దూరంగా వెళ్ళిపోమ్మని తృణీకరించింది. నేను భయపడలేదు. చర్చికి వెళ్ళుట మానలేదు. నేను బైబీలు చదువునపుడల్లా నాపై ఆగ్రహించేది. నా బైబీలు తీసి నాపైకి విసిరివేసింది. నాకు కల్గిన ధైర్యాన్ని బట్టి నేను చాల సంతోషిస్తాను. క్రీస్తును వెంబడించుటలో ఆసక్తిని చూపించి కొనసాగాను. నాలో నున్న పట్టుదలను నాకున్న సంతృప్తి ఆనందం గమనించి నా తల్లి నాతో చర్చికి వచ్చింది. నా కుటుంబీకులు చర్చిని దర్శించారు గానీ ఎవరూ క్రీస్తును నమ్మలేదు.

ఏదో ఒక సమయాన క్రీస్తు ప్రతి వ్యక్తిని తన బిడ్డలుగా మార్చుకొనగలరని నా విశ్వాసము నేను క్రమంగా చర్చిని దర్శించుటకు ఆరంభించగానే నాకు ఉ ద్యోగమునకు అవకాశాలెన్నో దేవుడే తెరిచారు. కొంతకాలుమ ప్రార్ధన ధ్యానము ద్వారా దేవుని చిత్తము గ్రహించసాగాను. చర్చిలో ఆరాధించే గుంపులో నేను చేరాను. నేను స్కూలు పనిలో చేరగా ఎంతో ఆనందంతో నాపని చేచుకోగల్గాను. నేను స్కూలుకు వెళ్తూ పని కూడా చేసేదాన్ని. పని ఒత్తిడి అధికము కాగా నేను దేవుని కార్యాలను

నిర్లక్షము చేసేసాను. మరలా నా జీవితం సుడిగుండాలలో చుట్టుకుంది. చర్చికి వెళుటట మానివేసాను, నిరాశతో నిండిపోయాను. యేసుక్రీస్తు షరతులు లేని ప్రేమతో ప్రేమించుటను బట్టి మరొక సారి దేవుడు నన్ను దర్శించి ఆయన బిడ్డగా స్థిరపరచదలచారు. మరోక విశ్వాసి నన్ను చర్చిలో యూత్ మీటింగులకై ఆహ్వానించింది.

నాలో ఉజ్జీవము పునరుద్ధీకరించబడగా ప్రార్ధనలు వాక్యధ్యానము నేను తిరిగి ఆరంభించగా మొదటి క్రీస్తు ప్రేమను చవి చూచాను. నేను క్రీస్తునందు కొన్ని విలువలు తెలుసికోగల్గాను. కేవలము చర్చికి వెళ్ళుట మాత్రమే కాదుగానీ దీనికంటే క్రోత్త విషయాలెన్నో తెలిసికోవాలని గ్రహించాను. దేవుడే నన్ను ఆయనకు సన్నిహితంగా చేర్చుకున్నారు. నేను క్రీస్తును ఆరాధించుట నా భాగ్యంగా తలంచాను. ఇతరులను క్రీస్తుకు ఆదాధికులుగా మార్చాలని నేను కూడా భారంతో విజ్ఞాపన చేయు విశ్వాసిగా నీ జీవితాన్ని మార్చుకున్నాను. బాప్తీస్మము ద్వారా సంఘ సభ్యత్వము స్వీకరించి, ఆత్మల జాలరిగా నా పరిచర్య కొనసాగించాను. నా జీవితము ద్వారా ప్రభువు నాకిచ్చిన సంతృప్తి ఆనందాలను బట్టి చాల కృతజ్ఞత కల్గియున్నాను. గతంలో నాశనకరమగు దొంగ ఉబినుండి నన్ను పైకి లేవనెత్తారు. నా జీవితం నేను అర్ధవంతంగా ముగిసింది. క్రీస్తు అనే బండ పై నా అడుగును నుంచారు. క్రీస్తులోనే నా నిజమైన ఆనందము సంతృప్తిని పొందాను. నా పరలోకపు తండ్రికి ప్రియ కుమార్తెగా జీవస్తూ అర్ధవంతమైన జీవితం జీవించే ధన్యతకై క్రీస్తుకే స్తుతి.హాల్లెలూయా.

## జైలు జీవితం నుండి రక్షించి జయ జీవితమిచ్చి జీవముగల క్రీస్తు నన్ను జీవింపజేస్తున్నారు.

జేమ్స్ జగ్‌జీత్‌సింగ్, సింగపూరు.



" నేను లోకమునకు వెలుగును. నన్ను వెంబడించువాడు చీకటిలో నడువక జీవపు వెలుగు కలిగి యుండునని యేసు వారితో చెప్పెను". యోహాను 8:12

సిక్కు మతము నుండి క్రీస్తు నుండి క్రీస్తు వెలుగైయున్నాడన్న సత్యాన్ని నమ్మినవారిలో జగ్‌జీత్‌సింగ్ ఒక ప్రభుని శిష్యుడుగా గణనీయమైన సేవలందిస్తూ వెబ్‌సైట్ నిర్వహించు భూపింధర్ సింగ్ గారికి ముఖ్య స్నేహితుడు.

ఆత్మీయంగా అతి సన్నిహితుడు. వెబ్‌సైట్ చూచి పరిచయం పెంచుకున్నారు. భూపిదర్ అమెరికాలో నుండగా వేలకొలది మైళ్ళ దూరంలో సిక్కులు, ముస్లిమ్‌లు, హిందూవులు వారి అద్భుత సాక్షాలను వెబ్సైట్‌లో ప్రచురణ కందించారు. కొందరు వ్రాసిన పుస్తకాలు ప్రపంచమంతా చదివి ఆత్మీయ మేములు పొందుచున్నారు. మారుమూల ప్రాంతాలకు చేసి క్రీస్తు సువార్తనందించు జగ్‌జీత్ సింగ్ గారికి పరిశుద్ధాత్మాభిషేకము ద్వారా దేవుని పిలుపు వుంది. ఆత్మీయ నేత్రాలు తెరువలేని వారెందరో వీరి పుస్తకాలు, ప్రసంగాల ద్వారా నూతన దృష్టితో చల్లారిన వీరి జీవితాలు ఉజ్జీవ జ్వాలలల ద్వారా రగిలించబడ్డారు. నిజ వాస్తవాలను గ్రహించలేనివారంతా క్రోత్త అనుభవాలు పొంది క్రోత్త జ్ఞానావగాహానతో విలువైన సేవలు చేస్తున్నారు. ప్రపంచంలో మారు మూలప్రాంతాలలో మంగోలియా, మాలేషియా, తూర్పు ఐరోపా, సింగపూర్‌లలో వేదాంత పాఠశాలలను స్థాపించి దైవ సేవలకులకు తర్ఫీదునిస్తున్నారు. నాలుగు విలువైన పుస్తకాలకు రచయితగా గుర్తింపు పొందారు.

పుస్తకాల సందేశాలన్నీ హృదయాలను కదిలించగలవు. ఆయన సాక్షము యీ రీతిగా అందించారు. నా పేరు జగ్‌జీత్‌సింగ్. బాల్యము నుండియు దేవుడున్నాడని నమ్మేవాడిని. కానీ లోతైన రీతిగా అదే ధ్యాసలో జీవించలేదు. నేను పాపినని నాకు తెలుసుగానీ, లోకనమునకు వెలుగు అని చెప్పిన దేవునికి ఆమాట సరితూగలేదని భావించాను. నేను పాపంలోనె జీవించసాగాను. నామనస్సులో భావన ఏదనగా నా లోపలి పాపాన్ని తొలగించుకోవాలి, ఏదో రీతిగా భారంతీరాలని భావించేవాడిని. మిలటరీ సర్వీసులో నుండగా సింగపూరు దేశంలో నేను చేసిన తప్పును బట్టి ఆ సర్వీసు నుండి నన్ను తొలగించారు. చెరసాల పాలయ్యాను. అంతములేని రీతిగా శోక సముద్రములో మునిగిపోయాను. నాకు జైలులో సరియైన పడకలేదు. చెక్కబల్లపై తలవాల్చి అదే దిండుగా వాడేవాడిని. తలక్రింద గట్టిగా తోచింది. అందువలన నా స్నేహితుని వద్దనున్న బైబీలు అడిగాను. దానిని తలక్రింద పెట్టుకోవాలని కోరాను. అది నా తలకు తలంపులకు మంచి విశ్రాంతినిచ్చింది. అది నాటకీయంగా నా జీవితాన్నే మార్చింది. ఏదో సరదాగా దాని పేజీలను తిరగేసాను. బైబీలులో మాటలన్నీ నాకు చాల అద్భుతంగా కన్పించాయి. నా హృదయంలో సూటిగా దూసుకొని పోయాయి. నా పాప స్థితిని జ్ఞాపకము చేసాయి. నా జీవితమంతా ఒక్కసారి సింహావలోకనం చేసికున్నాను. నేను మరణిస్తే ఏమవుతాను? నన్ను నేను సంరక్షించుకోనే మార్గమే లేదు. నా స్నేహితుడి సలహా పాటించి నేను దేవుడిని ప్రార్థించుట నేర్చుకోగల్గాను.

సాధారణ వ్యక్తితలో మాట్లాడినట్లే దేవునితో సంభాషించడమే ప్రార్ధనగా తెలిసికొని పాటించాను. బైబీలు వాక్యాన్ని చాల శ్రద్ధతో పఠించుట కారంభించాను. నా జైలు సెల్‌లో చెక్కపై వినయంతో మోకరించి నా చేతులు ఆకశమందున నా రక్షకుని రక్షించమని అర్ధిస్తూ కన్నీటితో పశ్చాత్తపంతో ప్రార్ధించాను. గతంలో అందుకోలేని అద్భుత ఆనందానుభూతిని పొందాను. నా హృదయం వింత సమాధానంతో నిండింది. నాకే కాదు నావలె దుఃఖంతో ప్రార్ధించిన నా జైలులో స్నేహితులు కూడా ఈ అనుభవాన్ని పొందారు. నేను ఏనాడైతే నా క్రీస్తు నా హృదయములోకి ఆహ్వానించాను. ఆనాడే గొప్ప రక్షణ శాంతిన పొందాను. నేనారోజు రెండు విషయాలను స్పష్టంగా గ్రహించాను. ఎన్నటికీ సత్యమే నిలుస్తుంది. జయమునిస్తుంది. ఆపజయము నిలిచేదికాదు.

యెహన్ 8:32

"మీరు సత్యమును తెలిసికుంటారు. ఆ సత్యము మిమ్ములను స్వతంతృల్ని చేస్తుంది. ఈ సందర్భంలో సత్యము క్రీస్తును గుర్తించినది. వాస్తవమని నమ్మాను. సగము సత్యము అసలు సత్యమే కాదు. ఒక విధంగా ఈ ఉదాహరణ వాస్తవమైన సత్యము వివరిస్తుంది. ఒకసారి పదిమంది గ్రుడ్డివారు ఏనుగును వర్ణించమని తెల్పారు. ఒక్కొక్క అవయవభాగమును వారు తోచిన రీతిగా వర్ణించారు. ఎవరూ వారిని వారించలేదు. అసలు ఆకృతిని గూర్చిన సత్యాన్ని తెలుపుటకు వారి అమాయకత్వాన్ని తెలుపుటకు వారి అమాయకత్వాన్ని అవివేకాన్ని ప్రదర్శించుట గ్రహించగలము. రెండవ సత్యం నేను గ్రహించనదేమనగా మా సిక్కు వేదాలన్నీ అభ్యసించిన తర్వాత కనుగొన్న సత్యమేమనగా వారంతా సిక్కు గురువల అన్వేషణ కేవలము సత్యాన్ని గ్రహించుట కోరకేనని. శ్రీ గురునానక్ దేవ్‌జీగారి అభిప్రాయంలో సత్యముగా జీవించాలంటే సత్యము చాల ఉత్తమమైన ఆదర్శము నమ్మాలి. ఆయన ఈ సత్యాన్వేషణలో ఎన్నో ప్రాంతాలు దర్శించారు. ఆయన హిందూ మతము, ఇస్లాం, మతాల్లో నున్న ఆచార వ్యవహారాలో నున్న ఒడుదుడుకులన్నీ గ్రహించారు. విభిన్న మత నమ్మకాల్లో నున్న మూఢాచారలను వర్ణించారు. యివన్నీ చదివినను ఏ సత్యాన్ని సరిగ్గా గ్రహించలేకపోయారు. సత్యము రెక్కలు వచ్చి ఎగిరిన భావం కల్గింది. గురు అనే మాటలో గురు అనగా చీకటి, వెలుగుల కలయిక, గు అనగా చీకటి, రు అనగా వెలుగు. గురువనేవాడు మతము ముసుగులో నున్న చీకటిని తొలగించువాడే నిజమైన గురువు. నిజమైన విజ్ఞాపన వికాసము లభించేది. కేవలము సత్యాన్ని పూర్తిగా

అంగీకరించి ఆశ్రయించుట వలనని ఆ గురువు తెల్పారు. సత్యాన్ని ఒప్పుకొనే అనుభవమెన్నడూ యితరులపై ఒత్తిడి చేసి పొందలేమని నమ్మాలి.

రోమా 10:9,10

"క్రీస్తు ప్రభువుని నోటితో ఒప్పుకోవాలి". ఆయన మృతిని గెల్చి లేచిన హృదయంలో నమ్మాలి. అప్పుడే రక్షణ లభిస్తుంది. హృదయంలో కల్గిన నమ్మకాన్ని బట్టి, దృఢపర్చబడుతుంది. మనలో మనకే స్వచ్ఛందంగ ఒప్పుకొనే అనుభవం కల్గాలి. అది మన నమ్మకముంచిన స్థాయినిబట్టి ఆధారపడుతుంది. సిక్కు మత గురువు తెల్పిన సత్యాల 14వ ఆధ్యాయము అ వచనంలో పూర్తిగా మరింత స్పష్టంగా అధికారయితంగా తెల్పారని నేను నమ్మాను. ఎందరో ఈ సత్యాన్ని ఉన్నదున్నట్లు గ్రహించి క్రైస్తవ మతాన్ని స్వీకరించారు. "నేనే మార్గమును, సత్యమను జీవమునైయున్నాను".

క్రీస్తు చెప్పిన గొప్ప సత్యము ఏదనగా నా ద్వారానే తండ్రిని చేరగలరు. నిజమైన సత్యాన్ని అర్ధవంతంగా తెల్పిన క్రీస్తు సత్యాత నన్ను అద్భుతంగ ఆకర్షించాయి అవి నమ్మాను. ఈ సత్యము ఆధారంగా మరణం గూర్చి సరిగ్గా గ్రహించగల్గాను. అన్ని స్థాయిలలో నున్నవారంతా తప్పక మరణము నెదుర్కుంటారు. ప్రతి వ్యక్తికి మరణము తప్పదు. అది ముందుగా రావచ్చు లేదా ఆలస్యము కావచ్చును. అతి ప్రాముఖ్యమై ప్రశ్న ఏదనగా మనము మరణించాక ఎక్కడి చేరతాము? ప్రతి వ్యక్తి ఆఓచనలు చాల విభిన్యంగా వుంటాయి. కొదంరు పునర్జన్మ వుంటాయంటారు. ఏది స్థిరమైన నమ్మకమో గ్రహించాలి. బైబీలు మాత్రమె పరలోకం గూర్చిన సరియైన అవగాహన కల్గిస్తుంది.

యోహాను 14:1,2

''మీ హృదయము కలవరపడనియ్యకుడి. దేవుని యందు విశ్వాసముంచుచున్నారు. నాయందును విశ్వాసముంచుడి. నా తండ్రి యింట అనేక నివాసము కలవు. లేని యెడల మీతో చెపుదును. మీకు స్థలము సిద్ధపరిచి వెళ్ళుచున్నాను". ప్రతి వ్యక్తి స్థిరమైన నిర్ణయాన్ని చేసికోవాలి. అదే నిత్యత్వంతో నిర్ణయాన్ని సూచిస్తుంది. నేను చెరసాల సెల్‌లో నుండగా క్రీస్తు కొరకు జీవించాలని నిర్ణయించుకున్నాను. నేను జైలు నుండి బయటపడిన వెంటనే క్రీస్తుకొరకు జీవించుటకై నిర్ణయించుకొని ఆయన మహిమార్ధమై జీవించుట ద్వారా అనేక ఆత్మలకు

ప్రోత్సాహమిస్తూ క్రీస్తు నన్ను తన చిత్తంలో వుపయోగించుకొనుచున్నారు. నా హృదయము స్పందించి ఆనందిచగల వాక్య భాగమేమనగా

యెహోను 1:4

ఆయనలో జీవముండెను. ఆ జీవము మనుష్యులకు వెలుగైయుండెను. ఆ వెలుగు చీకటిలో ప్రకాశించు చిన్నదిగాని చికటి దానిని గ్రహింపకుండెను. అంతేకాదు నీనే లోకానికి వెలుగునై యున్నానన్న క్రీస్తు నా మార్గనికి మార్గమై నాటి నుండి నేటి వరకు నడిపిస్తూ అనేకులకు వెలుగు చూపించే ఆత్మల జాలరిగా మార్చారు. క్రీస్తే సర్వాధికారి, క్రీస్తే కాంతి మన హృదయ జ్యోతి. మీకా స్థిర నిశ్చయత ఉందా? రక్షణానుభవంలో శాంతి కానిది క్రీస్తు లోనె లభిస్తాయి అని ప్రకటించు. ఆమెన్.

## మతము కన్న క్రీస్తుపై మమతే ముఖ్యమైనదని గ్రహించాను.

**సుఖదేవ్ సింగ్, సింగపూర్.**

యిర్మియా 29:11

"నేను మిమ్ములను గూర్చి ఉద్దేశించిన సంగతులను నేనెరుగుదును. రాబోవు కాలమందు మీకు నిరీక్షణ కలుగునట్లుగా అవి సమాధానకరమైన ఉద్ధేశములేగానీ హానికరమైనవి కావు. ఇదే యెహోవా వాక్కు".

ప్రభువు హస్తము నాపై నా కుటుంబముపై నిత్యము వున్నందున ఆయనకే సదా స్తుతి ఆరాధన చెల్లిస్తున్నాను. నా పేరు సుఖదేవ్‌సింగ్. నా బాల్యమంతా సిక్కు మతాచారాలతోనె గడిపాను. ఉన్నత విద్యావంతుడనయ్యాను. క్రైస్తవులంటే అసహ్యాత కల్గియుండేవాడిని. ఎందుకనగా అవకాశము దొరికిన వెంటనె క్రీస్తును గూర్చి బోధించి బాధిస్తారు. ఎప్పుడైనా కాస్త చనువుగా మాట్లాడినపుడు నీకు నిజమైన సజీవుడైన దేవునితో సరియైన సంబంధాలు లేవని చెప్పేవారు. అది నాకు చిరాకు కల్గించేది.

నేను యవ్వనంలో నుండగా ఒకమ్మాయితో పరిచయము కల్గింది.ఆమె క్రైస్తవులు వెళ్ళున్యూక్రియేషన్ చర్చికి వెళ్ళుట నాకాశ్చర్యం కల్గింది. ఆమెతో కాసేపు కాలం గడపవచ్చుననే ఆశతో ఆమెను వెంబండిచాను. ఎక్కువసార్లు ఆమెను చూడదలచి

ప్రేమలో పడుటవలన ఆచర్చిని దర్శించుట నాకు తప్పలేదు. ఎవరో వారి కోసము మరణించాడన్న ఆపేక్షతో ఆరాధించే పిచ్చి ప్రజలను చూచి భ్రమలో నున్నారని భావించి, ప్రసంగించే సమయంలో చెవులు మూసికొని ఆ అమ్మాయిని చూస్తూ గడిపేవాడిని. 9 నెలలుగా ఆమెను వెంబడించిననూ, నా ప్రేమను నిరాకరించేసరికి చాల షాక్‌లో నుండిపోయాను. నాకేమి తక్కువయిందనినన్ను కాదని చెప్పిందని చాల బాధపడ్డాను. అప్పటికే చాల ఉన్నతమైన ఉద్యోగినా కెడెటో స్కూలులో ఆఫీసరు ట్రయినించుగలో నున్నాను. నా కుటుంబము కూడా చాల సమస్యలతో చిక్కుకొని ఉంది. నా నిరాశ నుండి ఏదోరీతిగా విముక్తి పొందాలనే తపనతో తిరిగి చర్చికి వెళ్ళదలచాను. ఒంటరిగా నా పని స్థలంలో ఏడ్చేవాడిని. నాకేయి దుఃఖ పరిస్థితులన్నీ ఎదురయ్యాయికదా! అని తలంచాను గానీ నా కృంగిన స్థితి కల్గించి నా రక్షకుడు నాకు దగ్గరవ్వాలనే ప్రయత్నించాడు తర్వాత గ్రహించాను.

చర్చిలోనే నా హృదయాన్ని వాక్యానికి అప్పగించగానే అది రెండంచుల ఖడ్గమై నాతో పని చేయగా నా పాపస్థితిని గుర్తించి కన్నీటితో ప్రార్థించి రక్షణానుభవాన్ని ప్రభువునిలో గొప్ప ఆనందాన్ని శాంతిని తృప్తిని పొందాను. నన్ను చర్చికి ఆహ్వానించిన స్నేహితునికి కూడా నేను పొందిన రక్షణానుభవం గూర్చి తెలుపక రహస్యంగానే వుంచాను. దేవుని చిత్తము పరి పూర్ణమూనదని నమ్మాను. నా సంతోషకరమైన జీవితాన్ని, నాలో మార్పును నా స్నేహితుడు గుర్తించాడు. అతనితో నా అనుభవాన్ని తెల్పినపుడు చాల ఆశ్చర్యపడి, ఆనందించాడు. ప్రభుని కృపలో ప్రేమలో సాగిపోవుటలో గొప్ప నెమ్మది పొందాను. నేను చర్చికి వెళ్ళుచున్నానన్న వార్తను యింటి వారితో చెప్పలేదు. ధైర్యము చాలలేదు. వారు చాల నిష్ఠగల సిక్కుమతస్తులు గనుక క్రైస్తవులంటే యిష్టపడేవారు కారు. కానీ నాలో వింతైన ధైర్యాన్ని చర్చిలో బొధించే వాక్య శక్తితోనె పొందాను. నేను రక్షింప బడిన నాలుగు నెలల తర్వా నా రక్షకుడు గూర్చి యింటివారితో చెప్పాలని చెప్పగల్గాను. ప్రధమంగా నన్ను వారు చాల బాధించి హింసించసాగారు. దీని వల్ల ప్రతి దినము యింటిలో వాగ్వాదాలు గొడవలు ద్వారా అల్లరి చెలరేగింది. ప్రభుని ప్రేమ నన్ను వెన్నంటి వున్నందున చాల ఓర్పుతో సహనంతో నేను ప్రతి అడ్డంకులను ఎదుర్కొనగల్గాను. దేవునికే వందనాలు. ఆ తర్వాత ఆశీర్వాదాలు ఒక్కసారిగా తుఫాను వలె రావడం ఆరంభమాయ్యయి. మొదటిగా నా పెద్దక్క వివాహమయినను ఒక్క సంవత్సరంలో కొన్ని చిక్కులు చేరాయి. నేను నా అక్క

దుఃఖపడుచున్న అక్కతో క్రీస్తు ప్రేమ గూర్చి వివరించి నాతో చర్చికి ఆహ్వానించాను. ఆ రోజు గురువారమైనందున బైబీలు స్టడీ ఉంది. నాతల్లి నా పరిస్థితి గ్రహించి అక్కకు తోడుగా వస్తానని తెల్పగా అందరమూ చర్చికి వెళ్ళాము. ఆ స్థలములో ప్రభుని ప్రసన్నత నిలిచి నందున ఆప్రేమ గల వాతావరణములో విలువైన పాటల భావాలు "రండి సమస్తమైన భారాలు తీరి విశ్రాంతి పొందండి. నేనే మార్గం సత్యం జీవము నేను లోకాన్ని ప్రేమించే మంచి కాపరిని అను వాక్యధ్యానాల ఫలితంగా మా అమ్మ అక్క యిద్దరూ తన జీవితాలను తక్షణము క్రీస్తునకు సమర్పించుకోగల్గారు. వారి జీవితంలో అంత ప్రేమతో నిండిన వాతావరణాన్ని ఎన్నడూ అనుభవించలేదని సాక్షమిచ్చారు. ఆయన నామమునకే సదా స్తుతి మహిమ కల్గుగాక. మరొక తుఫాను వంటి రెండవ ఆశీర్వాదముగా మా అమ్మమ్మ మంచము పై నుండగా మా అక్క సాక్షాధారంగా క్రీస్తును నమ్మింది. సిక్కు మతాచారాలలో నిండిన తల్లి, అమ్మ, అక్క జీవితాలు క్రీస్తు విశ్వాసంలోకి మారు మానాన్నగారు చిన్న చెల్లి స్పష్టంగా గ్రహించారు. ఒక ఆదివారము చర్చికి మా నాన్నగారు చెల్లి ప్రప్రధమంగా చర్చికి వచ్చారు. ఆరోజు పాస్టరు లియన్‌గారు వాక్యము బోధించారు. వారి అనుభవసాక్షాన్ని తెలిపారు. ఆయన డాక్టర్లుకు అంతు తెలియని వ్యాదితో నుండగా వారి తల్లి క్రీస్తును నమ్మి ఆయన వాక్కుల ప్రభావంతో తన కుమారునికి స్వస్థత లభించినందున దైవసేవకు అంకితము చేయగల్గింది.

దీని ఫలితంగా పాస్టరుగా వేదిక నిలిచి దేవుడే నిజమైన రక్షకుడని చెపుప సాహసము చేస్తున్నాని చెప్పగా మా నాన్నగారు ఆశ్చర్యంతో ప్రభుని అంగీకరించారు. మేమంతా మా నానమ్మ మంచము మీద మా అంకుల్ గారింట్లో పడి యుండగా దర్శించాము. ఆమెకు ఊపిరి సరిగ్గా అందకపోవుట వల్ల బాధలో నుండి మా అమ్మను ప్రార్థించమని కోరింది. మా అమ్మ ప్రార్ధనకు నిలువగానే మా నానమ్మ ఏడ్చుట కారంభించింది. మా అమ్మ ప్రార్థించి యేసు ప్రేమిస్తున్నారనియు ఆయన పరలోకంలో మంచి స్థలము సిద్దపరుస్తున్నారని వివరించు చుండగా ఆమె ముఖమంతా ప్రకాశిస్తూ ఎఱ్ఱని రంగుగా మారింది. ఆమెను ఆస్పత్రిలో చేర్చగా బంధువులంతా చేరారు. ఆమె ప్రశాంతగా ప్రభుని చేరింది. డాక్టర్లు చెప్పిన దేమనగా ఆమె కొంతకాలము జీవించగలదు కాని మరణించిందని తెల్పారు. ఆమె బాధ నుండి ప్రభువే విముక్తినిచ్చారని మేమే నమ్మాము. ఆమె ముఖంలో నెమ్మదిని ప్రశాంతత చూచాము. ఆమె క్రీస్తునందు

నిద్రించిందని మేమంతా నమ్మి స్తుతించాము. మా రక్షణ అనుభవాలన్నీ 2 నెలలో సంభవించాయి. యీ సంఘటనలాధారంగా మా నాన్నగారు, చెల్లి క్రీస్తు అనుచరులయ్యారు. మా కుటుంబమంతా క్రీస్తును సేవించువారిగా కృపకై క్రీస్తుకే ఘనత మహిమ కల్గుగాక మనస్సారా స్తుత్తిస్తున్నాము. మీకు కూడా యిట్టి ధన్యత కల్గాలని మా ప్రార్ధన. ఆమెన్.

# పూజారుల కుటుంబంలో జన్మించి క్రీస్తును ఆరాధించు విశ్వాసిగా మార్చారు.

**డాక్టరు శ్రీనివాసభట్టాచార్య, నేపాల్.**

ప్రకటన 3:20

ఇదిగో నేను తలుపువద్ద నిలుచుండి తట్టుచున్నాను. ఎవరైనను నా స్వరము విని తలుపు తీసిన యెడల నేను అతని యొద్దకు వచ్చి అతనితో నేనును, నాతో కూడ అతడును భోజనము చేయుదుము. ప్రభువు దయగల దివ్యనామముతో మీకు నా శుభాకాంక్షలు. నేను వైష్ణవ భట్టాచార్యా పూజారి వంశంలో జన్మించాను. యిప్పటికీ మా తాతగారు రఘుబట్టాచార్యా శ్రీ లక్ష్మనేషస్వామి దేవస్ధానములో పూజారిగా పని చేస్తున్నారు. పొన్యాగలత్తూర్ ప్రాంతంలో మా పేర్లు అందరికి తెలుసు. కన్నులుండి చూచలేని, చెవులుండి వినలేని ముక్కు వుండి వాసన చూడలేని, చేతులుండి తాకలేని, కాళ్ళుండి నడవలేని దేవుళ్ళనే మా తరము వారంతా సేవించగా నేను జీవముగల క్రీస్తు కృపలో ప్రభు క్రీస్తు కై భట్టా చార్యుడనయ్యాను. నా బాల్యంలో 6 సంవత్సరాల వయస్సులోనె జంధ్యము వేయాగా గాయత్రి దీక్ష, ఓంభూహు, ఓంభూహ, ఓం సుభాగ, ఓం మహా, ఓం జనగా, ఓం లెపకా, ఓం సత్యం, ఓం ధాతు సర్వధరినమ్, ఓం బార్చు, ఓం దేవస్తిమగం, ఓం దివ్యయోగనమ, ఓం ప్రత్యుధాయ, ఓం జ్యోతిరకసం, ఓం అమర్తవరము, ఓం భూరోజసరం. యీ రీతిగా జాపాలన్నీ వల్లించే వేదము నేర్పు ఆశ్రమముకై వెళ్ళి చదివాను. బాల్యం నుండి ఋగ్వేదము, యజర్వేదం, సామవేదము, అధర్మణవేదము నాలాయిరామ్ లిజ్య ప్రభువంతా యితి హాసాలు పురాణ రామయణము, మహాభారతము, భగవద్గీత యివన్నీ చదివాను. గ్రాంధిక భాషలో సంస్కృతలంలో ఎన్నో విద్యలు నేర్చుకోగల్గాను. దక్షిణ భారత దేశంలో నేర్చుకోగల చదువు పూర్తయిన వెంటనె ఉద్తర దేశానికి బయలుదేరాను.

డాక్టరేటు చదువుకై బెనారస్ విశ్వవిద్యాలయంలో చేరాను. ప్రముఖ గ్రంథంలో పి.హెచ్.డి. పొందాను. నేను ఆ విద్యాభ్యాస సమయంలోనె బాబ్రీ మసీదు గొడవలు రేగాయి. అది అయెధ్యాలో జరిగింది. నేను భట్టాచార్యుడిగా నుండి, హిందూ విశ్వవిద్యాలయంలో రెండు డిగ్రీలు సంపాదనలోనున్నాను. నన్ను ఆర్.ఎస్.ఎస్. యువజన లీడరుగా నియమించారు. దీని ఉద్దేశ్యాలన్నీ విదేశీయుల మతాన్ని ఆపియేవాలి. క్రీస్తును గూర్చి ప్రకటించరాదు. నిరోధించేపని చేస్తుంది. మహమద్దీయులు మసీదును పడగొట్టాలనె తీవ్ర ప్రయత్నాలుండేవి. నేను స్వయంగా ఫ్రాన్స్ వెళ్ళి డైనమెట్ బాంబును పెట్టాను. అదే యిండియా తెచ్చి మసీదులో సమాధి వద్ద కంప్యూటరు సహాయంతో అమర్చాను. మమ్ములను అరికట్టాలని ప్రయత్నించిన వారి చేతులు కాళ్ళు నరికేసాము. తలలనను కూడ ఆఖండించి చిత్రహింసలపాలు చేయగా 3000 మంది శవాలు సయూర్ నదిలో పడవేసాము. దీనిని బట్టి హిందూ మతాచారాల పట్ల అతి భక్తి శ్రద్ధలు పాటించాను. ఆ తర్వాత లైబ్రరీలో రీసెర్చ్ పని కొనసాగించాను. నా కోర్సులో ముగించవలసిన అంశమేమనగా "ఒక వ్యఇక్త మరణించాక దేవుని రాజ్యాన్ని చేరు విధమేమి"?. ఒక వ్యక్తి బ్రహ్మపథాన్ని లేక సివాన్ నిర్యాణ పథాన్ని అనుసరిస్తూ దైవ రాజ్యాన్ని చేరగలదు. ఆ సమయంలో ఒక వృద్ధ సన్యాసి మా లైబ్రరీలో కలిసాదు. ఆశ్చర్యంగా ఆయన న్ను సమింపించినన్ను పలకరించాడు. ఆయనకు పొడవైన జుట్టుంది. పొడవైన గడ్డముంది. అతి సాసాన్యమైన వస్త్రాలు ధరించాడు. నా చేతికొక చిన్న కరపత్రాన్నిచ్చి వెళ్ళి పోయాడు. ఆయన ఎవరో నాకు తెలియదు. పోనీ ఎందుకు వచ్చడో కూడా అర్ధము కాలేదు. ఆ కాగితము మీద యెహాను 3:16 అని వ్రాసింది. దేవుడ లోకమును ఎంతో ప్రేమించెను. కాగా తన అద్వితియ కుమరుని యందు విశ్వసించువాడు. నశింపక నిత్య జీవాన్ని పొందుతాడు. ఎందుకో నా హృదయంలో అతి తీవ్రమైన ప్రకంపా స్పందన ఆరంభమైంది. నాకు క్రీస్తుతో అనుభవం కల్గిన తర్వాత చదివిన వాక్యభాగంలో యెహాను 1వ అధ్యాయములో వాక్యములో జీవమున్నదనే సత్యము గ్రహించగలము. నేను అనేక మంది గురుజీలనన్వేషించాను. ఆ అద్వితీయ కుమరాఎడెవరు? ఇంకెవరు? కృష్ణపరమాత్ముడు లేదా రామ పరమాత్ముడే కదా! అన్నారు. యేసే ఆ అద్వితీయ కుమారుడని ఎవరూ నాకు చెప్పలేకపోయారు. ఒక నెల రోజులుగా నిజాన్ని తెలిసికోవాలను చాల వెదికాను. ఒక రోజు నా గది వరండాలో తిరుగుచూ అ సాధువిచ్చిన కాగితసారాంశాఇన్న చదివే కొలదీ నా కన్నీళ్ళు ఆగలేదు. చాల దుఃఖము ఆవరించగా నా శ్లోకం

చదువుకున్నాది వల్లించుకున్నాను. అ ద్వితీయ కుమారుని గూర్చి వ్రాసిన వాక్యము బైబీలు క్రీస్తునుద్దేశించినవని నమ్మాను. నేను చనిపోతే యీ అద్వితీయ కుమరుని మాత్రమెనమ్మాలని ఆశించాను. ఆయనకే నా సర్వమూ అర్పిందలిచాను. అంతలో నా పరీక్షలు, నా డాక్టరేటు పేపర్లు సిద్ధపర్చుకున్నాఉ. నాకు ఫలితమురాగా రెండు డాక్టరేటు డిగ్రీలలో క్రీస్తు ప్రభుని కృపవల్ల యిండియాలోనె ప్రధముడిగా విజేతగా నిలిచాను. నన్ను ఢిల్లీ వారు ప్రెసిడెంట్ స్వయంగా అందించే గోల్డ్ మెడల్కై నన్ను సిద్ధపరిచారు. పార్లమెంటులో ప్రముఖుల సమక్షంలో యీ సన్మానము నిర్వహించాను. యివన్నీ నాకు నిజమైన ఆనందాన్నందించలేదు. నేపాలులో అధిక సంపన్న కుటుంబంలో జన్మించాను. రాయల్ పెంపకములో 13 ఏనుగులు పెంచుతాము. 108 దైవపూజలు చేయు దేవాలయాలు మా ఆధీనంలో నున్నాయి. మేమంతా ముఖ్య పూజారులము. ఎన్నో డిగ్రీలు ఘనతలున్నాయి. శాంతి లేక హృదయం శూన్యంగా ఉంది. ఒక వ్యక్తి సర్వలోకాన్ని సంపాదించుకొని తన ప్రాణాన్ని పోగొట్టుకుంటే ఏమిలాభము? నా హృదయంలో అశాంతి, శాన్యతతో మద్రాసు చేరదలిచాను. అప్పటికి యేసును రక్షకునిగా లోకంలో శాంతి ప్రధాత, ప్రపంచ పాప విమోచకుడు నాకు తెలియదు. గంగా కావేరీ ఎక్స్‌ప్రెక్స్ రైలు టికెట్టు కొన్నాను. దారిలో మధ్యప్రదేశ్ దాటాను.

ఆ మార్గమంతా యెహాను 3:16 వచనాన్నే మాట్లాడినట్లుగా ఆ వాక్యము ధ్యానించమని తెల్పిన భావం కల్గింది. ఏదో ఒకసర్వం నన్ను ఆ మధ్యప్రదేశ్‌లో మార్గమధ్యలో దిగిపోవాలి ప్రయాణమును ఆపాలనే ప్రోత్భలం కల్గింది. నాకా ప్రాంతంలో ఎవరూ తెలిసినవారుగానీ, బంధువులుగానీ లేరు. నేను లక్ష్య పెట్టరాదని తలంచిన కొలదీ నాలో భారము పెరిగింది. నేను తెగించి రైలు దిగాను. కొన్ని నిమిషాల్లో రైలు సాగిపోయింది. నేను ఒక్కడినే ప్లాటుఫారం పై మిగిలియున్నాను. దైవశక్తి నడిపింపు ప్రభావము చాల గొప్పది. మరలా నాకొక మెల్లని మృధుర స్వరాలే విన్పించింది. “నీవు తిన్నగా నడిచి వెళ్ళు”. యీ రీతిగా సాగిపోగా 3 మైళ్ళ ప్రయాణము చేయగా భారత్‌పూర్ అనే గ్రామము చేరాను. అది జబల్‌పూర్ సిటీ ప్రాంతంలో ఉంది. ఆ ప్రాంతంలో సిమెంటుతో చేయబడిన ఆర్చివంటి కట్టడము కన్పించింది. నేను చూచిన వ్యక్తిని గమనించి అవాక్కయ్యాను. నేను చదివిన ప్రాంతం నుండి 800 కి.మీ దూరంలో నున్న సన్యాసి ఎవరో కాదు, ఒకరోజు లైబ్రరీలో పొడవైన గడ్డము,

జుట్టులో నా చేతిలో యెహోను 3:16 వాక్యంతో నున్న కాగితమందించిన అసలు వ్యఇక్తని చూచాను. ఆయన నా పై అప్యాయంగా చేతూలుంచి ఆహ్వానించాడు. “బాబూ, నీవు వెదికే నిజమైన సజీవుడగు దేవుడు ఎవరోకాదు అ ద్వితీయ కుమారుడు యేసుక్రీస్తు మాత్రమేనని నమ్ము. ఆయన కొరకే నీ అన్వేషణ అని నేను గ్రహించాను. నిన్ను ఆయన ప్రేమిస్తున్నారు. నీ పాపలన్నీ రూపుమాపి క్షమించుటకే ఈ లోకానిని వచ్చారు. నీకు నూతన జీవిత ఏ మాత్రమూ నిబ్బరంగా నిలువలేకపోయాను. నేను చూస్తున్న వ్యక్తి సాధారణమైనవాడు చాల వృద్ధుడు. ఆయన ఆకృతి తేజోమయమై ప్రభుని శక్తితో నిండి వుంది. సువార్తను సూటిగా బోధిస్తున్నాడు. నాకెందుకో గర్వము అహంకారాన్ని వదులుకొని ఆయన మాటలకు లొగిపోయాను. నన్ను ఆయన మరొక ప్రాంతానికి తీసికొని వెళ్ళాడు. ఆ స్థలము పేరు బిడాఘర్. ఆ ప్రాంతంలో నర్మదా నది అతి వేగంగా పరవళ్ళు త్రొక్కుతూ ప్రవహించు చోటు. ఆనదిని దాటి చాల నిర్మానుష ప్రాంతం చేరాము. ఆ తర్వాత అడవి ప్రాంతంలో చిన్న గృహవంటి నివాసానికి నన్ను తోడ్కోని వెళ్ళగా మౌనంగా వెంబడించాను, నేను అతి కష్టము మీద గుహలోనికి ప్రవేశింపగా నాకాయన క్రీస్తు సువార్తను అతి స్పష్టంగా వివరించాడు.

అతి కష్టములో చిన్న గుహలో ఆ వృద్ధుడు మోకరించి, బైబీలు తెరిచి ప్రసంగించుట కారంభించాడు. క్రీస్తు ఔనత్యాన్ని, అద్వితీయ దేవుడు క్రీస్తేనని, దేవుడే సృష్టికర్త, భూమి, ఆకాశము, సముద్రాలు నదులు జంతువులు సమస్త జీవరాసులను సృష్టించాడని తెల్పాడు. ఆది మానవుడు పాపములో ప్రవేశించటు, క్రీస్తు ఈ లోకానికి వచ్చిన అవసరత, వింతైన కన్యక జన్మము బోధించిన సూక్తులు, సిలువ మరణ పునరుద్ధానము, ఆయన శక్తిలో శిష్యుల సేవా వివరాలన్నీ తెల్పాడు. నీనీ విరాలీన్న విన్న తర్వాత నాలో నున్న ప్రశన్నను వివరించాను. ముక్కోటి దేవుతలు మా హిందూ మతంలో నుండగా, ఎవరూ పాప ప్రాయశ్చితం కొరకు మరణించలేదు కదా! అని నాలో నేను ఆలోచించాను. హిందూవులు మత గ్రంథంలో సామవేదంలో ప్రతి వ్యక్తి పాపి గనుక ప్రతి వ్యక్తి రక్తంలో పవిత్రీకరణ పొందాలి. అప్పుడే దైవరాజ్యవారసులు కాగలరు. క్రీస్తు రక్తము చిందించి పాపాల వియోచనకై త్యాగం చేసి ప్రాణంపెట్టారు. నా హృదయాన్ని దేవునికి సమర్పించి వినయంగా దుఃఖంతో ప్రార్థించి ప్రభువా నేను నా పాపాలకై చాల చింతిస్తున్నాను. నేను నా హృదయాన్ని తెరిచి ఉన్నపాటున నిన్ను చేరాను. నా పాలకై నీ కాళ్ళు చేతులలో మేకులు దించారు. నా తలంపులలో పాపలకై

తలలో ముళ్ళ కిరీటము ధరించాము. నా పాపములకై ప్రక్కలో బళ్ళెం పోట్లు భరించాము. నన్ను దయతో క్షమించు నాకు నీరిక్షణనిచ్చి నీ బిడ్డగా నన్ను మర్చుకో ఈ రీతిగా ప్రార్థించాను. క్రీస్తు దయగలవాడు. బైబీలులో వ్రాయబడిన రీతిగా అతిక్రమములను దాచిపెట్టువాడు వర్ధిల్లడుగానీ ఒప్పుకొని విడచి పెట&ఇటనపుడే కాని కరం పొందగలము. యీ సత్యాన్ని నమ్మాను. నా బాల్యము నుండి చేసిన పాపాలను బట్టి పశ్చాత్తాప పడ్డాను. ప్రభువు నా ప్రార్ధనాలన్నీ ఆలకించి అంగీకరించారు.

ప్రకటన 3:20

"ఇదిగో నేను తలుపు యొద్ద నిలిచి తట్టుచున్నాను. ఎవరైనా నా స్వరము వని తలుపు తీసిన యెడల వారితో సహవాసము చేస్తాను. కలిసి భోజనము చేస్తానన్న వాగ్దానమును నమ్మాను. ఎందుకనగా ఆయన తన బిడ్డలుగా స్వీకరించాలని కోరుకొని మాత్రమే మన హృదయ ద్వారాన్ని తట్టుట జరుగుతుంది. అంతేకాదు నిత్య రాజ్యావారసులుగా చేస్తారు. సైతాను తలుపు తట్టదు . చిన్న సందు దొరికితే మనలోకి దూరిపోయి మనల్ని నాశనము చేసి దేవుని సన్నిధి నుండి దూరపరచగలదు. దేవుని బిడ్డగా క్రీస్తు రక్షించుకున్న తర్వాత కూడా దాగిన పాపాలను నాకు స్పష్టంగా చూపించారు. నేను ఒప్పుకొని విడిచిపెట్టి పరిపూర్ణ శాంతిని పొందాను. నేను ఆవృద్ధుని సహవాసంలో రెండు నెలలు గడిపాను. మేమిద్దరంము కలసి వినయంగా మోకరించి ప్రార్థించేవారము. వాక్యధాన్యంతో చాల ఆనందించి పరవశించేవారము. ఆ తర్వాత నన్ను నర్మదా నదీతీరానికి తొడ్కోని వెళ్ళి నీటి బాప్తీస్మమిచ్చారు. ఆ వృద్ధుడు యేసు నామంలో తండ్రి కుమార పరిశుద్ధాత్మ పేర పరిశుద్ధాత్మ సన్నిధి అనుభవించు అవకాశము నాకు నూతనానుభవం. ఆరోజు అనుభవం మరపురానిది, విలవైనది. నూనెతో నా తలను అంటియున్నాడు. నా శత్రువలు యెదుట నాకు భోజనము సిద్ధపర్చువాడు యేసే. కృపా క్షమాలు మనల్ని వెంబడిస్తాయి, ఇక నిరంతరము యేసు మందిరములో నివసించు యెగ్యత ప్రభువిస్తారు. నేను క్రీస్తుతో ఆయన సోత్తుగా స్థిరపడిన తర్వాత ఆ విశ్వాసి వృద్ధుడు నాతో చెప్పిన దేమనగా నీవిప్పుడు యూదా ప్రాంతం చేరావు, సమలియ మొదలు భూదిగంతాల అంచులకు చేరి సాక్షిగా జీవించాలని దేవుని చెత్తమైయున్నదని తెల్పారు.

సమరయ ప్రాంతమనగా నా స్వంత ప్రాంతము, సమాజము నేను నా ప్రాంతమైన నేపాలులో క్రైస్తవ విశ్వాసిగా నిలిచి జీవించాలని నిర్ణయించుకున్నాను.

నేను యిల్లు చేరేసరికి నేను క్రైస్తవుడునగుటకు యిష్టపడనందున నా తండ్రి నన్ను యింటిలోనికి ఆహ్వానించలేదు. "నేను నిన్ను ఉన్నత విద్యనభ్యసించుటకు గొప్ప స్థానాన్ని విశ్వవిద్యాలయంలో పొందాలని ఆశించాను. ప్రెసిడెంటు సమక్షములో గొప్ప ఘనతను, రెండు బంగారు పథకాల్ని, సంపాదించావు. తిరిగి యిల్లు చేరేసరికి, బహిష్కరించదగిన పేదవానిగా అంటరాని వాడిగా నీవు నలిచావు. ఏమయింది? నిన్ను పవిత్ర పర్చుకొని మాత్రమే నా యింటితలో అడుగుపెట్టాలి తెలిసిందా అని ఆగ్రహాంతో గంగా జాలాన్ని నా పై ప్రోక్షించాడు.

నా బాహ్యా శరీరము శుద్ధి కావచ్చుగానీ, నా అంతరంగ భావాలు అపవిత్రత ఎవరికి తెలుస్తుంది? నా కొరకు దొడ్డిదారిలో నుండి పూజచేయు పూజారుల వద్ద ఆవు మాత్రమును సీసాలో తెచ్చి నాకు త్రాగుటకు బలవంతము చేసారు. మా నాన్న మా యింటిలో చంధశాసనుడు. ఆయన మాట వేదవాక్కు ఎవరూ ఎదిరించలేరు. ఆయన మాట వ్యతిరేకించి అగౌరపర్చుట సమించలేడని తెలిసి, నేను విధేయత చూపాను. నేను మౌనంగా నాతో తలంచిన దేమనగా "యేసు రక్తంలో విజయమున్నది". యిదే మాట పదేపదే ఉచ్చరిస్తూ మౌనంగా త్రాగేసాను. అపుడే నా తండ్రి యింటిలో ప్రవేశింపగల్గాను. నేను మెల్లగా యిల్లు వదలి నేపాలు క్రైస్తవ చర్చికి వెళ్ళిపోతానని చాల భయపడ్డారు. రెండు లేదా మూడుసార్లు వారు భయపడినట్లే చాటుగా విశ్వాసమందిరాలకు వెళ్ళాను. యీ వివరాలు తెలిసకున్న మా నాన్న వెంటనే నాకు చాల పని అప్పగించి నన్ను చాల బిజీగా ఉండే రీతిగా నిలిపాడు. ఆయన పూజారి ధర్మ చేసే విగ్రహాలన్నీ శుభ్ర పరిచే పనినిచ్చాడు.

ప్రతి పనిని కూడ ఆమా నాన్న మాటకు విధేయత చూపుచూ, యేసు రక్తంనకే విజయమని ధ్యానిస్తూ చేయసాగాను. ఒక రాత్రి ఆ దేవాయలయంలో ఒక రాత్రింతా నిర్భందంగా ఉంచేసాడు. నేను శుభ్రపరిచి పరిచర్య చేయు దేవాలయాలన్నీ అతి ప్రాచీనమనైనవి కనీసము 2లేక 3వేల సంవత్సరాల క్రితము నిర్మించబడినవి. ఆ దేవాలయ ఆరంభము మూల సరపాగ్రహ నుండి దాదాపు 3 కిమీ దూరం ప్రయాణం చేయవలసివచ్చేది. దానిపై కప్పు 1లేక 2 వందల అడుగులు ఎత్తుగా నిర్మించబడిన చీకటిగా నిలిచిన కట్టడము ఎలక్ట్రీసిటీ వసతి లేదు. పాములు తేళ్ళు సంచారం చేయు ప్రాంతముగా నిలిచింది. కొన్ని రోజులుగా సరియైన ఆహారము లేదు, సరియైన వస్త్రాలు ధరించే స్థితి లేదు. ఆ పరిస్థితులలో నేను నమ్మిన నా క్రీస్తుపట్ల ప్రేమతో

వినయంతో మోకరించి ప్రార్థించేవాడిని. ప్రభువా ఈ పరిస్థితులన్నీ నీ చిత్తము లేకుండా సంభవించనేరవు. నీవే కారణముతో నన్నీ చీకటి నిలయంలో నివసించుటకు అనుమతించావో నాకు తెలియదు. నీ నామ ఘనత కొరకు నిన్ను ప్రచురించుటకై నన్ను పయోగించుకొనంది.

కీర్తనలు 116:12

యెహోవా నాకు చేసిన ఉపకారములన్నిటికి నేనాయన కేమి చెల్లింతును? రక్షణ పాత్రను చేతపుచ్చుకొని యెహోవా నామమున ప్రార్థన చెసెదను. నాకింత రక్షణానందం కల్గించిన క్రీస్తు నామాన్ని పిలుచుకొని నేను దావీదు వలె కృతజ్ఞతార్పణ చెల్లించాలని ఆశించాను. అది ప్రజల సమక్షములో అందించాలని కోరాను. ఆరోజు ఉదయాన్నే 60 మంది భట్టాచార్యులు దేవాలయ ద్వారాలు తెరచి వారి పూజలు చేయుటకై విచ్చేసారు. నేను ఆత్మాభిషేకంలో నింపబడి పరిశుద్ధాత్మ అగ్ని నాలో తీవ్రంగా రగిలిపోగా "రండి, దేవుని గూర్చి మీ వేదాలన్నీ యేమి చెపుచున్నాయో తెలుపండి. హిందూ దేవతలలో నిజమైన దేవుడెవరో తెల్పండి. దేవుని కుండవలసిన గుణలక్షణాలు హిందూ శాస్త్రాలలో ఏమని వుందో తెలుపగలరా? దేవుని రాజ్య వారసులగుటకు ఏం చేయాలో తెలుపగలరా? మానవాళికి రక్షణ సంపాదించగలవారెవరు? ఉదాహరణకు ఓం శ్రీ బ్రహ్మపుత్రాయ నమహ! అనగానేమి? నేను ఆరాధించేది. అద్వితీయ కుమారుడనియే అర్థము కదా! ఆ ద్వితీయ కుమారుడెవరు?

ఆయన ఎవరో కాదు ప్రభువై యేసుక్రీస్తు. ఒమ్ శ్రీమార్తనమహ! పరిశుద్ధాత్మ దేవా నిన్ను ఆరాధిస్తున్నాను. అసలు పరిశుద్ధాత్మ దేవుడెవరు? ఆయనే యేసుక్రీస్తు ప్రభువు. ఓమ్ శ్రీ కన్నిసుతాయెహనమహ! అనగ ప్రభువు కణ్యక ద్వారా జన్మించినవాడు. ఓమ్ విధిష్టాయహనమహ! చేయబడిన ప్రభుని నేను ఆరాధిస్తున్నాను. ఓ శ్రీ ద్రిక్టల అరుదాయుక నమహద్రిపొంధమార్పల్ శులాధల్ ఎవరైతే Om Shri panchkayakka namaha పంచగాయాలు మానవళి కోసం భరించారు. శిలుధాయల్ బాలియనవారె, ఉంచామ నాన్నామక్షరికునెన్ Om Sri vriksh shela arude yaka ma varsha pondhamarhel shrlatil కల్వవి సిలువ నొందిన ప్రభువెవరు? యీ వివరాలన్నీ క్రీస్తు యేసు ప్రభునకే చెందును. మన దేవుడు సజీవుడు. జీవము లేనివాడు కాదు. మెస్సియగా ఈ లోకానికి వచ్చినవాడు యేసుక్రీస్తే. ఆయన సువార్త బోధించాడు. సైతాను శక్తులను పారద్రోలాడు. రోగులను స్వస్థపర్చాడు.

అనేకులకు రక్షణ ప్రసాదించుటకై చనిపోయి సిలువలో మరణించాడు. పాతి పెట్టబడి మట్టిగా మార్చబడలేదుగానీ Om Shri mri thyee naya namaha అర్థమేమనగా ఆ ప్రభువు పునరుద్ధానుండగా భూమి నుండి తిరిగి లేచిన వ్యక్తినే పూజిస్తున్నాము. ప్రభువు కృపలో బట్టాచార్యులలో 13 మంది వెంటనే క్రీస్తును నమ్మాను. వారిలో 6మంది బాప్తిస్మలు తీసికొన్నారు. ఈనాడు వారంతా శక్తిగల విశ్వాసులుగా సువార్త బోదిస్తున్నారు. ఆయన మహిమార్థమే ఈ గొప్ప అనుభవాలన్నీ జరిగాయి. ఈ రీతిగా 6నెలలుగా దేవాలయంలోనె నివసించాను. ఈ లోగా ఆర్.ఎస్.ఎస్ బి.జే.పి.వారు, శివసేన మొదలకు హిందూ సంస్థల వారంతా ఉగ్రలై నాపై విరుచుకుపడ్డారు. నా కొరకు నేపాలు వచ్చారు. నన్ను నన్ను దేవాలయం నుండి బయటకు లాగి దయలేకుండా అతి దారుణంగా హింసించి నా చేతులు విరుగగొట్టరు. నేడు నాకున్న చేయి సహజమైనదికాదు. నా చేతిలో 16 స్క్రూలు బిగించారు. స్టీలు బ్లేడులు అమర్చారు. కుత్రిమమైన ఔడు చేతులతో జీవిస్తున్నాను. జనులు మిమ్ములను హింసించి, మీ మీద చెడ్డ మాటలు పలుకునపుడెల్లా మీరు ధన్యులు అని క్రీస్తు తెల్పారు. చేతులు గాయపర్చుటతోపాటుగా నన్ను రోడ్డుపైకి ఈడ్చారు. యాసిడ్ నాపై పోసి మండేరీతిగా బాధించారు. నా తల్లిదండ్రులు నన్ను వెలివేసి తరిమికొట్టారు. వారి జీవనానికి నేను ప్రమాదకరంగా మారాను. నా స్వంతవారి దూషణ నన్ను వింతగా ఆశ్చర్యపర్చి చాల దుఃఖపర్చింది. నా స్వకీయులు, నా సమాజము, స్నేహితులు, నా ఊరివారంతా చాల బాధపర్చగా నేను ఏమీ చేయలేక నిస్సహాయస్థితిలో మోకరించి ప్రభువుని ప్రార్థించాను.

" ప్రభువా, నా యీ దీనస్థితిలో నీవు నన్నేమి చేయాలని కోరుచున్నారో తెలుపండి". వెంటనే దేవుని వాగ్ధానాలను జ్ఞాపకము చేసారు. శ్రమలోఎ నాకు మొఱ్ఱపెట్టుము. నేను నిన్ను విడిపిస్తాను. నీవు నన్ను ఘనపర్చగలవు. క్రీస్తు సాక్షిగా నుండమన్న స్థలాలో యూదయ, సమరయ ప్రాంతాలన్నీ సంపూర్ణమయ్యాఇ గనుక భూదిగంతాలకు వెళ్ళి సాక్షిగా జీవించాలన్న మాట నెరవేరనుందని దేవుని స్తుతించగల్గాను. ఆయన చిత్తాన్ని నెరవేర్చుటలో చాల సంతోషించాగల్గాను, "నీవు నీ పరిధిదాటి బయట ప్రపంచములో కడుగిడినపుడు నేను నిన్ను విడువలను ఎడబాయమను. నీకు తోడుగా నేనుంటాను. భయపడకని అభయమిచ్చి ధైర్యపర్చారు. నేను మరియెక్క వాక్యాధారమైన స్థిరతగల ఆజ్ఞకై కనిపెట్టాను.

"ఆయనలో జీవముండెను".

యోహాను 1:5,12

ఆ జీవము మనుష్యులకు వెలుగై యుండెను. నన్ను ఎందరంగీకరించాలో వారికందరికీ అనగా తన నామమునందు విశ్వాసించిన వారికి దేవుని పిల్లలనుటకు ఆయన అధికారము అనుగ్రహించెను. దీనిని బట్టి వెలుగైన క్రీస్తు పిల్లలలో ఒకనిగా ఎంచుకన్నాను. ఈ వాక్యాలధారంగా నేను దేవునికి ప్రియమైన బిడ్డనని నిబ్బరము గలవాడనై ముందుకు ధైర్యంగా విశ్వాసంతో అడుగుపెట్టాను. మొదటిగా నేపాలులో విశ్వాస గృహాన్ని చేరాను. నా దగ్గర సొమ్మూ లేదు. బొంబాయి ప్రయాణించుటకు నాకు విమాన ప్రయాణమునకై టికెట్టు ప్రభువే సమకూర్చారు. నా శరీరములో నున్న విరిగిన భాగాలకై వైద్యమునకు ప్రధమ చికిత్సతతో పాటు ప్రముఖ ఆస్పత్రిలో వైద్యసేవలు పొంఆను. పూర్తిగా ఆరునెలలుగా చికిత్స అవసరము శారీరక శ్రములు ప్రభువు కొరకు భరించాను. తిరిగి మా ప్రాంతమైన నేపాలు చేరాను. మా యింటికి వెళ్ళి తలుపు తట్టాను. వారు నన్ను ఆహ్వానించి అంగీకరించలేదు. మరొక్కసారి తలూనాడి వెళ్ళగొట్టేసారు.

నా జీవితంలో నేనేమి చెయాలో ఏమిపాలు పడలేదు. మా ప్రాంతంలో అప్పటికే ఎన్నో మతశాఖలవారున్నారు. రోమన్ కాథలిక్కులు, యెహోవా సాక్షులు, మార్తమైట్లు, మొదలగు వారున్నారుగానీ వారందరి కన్నను తండ్రియైన దేవుడే నాకు సుపరిచితుడు, అద్వితీయ కుమారుడు, ఆదరణకర్తగా నున్న పరిశుద్ధాత్మ దేవుడే. నేను నేపాలులో నున్న మారుమూల ప్రాంతంలో నున్న గ్రామాలకు వెళ్ళి క్రీస్తు సువార్తను, నా సాక్షాన్ని ప్రకటించుటకారంభించాను. నేపాల్‌లో నన్ను బోధించవద్దని వెలివేసారు. ఆ తర్వాత టిబెట్‌కు చేరాను. అక్కడ నుండి ఉత్తర భారతదేశం పర్యటించాను. నేను ప్రస్తుతము దక్షిణభారత దేశ ప్రాంతంలో సేవలోనున్నాను. ఆ తర్వాత కన్యాకుమారి మొదలు కాశ్మీరువరకు దేవుని శుభవర్తమానము ప్రకటించు భారము ప్రభువు నాకందించాడు. భారతదేశం దాటి విదేశాలకు పర్యటించు అవకాశం కల్గింది. సింగపూరు, మలేషియా, హాంకాంగ్, ఫ్రాన్స్, స్వీడన్, జర్మనీ, యుగొస్లేవియా, ప్రాంతాలన్నీ తిరిగి క్రీస్తుకు సాక్షిగా నిలిచి దేవుని ఘనపర్చాను. ఎన్నో ప్రాంతాలు తిరిగినను నాకెన్నడూ ఆకలి దప్పిక తీర్చుకొనుటకు లోటురాలేదు. అనుదిన అవసరాలన్నీ ప్రభువే తీర్చారు. తమిళనాడు ప్రాంతం నుండి రాజస్థాన్ ప్రయాణించే

సమయంలో ఆర్.డి.డి. వారు నన్ను చుట్టుముట్టి నాకున్న సమస్తమూ దోచుకున్నారు. ఆర్.ఎస్.ఎస్. వారి హిట్‌లిస్ట్‌లో బాధించటుకు నన్ను ఎన్నుకున్నారు. నేనీ సాక్షాన్ని వ్రాయుట ద్వారా చదువరులంతా గ్రహించవలసిన సత్యమేమనగా కల్వరిలో సిలువ శ్రమపడిన మన రక్షకుని చెంతకు మరింత చేరువగా రండి. నుదిటి మీద చేయు వేని వెనుతిరుగవద్దు. అట్టి వారు దైవరాజ్యానికి అర్హులు కారు. దేవుని మహిమకై సేవలో ముప్పదంతలు అరువదంతలునూరంతలుగా ఫలించుటకు ఆయనను మహిమపర్చుటకు ధైర్యముగా ముందంజ వేయండి. పౌలు చెప్పిన రీతిగా మంచి పోరాటము పోరాడితిని నా పరుగు తుదముట్టించాను. జీవకిరీటము సంసిద్ధంగా వుందని మనమంతా నిరీక్షించేవారముగా సంసిద్ధం కావాలి. నీ కిరీటము మనముందు ప్రభువుంచారు. పౌలు గతంలో క్రైస్తవులను హింసించాడు. కానీ దయతో మార్గంలో క్రీస్తు అతనిని మార్చ ఆసియా సంఘాలలో సేవకు సిద్దపర్చి పరలోకంలో నీతి కిరీటంకై అనేకులను సిద్ధపర్చాడు. క్రీస్తును నమ్మి బాప్తస్మం పొందిన చాలు. ప్రభువే ఆత్మవరాలతో అభిషేకించి దీవిస్తారు. నా సుదీర్ఘ సాక్షమును బట్టి నీ హృదయం స్పందించింది? క్రీస్తు కొరకు క్రీస్తు సంఘం కొరకు నీవేమి చేయదలిచావు? నీ ధనమ ఉసమయము తలాంతులనర్పించుటకై సంసిద్ధమా? నీవు క్రీస్తు కొరకు సేవ చేయుటకుఏ పని రూపంలో అంకితమవ్వాలిన నిర్ణయించుకున్నావు? మీరు ఆత్మీయ సహాయానికై యీ క్రింది వెబ్‌సైట్ ద్వారా సంప్రదించండి, ప్రార్ధించండి. ప్రభువు దీవెన అందరితోనుండుగాక. ఆమెన్.

e-mail : email@gospelmi.org - www. gospelmi.org.

# చారిత్రాత్మక ముస్లిం జాతి నుండి నిజరక్షకుడు క్రీస్తేనని తెలిసికొని వెంబడించాను.

**ఇమామ్ బక్స్‌చావా, పర్షా**

ప్రకటన 13:7

"ప్రతి వంశము మీదను ప్రతి ప్రజల మిదను ఆయా భాషలు మాటాలాడువారి మీదను ప్రతిజనము మీదను అధికారము దానికియ్యబడును"? వీరే గొప్ప సమూహముగా కనబడి తెల్లని వస్త్రములు ధరించుకొని సింహాసనా సీనుడైననూ దేవునికి గొఱ్ఱెపిల్లకు మా రక్షణకై స్తోత్తమని ఎలుగెత్తి చెప్పిరి. నా పేరు ఇమామ్ బక్స్‌చావా. ముస్లిం సంతతిలో నుండి జన్మించాను. చాల గొప్ప చారిత్రాత్తక కథలున్న వంశములో నుండి వచ్చి క్రీస్తే రక్షకునిగా అంగీకరించాను. ప్రకటన గ్రంథంలో అన్ని జాతులవారు, ప్రతిజనము, విభిన్న భాసలు మాట్లాడువారు నిత్యత్వంలో స్తుతించుటకై పిలువబడుదరన్న సత్యాన్ని నమ్ముచున్నాను. ముందుగా నా తరము వారి జీవితాన్ని వివరించి నా సాక్షం వివరించదలచాను.

1295 నుండి 1315 ఎ.డి వరకు అల్లావుద్దీన్ ఖిల్జీయులు హిందూ దేశాన్ని పాలించారు. రెండవ అలగ్జాండరుగా చాల మార్పులు తెచ్చారు. హిందూ దేశాన్ని జయించాడు. అతను గుజరాతీను ఆక్రమించుకొని ఆ రాజును చంపి, అతని భార్య కమల్‌కున్‌వార్‌ను స్వీకరించాడు. ప్రతి వ్యక్తిని ముస్లిం మతంలోనికి మార్చాలనే తపనతో నుండేవాడు. మరణం తప్పించుకోవాలని చాల మంది ముస్లిం మతాన్ని అంగీకరించునట్లు నటించేవారు. లోలోపల హిందువుగానె ఉండేవారు. ఈ రోజుల్లో పర్షియా (Iran) ఇరాన్ నుండి ఒక తెగ కలిసారు. సింద్, పంజాబ్ వారిని కలుపుకున్నారు. అంతలో పార్సీ రాజు (Anoushekkham) అనోవ్‌షేషన్ జ్ఞానార్జన గలవాడై యితర మతాలలో విశ్వాసమెట్లుండునో తెలిసికొనదలచాడు. చాల సంస్కృతములో నున్న మత గ్రంథాలు తర్జుమా చేయించాడు. దీని వల్ల పర్షాలో (Advita) అద్వీత అనే ప్రిన్సిపల్స్ వెలసాయి. ఆ తర్వాత ముస్లిము జాతివారు పర్షా వారిని ముస్లిములుగా మార్చారు. చాలమంది ఆలి అల్లాహిని నమ్ముచూ, మహమద్ అల్లుడు దేవుని అవతారమని నమ్మారు. ఇండియాకు వచ్చి ఆలీకి అనుచరులుగా

విష్ణువు తొమ్మిది అవతారాలలో ఒకటన్నాడు. ఈ ఆలి అల్లాహి మతంవారు పర్షా, టర్కీ అరేబియా, దిగుప్త ఆఫ్గనిస్థాన్ ప్రబలింది. ఆలి అనుచరులు యీ నమ్మకం వారు విష్ణువు యొక్క పదవ అవతారమని, కలంకి అవతారమని (Nikalnki) నికళంకి అని పేరు పెట్టారు. (Satpanthi) శల్ వంటివారు ఆరోజుల్లో హింసించబడ్డారు. ఆ రోజుల్లో పర్షాలో వ్యాపారస్తులను "క్వాజాస్" పర్షన్ భాషలో పిలిచేవారు. ఆ ప్రాంతపు వారు ఉచ్చరించుటలో కష్టం తోచగా ఖోజా (khoja) అని పిలిచేవారు. ఆలీ అనుచరులు చివరకు ముంబాయి చేరారు. ఖజావారు సింధివారు మస్కట్ అరేబియా, పర్షా, బెహరాన్ మొదలగు ప్రాంతాలకు విస్తరించారు. వ్యాపారరీత్యా కలకత్తా, రంగూన్, చైనా, జపాన్ చేరారు. వీరు మాత్రం కోటీశ్వరులయ్యారు. మిగిలిన వారంతా పేదవారిగా నిలిచారు.

కొందరు సుఫిస్ ప్రజలు ఇరాన్ నుండి ఖోఖోజాస్, సత్‌పాత్ (Sat Paith) గూర్చి తెలియజెప్పగా ఆచారాలన్నీ నేర్పారు. వారిని బాబాలని పిలిచేవారు. పర్షియన్ భాషలో బాబాలని పేను చివరకు మా యింటి పేరు (Bawa) బావాగా మారింది. మా పూర్వికులంతా పర్షా నుండి మతం ప్రచారం చేయు ప్రధానులుగా నుండేవారు. మొదట్లో జామ్‌నగర్ కథియా వాడ్‌లో నుండి ఆ ప్రాంతం ముంబాయి చేరారు.నేను ముంబాయి చేరి ఇంగ్లీషు నేర్చుకున్నాను. యింటిలో పర్షన్ భాష మాట్లాడేవారము. స్కూల్లో గుజరాతి భాష నేర్చుకున్నాము. నా బాల్యం నుండి మత సంబంధమైన విషయాలు నేర్చుకోవాలనే ఆసక్తి వుండేది. బైబీలు మాత్రం అసహ్యంచుకొనేవాడిని. క్రైస్తవులను ముట్టకొనుటగానీ, వారి బైబీలు తెలిసికొనుట చాల పాపమని భావించేవాడిని. మంచి విద్యాభ్యాసంతో పాటు క్రమశిక్షణ కొరకు రోమన్ కాథలిక్కు స్కూలు కోరేవారము. నీతిబోధ చరెప్పు సమయంలో బైబీలు తెలిసికొనుటకు యిష్టత చూపేవాడిని. నీనైతే హిందూస్థాన్ రాజునైతే క్రైస్తవులను గ్రైండర్‌లో వేసి హింసించేవాడినే, నని తలంచేవాడిని. 1857 వంసవత్సరములో ముస్లిమ్ ప్రజలు క్రైస్తవులను చాల దారణంగా హింసించేవారు. విదేవీయులైన ఇంగ్లీషువారిని అవమానించేవారు. వారి పిల్లలతో బంతాట ఆడేవారు. కత్తుల మధ్య నిలిపి విన్యాసాలు చేస్తూ వినోదించేవారు. వారి గాథలన్నీ విని మనుస్సులో ఆనందించేవాడిని. మతం కోసం మంచి చేస్తున్నారని భావించేవాడిని. క్రైస్తవుల పేరు నాలుకతో ఉచ్చరిస్తే

పాపముగా భావిస్తూ చెవులు వినకుండా మూసికొనేవాడిని. నా అంతరంగంలో ఖోజా మతం దాచుకొని ఖురాన్ చదివి ఆచారాలన్ని పాటించేవాడిని. నేను పెద్దవాడినయ్యాక (Kathiawad) కాథియా వాడ్ ప్రాంతం వెళ్లి ఆ ఖోజా విశ్వాసాన్ని గూర్చి బాగా తెలిసికున్నాను. రెండు మతాల సారాంశము తెలసికొని క్రైస్తవులను ద్వేషించాను. ఆ రోజుల్లో అగాఖాన్ బంగ్లాలో ప్రసంగము చేయు యిట్లవుండేవి. ఆయన చాల ధనికు, విజ్ఞానవంతుడు. ఇరాన్ నుండి ప్రసంగించుటకై వేంచేసాడు. వివిధమతాల సారాంశాలన్నీ చాల వివరంగా తెలిసికోగల్గాను.

ఒక రోజు నేను షికారుగా విక్టోరియా గార్డెన్‌లో తిరుగుచుండగా చాల మంది జానాలు ఒక ఇంగ్లీషు ప్రాంతపు వ్యక్తి చుట్టూ చేరినట్లు గమనించాను. అది ముంబాయిలో జిజిమాతా ఉద్యానవనమంటారు. నేను ఆతృతగా వెళ్ళి చూడగా పర్షియన్ భాషలో ప్రసంగిస్తున్నాడు. నాకు వెఱ్ఱి కోపం కల్గింది. వెంటనే నీవోక గాడిదవు, అబద్దీకుడవు, ఇడియట్, దొంగ, మోసగాడివి అంటూ దూషించసాగాను. అతను దీనికి ప్రతిగా నాపై ఎదురుతిరిగినచో ఆ ప్రాంతంలో ముస్లిం వారంతా చితక బాధేవారిని తలంచాను. ఆయన చాల వృద్ధుడుగానున్నాడు. ఆయన లేచి నెమ్మదిగా నన్ను సమీపించి మాట్లాడాడు. " బాబూ, నా తెల్లని గడ్డంచూచావా? నెరసిన వెంట్రుకలు గమనించావా, నేనునీకు తాత వయస్సులో నున్న వ్యక్తిని. నీవు కాస్త సౌమ్యంగా మర్యాదగా మాట్లాడినచో నీ వయస్సు నీ స్టేటస్‌కు తగిన రీతిగా ప్రవర్తించితే బాగుండేది" అన్నాడు. అంతేకాదు నీవు చెప్పిన మాటలను బట్టి నిజంగానే నేను గాడిదను, విలువ తక్కువ గల వ్యక్తినే, నీనొక మూర్ఖుడిగా ఎంచుకున్నాను. దేవుని దృష్టిలో ఆయన నా యెడల చాల దయతో ప్రవర్తిస్తున్నారు. నా మాటల కాన్న దయగల విలువైన మాటల్ని క్రీస్తు బైబిల్లో వ్రాసారు. ఆయన మాటలు మాత్రమే మికు వివరించాలని వచ్చాను. నేను మిమ్ములను బైబిలు చదువుకోవాని ప్రాధేయపడుటకే వచ్చాను. దేవునిపట్ల ఆయన సందేశాలను గౌరవిస్తూ వాటిపై మనస్సు కేంద్రీకరించుకోండి. నాలాంటి వాని పొరపాట్లు, తప్పులు మన్నించండి. ఒక్కసారిగా ఆయన మాటలు వింటూ అవాక్కయ్యాను. అప్పటికే ఆయన ఎవరో నాకు తెలిసింది. చాల ఉన్నత విద్యనభ్యసించినవాడు, నాకు వచ్చిన భాసలైన అరాబిక్, ఉర్దూ, పర్షియన్, మరాటి, గుజరాటి, ఇంగ్లీషు భాషలలో అధిక ప్రావీణ్యము గలవాడు. నేను ఆయన ముందు

చాల తక్కువవాడిగా గ్రహించాను. ఆయనితో వాగ్వాదము పెంచు అవకాశమేమిలేదు. చేసేదేమి లేక నన్ను నేను సమర్ధించుకొనుటకై ఆదినుండి అంతము వరకు నాకు మీ వేద గ్రంథ సారామంతా తెలుసును అన్నాను. చాల సౌమ్యంగా వినయంగా ఆయనే జవాబిచ్చారు. "నేను ఈ మతగ్రంథాన్ని 33 సంవత్సరాలుగా అధ్యయనము చేస్తున్నానుగానీ, నాకు సర్వం తెలుసు అన్నభావం రాలేదు. యింకనూ నేను గ్రహించవలసిన దెంతో వుంది. నన్ను నీవు గాడిద అన్నావు. నీవంటి యవ్వనస్తుడు నన్ను గాడిద అని పిలిచినందుకు ఆనందిస్తున్నాను. కనీసం నీకు కొంచెముగా అర్ధమయింది. సరే బాబూ, నేను నిన్నోక ప్రశ్నవేయనా? ప్రభువైన యేసుక్రీస్తు సమరయ స్త్రీతో ఏమి చెప్పారు? నాకయితే సమాధానము తెలియదు గానీ, నేను పాతనిబంధన సరిగ్గా చదవలేదని ఏదో చెప్పాలికదా! అని జవాబివ్వగా నీవు గ్రహించుకోవాలి,

ఏదనగా నేను అడిగిన ప్రశ్న నూతన నిబంధనలోనె ఉంది. ఆయన మాటలకు కొద్దిగా తడబడ్డాను. నా స్నేహితులు యితర ముస్లిం సోదరులంతా ముసలివ్యక్తి నా నోరు మూయించేసాడని గ్రహించేసారు. దారిలో నా స్నేహితుడు మాత్రం నేను ఆ వ్యక్తిని ఎదుర్కొన్నానని అభినందించి చాల పోగిడాడు. ఇక నేను చాల తెలివైన వాడినని గర్వపడ్డాను. ఒక పెద్ద క్రైస్తవ స్పీకరును ఎదిరించి వాదించగల్గానన్న అతిశయము నాలో చాల రోజులు నిలిచంది. ఆ రాత్రి నాకు నిద్ర రాలేదు. నన్ను నేను చాల అతిశయంతో గర్వించి గొప్ప జ్ఞానినని భ్రమించానుగానీ, అంతరాత్మ నన్ను వేధించింది. ఎంతో జ్ఞానము గల వృద్ధుడు నాతో చాల మర్యాదగా ప్రవర్తించి అతి వినయంగా జవాబిచ్చాడు. నేను నిదించినను ఆవేశపడక సహించి భరించాడు. ఆయన గొప్పతనం ఉన్నత భావాలు కన్పిచాయి కదా! యీ లక్షణము ఉత్తమ వ్యక్తులలోనె వుంటుంది. చాల ప్రత్యేకమైన గౌరవించదగిన ఔన్నత్యము ఆ వ్యక్తిలో కన్పించాయి అని భావించాను. ఖచ్చితంగా యీ గొప్ప నడవడి అంతా క్రీస్తులో నుండి సంక్రమించి ఉంటుందా? ఎవరి సందేశాన్ని ఆయన ప్రకటిస్తున్నాడు? నాతో ఏమి చెప్పారు? కేవలము బైబిలు చదవండి అని ఉచితంగా విలువైన సలహానిచ్చాడు. మంచిమాటగా తలిస్తే పాటించాలి లేదా తిరస్కరించాలి అంతేకదా! ఒకవేళ ఆయన సలహా పాటించి బైబిలులో ఏముందో చదివితే ఏమి గ్రహించగలనో తెలిసికోవచ్చునన్న చిన్నకాంతివంతమైన ఆలోచన చీకటిలోనున్న నాకు కాంతిరేఖగా తోచింది.

బైబీలు చదవాలన్న జిజ్ఞాస నాలో చెలరేగి నన్ను చాల కలవరపెట్టింది. కనీసము బైబీలు చదువుటకు అసహ్యత కల్గిననూ దానిలో తప్పులను గ్రహించి విమర్శించాలనే కోరికతో చదువుటకు నిర్ణయించుకున్నాను. ఇక క్రైస్తవులందరినీ జ్ఞానంతో అవమాన పర్చాలన్న దృఢ సంకల్పంతో బైబీళ్ళను అమ్మే స్థలానికి బయలుదేరాను. బైబీలు సోసైటీ సెక్రటరీ నా ముందుగా వచ్చి ఆహ్వానిస్తూ " అయ్యా, నేను మీకెట్టి సహాయాన్ని చేయానలి కోరుతున్నారండీ". అంటూ అతి వినయంతో మర్యాదగా పలుకరించాడు. బొంబాయిలో ఎన్నో షాపులలో ఎన్నో పుస్తకాలు కొన్నాను గానీ, నాకిట్టి మర్యాద ఏనాడు లభించలేదు. ఆయన చూపపిన అతి మర్యాదను గూర్చి ఆలోచిస్తూ తన్మయత్వంలో మాటలాడుటకు మరచిపోయి చూస్తూ నిలిచిపోయాను. చివరకు నెమ్మదిగా అడిగాను "నాకు ఒక బైబీలు కాపీ కావాలండి". వెంటనే చాల రకాల బైబీళ్ళను చూపించి వాటిధరలను కూడ చూపించారు. ఒక బైబీలు తీసికొని డబ్బు చెల్లించి తిరిగి షాపు విడిచి బయటకు వెళ్ళుచుండగా ఆయనే నన్ను వెంబడిస్తూ "అయ్యా, మీరు యీ బైబీలు చదువునపుడు చాలా ప్రశ్నలు ఎదురవుతాయి, అంతేకాదు చాల కష్టాలు కూడా రావచ్చు. నాకు చాల పనులుంటాయి. ఖాళీ సమయము చాల స్వల్పంగా వుంటుంది. అయినను మీరు వస్తే నాకున్న కొద్ది సమయంలో మీ సంశయాలన్నీ తీర్చుటకై ప్రయత్నించగలను". నాకా అపరిగి షాపులో నున్న వ్యక్తి ఆదరణ వాక్యాలు చాల ఆనందపర్చాయి. ఎంత దయగల మాటలు చెప్పగల్గాడు! ఎంతో కృతజ్ఞాతా భావం అభినందన పొంగిపోర్లింది. మెల్లగా మెట్లు దిగి వీధిలో ప్రవేశించాను. నాలో నేను ప్రశ్నించుకున్నాను. క్రీస్తును నమ్మిన వ్యక్తులలో ఎంత వినయము విధేయత దయ ప్రేమ వుంటాయా? నాలాంటి అభాగ్యుడిపై యిట్టి దయ చూపించారు కదా! క్రీస్తు మత ప్రచారాన్ని చేయుటయే వీరి కర్తవ్యమా? ఈ ప్రేమ వీరికి ఎలా లభించింది? దేవుని నుండి పోందారా? వారెవరిని వెంబడిస్తున్నారు? క్రీస్తు ప్రభుని సేవిస్తూన్నారా? కొన్నిసార్లు సైతాను శోధన వల్ల బైబీలు విసిరిఏసెయి అని ఆలోచన కల్గింది. ఆ పని చేయలోకపోయాను గానీ ఆ రోజు మొదలుకొని బైబీలు చదువుటకారంభించాను. మత్తయి సువార్తతో ఆరంభించాను. మత్తయి సువార్తతో ఆరంభించాను. మత్తయి 5వ అద్యాయము చేసాను. నాకు అతిగా ఆశ్చర్యం కల్గించిన వాక్యాలెన్నో మత్తయి 5వ అధ్యాయములో క్రీస్తు బోధలో కన్పించాయి.

శుద్ధ హృదయాన్ని కల్గియుండుట, గ్రహింపు కల్గి జీవించుట, యితరులను ప్రేమించుట, కేవలము స్త్రీని మోమహపు చూపుతో చూస్తే కూడా అది వ్యభిచారం కాగలదన్నారు. కోపము ఆగ్రహము కూడా హత్యతో సమానమన్నారు. పగ తీర్చరాదన్నారు. అది ఆయన పని అనికూడ చెప్పారు. మంచి ద్వారా కీడును జయించాలన్నారు. శపించిన వారిని దీవించాలన్నారు. శపించిన వారిని దీవించాలన్నారు. క్రీస్తు కొండపై కూర్చొని చెప్పిన మాటలన్నీ ఆణిముత్యాలు మృదు మధురమైన తేనెలోలికే తీయని మాటలు విలువ ఎంత గొప్ప గలవో గ్రహించాను. యింతకంటె ఉన్నత భావాలనెవరు బోధించు సమర్ధత కల్గి వుండగలరు? ఈ మాటలన్నీ అర్ధం చేసికోగల్గిన తర్వాత ఎవరి హృదయము స్పందించక రాయివలె వుండగలరా. నా హృదయంలోనికి లోతుగా ఈ భావాలు పాతుకుపోయాయి. భావోద్రేకానికి లోనయ్యాను. మరలా నాలో ఒక ప్రశ్న చెలరేగింది. ఎవరైనా యింత క్లిష్టమైన పనులు నిజ జీవితంలో చేయగలరా? యిది ఎవరికి సాధ్యమగుననగా, పరలోకపు తండ్రి పరిశుద్ధాడు గనుక మీరు పరిశుద్ధులై యుండాలన్న ఆజ్ఞను పాటిస్తే అట్టి పవిత్ర హృదయంతో ప్రతి పనిని దేవుని శక్తిలో కొనసాగించి విజేతలు కాగలము. నేడు నేను పరిశుద్ధాత్మ సహకారంతో ఆయన నడిపింపు ప్రోత్సహము నాలో నున్నాయని స్పష్టంగా చెప్పగలను.

నేను ముస్లిం మత గ్రంధాలు పారవేయదలచగా అది కుదరలేదు. అవి కూడా చదవాలని తలంచాను. యీ రెండించి తేడా చూడదలచాను. నేను నిష్టగల ముస్లిం మతస్తుడనైనందున క్రీస్తు పట్ల కూడా లోతైన భక్తి భావం ఏర్పడింది. రెండు మత గ్రంధాలు కూడా ష్రద్ధగా చదువసాగాను. నేను నా స్నేహితులను హెచ్చరిచి క్రైస్తవులకు దూరంగ అవుండాలని హెచ్చరించాను. నాకు క్రైస్తవుల పట్ల ద్వేషభావమంతా తగ్గిపోయింది. కుటుంబీకులంతా యింట్లో లేని సమయంలో బైబీలు చదువు చుండగా గొప్ప వెలుగు కన్పించింది. ఎవరో సూటిగా ప్రశ్నించారు. నా మార్గాన్ని ఈ రీతిగా వ్యతిరేకిస్తూనే వుంటావా? ఎందుకో చాల బాధ కల్గింది. "ఓ ప్రభువా, నేను నీవాడిని. నీవాడిగానే వుంటాను అని చెప్పి బైబీలు ముద్దుపెట్టుకున్నాను. యీ సంఘటన జరిగి 47 సంవత్సరాలు గడిచాయి. ప్రభువు నడిపించి కాపాడుచునె వున్నారు. పాపంకు దూరంగా వుంటూ నిన్ను విడువను ఎడబాయనన్న వాగ్ధానం నా పట్ల నెరవేర్చారు.

విచారాల్లో ప్రమాదాలలో, సమృద్ధిలో వ్యతిరేఖతలలో నిరాశలో నిరుత్సాహాలలో నాతో లో సదాకాలం వుంటానన్న క్రీస్తు నాతోనె వుంటున్నారు. నిరంతరమూ తోడూ నీడగానున్నారు. బైబీలు చదివి అర్ధం చేసికున్న తర్వాత నా స్వకీయులుస్నేహితులు నన్ను నిరసించిననూ ధైర్యంగా వుండాలని ఆశించాను. నా లోపల కోటు భాగంలో బైబీలు దాచుకొని ఒంటరిగా దూరంగా వెళ్ళి చదువుకొనేవాడిని. వింతైన శాంతి నాలో నిలిచేది.

ఆ రోజుల్లో జనానా పనివారి యింటింటికి వచ్చి వాక్యం బోధించేవారు. మిషనరీలు బంగళాలో నివసించేవారునేను వారిని చేరి కొన్ని ప్రశ్నలు అడిగి క్రీస్తు గూర్చి ఎక్కువ తెలిసకోవాలనే తపనతో వెంటాడేవాడిని. ఆడవారిలో మాట్లాడుట క్లిష్టపరిస్థితిగా తోచినందున మగవారు దైవసేకులైన మిషనరీలకు పరిచయం చేసారు. ఒక మిషనరీ కొరకు కొన్ని గంటలు వేచియుండవలసి వచ్చింది. ఒకసారి ఎందుకొచ్చావు? ఏం కావాలి అని పెద్ద పుస్తకాలు నాముందించేసి నీవే చదివి నేర్చుకో అని చెప్పి వదిలిపెట్టారు. అయనను నేర్చుకోవాలన్న ఆశ నన్ను వెంటాడగా మరొక మిషనరీని మెదడిస్తు చర్చి వల్ల కలిసాను. ఆయన సమయం చెప్పి ఆహ్వానించారు. ఆయన మొదటిగా మంచి ప్రార్ధనలపో ఆరంభించి నా ప్రశ్నలకు చాల ఓర్పుతో నేర్పుతో ప్రేమలో జవాబులిచ్చారు. చిన్న పుస్తకాలనిచ్చారు. నాకు చాల బాగా అర్ధమయింది. ఒక వారంలో కొన్ని సమయాలు నిర్ధేశించినన్ను ఆహ్వానించగా చాల ఆనందంగా నేను వెళ్ళి క్రీస్తు గూర్చి నేర్చుకొని సంతోషించగల్గాను. ఆయనతో పరిచయం ద్వారా నాతో క్రీస్తుపట్ల చాల ప్రేమ నా హృదయంలో నిలుపుకోగల్గాను. ప్రభువు చిత్తంలో మంచి వ్యక్తుల పరిచయము కల్గించిన  దేవునికి వారికి చాల కృతజ్ఞత కల్గియుంటాను. వీరందరి సహకారం కల్గించిన క్రీస్తు నా మనస్సులో సత్యమనె వెల్గును నింపి నేను క్రీస్తు కొరకెంత చేయాలో స్పష్టంగా నేర్పించసాగారు.

క్రీస్తును నమ్మిన తర్వాత రహస్యముగా నా భక్తిని దాచుట భవ్యమా? నన్ను క్రీస్తు బిడ్డగా ఈ లోకంలో ఒప్పుకోనిచో పరలోకములో నన్ను ఎరుగనని అంటారుకదా! అని ఆలోచించాను. ఆయనను ప్రేమిస్తే ఆయన ఆజ్ఞలను గైకొంటారుకదా! నేను ప్రభువను నమ్మిన వార్త నా స్నేహితులను, నాప్రియమైన తల్లిని, నాకిష్టమైన సోదరీలను పోగొట్టుకోవాలనా? యీ ఆలోచనలన్నీ నన్ను చాల వేధించి పదేపదే బాధించసాగాయి.

నేను రెండు విశ్వాసాల మధ్య నలిగిపోయాను. నన్ను క్రైస్తవునిగా తల్లి భరించలేదు. ఎవరైనా నన్ను చంపితే బాగుండుననిపించింది. నా తల్లి నిస్వార్ధ ప్రేమ గుర్తుకు వచ్చింది. ఆమె అతి అప్యాయత చూపిన వ్యక్తిగా నా హృదయానికి అతి దగ్గరగా నున్నప్రియమైన తల్లి విధవరాలుగా నాపై ఆశలు పెట్టకొన్నది. ఆమె పొందదగిన జ్ఞానము నాకిచ్చింది. ఆమె కను దృష్టి నాపై కేంద్రీకరించింది. నా నిర్ణయంలో నేనామెను వదిలి ఉండాలని లేదు. నా తల్లి ఆమె ఖోజామత విశ్వాసంలో చాల నిష్టగలది. ఆరాధించే ఆలయంలో నమాజ్ చేస్తూ 5సార్లు మోకరిల్లి ప్రార్ధిస్తుంది. ఆమె భోజనం కూడా నమాజ్ చేసే స్ధలంలో తినేది. 75వ యేట మరణించక ముందు చాల బలహీనమయింది. ఆమె భక్తి భావం నాపై ప్రభావితమయింది. క్రీస్తు కొరకు తల్లినైనా తండ్రినైనా విడనాడనిచో నా శిష్యుడు కానేరడన్నారు. ఆమె బలహీన స్థితిలో నేను క్రైస్తవుడనయ్యాన్న ఉత్తరం చూచి కూలబడింది. అకస్మాత్తుగా జబ్బుపడి మరింతగా బలహీనమై కృంగిపోయింది. నా తల్లి పూనాలో నుండగా నా అన్న నా పరిస్థితి గ్రహించాడు. నన్ను గాయపర్చురీతిగా ఉత్తరము వ్రాసాడు. “ నీ చేతులలో నీ తల్లిని నీ నిర్ణయాలతో చంపేస్తున్నావు. తక్షణము బయలు దేరి రావాలి! నేను వెంటనే పూనా చేరాను. నా తల్లి అపస్మారకస్ధితిలో నుండి. నా గూర్చి కలవరిస్తూ “ నా ప్రియమైన కుమారుడా, నన్ను నీవు తృణీకరించావు. నా వంశానికి కళంకాన్ని ఆపాదించావు. నేనునీకేమి అపకారం చేసాను? నీవే కత్తితో నన్ను చంపినా సహించేదాన్ని. అంతా అయిపోయింది. నాముఖాన్ని యితరులకెట్లు చూపించగలను? నా బిడ్డ నాకు శాశ్వతంగా దూరమయ్యాడు. అతను లేకుండా ఎట్లు జీవించగలను? ఓ మరణమా, నీవు దయలేని భయంకర శత్రువంటారుగానీ నన్ను చేరవేమి? నాకు మరణం రాదేమి? అని విలపించింది. నాకు కన్నీరు ఆగలేదు. నా మరణాన్ని కోరాను. ఆ రాత్రి నదీతీరాన ప్రార్ధించాలని వెళ్ళాను.

నదిలోపడి మరణిస్తే శవం కన్పించదు కదా అని తలంచానుగానీ ధైర్యం చాలలేక తిరిగి వచ్చేసాను. నా విశ్వాసం కాపాడు కోలేక నేను నీతో ఉంటూ నమ్మా, క్రీస్తును వదిలేస్తానులె అనగానే మా అమ్మ నెమ్మది పొందింది. ఆమె తిరిగి ఆరోగ్యం పొందగానె బొంబాయి చేరాను. నా హృదయం తీవ్రంగా గాయపడింది. చేయరాని పాపం చేశాను. ఒక పాస్టరు గారిని చేరి సంప్రదించాను. మీ తల్లికి పొరపాటుగా క్రీస్తును వదిలి నేరం చేసానని తల్లికి ఉత్తరము వ్రాయమని సలహా యిచ్చారు. నా ఉత్తరం చూచి పెద్దన్నయ్య మా అమ్మతో బొంబాయి చేరారు. నన్ను కొందరు చంపాలని

చూచి క్రైస్తవుడిగా మారదలచావా అని బెదిరించారు. నిజమే, నేను క్రైస్తవుడనే అన్నాను. నిన్ను చంపమని నన్ను పంపారు. నేను చాల మూర్ఖుడను. కానీ నిన్ను చంపాలని లేదు. నీవు దూరంగా పారిపో అని తెల్పాడు. ఖాజా సమాజమంతా తీవ్రంగా నా గూర్చి నా క్రైస్తవ విశ్వాసాన్ని బట్టి ఉగ్రులయ్యారు. నేను వీరందరికీ దూరంగా అహమద్‌నగర్ పారిపోయాను. 1879 వ సంవత్సరము నవంబరు 16 ఆదివారము నా 19 సంవత్సరాల వయస్సులో రెవరెండు యస్.బి. ఫయిర్ వ్యాంక్ గారు అమెరికా మిషను చర్చి ద్వారా నీటి బాప్తీస్మం పొందాను. నేను నిజంగా ఏమి పొందాను? ఒక మతం నుండి మరోక మతాన్ని మారాను. క్రైస్తవ మతము తలలో నిండినందికాదు హృదయంతో నమ్మే మతము. నా హృదయము పూర్తిగా ప్రేమతో నిండిపోవాలని సలహాయిచ్చారు.

ప్రేమ నిండిన జీవితమే జీవించాలి. ఒక క్రైస్తవ భక్తుని ఆలోచనలధారంగా నా హృదయంమంగా క్రీస్తుతో నిండిపోయింది. క్రీస్తు నాకు అతి సన్నిహితుడయ్యాడు. భూమిని చూస్తే ఆయన ప్రేమ కన్పిస్తుంది. ఆకాశము నక్షత్రాలు, సూర్యుడు చంద్రుడు, చెట్లు, సముద్రము నదులంతా క్రీస్తు ప్రేమతో వ్యాపించివున్నాయి. నాకట్టి ప్రేమ కావాలిన కోరాను. కానీ నాలో నిరుత్సాహం పూర్తిగా పోలేదు. నేను మోకరించి వినయంతో యాకోబువలె నన్ను నీవు దీవించి నా జీవితంలో నీ చిత్తం తెలిసికొనె వరకు లేవలేనని మొండిగా ప్రార్థించాను. కొన్ని రోజుల్లో రుచి చూచి ఎరిగి తిని అన్నమాట నిజమయింఇ. నేను తపించిన ఆశ నెరవేరింది. చీకటి బదులుగా ఎటు చూచినను కాంతి ప్రత్యక్షమయింది. మాటలలో చెప్పలేని ప్రేమగల క్రీస్తు సన్నిధిని అనుభవించాను. దైవ కృప వల్ల నేను కోరిన అద్వితీయ ప్రేమను అనుభవించగల్గాను. నా హృదయము వింతగా నాట్యమాడిన ఆనందంతో ఉప్పొంగింది. నా హృదయానందం ఎంత ఉధృతమైనదనగా నా క్రీస్తును ప్రేమించినంత అధికంగా నాతోటివారిని ప్రేమించే కృపలభించింది. నా ఊపిరి ఉచ్ఛ్వాస నిశ్వాసలతో కూడా యితరుల ఆత్మల గూర్చిన భారం అధికమైనది. యింత గొప్ప రక్షణను తప్పించుకొనే ప్రజానీకం పట్ల జాలి భాద కల్గింది. ఎంత ఆశార్వాదాన్ని పోగొట్టుకొని నిరుత్సాహమైన ఖాళీ జీవితాలు జీవించేవారికి నా వలె క్రీస్తు ప్రేమతో నిండాలని అరిచి చెప్పాలన్న ఆతృత అధికమైనది. క్రీస్తు వలె మరణించిన నా యితరులకు నీతిమార్గాన్ని బొధించాలనియు, నా శక్తి నంతటినీ ప్రయోగించి నా జ్ఞానమంతా వుపయోగించి క్రీస్తునేసేవించానలి

నిర్ణయించుకున్నాడు. యిట్టి ధన్యతకై క్రీస్తు సన్నిధి ఆశ్రయించమని ప్రభువు నామముతో ప్రార్ధించి వేడుకుంటున్నాను. అట్టి అద్భుత దీవెన లభించుగాక ఆమెన్.

# చీకటిలో నుండి ఆశ్చర్యకరమైన వెలుగులోనికి మమ్మును నడిపించారు దేవుడు

**జాన్‌రెడ్డి - ఉయ్యూరు**



నా పేరు చాగంటి జాన్‌రెడ్డి మా స్వస్థలం క్రిష్ణజిల్లా ఉయ్యూరు దగ్గర బద్రిరాజుపాలెం. నాన్న పేరు వీరారెడ్డి అమ్మ రామానుజమ్మ వారు హిందువులుగా ఉన్నప్పుడు 1955 వ సం॥లో వారికి హిందు వివాహ చట్టం ప్రకారం పెండ్లి జరిగినది. మా అమ్మగారికి పూజలు, పునస్కారాలు, వ్రతాలు చేయటం బాగా ఇష్టం వారి వివాహజీవితంలో వారికి పిల్లలుపుట్టడము చనిపోవటం జరిగేది. అలా చనిపోతుంటే మా అమ్మ మరియెక్కువగా పిల్లల కొరకు విగ్రహారాధన చేయడం శుక్రవారం వ్రతాలు చేస్తూ చుట్టుప్రక్కల వారిని ఆహ్వానించి ఫలహారాలు పంచటం పరిపాటి. అలా చాలా సంవత్సరాలగా చేసింది. తిరుపతికి వెళ్ళుట, ఎక్కడ దేవుడు ఉన్నాడని తెలిసినా వెళ్ళటం మ్రొక్కటం చేసేది అలా అనారోగ్యం పాలై చావు బ్రతుకులు మధ్య ఉయ్యూరు సి.బి.ఎమ్. హాస్పటల్‌లో చాలా కాలం ఉన్నారు. ఆ సమయంలో అక్కడ ఉన్న డాక్టర్సు, నర్సులు అందరూ వైద్యం, చేస్తూ ప్రార్థిస్తూ వాక్యం చెప్తూ వచ్చారు. ప్రభువు స్వస్థపరిచాడు.

మా అమ్మ హస్పటల్ నుండి వెళ్ళేటప్పుడు వారు సువార్త చెప్పి ఒక క్రొత్తనిబంధన బైబిల్ ఇచ్చి యేసుప్రభువును నమ్ముకొనుము. యేసయ్య తప్పక నీకు పిల్లలను ఇస్తాడు. అని చెప్పారు. అలా ఆరోగ్యంతో హస్పటల్ నుండి ఇంటికి వచ్చింది. అప్పటికే మా ఊర్లో మా బంధువులలో కొద్ది మంది యేసు ప్రభువును నమ్ముకున్నారు. వారు చర్చికి తీసుకువెళ్ళారు. పాస్టర్‌గారు కూడ వాక్యం చెప్పి విశ్వాసంతో బలపరిచారు. అలా బాప్తిస్మం కూడా తీసుకున్నారు. ఆ తరువాత గర్భమున దేవుడు నన్ను అనుగ్రహించినాడు.

అమ్మా నాన్న వివాహం అనంతరం 19 సం॥కి వారు యేసుప్రభువును నమ్ముకున్నాక 1974 వ సం॥లో నేను పుట్టాను. నా పేరు జాన్‌రెడ్డి అని పెట్టారు. నేను పుట్టిన కొద్ది సంవత్సరములకు మేము ఖమ్మం జిల్లా సత్తుపల్లికి వెళ్ళాము. అక్కడ బాల్యం గడిచినది నేను చిన్నప్పుడు మా అమ్మతో చర్చికి వెళ్ళటం ఆదివారం సండే స్కూల్‌కి అలవాటుకావటం జరిగినది. నేను హైస్కూల్‌స్థాయికి వచ్చేటప్పటికి లోకం నాలో ప్రవేశించటం ప్రారంభం అయినది. ఆదివారం చర్చిలో చందా డబ్బులు వేయవలసిన సౌకర్యాలు సినిమాలకు ఉపయోగించడం. ఇంట్లో డబ్బులు దొంగతనం చేయడం, తల్లీ దండ్రులను ఏడిపించడం కాలేజ్‌కి వచ్చేసరికి సిగరెట్లు, బీరు త్రాగడం కూడా ఆలవాటు అయింది. మాకు ఉన్నపెదరికాన్ని బట్టి డబ్బులులేవని నేను తల్లిదండ్రులను అసహ్యించుకొనటం ఈ రీతిగా నిర్లక్షంగా జీవించాను.

ఇలాంటి పరిస్థితి ఇంట్లో ఉన్నా, మా అమ్మ మాత్రము నా కోరకు ప్రార్ధన చేస్తూ ఉండేది. మా ఇంటికి వచ్చే సేవకులకు కూడా మా అమ్మ నా గురించి ప్రార్ధించమని చెప్పేది. వారు ప్రార్ధిస్తూ వచ్చారు. నేను 1992వ సం॥లో ప॥గో జిల్లా నిడదవోలు ప్రాంతానికి వెళ్ళటం జరిగింది. అక్కడ అనుకోకుండా ఒక ప్రార్ధన కూడికకు హాజరు అయ్యాను దైవజనుని ద్వారా దేవుడు నన్ను హెచ్చరించారు. పిరికివారు అవిశ్వాసులుగా ఉండరాదు. (యింటింటి సువార్త) (ప్రకటన 21:8) నా స్థితిగతులను నేను గుర్తించి కన్నీరు విడిచాను. జీవితంలో ఇక నుండి ప్రభువు కొరకు జీవించాలని ఒక తీర్మానం తీసుకున్నాను. సంఘానికి క్రమంగా హాజరు అవుతూ ప్రార్ధనలో గడుపుచూ సేవ చేయ్యాలని తలంపు కలిగిఉన్నాను. India Every Home Crusade అనే Ministry కి రావటం జరిగింది. 1993 వ సం॥లో జనవరి 1వ తేది ప్రార్ధనా పూర్వకంగా నేను చేసిన వాగ్దానం ద్వారా దేవుడు స్పష్టంగా నాతో మాట్లాడినాడు (యెషయా 43:1) భయపడుకుము పేరు పెట్టి నిన్ను పిలిచియున్నాను. నీవు నా సొత్తు అన్నాడు.

సేవలో నేను మొదట రాయలసీమలో కడపజిల్లా వెళ్ళాను. అప్పుడు అక్కడ ఎన్నో వ్యతిరేఖతలు కష్టనష్టాలు ఎదుర్కొన్నాను. చాలాకాలం శ్రమలు గుండా వెళ్ళవలసి వచ్చినది. ఏడుపు వస్తూ ఉండేది. ప్రార్ధన చేసుకుంటూ ఉండేవాడను. దేవుడు నన్ను వాక్యం ద్వారా బలపరిచాడు. ఒకసారి తెల్లవారుజామున కలలో (మత్తయి సువార్త 24:13) వచనం కనపడుచున్నది. “అంతము వరకు సహించిన

వాడెవడో వాడె రక్షింపబడును. వెంటనే లేచి ఆ వాక్యం చదివి ధైర్యపరచబడ్డాను. ప్రభువు నన్ను చేరదీశాడు.

మొదట గ్రామాలలో సేవచేశాను. తరువాత ఒక పదిమంది కలిగిన టీమ్ కి లీడర్‌గా ఐదు సంవత్సరాలు ఆంధ్రప్రదేశ్‌లో దాదాపుగా ఒక వంద నగరాలు, పట్టణాలకు సువార్త ఆ టీం ద్వారా అందించాము. 2001 వ సం॥లో ప్రమీల అనే అమ్మాయితో వివాహం జరిగింది. నాకు ఒక అమ్మాయిని ప్రభువు సంతానముగా నిచ్చారు. పేరు షారోన్, ఒక అబ్బాయి పేరు జోయల్ దేవుడు కుటుంబరీత్య నన్ను స్థిరపరిచాడు. దేవుడు నాకు అనుగ్రహించిన ఈ ఆశీర్వాధం అంతా నా తల్లి ప్రార్ధనలే ! నా తండ్రీ గురించి చెప్పాలంటే నేను పుట్టిన తరువాత మా నాన్నకు యేసుప్రభువు గూర్చి పూర్తి విశ్వాసం లేదు. సేవలోనికి వచ్చాక నేను అతని కోరకు ప్రార్థించాను. మా నాన్న చనిపోవటానికి 5 సం॥ల ముందు పక్షవాతం వచ్చింది. ప్రార్ధన ద్వారా స్వస్థపడి బాప్తిస్మం తీసుకొని సంఘానికి వెళ్తూ మంచి విశ్వాసంతో ఉండి. చివరికి తల్లీదండ్రులు ఇద్దరు ప్రభువు నందు నిద్రించారు. ఏ ప్రార్థనలు వ్యర్థం కాలేదు. ఈ రోజు వారు నాతో లేరు కాని వారు నాకు పరిచయం చేసిన యేసు ప్రభువు నాతో ఉన్నాడు. నా కోరకు, సేవ కొరకు కుటుంభము కొరకు ప్రార్ధించండి. వందనములతో జాన్‌రెడ్డి.

ప్రభువునందు సహోదరుడు.. హల్లెలూయ.. ఆమెన్.

# నా ప్రభువును ప్రేమించన నా తల్లి ధెరిస్సా నాకు బ్రతుకునిచ్చింది.

**సూసన్‌వుకుల్లా, అమెరికా.**

ప్రభువు నామములో మికు శుభములు.

ముత్తయి 25:35

ప్రభువా, ఎపుడు నీవు ఆకలిగొని యుండుట చూచి నీకాహారమిచ్చితిమి. నీవు దప్పిగొని యుండుట చూచిఎపుడు దాహామిచ్చితిమి? ఎపుడు పరదేశివై యుండుట చూచి నన్ను చేర్చుకొంటిమి? దిగంబరివై యుండుట చూచి బట్టిలిచ్చితిమి?

నా నామమున దిక్కులేని వారికి ఆహారం వస్త్రాలిస్తే నాకిచ్చినట్లేని భావించిన మదర్‌ధెరిస్సా కలకత్తాలో ఆరంభించిన ఆశ్రమములో జన్మించాను. అనాధగా ఆరంభమయిన నా జీవితాన్ని అందలమెక్కించిన అపురూప ఆత్మీయు రాలే. మదర్‌ధెరిస్సా. నా వయస్సు పెరిగి జ్ఞానము పొందిన తర్వాత నా గతం గూర్చి ఆశ్రమ వాసులు తెల్పారు. నా తల్లి నన్ను గర్భము ధరించి ప్రసనవేదనాలు సమిపించగా తిన్నగా ఆశ్రమాన్ని చేరింది. ఆమె మదర్ ధెరిస్సాను చాల చాల దీనంగా ప్రాధేయపడి పుట్టిన బిడ్డను ఎవరికైనా పెంపకానికి యివ్వమన్నది. ఆమె చాల బలహీన స్థితిలో కనీసము నడవలేక ప్రాకుతూ బ్రతికి చివరకు అది దుఃఖకరమైన అభాగ్యురాలిగా మరణించింది. ప్రభువ ప్రేమను చూపి ఆదరించి ఆమె భూస్థాపన చేసి నన్ను ఆశ్రమంలో అక్కున చేర్చుకొని తల్లివలె లాలించి ప్రేమించి పోషించారు. ఆమె నాకు చక్కని పేరుపెట్టింది. ప్రేమ బెంగాలీలో శుకుల్లా. నేను పుట్టినది 1967వ సంవత్సరము నవంబరు నెల నా తల్లికి నేను గర్భములో నుండగా సరియైన ఆహారం లేనందున నా స్థితి దారుణంగా మారింది. పొంగు వల్ల చాల జ్వరతీవ్రత శరీరమంతా పొక్కులు లేచుట వల్ల నేను మరణిస్తానని భయపడ్డారు. నన్ను ప్రత్యేకించి నన్నొక పెట్టెలో నుంచారు. మా అమ్మ కొరక మేరకు 1970 సంవత్సరంలోపుగానె అనగా నేన 2లేదా 3 సంవత్సరముల వయస్సున్నపుడు డాక్టరు జాన్.ఇ బాన్‌వెల్ గారు అమెరికా నుండి కలకత్తాకు విచ్చేసి, భార్య అమెరికా వనితతో (గ్రాస్ట్రో ఎండోక్రియానాలజిస్ట్) కడుపులో భాగాలు పరీక్షించు డాక్టరుగా నివసించేవారు. కలరా వ్యాధి గూర్చి

పరిశోధనలను చేయుటకు వచ్చి వారొక బిడ్డను పెంచుకొనదలచి ఆశ్రమానికి విచ్చేసారు. నేను 3 నెలలు పాపగా నుండగా నన్ను చూచారు. 3నెలలు తర్వాత నన్ను వారింటికి చేర్చుకున్నారు. అనారోగ్యం వల్ల 3నెలలు కనిపెట్టారు. బెంగాలీ స్త్రీలందరకూ కళ్ళు చాల ఆల్మండ్ ఆకృతిలో సుందరంగా వుంటాయి గనుక నా అందమైన పెద్ద కళ్ళను చూడగానే నన్నిష్టపడ్డామని నా పెంచుకున్న డాక్టరు దంపతులు నాకు తెలిపారు. నేను అనాధశ్రమాలన్ని వదలి పెంపును. తల్లి దండ్రులను చేరునపుడు నాకు ఆశ్రమంలో నున్న నన్స్, కాథలిక్ సిస్టర్లు మెడలో చక్కని ముత్యమున్న నెక్లెస్‌ను నా మెడలో నుంచారు. నాకున్న స్వంత వస్తువు అదే. పెంచుకొను వ్యక్తులకు ధరఖాస్తు కాగితం ద్వారా నిర్ణయించగలరు. నా పరిస్థితిని అంగీకరించి అతి ప్రేమతో నా తల్లి ప్రార్ధనల కోరిక ఫలితంగా విలువైన ఆదర్శాలు గల జ్ఞానం గల తల్లిదండ్రులను దేవుడు నాకందించారు. ఆయనకే స్తుతి మహిమ. నా జీవితం ఎంతో సుఖంగా వైభవంలో అల్లారు ముద్దుగా సమృద్ధిగల డాక్టరు యింటిలో సవ్యంగా కొనసాగింది. కలకత్తా మురికి వీధుల్లో జీవనం చాల దుర్భరంగా ఉంటుందని నాకు తెలుసు.

కొన్ని సంవత్సరాల క్రితం కలకత్తా జీవితం గూర్చిన సినిమాను చూచాను. "స్లమ్‌డాగ్ మిలియనర్" నేను కూడా ఆ ప్రాంతంలో నివసించినమ్మాయివలె నుండేదానినే. ఆ క్షణం నా భావాలన్నీ ఉద్రేకపూరితమై నిండైన కృతజ్ఞతా భావంతో నా ప్రభువు తనను ప్రేమించేవారి ద్వారా నన్నుప్రేమను చూపించే తరుణమిచ్చినన్నీ గొప్ప స్థితికి చేర్చారని కన్నీటితో స్తుతించి ఆనందించాను. మదర్ థెరిస్సా గురించి నీనెన్నడూ ఆలోచించలేదు. నాలోకంలో గొప్పింటి బిడ్డగా డాక్టరు కుటుంబంలో విలాసంగా జీవించసాగాను. పెంపకంలో చాల శ్రమలుండేవి. 2వ సంవత్సరంలో అమెరికా చేరాము. మంచి ప్రవేటు స్కూలులో ప్రవేశము కల్గింది. 12వ తరగతి వరకు విలువైన విద్యనుపొందాను. నేను నా జీవితం గూర్చి ఆలోచించసాగాను. అందరూ ప్రశ్నలు జవాబు పొందగల్గిన ప్రశ్నలో నీవు అమ్మ పోలికగా వుంటావా? నాన్నలాగ వుంటావా? తోబుట్టువులున్నారా. నాకెవరూ లేరని గ్రహించాను. నేను వార్తలలో మదర్ థెరిస్సా గూర్చి తెలిసికున్నాను.

ఆమె నన్ను చేరదీసి తన నిర్మల హృదయ, ఆశ్రమంలో నా తల్లిని చేర్చుకొని నేను పుట్టుటలో సహకారాన్ని అందించి విలువైన కుటుంబం పెంపకాన్ని కల్గిందిచ ధన్యురాలు, పుణ్యమూర్తి. నేను మొదటి పాపను గర్భవతిగా నుండగా అలీసియా

గ్రేస్ నేను గ్రహించిన సత్యమేమనగా ప్రతి స్త్రీ గర్భవతిగా నుండగా తల్లి ఆదరన సలహాలను అధికంగా కోరుకుంటుంది. నాకు స్వంత తల్లిలేదు. మొదటిగా ఈ భూమి మీద జీవించే ధన్యతనిచ్చిన తల్లి మదర్ థెరిస్సా గనుక ఆమెకు ఉత్తరం వ్రాసాను. అమ్మా, నేను ఒక వ్యక్తితో పెండ్లి లేకుండా కాపురం చేస్తూ ఒక బిడ్డకు తల్లిగా నుండే స్థితిలో మామామిలో నున్నానని తెల్పాను. వెంటనే ఎంతో ఆనందంగా జవాబిఆచ్చరు. నన్ను వివాహనికి ప్రోత్సహిస్తూ ప్రేమము పరిపక్వత వివాహ బంధం. అది కావాలని తెల్పారు. 1992 సెప్టెంబరు 26 మేము వివాహము చేసికోగల్గాము. నాకిపుడు ముగ్గురు అమ్మాయిలు కల్గారు. డచ్, ఇండియన్ కలయికతలో బిడ్డలు ఆనందంగా జీవిస్తున్నారు. 1995లో చివరకు మదర్ థెరిస్సాను కలిసికోగల్గాను. ఒక ప్రాంతంలో ఉదయకాలపు ఆరాధనకై ఆమె వస్తున్నందున 90 నిమిషాల దూరంలో నున్న స్థలానికి వెళ్ళదలచాను. నాకామెను చూడాలన్న తపన కల్గింది. నా ముగ్గురి పిల్లలతో ఆ రాత్రి న్యూ బెడ్‌పోర్డ్ ప్రయాణమయ్యాను. చారిటీ మిషనరీల యిల్లు చేరి నా పరిస్థితి వివరించాను. ఆ స్థానిక నన్స్, మఠకన్యకలు నా కొరకు టికెట్లు రిజర్వు చేసారు. ప్రత్యేకా ప్రార్ధన స్థలానికి నన్ను తీసికొనివెళ్ళారు. చిన్న గుంపుగా నున్న కొందరి భక్తుల సముఖములో నేను తిన్నగా వెళ్ళి మదర్ థెరిస్సాకు దగ్గరగా అనుకొని కూర్చున్నాను. ఆ ఒక్క గంట సమయం కూడా నా చేయిన పట్టుకొనే అప్యాయంగా నిమురుతూ ఉండిపోవుట నాకెంతో ఆదరణ కల్గించింది. నా పాప అపుడు నెలల బిడ్డగా నుండగా ఆమె ఒడిలో కూర్చుని మెడలో వ్రేలాడుచున్న జపమాలను నోటిలో నుంచి ఆనందించింది. ఆ చేతిలో ఆమెను పట్టుకున్న ఒక్క గంటలో ఎన్నో వేల లక్షల కథలు మదిలో మెదిలాయి. ఆమె చేతిలో ఎందరో అనాథలను రక్షించి ఆశ్రయాలు కల్గించి సంరక్షించింది. ఆ క్షణాలు ఎంత మధురమైనవి? ఎంత ఆశ్చర్యం కల్గించేవిగా నున్నాయో మరువలేను. ఆమె కుటుంబాన్ని ఆశీర్వదించింది. ఆమెలో తీయించుకున్న కుటుంబము ఫోటో నేటికి మా యింటిలో వ్రేలాడి పదిలంగా ఉండి తీయని జ్ఞాపకాలనిస్తుంది.

ఆ తర్వాత కొన్ని సంవత్సరాల్లో ఆమె మరణించింది. బోస్టను వారు నా భర్తతో నా ఫోటోతో పాటు నా కథను జాతీయ వార్తాలలో తెల్పారు. ఆమె భూస్థాపన సమయం నాకు చాల దుఃఖం కల్గింది. కనీసం ఆమెను చూడగల్గాను. గనుక నెమ్మదిపొందాను. డయానా, మదర్‌థెరిస్సా యిద్దరూ ఒకే సమయంలో మరణించుట ఆశ్చర్యం కల్గింది. ఇద్దరూ సేవ చేసారు గానీ డయానా చాల గొప్ప హోదాలో ప్రిన్సీస్‌గా

నిలిస్తే మదర్ థెరిస్సా అతి పేదవారిలో తన జీవితాన్ని పంచుకున్నది. ఆమె రోగ క్రీస్తులను, పేదవారిని ఆదరించింది. మదర్ థెరిస్సా హృదయంము నవనీతం, అతి సున్నిత ప్రేమతత్వము గలది. విస్ఫోట శక్తిగలదై ప్రతి దినము గొప్ప కార్యాలు చేయుటకు తలపెట్టి , చేయగల్గిన సమర్ధత పొందింది. వాషింగ్టన్‌లో 12 సంవత్సరాలుగా జీవిస్తున్నాను. నా కుమార్తె 10 సంవత్సరాల వయస్సులో ఆమెను గూర్చి వివరించి తెల్పాను. నా స్వంత తల్లి మదర్ థెరిస్సాను ఆశ్రయించగా నా ఉనికికి సహాయం దొరికింది. నావంటి అనేక అభాగ్యులకు సేవలందించే తల్లి ధన్యకన్య. అపురూప ప్రేమమయి. ఆమె అంకితసేవ చిరస్మరణీయాలు. నా చిన్న బిడ్డ అట్టి గొప్ప తల్లిని చూడలేకపోయానని దుఃఖించింది. ఇక ఏ తరంలో ఆ ప్రేమామయి వంటి గొప్ప సేవ చేసిన మానవ వ్యక్తిని చూడలేము. త్వరలో నా బిడ్డలలో నేను పుట్టిన కలకత్తాలో నిర్మల హృదయ ఆశ్రమాన్ని దర్శిస్తాను.

నీనే అనుభవాలన్నింటిని బట్టి నన్ను పెంచిన తల్లిదండ్రుల ప్రభావంతో క్రీస్తు గూర్చి తెలిసికొని నా బలమీనతలను ఒప్పుకొని క్రీస్తు సిలువ రక్తంతో నా పాపాలు క్షమించమని ప్రార్ధించి రక్షించబడిన స్త్రీగా నా బిడ్డలకు మంచి క్రీస్తు ప్రేమను ప్రకటిస్తూ నా గతం నన్ను వెంబడించగా అభాగ్యులకై నావంతు కృషి చేయాలనే ఆశయంతో నా బిడ్డలను ప్రోత్సహించుట నా కర్తవ్యముగా భావిస్తున్నాను. క్రీస్తు ప్రేమ వ్యక్తునలు బలవంతం చేయగలదని పౌలు తెల్పారు. ఆ ప్రేమ కల్వరిగిరిలో సార్ధకమై తల్లి థెరిస్సాను నన్నునిన్ను నిత్యత్వమునకు నడిపిస్తుంది. మనము రక్షింపబడినవారమై తల్లిని పరలోకంలో చూస్తామని నిరీక్షణ ప్రభవువిచ్చరు. హల్లెలూయా. ఆమెరికాలో సంచలనం కల్గించిన ప్రముఖ రచయిత రిక్‌వారెన్ రచన "purpose diriven life" కర్తవ్యం నడిపించే జీవితం అనే పుస్తకం ప్రజాదరణ పొందింది. అతని యింటి గొడపై మదర్ థెరిస్సా వ్రాసిన క్రీస్తు ప్రేమ గూర్చిన వాక్యాలు ఆయన ఆత్మీయ జీవితానికి మేలు కల్గించాయి అని తెల్పారు. పరిశుద్ధంగా జీవించాలి. నిన్ను సృష్టించిన దేవుడు పరిశుద్ధుడు మాత్రమే కాదు అపరిమితంగా నిన్ను ప్రేమిస్తున్నారు. ఆయన దృక్పధములో ఆమె గొప్ప వ్యక్తిత్వమును చాల పొగడారు. 50 సంవత్సరాలుగా క్రీస్తు ప్రేమకు సాక్షిగా నిలిచంది. ఆమె త్యనములో కలకత్తా మురికి వీధులలో ఎవరూ యిష్టపడని కుష్టువారిని, అనాధనలు, బిచ్చగాళ్ళను రోగులను అతి పేదవారిని ఆదరించింది. ప్రేమ ఆదరణ లేని మరణపు అంచున నున్న

అభాగ్యులకు స్టేటస్ యిచ్చింది. అమ్మా నీకెట్టి ప్రేమ ఎలా కల్గింది? అని ప్రశ్నించగా పేదవారి ముఖంలో క్రీస్తును చూస్తాను. క్రీస్తు కొరకే నేనేదైనా చేయగలను. పేదవారిని పరామర్శించుట ద్వారా గొప్పవారిని ప్రభావితం చేసాడు. ఆమె ఏమి గొప్ప ప్రసంగాలు చేయలేదు. ఈ లోక భోగాలన్నీ వ్యర్థమని చాటి చెప్పింది. బిలియన్లమంది ఆమె ప్రేమను తెలిసికున్నారు. దయకు దాతృత్వమునకు మారుపేరుగా నిలిచంది. నా బార్యకే, ఆమె నివసించిన కలకత్తా హోమ్‌ను దర్శించి ఆమె ప్రేమకు ముగ్ధురాలై మా సంస్తకు దయగల కార్యాలు Acts of mercy అనే పేరు పెట్టాము. ఆమె ఎన్నడూ నేను మిమ్ములను సంరక్షించినందుకు క్రైస్తవ మతాన్ని స్వీకరించుండని తెలుపలేదు. అవధులు లేని ప్రేమలో తిరిగి ప్రతిఫలాన్ని కోరని వ్యక్తిగా సేవలందించింది. 20వ శతాబ్దములో గొప్ప సువార్తికురాలిగా పేరుపొందిన థెరిస్సా చెప్పి గొప్ప మాట మన కాళ్ళు చేతులు మనవి కావు దేవునివే వాటితో సేవ చేద్దాం అని తెల్పేది. ఉత్సవంతో ఘనసాన్మాలాలు చేయుంచుకొనే ప్రముఖులు వేరు, గొప్ప హీరో అని చెప్పదగినవారు వేరు, మంచి యాక్షన్ ద్వారా యాక్టర్ల్లు, ఆటగాళ్ళు, మ్యూజిక్ ద్వారా ప్రముఖులయ్యేవారుంటారు. ఆటలో అవార్డుఉల్ల, ఎలక్షన్లలో విజేతలుకాగలరు. డబ్బు ఘనత స్వంత ఆత్మ సంతృప్తిలోనుంటారు. వారి త్యాగం వారికీ ఘనతనిస్తుంది. అ రీతిగా కాక యితరుల కై త్యాగము చేయుటలో హీరోగా ప్రధమస్థానంలో మదర్ థెరిస్సాని నిలుపుట అభినందనీయం. ఎంత శక్తిహీనులుగా నుంటామో, అంతశక్తితో దేవుడు నింపగలడు. ఏ మాత్రం పలులకుబడి లేని రీతిగా జీవిస్తామో, అంతగా గుర్తింపును దేవుడే యిస్తారు.

ఎంత వినయంగా వుంటావో అంతగా గౌరవించబడతావు. యిదే నేను చెప్పగల సాక్షము. యీ సాక్షము చదివిన తర్వాత నీ జీవిత దృక్పధములో మార్పు కనుగోనగలవు. మదర్ థెరిస్సా ఎన్నో ఘనతలు, ఐశ్వర్యాన్ని స్వకీయులను దూరంచేసికొని క్రీస్తు ప్రేమ చాటుటకై తన విలువైన జీవితాన్ని వెచ్చించింది. ఆమెను ప్రభావితం చేసిన  అనుభవాలు ద్యానించుదాం. ఆమె అవలంబించిన పనులు నిర్వహించినా లేకపోయినా అభినందిద్దాం. మదర్ థెరిస్సా చెప్పిన గొప్ప సూక్తులలో ఒకటి ఏదనగా "దేవుడు గొప్ప పనులు చేయుటకు పిఉచుట లేదుగానీ చిన్న పనులను చసిననూ గొప్ప ప్రేమతో చేయాలని ఆశిస్తున్నారు. ఆ రీతిగా గొప్పగా చిన్న పనులు చేయుటకు అనుదిన చర్యలో చిరునవ్వుతో కరచాలనం చేయుట బాధితులను ఆదరించే

అలింగనము ఫోనుకాల్ చేయుట, ఒక ఉత్తరం పంపు, ప్రసంగించుట, అనాధలకు ఆహారము ఆదరణనందించుట యీ రీతిగా స్వచ్ఛందసేవలు చేసి క్రీస్తు ప్రభుని ప్రేమిద్దాం. ఆమెన్.

## అన్ని నామముల కన్నపై నామము యేసుని నామమని నమ్మాను.

"భయపడకుము, నీను నీ దేవుడునై యున్నాను. దిగులు పడకుము. నేను నిన్ను బలపర్చెదను. యెషయా 41:10

ప్రభువు గొప్ప నామములో మీకు శుభములు. నాపేరు వందనా ఖన్నా. ఉత్తర భారతంలో నా బాల్యాన్ని గడిపాను. నేను సత్యాన్వేషిగా నుండేదాన్ని. అన్ని దేవుళ్ళనామాలను స్మరించేదానను. హిందూ దేవతలు ముస్లిము , క్రైస్తవులు సిక్కులు చైనా దేవతలు, బుద్ధుడిని పూజించే బౌద్ధ మతాన్ని జైనుమతాన్ని అందిరి దేవుళ్ళనూ తలంచేదాన్ని. అన్ని రకాల గురువులను కూడా వెంబడించేదాన్ని. అన్ని రకాల గురువులను కూడా వెంబడించుట కాశించేదాన్ని. ఎవరైనా సత్యాన్ని నిజదేవుడిని గూర్చి చెప్పగలరేమోనని తపించేదాన్ని. బాల్యము నుండి భక్తి పారవశ్యంతో జీవిచాను. మంచి జీవితాన్ని జీవించాలి. మంచి పనులు చేయాలి. యితరులను బాధించకూడదు. అందరితో ప్రేమలో మెలగాలని తలంచేదాన్ని. ఎన్ని తలచినా ఎందరిని వెంబడించిననూ మనస్సుకు నెమ్మది లేని అశాంతితో గడిపాను. దేవాలయాలకు, చర్చి స్ధలాలలకు, మసీదులకు గురుద్వార్ ప్రాంతాలకు అన్ని స్థలాలు తిరిగాను. 12, 13 సంవత్సరాలలోనే నాకు వైరాగ్యం కల్గింది. అద్దం ముందు నిలిచి, నా జీవిత పరమార్ధమేమి? నా జీవితంలో నేనేమి చేయాలి? నేను మరణిస్తే నేనేమయిపోతాను? విశ్రాంతి దొరకని స్థితి కల్గింది. రాత్రి 12 గంటలు లేదా 1గంట ఉదయాన్నే అందరూ నిద్రించే సమయంలో దేవాలయం చింత కూర్చుని ఉండేదాన్ని. ఎన్నో దేవతల పటాలుండేవి.

ప్రపంచంలో విచారాన్ని స్వీకరించమని అన్ని ప్రార్ధనలు పటాల ముందు చేసేదాన్ని. నేను మీతో మాట్లాడాలి, నా ముందు నిలిచి కన్పించండి. కనీసం కలలోనైనా సరే కన్పించరా అని ప్రార్ధించేదాన్ని. నా హృదయం చాల ఖాళీగా నుండేది. ప్రతి వ్యక్తితో సృష్టికర్తను గూర్చిన ఆలోచన కల్గుతూనే ఉంటుంది. తెలిసికోవాలనే తపన తప్పదు. అన్ని దేశాలలో విభిన్న దేవుళ్ళ ఉండరు. కనీసము అన్నిటికి గొప్పశక్తి

తప్పున వుండి వుంటుంది. విభిన్న మార్గాలు ఉండవచ్చును. ఈ లోకంలో నీనెందుకు జన్మించాననే ప్రశ్న ఉదయించకమానదు. చాల సంవత్సరాలు గడిచాయిగానీ ఏదేమయినా జవాబు దొరకలేదు. నా హృదయంలో ఆరాటము ఎక్కువైంది. ఒకరోజు నిద్రలేక అందరి దేవుళ్ళ పేర్లు పలుకుచూ, నాకు దర్శనమిమ్మని ప్రార్థించే సమయంలో వింత అనుభవం ఎదురైంది. ఒక్కసారిగా కాంత వంతమైన మండే నిప్పులలో మండు చున్న క్రీస్తు మరణించిన సిలువ కాంతితో కన్పించింది. అది చాల ప్రవిత్రంగా శు ద్ధమైనదిగా కన్పించింది. ఆ కాంతిలో నుండి స్వరమల విన్పించింది. నేను సత్యమును. ఆ తర్వాత రోజు ఒక ఫోను విన్పించింది. సరిగ్గా రెండున్నర సంవత్సరాలు గడిచిన తర్వాత నా స్నేహితురాలు పలుకరించింది. నిన్ననె నాకు సిలువ కన్పించింది. నాకేమి చేయుటకు తెలియుట లేదన్నాను. క్రీస్తు నిన్ను చేరుటకు హృదయమనె ద్వారం తట్టుచున్నారు. అని నా స్నేహితుడు విదుష్ చెప్పాడు. దేవుడే నాలో ప్రశ్నలకు జవాబిస్తున్నారని తలంచాను ఆరోజు నుండి బైబీలు చదువుట కారంభించాను. క్రీస్తును గూర్చి మరెక్కువగా తెలిసికోవానలి ఆశించాను. దైవవాక్యం పట్ల మరింత తపన ఆపేక్ష అధికమైంది. మొదటి రాత్రి 21 అధ్యాయాలు మత్తయి సువార్త చదివేసాను. తెల్లవారేవరకు చదువుగా ఆ పుస్తకములో ఎన్న సత్యాలు గొచరించాయి. నా హృదయావసరాలన్నీ తీరినట్లుగా తలంచాను. నా ఉద్యోగము చాల సమర్ధవంతమైన పదవి నిర్వహణ చేయవలసియుండగా నాతోటివారందరికీ నా అనుభవాల్ని సాక్షంగా తెల్పాను. నాకు దేవుడు సత్యమైయున్నాడని గొప్ప సృష్టికర్త స్వరంతో నాకు బొధించాడు. ఆ గొప్ప అనుభవం నాలో నిత్యమూ నిలిచిపోయింది. దేవుడు సమస్యలు లేని జీవితాన్నివ్వరు గానీ, సమస్యలు జీవితంలో ఒక భాగము దేవుని గొప్ప శక్తితో ప్రతి సమస్యలు సాధించగలము. నా విశ్వాసము ఎదుగుటకు బాప్తిస్మము అనుభవము సహవాసం కొరకు సంగమును కనుగొన్నాను. సహ విశ్వాసులతో క్రీస్తులో మరింత ఆధ్యాత్మికతను పెంపొందించుకొని సాక్షిగా జీవించి సాక్షిగా నిలిచాను. హల్లెలూయా. యెహోవా నాకు వెలుగాయె, యెహోవా నా రోణ యేసు నా ప్రాణ దుర్గమయెను.నేను ఎవరికి ఎన్నడు భయపడను. హల్లెలూయా!

# సజీవ యాగముగా నా జీవితాన్ని క్రీస్తుతకు సమర్పించి ధన్యుడనయ్యాను.

"వారి విగ్రహములు వెండి బంగారువి. అవి మనుష్యుల చేతి పనులు వాటికి నోరుండియు పలుకము. కన్నులుండియు చూడవు. చెవులుండియు వినవు. కీర్తనలు 115:4

ప్రభువు పవిత్ర నామములో మీకు నా వందనములు. నాపేరు వీరంజనేయులు. మా తాతగారు బ్రతికినపుడే సజీవ సమాధి కావాలని కోరుకున్నారు. పూజారిగా నున్న కుటుంబాల నుండి జన్మించాను. రాయలసీమలో అయెధ్య ఉద్యమంలో పాల్గొన్న కుటుంబము. క్రీస్తును నమ్మినందున్న మా స్వకీయులు వెలివేశారు. ఎన్నో గ్రామలు పడి నేను మా నాన్న ప్రభువును నమ్మి సేవిస్తూ సాక్షులుగా జీవించు ధన్యత పొందాము. సుదీర్ఘ సాక్షము సవివరంగా మీకు వివరిస్తాను.

బాల్యము, పరిచయము:

నేను 1981 వ సంవత్సరము జూలై 10వ తేదీన జన్మించాను. మా తల్లిదండ్రులు శ్రీ ఆదినారాయణచారి, అమ్మ లక్ష్మీదేవిగార్లు. ఉన్నత కులంలో జన్మించి అధిక పూజలు చేయు పూజారులుగానున్నాము. మేము నివసించింది గొండిరెడ్డి పల్లి, అనంతపురము జిల్లాలో కుగ్రామము. మా తాత ధ్యానంతో నుండేవారు. మా తాత గారి పేను వీరాంజనేయులని పేరు పెట్టారు. మా తాత చెట్టు క్రింద తల్లక్రిందులుగా నిలిచి తపస్సులో ధ్యానంతో కాలం గడిపారు. పిల్లల అల్లరికి క్రిందపడి గాయపడ్డారు. సగము చచ్చినంతంగా తీవ్రంగా నీరసపడ్డారు. ఆయన బ్రతికి ఉండగానే సమాధి చేయమని కోరి అట్టే మరణించారు. ఆయన తపస్సులో నున్న పుణ్యాత్ముడని ఆయన సమాధికై దేవాలయము నిర్మించారు. ఆరాధనలు జరిగించేవారు. యితర దేవుళ్ళు దేవతలను కూడా ఆరాధించి పూజించేవారు. ఆదేవాలయానికి శ్రీశ్రీశ్రీ వీరయ్యస్వామి ఆశ్రమము. మా నాన్నగార్ని ఆ దేవాలయ పూజారిగా నియమించారు. 30 సంవత్సరాలుగా పూజారిగా మంత్రాలు, కీర్తనలు, భజనలు చేస్తూ హస్త సాముద్రిక విద్యని ప్రయోగిస్తూ భవిష్యత్తు తెల్పేవారు. నేను మా యింట్లో యిద్దరు అక్కల తర్వాత

పుట్టిన చిన్నవాడిని. నా తల్లి తండ్రి పూజలకు సహకరించగా కుటుంబమంతా పూజలు నిర్వహణలో పాల్గొనేవారము. మేము శాకాహారము. కోడిగ్రుడ్లు కూడా ముట్టే వారము కాదు. మాకు సంస్కృతం నేర్పే గురువు మా పెదనాన్నగారు. ఆర్.ఎస్.ఎస్. పెద్దగా నుండేవారు. 1992 అయెధ్య డిబేటులో రామజన్మ భూమి ఊరేగింపులో ప్రముఖ పాత్ర వహించేవారు. మేమంతా తీర్థయాత్రతలోపాల్గొనేవారము. పాములు మా ఆరాధ్యదైవంగా భావించి పూజించేవారం. మా కులదైవంగా వీరబ్రహ్మేంద్రస్వామిని కొలిచేవారము. కాలజ్ఞానము తెల్పే దేవుడిగా గౌరవించేవారం. ఆ దేవుని జీవిత చరిత్ర వివరించే బాధ్యత మా నాన్న నిర్వహించేవారు. పండుగ వేడుకలన్నీ మేమే జరిగించేవారము.

సంవత్సరమునకు 3 రోజులు పండుగలో ఊరంతా భోజనాలు అన్నదానాలు జాగరణలు, హరికథ కాలక్షేపం చేసేవారము. స్కూలు అసెంబ్లీలో నేను సంస్కృతములో శ్లోకాలు చెప్పేవాడిని. స్కూల్లో సరస్వతి పూజ జరుగునపుడు నేను ప్రముఖ పాత్ర వహించి చదువుల దేవత పూజ ఘనంగా చేసేవాడిని. పైకి భక్తిగా ఉంటూ లోపల తుంటరిగా ప్రవర్తించేవాడిని చెడు సహవాసాలు వల్ల చెడ్డ స్నేహితులుండేవారు. శ్రీనివాస్ అనే రౌడి వల్ల అతని కొరకు గొడ్డలి మోసేవాడిని. గొడవల ప్రభావంతో అతను చంబడగానే నేను చాల భయపడ్డాను. మేము సనాతనా చారాలతో నిమగ్నమయిన రోజులలో ఒక వింత సంభవిచింది. మా పెద్దక్క నాగరత్నం స్నేహితురాలు కమల పెద్ద కులంలో జన్మించి క్రీస్తునకు రహస్యంగా ప్రార్థించే విశ్వాసిగా జీవిస్తుంది. చాల శ్రమ హింస అనుభవిస్తూ క్రీస్తును వదలలేదు. బి.కామ్ చదివే రోజుల్లో చాల విశ్వాసంతో తనకు క్రీస్తు పట్ల భక్తిని మా అక్కతో తెల్పింది. మెల్లగా అక్క కూడా క్రీస్తును రక్షకునిగా నమ్మింది.

ఆ నమ్మకం వల్ల పూజలు ఆరాధన మానివేసింది. ఆమె విశ్వాసం మాలో ఆశ్చర్యాన్ని కల్గించింది. ఆమెను ఆమె విశ్వాసాన్ని గమనించిన మా చిన్నక్క అశ్వర్థమ్మ కూడా అక్కవలె విశ్వాసిగా మారింది. వారిద్దరూ గొప్ప భక్తితో బాప్తీస్మము తీసికొని క్రైస్తవ మతాన్ని స్వీకరించారు. క్రీస్తులో గల ప్రత్యేకతను గూర్చి నాకు కూడ వివరించారు. క్రీస్తు పాపాల్ని క్షమించే రక్షకుడని తెల్పి క్రొత్త నిబంధన గ్రంధాన్నిచాచరు. అందం దేవుళ్ళలో ఒకరిగా ఎంచానుగాని మా అక్కల జీవితాల్లో గల వింత ప్రవర్తన మార్పు సహనాన్ని చూచి నేను ప్రభావితుడనయ్యాను. క్రీస్తులో ప్రత్యేకత ఏమి? నేను

ఆరాధించేది నిజదేవుడునేనా? నాలో అశాంతిని ఎవరు తీసివేయగలరు. యీ మూడు ప్రశ్నలు నన్ను వేదించసాగాయి. క్రీస్తు ప్రేమకు ప్రత్యేకతకు పరిశుద్ధతకేదీ సాటిరాదని గ్రహించాను.

నేనే మార్గమును, సత్యమును, జీవమును అని చెప్పిన క్రీస్తును గూర్చి చదివినపుడు ఆశ్చర్యపడ్డాను. నా అంతరాత్మలో మెల్లని స్వరం, నేను నిజదేవుడను, నీ పాపాలను తొగించే ఏ మార్గము లేదు. నీనే మార్గాన్ని అన్న మాటలు నాలో స్థిరత కల్గించసాగాయి. పైకి భక్తి నటిస్తూ ఆచారాలు జరిగిస్తున్న నాలో ఆశాంతి పాపాల భారం క్రీస్తు మాత్రమే తీసివేయగలరని నమ్మాను. గొప్ప మహిమాయుతమైన దినము నాకు వచ్చింది. క్రీస్తును రక్షకునిగా అంగీకరించాను. నా ఆధ్యాత్మిక జీవితంలో గొప్ప మార్పు కల్గి జాన్ న్యూటన్‌గారి పాట నాకు అన్వయించుకున్నాను. అనిర్వచనీయ అజేయుని ప్రేమ నీచాతినీచుడనైన నన్ను తాకింది. ఒకపుడు గ్రుడ్డివాడిగా నుండగా నా ఆత్మీయ నేత్రాలు తురువబడ్డాయి. ఆమేజింగ్ గ్రేస్ అనే పాటను నమ్మాను. "మీరు సత్యమును తెలిసి కొందరు సత్యము మిమ్ములను స్వతంత్రునలు చేస్తుంది. యీ వాక్యం మా కుటుంబాలతో పని చేసింది. మా నాన్న కూడా నేను క్రైస్తవుడయ్యానన్న సత్యాన్ని తేలిగ్గా అంగీకరించలేకపోయారు. పూజారిగా నా పనులు చేయుట ఆపివేసాను. స్కూల్లో నా విశ్వాసాన్ని గూర్చి సాక్షమిచ్చుట కారంభించాను. సంస్కృత ప్రార్థనలు నిలిపివేసాను. ఆయన ఆజ్ఞలను పాటించుట కారంభించాను. నేను క్రీస్తును నమ్మనిచే ఒక స్మగ్లర్‌గా గానీ హంతకునిగా మారేవాడినేనని తలంచి ఎల్లప్పుడూ దేవుని స్తుతిస్తాను. మా యింటిలో ముగ్గురము ప్రభుని నమ్మినందున కలసి ప్రార్థించి మా తల్లిదండ్రుల రక్షణకై వేచియున్నాము. అద్భుత రీతిగా దైవసేవకులు మా నాన్న అమ్మలను దర్శించి క్రీస్తు జీవితము మరణము, పునరుద్ధానము గూర్చిన సువార్తను వివరించగా ఏ మాత్రమూ సందేహించక ధైర్యంగా క్రీస్తు నమ్మారు. మా ప్రార్థనలకు త్వరగా జవాబు లభించిన రీతిగా బట్టి చాలా ఆశ్చర్యపడ్డాము. మా నాన్న జ్యోతిష్కశాస్త్రాలు వేదాలు పూజలన్నీ మానివేసి క్రీస్తును వెంబడించుట. అనేకులు ఆశ్చర్యచకితులయ్యారు. తక్కువ జాతి వారి దేవుడే క్రీస్తని మా బంధువుల అభిప్రాయము గనుక మేమంతా క్రీస్తు అనుచరలముగా జీవించుటను బట్టి చాల అవమానము, అవహేళన, తృణీకారము అసహ్యించుకొను అనుభవాల్ని ఎదుర్కొన్నాము. మేము అపఖ్యాతి తెచ్చిన హిందూ మతస్తులముగా హీనపర్చారు.

"జనులు మిమ్ములను నిందించి హింసించి మీమీద చెడ్డ మాటలు పల్కునపుడు మీరు ధన్యులని వాక్యము తెలియజేస్తుంది. మా పెద్దనాన్నగారు మా విశ్వాసమును బట్టి మమ్ములను బెదిరించి ఒక్కవారంలో మా విశ్వాసం వదలి తిరిగి పూజలు చేయాలని డబ్బులు కూడా ఎరగ యివ్వదలిచారు. క్రీస్తు కొరకు మేము అవన్నీ నిరాకరించాము. మా విశ్వాసం వదులుకోలేదు. కాషాయ వస్త్రాలు తీసివేసి మా నాన్న నిజ క్రైస్తవుడిగా మారాక డబ్బంతా పోయింది. ఆదాయము పూజల ద్వారా లభించేది. పేదవారమయ్యాము. లోకమంతా వెలివేసారు.

క్రీస్తు కొరకు అవమానాన్ని భరిస్తే సిగ్గుపడరాదు. ఆయన నామాన్ని ధరించినందుకై స్తుతించాలి అని వాక్యము తెల్పుచున్నదని ధైర్యపడ్డాము. మమ్ములను ఆవూరి నుండి తరిమివేసారు. చిన్న యింటికి మారము. మా విశ్వాసానికి చాల పరీక్షలను ఎదుర్కొన్నాము. చివరకు ఒక సంస్థకు వాచ్‌మెన్‌గా పని చేయుటకు సిద్ధపడి యింటిని పోషించారు. నిజ క్రీస్తును గూర్చిన జ్ఞానము తెలిసికొన గొరి సమస్తాన్ని నీచంగా ఎంచుకోగల్గారు. క్రీస్తు కొరకు శ్రమలు భరించుటలో అత్యంత ఆనందభరితులమై నేను మా తల్లి దండ్రులతో కలసి 1996 మార్చి 20వ తేది బాప్తీస్మము తీసికున్నాము.

క్రీస్తును వెంబండిచ గోరువారు తమ సిలువ నెత్తుకొని వెంబడిచాలి. సత్భక్తితో బ్రతుగ గోరు వారు హింస పొందుతారు. యీ వాగ్దానాలు మాలో ధైరం కల్గించాయి.

ప్రభువు మా అక్కతో సూటిగా మాట్లాడారు. గతంలో ఆ దేవతలకు పూజారులుగానున్నారు. యిపుడు నా పూజారులుగా నా సేవ చేయండ. ఆ ప్రకారమే దైవ సేవ చేయుటకు సంసిద్ధమయ్యాము. మేము ముగ్గురము వేదాంత విద్యను చదివాము. బైబీలు జ్ఞానముతో ప్రతిభతో దైవసేవ ఆరంభించాము. నేను ఎమ్.ఎ.సోషయాలజీ, థియాలజీ అన్నీ చదివేసాను. మా అన్ని అవసరాల్లో చాలిన దేవుడిగా దేవుడే మమ్ము ఆదరించాడు. గతంలో నా జీవితము వ్యర్థంగా గడిచింది. గురిలేని అర్థంలేని జీవితాన్ని గడిపాను. వ్యర్థపూజలు ఆచారాలన్నీ గ్రుడ్డీగా నిర్వహించాను. మరణాంతరం నా జీవితం ఏ రీతిగా నుంటుందో గ్రహించి ఆలోచిందచలేదు. యింత గొప్ప రక్షణనిచ్చి గొప్ప శాంతితో మా కుటుంబాన్ని నిలిపిన క్రీస్తుకు నిండు హృదయంతో కృతజ్ఞత చెల్లిస్తూ స్తుతి గానాలతో నిత్యమూ ఆరాధిస్తున్నాము. థియాలజీ చదివిన మేమంతా క్రీస్తు సువార్త ప్రచారకులముగ క్రీస్తే

నిజదేవుడని నిత్యము ప్రకటంచే మనుష్యులను పట్టు జాలరులుగా జీవిస్తున్నాము. క్రీస్తు ప్రేమ మమ్ములను బలవంతము చేయుటను బట్టి అనేకులకు క్రీస్తు ప్రేమను చాటుచున్నాము. భూదిగంతాలలో సాక్షులుగా జీవించాలని అందరికీ రక్షణ సువార్తనందించి మా కుటుంబాలలో క్రీస్తును ఎరుగని వారికి ప్రకటించు సవాలు ఎదుర్కొనుచూ క్రీస్తు అందించు శక్తితలో సాగిపోవు ధన్యులముగా భావిస్తున్నాము. హల్లెలూయా.

యేసుక్రీస్తుని మంచి శిష్యులముగా విశ్వాసముతో సాగెదము. మనమందరము ఏకమై సదా ప్రభుసేవ చేసెదము. ఆమెన్. నేనీ రోజుల్లో సృష్టి కర్తయగు దేవునితో సిన్నహిత సంబంధం కల్గి, నా తండ్రి నా స్నేహితుడు, నా దేవుడని దరికి చేరగల్గుచున్నాను. నేడు నా మరణం పట్ల భయంలేదు. నిత్య జీవ వారసుడననే నిశ్చయత నాకుంది.

రోమా 6:23

"పాపమునకు జీవితము మరణము దేవుని యందు నిత్యజీవము ఒక వరము అది క్రీస్తు ద్వారా లభిస్తుంది. అట్టి గొప్ప వరాన్ని క్రీస్తులో మేముంతా పొందాము. మేమే నమ్మిన క్రీస్తు తక్కువ జాతివారి దేవుడు కానేరడు. ఆందరికీ ప్రభువు. మనమంచి క్రియలు ఆచారాలు రక్షణ నివ్వలేవు, క్రీస్తు పుట్టుక, మరణము పునరుద్ధనము నిజమైనవి. అవి నిత్య జీవానికి మార్గాలు. క్రీస్తు స్వర్గలోకానికి సృష్టికర్త రక్షకుడు. ఆయన శాంతినిచ్చి జీవితానికి అర్ధము కల్గిస్తాడు. నా సమాజానికిచ్చే సందేశమేమనగా క్రీస్తే రక్షకుడు నిత్య జీవ ప్రదాత శాంతిదూత.

# క్రీస్తే సర్వాధికారి, మహోపకారి, నిజ దేవుడని నమ్మాను..

ప్రభువు అద్భుత నామానికి ఘనత కల్గుగాక. నా పేరు సహానా. నేను సాంప్రదాయముగల హిందూ అగ్రకులములో జన్మించి, చాల ఆచారాలను పాటించు కుటుంబములో బాల్యము గడిపాను. నా విద్య, ఉద్యోగము ఫిల్మ్‌తీయుట, మాటలు చెప్పుటలో ప్రజ్ఞకల్గియున్నాను. బెంగుళూరులో క్యాంపస్ క్రూసేడ్ క్రీస్తు కొరకు 1979లో డబ్బింగు చేయు ఉద్యోగిగా వారి టీమ్‌తో కలిసి పని చేయవలసి వచ్చింది. ఆ క్యాంపస్ గ్రూపువారు చాల గొప్ప విశ్వాసులు. వారంతా క్రీస్తే నిజమైన దేవుడనియు, ఆయన బోధలు విభిన్నమై గొప్ప సత్యాలు దాగియున్నాయనియు, ఆయన జీవిత జన్మము కన్యకనుండి పుట్టుట, సువార్త ప్రకటించుట, రోగులను స్వస్థపరచుట, మరణించుట, చనిపోయి తిరిగి బ్రతుకుట.. యివన్నీ ఏ దేవుడూ చేయలేని అనుభవాలు అని తెల్పారు. నేనీ మాటలనేమీ పట్టించుకోలేదు. నాకున్న చాల దేవతల పూజలు, ఆచారాలతో సంతృప్తిగా ఉండేవాడిని. నేను ఉద్యోగరీత్యా, క్రైస్తవ ఫిల్ములో నా గొంతు ఉపయోగించవలసి వచ్చింది. యేసు జీవిత విధానాన్ని ఫిల్మ్‌లో గమనించి ఎందువల్లనో ఆకర్షింపబడ్డాను. కానీ క్రీస్తుకు నా జీవితాన్ని అర్పించుటకు మనస్సు రాలేదు. తిరిగి నా పని పూర్తిచేసుకొని బెంగుళూరునుండి కలకత్తా ప్రయాణముచేయు 3 రోజుల కాలంలో క్రీస్తు సూటిగా నాతో మాట్లాడిన అనుభవము వింతగా సంభవించింది.

నిజదేవుడు క్రీస్తు అవునా కాదా అనే సంశయము నాలో చెలరేగింది. క్రీస్తు నానుండి సంపూర్ణ సమర్పణను కోరుచున్నారని గ్రహించాను. చివరకు క్రీస్తును ఉపేక్షించి జీవించుట నాకు చేతకానందున, నా బలహీనతలు, పాపాలన్నీ ఒప్పుకొని క్రీస్తును స్వంత రక్షకునిగా అంగీకరించాను. 1980 జనవరినుండి నేను మారిపోయిన జీవితాన్ని గడిపాను. క్రీస్తుతో నా పయనము చాల ఉత్తేజభరితముగా ఆహ్లాదాన్ని కలిగించింది. అప్పటికే నేను వివాహము చేసుకోదలచిన వ్యక్తితో నా విశ్వాసాన్ని ఉత్తరాలద్వారా ఫోనుద్వారా తెలియజేసాను. హృదయములో నున్నది నోరు మాట్లాడుతుందిగనుక నా కాబోయే భర్త అనిత్ అధికారి అప్పటికే చాల సమర్ధవంతమైన వ్యాపారిగా నుండేవాడు. నా అనుభవాలన్నీ చాల వింతగా తోచాయి. ఆయన కూడా అగ్రకులంలో జన్మించి సదాచారాలు పాటించి విగ్రహారాధన పూజలు యాజకధర్మాలు చేయు కుటుంబీకుడు.

నా విశ్వాసం క్రీస్తులో స్థిరపడి వాక్యపఠనము, ప్రార్థన, సహవాసము, పరిశుద్ధాత్మ నడిపింపులో కొనసాగు క్రొత్త జీవితాన్ని చాల వివరంగా గమనించాడు. అనిత్, తానుకూడ ఈ క్రొత్త దేవుడైన క్రీస్తులో ప్రత్యేకత ఏమయివుంటుందోనని చాల కుతూహలంతో బైబిలు నన్ను ప్రభావితం చేసిందని దానిని చదువుట కారంభించాడు. బైబిలు పరిశుద్ధ గ్రంథము, అది రెండంచులు గల ఖడ్గము, వాక్యము పాదాలకు దీపము త్రోవలకు వెలుగైనది. సజీవవాక్యం ప్రభావము గలది గనుక అనిత్ దానిని తపనతో, ఆసక్తితో చదవగానే హృదయాన్ని తాకింది. 1980 నవంబరులో నా కాబోయే భర్త క్రీస్తును నమ్ముట ద్వారా నేను అత్యానందభరితురాల నయ్యాను. యిద్దరము ఒకే విశ్వాసముతో 1985లో వివాహము చేసుకోగలిగాము. మా విశ్వాసము మా బంధువులెవ్వరికీ యిష్టములేనందున మమ్ములను చాల ద్వేషించారు. వెలివేసిన పరిస్థితి కలిగింది. మమ్ములను అంటరానివారిగా చూసేవారు. మేము మా ప్రేమను కనపర్చుటకు నిరాకరించక క్రీస్తు ప్రేమలో అందరినీ చేరాము. ఒంటరిసమయములో కన్నీరు కార్చేవారము. వారి ఆత్మల రక్షణకై భారంతో విజ్ఞాపన చేస్తూ, మావలె నిజరక్షకుని తెలిసికోవాలని చాల కోరేవారము. అనుకోని రీతిగా మా మామగారు, నా భర్త తండ్రికి పక్షవాతము సంభవించింది. మెదడులో చాల మార్పులు కలిగాయి. ఆకస్మిక అనారోగ్యము ప్రమాదమై ఆయన 48 గంటలలో మరణించగలరని డాక్టర్లు తెలిపారు. మేము క్రీస్తు స్వస్థపర్చు దేవుడని దృఢంగా నమ్మాము గనుక యిద్దరమూ మోకరించి మా మామగారి పడక చేరి కన్నీటితో విజ్ఞాపన చేయసాగాము. "ప్రభువా, మీ చిత్తమయితే మా విశ్వాసమునకు తగిన ఫలితమునిచ్చి, మా మామగారి శరీర ఆత్మలకు సంపూర్ణ స్వస్థత దయచేయండి. అని ప్రార్థించాము. మేము నమ్మిన క్రీస్తు అద్భుతాలు, ఆశ్చర్యాలు చేస్తాడని నిరూపించండి. ఆమెన్".

ఈ రీతిగా దీనంగా కన్నీటితో ప్రార్థించుట కారంభించాను. ప్రభువు ప్రార్థనలను ఆలకించువాడు. ఆయనకు నిజముగా మొఱ్ఱపెట్టు వారికి అతి సమీపంగా నుండువాడు గనుక మా ప్రార్థనలను ఆలకించి నా మామగారికి క్రీస్తే నిజరక్షకుడని ప్రత్యక్ష పర్చుకొనునట్లు దర్శనమిచ్చారు. ఆయన దివ్య దర్శనముతో పాటు స్వస్థత లభించింది. ఆ స్వస్థత తర్వాత మూడు సంవత్సరాలు బ్రతికి క్రీస్తు విశ్వాసిగా జీవించి మరణించాడు. క్రీస్తే సజీవుడు అందరికీ సాక్షమిచ్చారు. ఆయన స్వస్థత, అద్భుత దర్శనసాక్షాన్ని నమ్మిన మా అత్తగారితోపాటు, నా భర్త సోదరులు ముగ్గురు ఒకే

సమయంలో క్రీస్తును ఆరాధించసాగారు. నా స్వంత కుటుంబములో పూర్తి రక్షణ లేదుగానీ వ్యతిరేఖత లేదు. నాన్నగారు క్రీస్తు గూర్చి తెలుసుకొవాలనే ఆశతో నున్నారు. ఆ స్వకీయులంతా క్రీస్తు నిజదేవుడని నమ్మి క్రీస్తుకు గొప్ప మిషనరీలుగా మారి జీవించాలని నా ప్రగాఢవాంఛ. మీరంతా ప్రార్థించమనవి. హల్లెలూయా.

# యేసు అన్ని జాతుల వారికి అందరికీ ఒకే రక్షకుడు ప్రభువని నమ్మాను.

**సరస్వతి , హైదరాబాద్.**

కీర్తనలు 32:8

"నీకు ఉపదేశము చేసెదను. నీవు నడవవలసిన మార్గమును నీకు బోధించెదను. నీ మీద దృష్టి యుంచి నీకు ఆలోచన చెప్పెదను".

ప్రభువు కృప మన అందరితో ఉండాలని నా ప్రార్థన. నాపేరు సరస్వతి. నేను 2010వ సంవత్సరములో ఇంజనీరింగ్ రెండవ సంవత్సరము చదువే రోజుల్లో నా అన్యదేవతల పూజలనుండి క్రీస్తు ప్రేమను కనుగొన్నాను. యాజకుల కుటుంబంలో అగ్రకులంలో జన్మించి పూజలను చేస్తున్న కుటుంబంలో ఆచారాలతో మునిగిపోయాను. నా కుటుంబం సంపన్నులైనందునఏమి లేని సమృద్ధి జీవితంలో చాల సుఖజీవితాన్ని గడిపాను. నేను ఏకైక పుత్రికను గనుక అతిగారాభంగా పెరిగాను. అంతేకాదు నాకు ఏది కావాలంటే అది నేను పొందేదాన్ని. నాస్వేచ్ఛ జీవితాన్ని బట్టి నా విద్యాభ్యాస కాలంలో నాకన్నా రెండు సంవత్సరాల సీనియరుగా నున్న విద్యార్థితో నేను ప్రేమ వ్యవహారం కొనసాగించాను. అతను పేదవాడు మా కులస్తుడుకాదు గానీ హిందూవుగా నుండగా నా పాకెట్ సొమ్మునిచ్చి ఆర్థికంగా ఆదుకునేదాన్ని. 12వ తరగతి పాసయ్యాక ఉన్నత విద్యకై కాలేజీలో చేరాను. బి.యి. ఎలక్ట్రానిక్స్ ప్రత్యేకతలో విద్య కొనసాగించాను. నేను ప్రేమించిన వ్యక్తి అదేశాఖలో మూడవ సంవత్సరంలో నుండేవాడు. నాకు దొరికిన స్వేచ్ఛను బట్టి అతనితో అతి సన్నిహితంగా కాలుమ గడిపే అవకాశం వుపయోగించు కోగల్గాను. ఒకరోజు మేమిద్దరము పార్కులో సమయం గడిపే సందర్భములో అతని సంచిని గమనించాను. ఒక్కసారిగా అవాక్కయి నిరుత్సాహపడ్డాను. అతని సంచిలోనున్న వస్తువులు భయము కల్గించాయి. మత్తు కల్గించే డగ్స్, సిగరెట్లు, యిద్దరమ్మాయిలు

గొప్ప ధనవంతులని నాకు తెలిసిన వ్యక్తుల ఫోటోలున్నాయి. వారిలో సన్నిహిత స్నేహమున్న ఆధారాలతో ఉత్తరాలను చూచాను. ఆ క్షణంలో అతనితో స్నేహాన్ని విరమించాను. అతని మోసకరమైన జీవితం రెండు పూర్తి సంవత్సరాలుగా కొనాసిగినందున చాల దుఃఖపడ్డాను. వెంటనే బిగ్గరగా ఏడ్చాను. వెంటనే నేనుచూచిన ఫోటోలో నున్న అమ్మాయిలను దర్శించి అతని భయంకర మోసజీవితాన్ని బయట పెట్టాను. దీనిని బట్టి నా తరగతిలో ఒంటరిగా నున్నసమయంలో స్నేహితులతో దూసుకొని వచ్చి హింసించాలని ప్రయత్నించాడు. ప్రభువు నన్ను కనిపెట్టి చూస్తున్న దేవుడు గనుక ఆగ్రహంతో నున్న అతని దగ్గరకు ఆ కాలేజీ వాచ్‌మెన్ వచ్చి రక్షించాడు. ఆ తర్వాత విచారంతో అంధోళనతో నేను భయంతో యిల్లు చేరాను.

నాకు భద్రత లోపించిందని తలంచాను. నేనిక ఆకాలేజీ నచ్చలేదని చెప్పి గత చరిత్ర ఏమి వివరించలేదు గానీ, నామీద వారికున్న ప్రేమను బట్టి క్రొత్త కాలేజీలో నన్ను ప్రవేశపెట్టారు. నేను ప్రవేశించిన క్రొత్త కాలేజీ గతంకంటే భయంకర స్థితిలో నున్నట్లు గమనించాను. ఆ విద్యార్థులంతా మత్తు పదార్థలకు బానిసలుగా నుండేవారు. నేను ఆ స్నేహం వల్లను, గత గాయాలు మానుటకు వారితో సహకరించి మత్తు పదార్థలకు బానిసనయ్యాను. ఇక నేను కంప్యూటరు ముందు రాత్రంతా కూర్చొని వ్యర్థమైన కార్యక్రమాలు చూస్తూ కాలాయాపన చేయసాగాను. నా పాప జీవితము గూర్చిన సమాచారము మా తల్లిదండ్రులు నా స్నేహితుల ద్వారా తెలిసికున్నారు. వారు చాల కలవరపడ్డారు. నన్ను సరిచేయాలంటే వీరంతా నన్నుపుణ్య క్షేత్రాలు దర్శించగల్గితే నాలో చెడు నిర్మూలముకాగలదని తలంచాను. కన్యాకుమారి, వారణాసి రామేశ్వరము మొదలగు పుణ్యక్షేత్రాల యాత్రలకు సన్నాహాలు ఆరంభించారు. మా తల్లిదండ్రులు నన్ను పుణ్యక్షేత్రాలన్నిటికి తీసికొని వెళ్ళి ఆనదీ జలాలతో స్నానం చేసిననూ నాకు శాంతి నెమ్మది కలుగలేదు. మద్రాసు మీదుగా కన్యాకుమారి నుండి హైదరాబాద్ చేరాము. ప్రయాణంలో 2001 మార్చి 15వ తేదీ మద్రాసు ఎక్స్‌ప్రెస్ రైలులో పాస్టరుగా పని చేస్తున్న డేవిడ్ గారిని కలిసాను. దేవుని గూర్చి సువార్తను బోధింపగా విన్నాను.

పాపికై చేయు ప్రార్థన నా హృదయాన్ని చలింపజేసింది. ఆ రోజు మొదలు నమ్మకమైన జీవితాన్ని జీవించుట కారంభించాను. నేను ఆ ఒక్క ప్రసంగము వినుట ద్వారా నా జీవితం ప్రభావితమైనది. బైబీలు సంపాదించుకొని చదువుట ద్వారా గొప్ప ఆదరణ నెమ్మది పొందాను. నా జీవితము యితర విద్యార్థులకు మేల్కొలుపు కావాలని

నా ప్రగాఢవాంఛ. క్రీస్తు రక్తమే సమస్త పాపాలను క్షమించగలదని నమ్మిన సత్యాన్ని నేను యితరులు నమ్ముటకు సాక్షమిస్తున్నాను. నా మనస్సుకు గొప్ప నెమ్మది కల్గింది. డేవిడ్‌గారి బోధలో గొప్ప ప్రభావము క్రీస్తును నాతోపాటు నా తల్లిదండ్రులు కూడా అంగీకరించి ధన్యత నిచ్చింది. యవ్వనస్తుల కొరకైన ప్రత్యేక పుస్తకాలు, కరపత్రాలు ఆత్మీయ అభివృద్ధికెంతో తోడ్పాడుతున్నాయి. నాకు లభించిన ఆనందము శాంతి నా తోటి వారంతా పొందాలనే ఆశతో వారికి నా అనుభవాలన్నీ తెలియజేస్తున్నాను. నాకివ్వబడిన ఈ జీవితంలో క్రీస్తు కొరకు గొప్ప సాక్షిగా ఉండాలని ఆశిస్తున్నాను. దేవుని కొరకు జీవించుటెట్లు? అనే కరపత్రమును చదివిన తర్వాత నాలో గొప్ప చైతన్యము కల్గింది. ప్రతి వ్యక్తి భూదిగంతాలలో సాక్షిగా నుండి క్రీస్తు శక్తిను పొందాలని నా తపన ఆపేక్షతో సమయాన్ని సద్వినియోగం చేస్తూ ప్రభువుని ప్రకటిస్తున్నాను. నా కివ్వబడిన జీతంలో కొంత క్రీస్తు సేవకై వినియోగించుటలో ఆనందిస్తున్నాను. ప్రియచదువరీ, క్రీస్తు ప్రేమ నిన్ను ప్రభావితం చేసిందా? మేల్కోని క్రీస్తుకై జీవించు. ప్రభువు కృప మనందరితో నుండాలని నా దీన ప్రార్ధన. ఆమెన్.

"ఎంతో గొప్ప రక్షణనిచ్చి వింతైన జనముగ మేమే చేసెను. హల్లెలూయా".

## క్రీస్తు కొరకు సాక్షమిచ్చు ఘనమైన పాత్రగా నుండాలనే ఆపేక్షతో సాక్షిగా నున్నాను.

**నవజీత్‌కౌర్, పంజాబ్.**

కీర్తనలు 23:1

" యెహోవా నా కాపరి నాకు లేమి కలుగదు".

పచ్చిక గల చోట్ల నన్ను పరుండజేయుచున్నాడు. ప్రభువు గొప్ప నామముతో మీకు శుభములు. నా పేరు నవజీత్‌కౌర్. నా తండ్రి వ్యవసాయకుడు. నేను ఆచారము గల సిక్కు కుటుంబములో జన్మించాను. సిక్కు మత సిద్ధాంతములోనె మా బాల్యం గడిచింది. శాంతి సంపాదించాలని చాల పూజలు చేసాము. మా సమస్యలు తోలగిపోలేదుగాని మా పూజలవల్ల శ్రమలురెట్టింపయ్యాయి. మేమే కుటుంబాలలో చాల గొడవలు అశాంతిలో అలమటించే వారము. ఎవరిలో సమాధనం లేదు. మానసికంగా, శారీరంగా ఆధ్యాత్మికంగా చాల శ్రమమలో నలిగిపోయాము. మా

తల్లిదండ్రుల ఆరోగ్యము క్షీణించింది. మా తల్లిదండ్రుల సంపాదనంతా మందుల కొరకు పూజల కొరకు పూర్తిగా వెచ్చించేవారు. సిక్కు మత గురువులను ఆశ్రయించాము. సిక్కు దేవాలయాలు చేరాము. మా తల్లిదండ్రుల అనారోగ్యానికి డాక్టర్లు మందులు సూచించలేక పోయారు.

అన్ని దేవుళ్ళకు పూజలు చేసి చివరకు శివుడికి పూజలు చేసేవారము. భూతవైద్యులను కూడా చివరకు ఆశ్రయించాము. మా సమస్యలకేమి జవాబు దొరకలేదు. చివరకు దేవుడే లేడనే నాస్థిక అభిప్రాయానికి చేరాము. ఆయన వుంటే మా తల్లి దండ్రులకు ఆరోగ్యము లభించేది. అట్టి కారుచీకటి గల మానసిక స్థితిలో చిరు దీపము అనుకొని రీతిగా వెలిగింది. మేమేన్న పట్టణంలో క్రైస్తవులు నిర్వహించే ఉజ్జీవ ప్రార్ధనా సమావేశాలకు వెళ్ళమని మా అమ్మమ్మగారు సలహాయిచ్చింది. కనీసం క్రొత్త దేవుని ఆశ్రయిస్తే మనస్సుకు శాంతి, రోగాలకు స్వస్థత కల్గుతుందని ఎవరో చెప్పుకోనుట ద్వారా విని విశ్వాసము కల్గింది. మా అమ్మమ్మ పేరు రాధాస్వామి. ఆయిష్టంగానే మేము ప్రార్ధనలకు వెళ్ళాము. ఆ ప్రార్ధనలో అందరూ అర్ధవంతమైన పాటలు పాడారు. క్రీస్తు వెలుగైయున్నాడు. సజీవుడు. పాపులను ప్రేమించేవాడు. ప్రజల బాధలు సమస్యలను తొలగిస్తాడు. సకల వ్యాధులను స్వస్థపరచును. రమ్మనుచున్నాడు నిన్ను ప్రభు యేసు వాంఛతో తన కరము చాచి రమ్మనుచున్నాడు. ఎటువంటి శ్రమలందును ఆదరణ నీకిచ్చునని గ్రహించి నీవు యేసును చేరినా అంతులేని యింపు పొందినవు. కన్నీరంతా తుడుచును, కనికరించి కాపాడున్, కారు మేఘమువలె కష్టములు వచ్చినను, కనికరించి నిన్ను కాపాడును. ఈ పాట ద్వారా మనస్సుకు ఆహ్లాదము, శాంతి నెమ్మది మా తల్లిదండ్రులు పొందగల్గారు. గతంలో లేని గొప్ప శాంతి హృదయంలో చేరింది. వారు వచ్చి నాతో యీ అనుభవాలన్నీ తెల్పారు. యింత గొప్ప మార్పును కల్గించిన దేవుని గూర్చి తెలిసికోవాలనే ఆశ నాకు కల్గింది. నేను ఆ దేవునికి ప్రార్ధించుట కాశించి నాకు తెలిసిన మాటలలో ఆ దేవుని ప్రార్ధించాను. " యేసు, నీవు మా తల్లిదండ్రుల హృదయాల్లో శాంతిని అందించావు. నాలో నీవు ప్రవేశించి అట్టి శాంతిని నాకివ్వండి నేనే దేవుడిని నమ్మే స్థితిలో లేను. నీవే గొప్ప ఆదరణనివ్వాలి అని ప్రార్ధించాను. నేను నా ప్రార్ధనలకు జవాబుగా మంచి అనుభవాన్ని పొందాను. ఆయన ప్రసన్నత అనుభవించాను. అంతా సవ్యంగా జరుగుతుంది అన అభయాన్ని పొందాను. మా కుటుంబంలో నున్న ప్రతి దుష్టశక్తుల

ప్రభావాన్ని తొలగిస్తారని భయపడవద్దనియు, నేను నిత్యము తోడుగా నుండి దీవిస్తానని అభయమిచ్చారు. ప్రప్రథముగా నా హృదయంలో గొప్ప ప్రశాంతత ఆనందం నెమ్మది నెలకొన్నది. గతంలో ఏనాడూ పొందని వింత అనుభవం మా కుటుంబంలో నిలిచి ఎంతో సమాధానం, శాంతితో ఆనందంగా జీవించసాగాము. హల్లెలూయా. మా అమ్మమ్మ చెప్పిన ప్రార్ధనా స్ధలానికి క్రమంగా వెళ్ళుట కారంభించాను. ప్రార్ధనలు నచ్చాయి. బైబీలు సంపాదించి చదువుట కారంభించాము. ప్రార్ధన వాక్యము సహవాసంలో మేము క్రమంగా సహవాసంలో మేము క్రమంగా ఆధ్యాత్మిక జీవితంలో కొనసాగు ధన్యత పొందాము. అజ్ఞానాంధకారం తో నిత్య చింతలో నున్న మాకు నిరీక్షణ లేనపుడు ఆయనమాకు జ్ఞానవగాహాన గల ద్వారాలు తెరిచి ఆయన కృపాక్షేమాలు మా వెంట నుంచారు. 2004వ సంవత్సరమునాటికి మా కుటుంబమంతా క్రీస్తు విశ్వాసలముగా రక్షణ ద్వారా బాప్తీస్మ అనుభవంతో క్రీస్తు బిడ్డలమయ్యాయి. మాకు క్రీస్తును గూర్చి ఎక్కువగా తెలిసికోవాలన్న తృష్ణ తపనతో వాక్యాన్ని ఆశ్రయించాము. వేదాంత విద్య ద్వారా బైబీలు జ్ఞానం పొందుటకై బైబీలు కాలేజీలో చేరాను. సిక్కు జాతికి చెంది బైబీలు కాలేజీ విద్యార్ధిగా నుండుట అనేకులకాశ్చర్యం ఆనందం కల్గించింది.

2వ కొరింధి 5:17

" ఎవడైనా క్రీస్తునందున్న యెడల నూతనసృష్టి. సమస్తము క్రొత్తవిగా మారగలవు. నేను నా కుటుంబము క్రీస్తును గూర్చి తెలిసికొనుటకై బైబీలు బాల శ్రద్ధతో చదువుట కారంభించాము. ప్రతి ఆలోచనా సరళి బైబీలు వాక్య ఆధారంగా చేయుటకాంభించాము. మా జీవితాలన్నీ గణనీయంగా మారిపోయాయి. దివారాత్రము వాక్యము ధ్యానించు ధన్యులమయ్యాము. నేడు మా జీవితమంతా ఆయనను సేవించి సాక్షులుగా నుండాలనే ఆకాంక్షతో ప్రతి చోట ఆయనకు సాక్షలుగా నిలిచి క్రీస్తు సువార్త బోధించుట కారంభించాము. అనేక ఆత్మల జాలరులమయ్యాము. క్రీస్తు మాకు అద్భుత శక్తినిచ్చి అనేకులు ఆత్మీయ మానసిక రోగాలకు స్వస్ధతనిచ్చే పరిచర్యలో సఫలతనిచ్చి విజేతలుగా నిలిపి వాడుకొనుచున్నారు. మా సేవకొరకై ప్రార్ధించమనవి. క్రీస్తుకు రాయబారులమై సర్వదా సేవిద్దాం. హల్లెలూయా. "రుచి చూచి ఎరితగితిమి యెహోవా ఉత్తమడనియు".

## ప్రభువు ఘనమైన నామంలో మీకు శుభములు

శ్రేష్టమైన అద్భుత అనుభవ సాక్షాలు సేకరించుటలో నా రక్షకుడు నా పట్ల గొప్పకృపచూపుట ఆయన అపారప్రేమ కృపకు నిదర్శనము. అమెరికా జీవనంలో మారుమూల గదిలో గడిపేనాకు పుస్తకాల ద్వారా, ఇమెయిల్, స్నేహితుల ఫోన్ ద్వారా, అందిన సాక్షాలు, అనుభవాలు నన్ను వ్యక్తిగతంగా ప్రభుని విశ్వాసంతో పదును పెట్టాయని తెలపాలి. కత్తులు పదును కావాలంటే గఱకురాళ్ళు కావాలి. స్వస్థతలు ఆత్మీయంగా శారీరకంగా రెండు విధాలుగా ప్రత్యక్షత నిస్తాయి. ఎందరో అనేక వేదనలు శ్రమలు మరణలోయల్ని దాటిన వారున్నారు. వారంతా అసహాయతలో విజేతలుగా దృఢమైన నిర్ణయంతో దేవుని వెదికారు. పొంగిపొర్లే జీవాన్ని అందుకున్నారు. జీవార్థమైన ఆశీర్వాదాలకు మార్గం బోధించే బాధ్యత నాయీ సాక్షాల సేకరణలో ప్రభువు అందించిన అమూల్య అనుభవం, నా జీవితంలో నా పెద్దబాబు డేవిడ్ రవికుమార్ మరణము దేవుడు నా ఆధ్యాత్మికలోతుల్లో అడుగుపెట్టడానికి సింహద్వారం తెరిచారా ! అని భావించాను.

మరణమైన హింస అయినా ఆయన ప్రేమనుండి ఎడబాపే ఆటంకమేమి ఉండదని నేర్పించారు. కష్టాలు, కన్నీరు, రోగాలు, దు:ఖాలు, వేదనలు, నిర్హేతుకంగా ద్వేషించబడుట, ఒంటరితనం ప్రతివిశ్వాసికి తప్పవు. లోకంలో మీకు శ్రమలు కల్గును. ధైర్యంగా ఉండాలన్న హెచ్చరిక నాకును చదువరులైన మీకు ఆదర్శం కాగలదు. ఒక భక్తురాలు మాటల్లో లోకం సముద్రం లాంటిది. శ్రమలు అలలవంటివి. ఆ అలలకు తలవంచితే, శ్రమలను ఆహ్వానిస్తే లాభప్రాప్తి వింతైనదని జీవితపుటలు ప్రతిధ్వనిస్తున్నాయి. ఆయన సంకల్పం చొప్పన పిలువబడిన వారికి మేలు కల్గుటకే సమస్తము జరుగుచున్నవి. అనగా మేలు కీడు యిమిడియున్నాయన్న సత్యం మరువరాదు. నాయీ రచనలకు నాకుటుంబీయుల సహకారం గొప్పది. ఎందరో సన్నిహితుల ప్రోత్సాహం ఉన్నది, స్పందనవారి ముద్రణలో డాక్టరు దండాల దేవసహాయంగారికి, వారి సోదరుడు డేవిడ్‌గారికి కృతజ్ఞతలు. సాక్షాలందించిన విశ్వాసులకు, వెబ్‌సైట్లు పరిచయం చేసిన స్నేహితులకు వందనాలు.

చదివి, ఆత్మీయ మేలు పొందుచున్న మీకు కూడ నా హృదయ పూర్వక కృతజ్ఞతలు ప్రభుని అద్భుత ప్రేమతో నిత్యత్వం వరకు సాగిపోదాం.

సదా మీ సేవలో

**సోదరి గ్రేస్ విజయ టి. ఎస్**

